అనిచెప్పఁబూనితినారఘూత్తముని, మనమునననిలిపియీమాడ్కినిట్లనియె.

End:

సఖులతోడను బ్రాణసఖియలతోడ, నఖిలసుఖానాస్తినలరుచుండుమరు
దురితవిముక్తులైతోయజనయన, కరుణగాంతురునిత్యకైవల్యపదము
అనుచుసూతుఁడుచెప్పనాశౌనకాది, మునులందఱును డెందములమెచ్చిరనుచు.

Colophon:

కృతులకు హెచ్చు సంగీతసాహిత్య, చతురుఁడుతిరుమలాచార్యశిష్యుండు
తనలోకుఁడగునందనగరాగ్రహార, పతిలావనూరియౌబళమంత్రిసుతుఁడు
రామకథావిశారదుఁడైనసుకవి, రామనార్యుఁడుకవిరాజమిత్రుండు
నీకుబ్రియంబుగానృపసార్వభౌమ, కాకుత్స్థకులరామకల్యాణరామ
సమధురరీతిమైజెమినిభార, తమునవిస్తరమువిస్తారంబుగ్రృతుల
నలవడగుశలవోపాఖ్యానమెలమి, పలికితినుత్తరభాగంబువినుము.

S. కుశలవోపాఖ్యానము. పూర్వోత్తరభాగములు.

R. వ్రాఁతయందమైనది. గ్రంథముసంపూర్ణము. గ్రంథపాఠములేదు. తప్పులు
లేవు. శైథిల్యములేదు.

Rāmanārya is the disciple of Tirumalācārya and son of Aubala Mantri. Kuśalavōpākhyānamu is dedicated to Śrī Rāma.

297.	M.	241	$13\frac{1}{2}\times1$	200	అసమగ్రము.
298.	,,	242	$13\frac{1}{2}\times1\frac{1}{4}$	65	,,

---

299. కృష్ణార్జునసంవాదము. (గోపప్రధానుఁడు.)

KṚṢṆĀRJUNASAMVĀDAMU. (Gōpapradhāna.)

M. 382; S—$15\frac{3}{4}\times1\frac{1}{4}$; L—19; ll.—6-7; G—530

Beginning:

వెన్నుండుమో......తుమ్మెదపెదవులు, ...లిచ్చి
దండప్రణామంబుతగనాచరించి, నిండుమనంబుతోనిలిచియుట్లనియె
జగతీశయిప్పుడువసంతాగమమున, చిగురించెనుద్యానసీమభూజములు.

* * *

End :

గాండీవికో నియాడిగంధర్వవిభుఁడు, దండిపుష్పకమెక్కి తనపురికేగ
పాండవాగ్రజుఁడునుబరులజయించి, మండితకీర్తిభూమండలంబేలె
ఇవ్వసుంధరలోననీపుణ్యచరిత, మెవ్వరుచదివిననెవ్వరువినిన
....
అనుచుసూతుండు...లైనయట్టి, మునులకుసంతోషమునవిన్నవించె
.....................పేర, నక్తంచరాభ్రచండసమీరుపేర.

Colophon :

భక్తవత్సలుపేర....................
............పాదజలజభృంగాయు, మానసుఁడుతిమ్మయమంత్రిసుతుఁడు
ధీసమున్నతుఁడునాదిండ్లచా............రకీర్తిగోపప్రధానుండు
చారుకృష్ణార్జునసంవాదమొనర, గారచియించినకృతులునుతింప
ఏచియీకృతిధరణీశులసభల, నాచంద్రతారార్కమైయొప్పగాత.

S. కృష్ణార్జునసంవాదము. ఈగ్రంథమునఁబ్రతిపాదితము గయోపాఖ్యానము.

R. సంపూర్ణముగాదు. గ్రంథాదినిగొంతలుప్తంబు. వ్రాఁతజిలుగు. తప్పులుగలవు. శైథిల్యముమెండు. గ్రంథపాతముగలదు. విశేషములకుదాహృతమరయునది.

The work deals with the story of Gayōpākhyāna.

---

300. ధర్మజకృష్ణసంవాదము. (నరసింహ.)

DHARMAJAKṚṢṆASAMVĀDAMU. (Narasimha.)

M. 378 ; S—17½×1¼ ; L—40 ; ll.—5–6 ; G—960.

Beginning :

శ్రీరఘుకులచంద్రుజితదానవేంద్రు, భూరిమంగళతేజుభువనైకపూజ్యు
దినకరశశినేత్రుదేవకీపుత్రు, మనుజాశనులశత్రుమదనారిమిత్రు
పాయోధికన్యకాపాండవపక్షు, జయసంగరాశీలుజననుతలోలు.

End :

పసిడితీఁగెలుబోలుభామలుంబుత్రుఁ, లెసగంగరాజ్యంబులేలుచుంకుదురు
అనియిట్లుశ్రీకృష్ణుఁడమ్మహాత్ములకు, వినిపించినట్టియీవృత్తాంతమెల్ల.

Colophon :

ధరలోనగడమతాతార్యవిమల, చరణపద్మాలాత్మ సేవించునట్టి
నరసింహనామాంకుసారసరజిత, పరగలోకములలో బ్రఖ్యాతమయ్యె
* * * , మునికుమారులుసుఖస్థితినుండిరంత.

S. ధర్మజకృష్ణసంవాదము. ధర్మజుఁడుశ్రీకృష్ణభగవానునిస్వర్గనరకములమహిమ తెలుపవేయనుటయుభగవానుఁడందులకియ్యకొనివానివృత్తాంతంబుసెప్పుట యునీగ్రంథమునఁబ్రతిపాదింపఁబడియె.

R. సంపూర్ణము. తప్పులుగలవు. వ్రాఁతమంచిదే. శైథిల్యముమెండు. గ్రంథపాతముగూడనల్లే. గ్రంథనామనిర్దేశింపఁబడియుండలేదు. తత్కర్తృనామము మాత్రముగన్పట్టు. 378 నెం॥ గలయీగ్రంథమునమూఁడుగ్రంథములున్నవి.

Narasimha might be the disciple of Kadama Tātārya referred to with respect by the author. The name of this work is to be inferred from the subject-matter.

301–302. నలచరిత్రము.

NALACARITRAMU.

M. 218; S—12×1¼; L—92; ll.—6; G—1840.

Beginning :

శ్రీరమణీనాథుశ్రీరంగనాథు, భూరికృపాలోలుభువనాలవాలు
ఘనదివ్యమణివక్షుకమలాయతాక్షు, వనరుహాసనసేవ్యువర్ణితదివ్య
* * * * * * *
సారెకుతిరుమలాచార్యులపాద, నీరజయుగళంబునెమ్మిసేవించి.

End :

రంగుగాఁచెలగుభారతపురాణమున, పన్నుగాఆరణ్యపర్వంబునందు
చెన్నురంజిల్లమించిననలచరిత్ర, వినిసవ్రాసినచదివినపేరుకొనిన
శనిపీడవారలచేరంగనీక, కమనీయధర్మార్థకామంబుకలుగు
కమలాయతాక్షియీకథాక్రమము, సలలితంబగుచునాచంద్రార్కముగను
వెలసెనీకృతిసభావృద్ధిపెంపొంది.

Colophon : Nil.

S. నలచరిత్రము.

R. సంపూర్ణము. వ్రాతచక్కనిది. తప్పులుగలవు. శిథిలము. గ్రంథపాతముగలదు. గ్రంథకర్తృనామాదికము నిర్దేశింపఁబడియుండలేదు. ఆశ్వాసవిభాగము నశ్లే. గ్రంథకర్త రామానుజులస్మరించుటచే విష్ణుభక్తుఁడని తోఁచెడిని.

An incomplete and fragmentary work dealing with Nala, the King, famous in the epics.

302. M. 219 14×1¼ 89 అసమగ్రము.

R. గ్రంథాంతమునకొంత భాగముకొఆవడినది.

---

303. నింబజామాహాత్మ్యము. (నరసకవి.)

NIMBAJĀMĀHĀTMYAMU. (Narasa Kavi.)

M. 285 ; S—16×1¼ ; L—111 ; ll.—6 ; G—2775.

Beginning :

శ్రీజానకీనాథుజితదైత్యనాథు, రాజీవదళనేత్రురమ్యచారిత్రు
రావణసంహారురణరంగధీరు, భావజారిస్తుత్యుపరమైకనిత్యు
సవనరక్షణదక్షుసద్గుణాధ్యక్షు, కువలయదళదేహుగురుతరబాహు

* * *

అట్టివిశ్వామిత్రునన్వయంబునను, బుట్టినవారియభ్యుదయమెట్లనిన
దేవమల్లకులప్రదీపకరుండు, భావజాకారుఁడుబంధురయశుఁడు.
ఋభువులుగొనియాడఋక్శాఖబరగు,
శుభగుఁడాశ్లాయనసూత్రసన్నుతుఁడు
కలిగెవిర్థలజెట్టిఘనులచేపట్టి, విలసిల్లునెల్లెడవిబుధులుపొగడ
అతనిప్రతాపంబుకనుకూలయుతులు, సుతులుగల్గిరిసోమసూర్యులభాతి
వెంకటజెట్టిగోవిందజెట్టియును, పొంకంబుగానందుపూర్వజుండర్థి
జనులుతొక్కడములుసడలించుకతన,
ఘనులుతొక్కడము వెంకటజెట్టియంద్రు

అతనిపట్టపురాణిఅతిమృదువాణి, మతిసద్గుణాలంబమహిరంగమాంబ
ఆమిథునముగాంచెనర్థిశోసుతుల, భామినీనూతనపంచసాయకుల
మన్నారుజెట్టిరామాజెట్టియనగ, యెన్నికగాంచిరయ్యిరువురిలోన
శ్రీమించుమన్నారుజెట్టినిశౌరి, కృష్ణమాంబవరించికీర్తివహించె
జిష్ణునైభవములచెన్నొందునతఁడు.

*　　　*　　　*

ననుపిలిపించిమన్ననలాచరించి, నరసకవీంద్రవిన్నప.........
శిరసునాపదములచేరిచిమ్రొక్కి, భూషణంబులొసంగిపొసగంగనీయ
భాషణంబులయుక్తపద్ధతిననియె, దేవమల్లునికథ దేవిమాహాత్మ్య
మీవిధంబనిశాఖలేర్పాటుగాగ, రమణబ్రహ్మాండపురాణసంహితుల
విమలమాదశగోత్రవిధములేర్పడగ, తెనుఁగునఁదేటగాద్విపదకావ్యంబు
నొనరించిరఘుపతికొప్పించుమనిన.

End:

అనుచునాసీతాసహాయునిపేర, వనజాస్త్రవంశాబ్ధివనజారిపేర
అసురభీకరచాపహస్తునిపేర, భసితాంగరాగమాభవునిపేర
దానవగ...............పేర, మానినీనూతనమకరాంకుపేర
లలినొప్పధేనువాళముగరిడిలోన, వెలసినశ్రీరఘువీరునిపేర
మన్నారుకృష్ణమాంబామనోహరు, సన్నుతమతినేలుసర్వజ్ఞుపేర.

Colophon:

కరమర్థివిభుశైలకన్నడనరస, వరమంత్రితనయుండువసుధపూజ్యుండు
వరుసబడగలనాటివంశదీపకుఁడు, నరసకవీంద్రుండునయగుణోన్నతుఁడు
కవితాచమత్కృతికనిమెచ్చనేర్చు, కవులనుగ్రహామునగావించినట్టి
రమణమానేకవీరామహాత్మ్యమున, హావణువిూరినపంచమాశ్వాసమయ్యె.

S. నింబజామాహాత్మ్యము. 1—5 ఆశ్వాసములు.

R. సంపూర్ణము. వ్రాఁతచక్కనిది. తప్పులుకొద్ది. గ్రంథపాతముగలదు. 58-వ పత్రమర్థాధికమదృశ్యము. శైథిల్యముస్వల్పము. గ్రంథనామము పై (Colophon) నునందేకవీరామాహాత్మ్యమనికలదు. మిగిలినయాశ్వాసాంత (Colo-

phon) లందు నింబజామాహాత్మ్యమని కలదు. "శ్రవణభూషణనింబజామహాత్మ్యమున హావణుమీరగ ప్రథమాశ్వాసము." ఈవిధమున రెండునామములుండినను పెక్కుతావుల, నింబజామాహాత్మ్యమనియుండుటచే నదియే గ్రంథనామగానోపు. గ్రంథాంతమునవిట్లుగలదు. "విజయనామసంవత్సరం భాద్రపదశుద్ధదశమినాటికి నెల్లూరి వీరరాఘవపెరుమాళ్ల కుమారుడుకనకాజెట్టి వ్రాయించినది."

Narasa wrote this work at the instigation of Mannāru jetty and dedicated it to Śrī Rāma. The colophon at the end of the fifth Āśvāsa mentions the work as Ēkavīrāmāhātmyamu.

---

304. * పండితారాధ్యచరిత్రము. (పాల్కురికి సోమన.)

PANDITĀRĀDHYACARITRAMU. (Pālkuriki Sōmana.)

M. 394 $17\frac{1}{2}\times1\frac{3}{4}$ 150 అసమగ్రము.

R. మిక్కిలిశిథిలము. పత్రసంఖ్యతారుమారుగనున్నది.

Incomplete. The Ms. is very much wornout and the leaves are disarranged.

---

305. పరమయోగివిలాసము.

(తాళ్లపాక తిరువేంగళనాథుడు.)

PARAMAYŌGIVILĀSAMU. (Tāḷḷapāka Tiruvēṅgaḷanātha.)

M. 249; S—$16\frac{1}{2}\times1\frac{1}{2}$; L—168; ll.—7; G—4704.

Beginning:

హైమసరోజాంగయలమేలుమంగ, జీమూతసంకాశ శ్రీవెంకటేశ
మునిశాలికాసారముఖ్యభక్తాళి.

End:

తలచమహాతనుదగ్రములనంగ, నలరునాలవకృతియైదవకృతియు
ధరణినెన్నంగనిడుదాండకంబనంగ, కరజుప్పనారవకావ్యమీసేయు
పరమపావనుడై నపరకాలుచరిత, నెవ్వరేతద్భక్తిపూర్వముగ.

Colophon :

అలమేలుమంగకునమలాంతరంగ, కలినీలవేణికినబ్జపాణికిని
నతిలోకమతికి శేషాచలరాజ, పతికిన . . . . ముఖ్యభక్తసంతతికి
నంకితంబుగను శ్రీహరిభక్తినికర, పంకజార్యమతాళ్లపాకన్నమార్య
తనయతిమ్మార్యనందనరత్నశుంభ, దనుపమశ్రీవెంకటాద్రీశదత్త
మకరకుండలయుగ్మమండితకర్ణు, సకలవైష్ణవపాదసంసేవకాబ్జ
సదనావధూలబ్ధసరసకవిత్వ, విదితమానసతిరువెంకళనాథ
కృతమైనపరమయోగివిలాసకృతిని, యతులితంబుగసప్తమాశ్వాసమయ్యె.

S. పరమయోగివిలాసము. 1–7 ఆశ్వాసములు. విష్ణుభక్తులచరిత్రము.

R. అసమగ్రము. వ్రాలుచక్కనివి. తప్పులులేవు. శైథిల్యమధికము. గ్రంథపాత మల్పము. దీనియందుఁబత్రములుతాఱుమాఱుగానున్నవి. మొదటనుండఁ దగినప్రథమాశ్వాసముగ్రంథాంతమునఁగలదు.

This work deals with the lives of the devotees of Viṣṇu.

---

306. బలభద్రవిజయము. (సోమన.)

BALABHADRAVIJAYAMU. (Sōmana.)

M. 320; S—12×1½; L—33; Il.—10; G—1122.

Beginning :

శ్రీరమణ . . . . త్ఫుసితపంకజాక్షు, కారుణ్యసంపూర్ణఘననీలవర్ణు

* * *

ఓంకారగమ్యుమహోన్నతసౌమ్యు, శ్రీవెంకటేశురక్షితనిర్జరేశు
భావించినియమించిప్రార్థించిమ్రొక్కి.

* * *

మద్వంశచరితమిమ్ములనెట్టిదనిన

* * *

అరుదైనయాశ్వలాయనశాఖబొడమి, హారితగోత్రాబ్ధియేణాంకుఁడై మించి

* * *

అరయలోకేరావుయనువూరుచేశి, చెలువుండుసురమంత్రిశివదేవమంత్రి
యాయ .... డాయనంబోలు, మాయదేవుండుజగన్మాన్యవర్తనుండు
అతనిపుత్రుండుపావనామాత్యచంద్రుం, డతనినందనులార్గురందులోమిగుల
నాగమాంబాగర్భమందువాక్ప్రౌఢి, నాగరాజునంబోలెనాగనార్యుండు
ఆప్రధానాగ్రణియాత్మజులనగ

* * *

చెన్నయ్యావిఠ్ఠయ్యచిరతరకీర్తి, నెన్నికమించిరయ్యిరువురిలోనం
దనరెవిఠ్ఠనమంత్రిసత్కుమారకులు, అనుపమగుణశీలులాఘనులలింగ
మంత్రియు.....మంత్రియుధర్మ, మంత్రియుముగురిలోమహనీయవిమల

* * *

ధర్మనందనువలెధర్మనార్యుండు

* * *

కమలాక్షియైనలక్కమగర్భమందు, గుణులైనవిఠ్ఠనకొండనార్యులకు
క్రమమొప్పనగ్రజుగానన్నుగనియె, సుమహితంబుగనేనుసోమనాహ్వయుండ
బల్లాడచరితంబుపద్యకావ్యముగ, యెల్లవారలుమెచ్చయేంజేసినాండ
అలశివరాత్రిమహత్వముతెనుంగు, వలనుగావచనకావ్యముచేసినాండ
లక్ష్మణదేవికళ్యాణంబుద్విపద, యక్షగానంబుగానమరించినాండ.
గంభీరమగుయక్షగానంబుశుకుని, రంభసంవాదంబురచియించినాండ.

End :

పరువడికౌస్తుభాభరణునిపేర, అలమేలుమంగనత్యాసక్తుపేర
వెలయంగమాయిలువేలుపుపేర, రమణీయ్యమగువేల్పురాయనుపేర
నమరంగశ్రీవెంకటాధీశుపేర.

Colophon :

వరనలంకారనటనలుమీర, కవిరాజులౌగిశిరఃకంపంబుచేయ
ప్రవిమలాత్మకులైనభావజ్ఞులకును, చెవులపండువుగాంగచిరతరంబుగను
ద్విపదకావ్యంబుగాదెలివొందివిభవ, విపులమౌబలభద్రవిజయంబుకవిత
మహిమచేవిఠ్ఠనమంత్రిపౌత్రుండు, మహని......మాత్యనందనుండు

గరిమలక్కాంబికాగర్భాబ్ధిచంద్రుం, డరయవిఠ్ఠనకొండనాగ్రజాతుండు
సుగుణాలోకేరావుసోమనచెప్పె, సగుణమైయిహపరసాధకంబుగను
భూచక్రమందునీపుణ్యచారిత్ర, మాచంద్రతారార్కమైయొప్పగాను.

S. బలభద్రవిజయము.

R. సంపూర్ణము. వ్రాంతయొప్పనవచ్చు. తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతములు లేవు. ఆశ్వాసవిభాగముకానరాదు. ఇద్దానిమొదటిపత్రములందుమూట విష్ణ్వష్టకమువ్రాయబడెను.

Sōmana is the son of Lakkāmbika and the grandson of Viṭṭhana Mantri.

---

307. భాగవతము. (దశమస్కంధము.)

(శింగనామాత్యుఁడు.)

BHĀGAVATAMU. (TENTH SKANDHA.)

(Śiṅganāmātya.)

M. 157 ; S— ; L—189 ; Il.—5-6 ; G—3408.

Beginning :

.... లాబ్ధిచయము, పన్నగంబులుగుహ్యామప్రజాపతియు
నగువిశ్వరూపాత్మయధ్యాత్మరహిత, నిగమార్గగోచరనినుగొల్తుకృష్ణా.

End :

తనిపియాయింతులధన్యలజేసె, అనియిట్లువిష్ణునియవతారకథలు
వినిపించుపుణ్యులకువిన్నపుణ్యులకు, వినిమెచ్చియాగలవివరమంతులకు
ఘనదోషహారమునుకైవల్యసుఖము, పరమయోగీంద్రులుపరికింపలేని
హరిభక్తిగల్గునునరయంగనివియు, వెరవుననిదిగల్గువిమలాత్ములకును.

Colophon :

అనియిట్లునిత్యధర్మారంభుపేర, జనలోకనవపారిజాతంబుపేర
చతురకళాపూర్ణచంద్రునిపేర, అతులవైభవనిర్జరాధీశుపేర
శోభితనవరూపసూనాస్త్రుపేర, శౌభవమంత్రిగంధామాత్యుపేర

కోరిభరద్వాజగోత్రసంజాతుం, డారూఢమతినయ్యలార్యనందనుఁడు
శృంగారరసకళాశ్రితవచోధనుఁడు, శింగనామాత్యుండు చెలువగ్గలింప
సలలితరసభావశబ్దగుంభనల, వలనొప్పశ్రీభాగవతపురాణమున
మహాదాదియగుదశమస్కంధసరణి, విహితలీలలనొప్పవిష్ణుచారిత్ర
ప్రాకటజగదభిరక్షకాండంబు, యాకల్పమగుభంగి జెప్పె.

R. అసమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులులేవు. శైథిల్యగ్రంథపాతములుగలవు. ఆదిని కొన్నిపత్రములుపోయినవి. దీనిలోఁగొంతభాగము హనుమన్మాలా మంత్రముకలదు. గ్రంథాంతమందిట్లువ్రాయఁబడెను. "వేలవెంకటాద్రినాయని కొమారుఁడు వెంకటపతివ్రాసిన భాగవతపురాణముప్రతివున్నపద్ధతి ప్రమాది సంవత్సరంప్రరటాశి నెల ౨ తిథి ర శిపీచలనబ్బియ్యకుమారుండురామానుజయ్యంభాగవతపురాణం. శ్రీశ్రీశ్రీ."

This work is the Daśama Skandhamu forming part of the Bhāgavata Purāṇa. The author is Śiṅganāmātya of Bhāradvāja Gōtra, the son of Ayyalārya. This Ms. was copied from the one prepared by Veṅkaṭapati, the son of Veṅkaṭādri Nāyak. The scribe's name is Rāmānujayya.

---

308. మహాభారతము. (ఆది.) (తిమ్మయ.)

MAHĀBHĀRATAMU. (ĀDI.) (Timmaya.)

M. 101; S—17×1¾; L—191; ll.—6; G—5730.

Beginning:

శ్రీరఘురామసీతాభిరామ, ధారుణీపతిరామదశరథరామ
సౌమిత్రిసహచారజగదేకవీర, శ్యామనిర్మలగాత్రసత్యచరిత్ర
కౌశికయాగరక్షాపుణ్యయోగ, కౌశికకోదండఖండనోద్దండ
జానకీకల్యాణశర్మధురీణ, మానిభార్గవకోపమథనప్రతాప

* * *

మొనరించివారికినోలినందంద, అభినుతులొనరింపయాశౌనకాదు

లభినవోత్సాహులై యతనిపూజించి, కుశలపీఠంబునకూర్చుండబెట్టి
కుశలంబులడిగికోర్కులుదోపననిరి.

End :

నరుకర్మిలియిచ్చినారాయణునకు, నురుహారమకుటకేయూరంబులిచ్చి
మమతతోకౌనిపోవమయుగూడిధరణి, రమణులువచ్చిరింద్రప్రస్థపురికి
హరిచేకిరీటమిట్లందుటచేసి, నరునకిచ్చెకిరీటినామధేయంబు
యిదియాదిపర్వంబుహితరాజసభల, విదితమైవరిల్లుపిచ్వాంసులలర
అనియిట్లుజనమేజయక్షితిపతికి, మునిమున్నుచెల్పినముఖ్యమార్గమున
అక్కథకుండుశౌనకాదిసన్మునుల, కక్కథవినిపింపహర్షించివారు
ఆతనిబూజించిఅనఘులుమునులు, ఆతరువాతివృత్తాంతంబుననినా.

Colophon ;

ఇదిసదాశివభక్తహితగుణాసక్త, సదయస్వరూపకాశ్యపగోత్రదీప
శ్రుతిపాత్రవల్లభసూరిసత్పుత్ర, మతిమద్విధేయతిమ్మయనామధేయ
రచితాదిపర్వనిర్మలకథయందు * * *
5, 6, 8-వ యాశ్వాసాంతములందిట్లున్నది.

Colophon :

ఇదిసదాశివభక్తహితగుణాసక్త, సదయస్వరూపకాశ్యపగోత్రదీప
శ్రుతిపాత్రవల్లభసూరిసత్పుత్ర, మతిమద్విధేయతిమ్మననామధేయ
రచితాదిపర్వనిర్మలకథయందు * * *

R. సమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులుగలవు. శైథిల్యముకలదు. గ్రంథపాతములులేవు. 1-4, 7 ఆశ్వాసముల (Col.)-లో "తిమ్మయ"యని 5, 6, 8 ఆశ్వాసముల (Col)-లో "తిమ్మన"యనియుండినను:బిత్రునామాదికము సరిగనుండుటచేనొక్కఁడేదీనికిగర్తయగుటతెల్లము.

This is a Dvipada Kāvya on the Mahābhārata written by Timmaya of Kāśyapa Gōtra, son of Vallabha Sūri. He is also known as Timmana. See No. 312.

309–311. మహాభారతము. (సభా.)

(బాలసరస్వతీశ్వరుఁడు.)

MAHĀBHĀRATAMU. (SABHĀ.) (Bālasarasvatīśvara.)

M. 102; S—12×1½; L—120; ll.—4; G—960.

Beginning:

శ్రీసమంచితనేత్రశృంగారగాత్ర, కోసలావనినాథగుణదాభిరామ
ఘనసారకస్తూరికాగంధసార, ఘనసారవక్షరాఘువచిత్తగింపు
అవిరళయశుఁడైనయక్కథకుండు, శౌనకాదులకునుసన్మునీంద్రుల...

End:

భానుకులాంభోధిపావనచంద్ర, భానుకోటిశతప్రభాసమాన
అంజనాత్మజలోలఅతిక్రుపాశీల, మంజీరయుతపాదమధురప్రసాద
శరముఖాకర్షితజలధికల్లోల, ధరణిజాలింగనతాత్పర్యశీల
బాణాసనాంకితపటుభుజాదండ, బాణభీకరశత్రుపటలసంహార.

Colophon:

అసమసాహిత్యవిద్యాచతుర్ముఖుఁడు, రసికుండుబాలసరస్వతీశ్వరుఁడు
పసనొనర్చినసభాపర్వంబునందు, అసదృశంబుగప్రథమాశ్వాసమయ్యె.

R. అసమగ్రము. వ్రాఁతయొకవిధము. తప్పులుగలవు. శైథిల్యముగలదు. గ్రంథపాతములుంగలవు.

310.	M.	103	18×1½	50	అసమగ్రము.
311.	,,	104	18×1½	52	,,

R. 310. ఇందలి రెండవయాశ్వాసముతుదినిట్లున్నది.

పంచఘంటానాదపాండవాహ్లాద, పంచాస్యసమశౌర్యభర్మాద్రిధైర్య
శ్రీరంగయామాత్యశేఖరపుత్ర, కారుణ్యానిధిదానకర్ణావతార
శ్రీనంతయామాత్యశేఖరోత్తంస, కాయజసమమూర్తికమనీయకీర్తి
ధర్మసమగ్రంబుతలపంగనివియు, పేర్మిపుణ్యంబులంబెనుపొందునదియు
అసమసాహిత్యవిద్యాచతుర్ముఖుఁడు, రసికుండుబాలసరస్వతీశ్వరుఁడు
పసనొనర్చినసభాపర్వంబునందు, అసదృశంబుగద్వితీయాశ్వాసమయ్యె.

The colophon at the end of No. 310 refers to Nantayāmātya, son of Raṅgayāmātya, probably a patron of the author.

312–317. మహాభారతము. (ఆరణ్య.) (తిమ్మన.)

MAHĀBHĀRATAMU. (ĀRAṆYA.) (Timmana.)

M. 103-a ; S—18×1½ ; L—58(51—108); ll.—8 ; G—1856.

Beginning :

శ్రీనిత్యసౌందర్యచిరకృపాధుర్య, మానితగుణధామమనువాశి రామ
కపటతాటకిచంపికౌశికుభయము, రమణమాన్పినకుమారకచిత్తగింపు
అక్కథకుండు శౌనకాదిసన్మునుల, కక్కథాసూత్రమిట్లని చెప్పదొడఁగె.

End :

ఘనువిభీషణునిలంకకు రాజ్యపదవి, నునిచిరక్షించినయుర్వీశుపేర
కామితార్థములెల్ల గావింపనోపు, రామనామముతోడిరఘురాముపేర
మేచినరసయుక్తినిట్టిప్రబంధ, మాచంద్రతారార్కమైయొప్పగాఁత.

S. ఆరణ్యపర్వము. 1–5 ఆశ్వాసములు. Colophon. 308–తో సమానము.

R. సంపూర్ణము. వ్రాలుమంచివి. తప్పులుకొద్ది. శైథిల్యముకలదు. గ్రంథపాతములులేవు. ఈప్రతియందు 1, 2, 4, 5 ఆశ్వాసములు మాత్రముగలవు. చివరఁగొన్ని యాదిపర్వమునసుండఁదగినయాకులుగలవు. మూఁడవయాశ్వాసముగానరాదు. దీనికిసంబంధించినయాఱవ యాశ్వాసముమాత్రము 315 లోఁగలదు.

This is the Āraṇya Parvan of Timmaya's Mahābhārata. This Ms. contains five Āśvāsās. But Ms. No. 315 contains the sixth Āśvāsa of this parvan. Colophon same as No. 308.

313.	M.	104-a	18×1½	93	సమగ్రము.
314.	,,	105	18×1½	38	అసమగ్రము.
315.	,,	44	18×1½	19 6–వ ఆశ్వాసముమాత్రము.	,,
316.	,,	45	16×1¾	50	అసమగ్రము.

(162–212) 4 ఆశ్వాసములుమాత్రము తిమ్మయరచించినట్లున్నవి.

317. M. 45 16×1¾ 12 (212—224) ఒకయాశ్వాసము సోమ కవిరచించినట్లుగలదు. ఇయ్యదియేపర్వభాగ మో తెలియుటకవకాశము లేదు. గ్రంథపాఠమధికము.

---

318. మహాభారతము. (విరాట.) (తిమ్మయ.)

MAHĀBHĀRATAMU. (VIRĀṬA.) (Timmaya.)

M. 106; S—18×1¾; L—115 (1—115); ll.—5; G—2300.

Beginning:

చండతేజుఁడుమున్న జనమేజయుంతఁ, పాండవకథ లెల్లపరిపాటివినుచు
వదలకమూఁడుపర్వములైనవెనుక, చదురొప్పననియెవైశంపాయనునకు
చనుదెంచిపండ్రెండుసంవత్సరములు, వనవాసముననుండవరుసపాండవులు
ప్రజలెరుంగకయుండపదుమూఁడవయేఁడు,
విజయులైయెచ్చోటవిహరించిరో క్రొ-
పరగంగనాలవపర్వంబుకథయు, యిరవొప్పనాకునీ వెరుగింపుమనిన.

End:

దశరథరామసీతాపతిరామ, శశికళాధరుసేవ్యసన్మౌనివంద్య
రావణసంహారిరాక్షసవైరి, భావజజనకశ్రీభవవాసుదేవ
సాకేతపురినాథజగదేకనాథ, నాకేడుగడయునై నన్నురక్షింపు.

Colophon: I.

భోసలాన్వయసుధాంభోధిచంద్రునకు, భాసురకార్యానుభావహృదయునకు
భవసముత్కటజటాభరణాయమాన, ధవళకీర్తిమనోజ్ఞతరగాంగభంగ
గాహానైకపవిత్రగంధర్వగాన, మోహితామరవధూముఖకాంక్షణీయ
మనుజభావునకురామామనోజునకు, అనఘుసన్నుతికిశాహావనీపతికి
నింబాజిరాయించెనిఖిలార్థవితతి, కంభోధియగుచుండునట్టిభారతము
నిటలాక్షపదపద్మనిహితప్రసన్న, పటుచిత్తుఁడైనకుప్పయమంత్రిచేత
యీపుణ్యకథయెవ్వరెలమిఁవ్రాసినను, రూపించిచదివినరుచిరపుణ్యులకు
గంగలోపలవేయికపిలధేనువులు, అంగజజనకునకర్పించుఫలము
అరుదారపుత్రపౌత్రాభివృద్ధియును, చిరతరకీర్తులుశ్రీలురాజ్యములు

యిహలోకపరలోకహితమైనసుఖము,
మహితాయురారోగ్యమాంగల్యచయము
రమణమైనిచ్చుశ్రీరాఘవేశ్వరుఁడు, క్రమముచప్పకనెల్లకాలంబునందు
యీమహాకృతిమహియెంతకాలంబు, హేమాద్రిశిఖరంబులెంతగాలంబు
యెలమిచంద్రార్కులుయెంతగాలంబు,
పొలుపొంది వెలయునుభువనంబులెరుఁగ
ననుపమస్థితినొప్పనంతగాలంబు, మునుకొనికాలనిమ్ములనొప్పగాన.

Colophon : II.

ఇదిసదాశివభక్తహితగుణాసక్త, సదయస్వరూపకాశ్యపగోత్రదీప
శ్రుతిపాత్రవల్లభసూరిసత్పుత్ర, మతిమద్విధేయతిమ్మయనామధేయ
రచితవిరాటపర్వముననాశ్వాస, ముచితార్థయుతమునానొప్పె నేనవది.

S. విరాటపర్వము. 5 ఆశ్వాసములు.

R. సంపూర్ణము. వ్రాఁతచక్కనిది. తప్పులుగలవు. శైథిల్యముకలదు. గ్రంథపాతములులేవు. ఇందుమొదటి (Col.)-నశాహాజియనియునింబాజియనియుఁ గుప్పయయనియు మూఁడునామములుచేర్కొనఁబడినవి. అవిగ్రంథకర్తకు సంబంధించినవిగావు. ఈకృతిశ్రీరామునకంకితము. కృతికర్తతండ్రివల్లభసూరి.

This is the Virāṭa Parvan of Timmaya's Mahābhārata. In the colophon it is stated that the scribe Kuppaya Mantrin wrote the work at the command of Nimbāji for the benefit of King Sāhāji of Tanjore. (1684, A. D.—1710, A. D.)

---

319. మహాభారతము. (ఉద్యోగ.) (తిమ్మయ.)

MAHĀBHĀRATAMU. (UDYŌGA.) (Timmaya.)

M. 106-a ; S—18×1¾ ; L—68 (116—184.) ; ll.—5 ; G—1360.

Beginning :

శ్రీరత్నయుతవక్షశ్రితసత్కటాక్ష, కారుణ్యగుణధామకాశ్యపరామ
అకథకుండుశౌనకాదిసన్మునుల, కక్కథాసూత్రమిట్లనిచెప్పఁదొడఁగె.

End:

శతకోటిపదవి స్తరపుణ్యచరిత, అతికాయవాక్యవిజ్ఞాతచారిత్ర
రచితచక్రద్వంద్వరాత్రివియోగ, సురుచిరయోగాంగశుద్ధాంతరంగా
దర్పాగ్నిహుతమహోదరమహాపార్శ్వ, సర్వకంకణచాపసన్నతాటోప
రావణసంహారరఘుకళాధార, పావనగుణధామపట్టాభిరామ.

Colophon: Same as No. 318 (I). Colophon: Same as No. 308 and 318 (II).

S. ఉద్యోగపర్వము 2 ఆశ్వాసములు.

R. అసంపూర్ణము. వ్రాతమంచిది. తప్పులుకొద్ది. శైథిల్యగ్రంథపాతములులేవు.

---

320. మహాభారతము. (భీష్మ.) (తిమ్మయ.)

MAHĀBHĀRATAMU. (BHĪṢMA.) (Timmaya.)

M. 106-b; S—18×1¾; L—120 (184—303); ll.—5; G—2400.

Beginning:

శ్రీరామచంద్రదయాశ్రితవార్ధిచంద్ర, చారునిర్మలగాత్రశశిసూర్యనేత్ర

*　　*　　*

జనమేజయుండుతొల్లిసకలభారతము, మునివల్లభునిచేతముదమొప్పవినుచు
వరుసనుద్యోగపర్వమువిన్నవెనుక, పరమహర్షముతోడఁబలికెనకథను.

End:

హరనామసంస్మరణానందుపేర, శరణాగతాభిరక్షణశీలుపేర
బ్రహ్మకల్పస్థాప్యబహుకీర్తిపేర, బ్రాహ్మణాశీర్వాదఫలవర్తిపేర.

Colophon: Same as No. 318 (I). Colophon: Same as No. 308 and 318 (II).

R. అయిదాశ్వాసములగ్రంథము. చక్కనివ్రాఁత. కొద్దితప్పులు. శైథిల్యము మెండు. గ్రంథపాతములులేవు.

---

321. మహాభారతము. (ద్రోణ.) (తిమ్మయ.)

MAHĀBHĀRATAMU. (DRŌṆA.) (Timmaya.)

M. 106 C. S—18×1¾; L—110; ll.—5; G—2200.

Beginning:

శ్రీరత్నయుతవక్షశ్రితసత్కటాక్ష, కారుణ్యనిధి రామ కాశ్యపరామ

*　　*　　*

అక్కథకుండు శౌనకాదిసన్మునుల, కక్కథాసూత్రమిట్లని చెప్పదొడఁగె
వర్ణాధిపతులార వ్రతులార మీకు, వర్ణింతు ద్రోణపర్వముకథ వినుండు.

End:

భానుకులాంభోదిపావనచంద్ర, భానుకోటిసహస్రభాభాసమాన
కరుణాకటాక్షవీక్షణదయాలోల, సురరాజనుతమహాసురరాజహరణ.

Colophon: Same as No. 308.

R. ఇయ్యదిమైదాశ్వాసముల గ్రంథము. వ్రాలు సుంద్రనివి. తప్పులుగలవు. శైథిల్యముకలదు. గ్రంథపాతములులేవు.

---

322. మహాభారతము. (కర్ణ.) (ఆతుకూరి సోమన.)

MAHĀBHĀRATAMU. (KARṆA.) (Ātukūri Sōmana.)

M. 108; S—18×1⅗; L—70 (1—70); Il.—6; G—1680.

Beginning:

శ్రీవెంకటాద్రీశ సృష్టిప్రకాశ, భావజతాతవైభవభోగనిలయ
అక్కథకుండ శౌనకాదిసన్మునుల, కక్కథాసూత్రమిట్లని చెప్పఁదొడగె.

End:

అనిసంజయుఁడు జెప్పె నాంబికేయునకు, నని మునిజనమేజయక్షితిపతికి
చెప్పినగతి చెప్ప జెలఁగియమ్మీద, నెప్పాటచెల్లె నెరిఁగింపుమనిన.

*　　*　　*

Colophon:

యిది వెంకటాచలాధీశ్వరుదివ్య, పదపద్మమకరందపానద్విరేఫ
మగు నాతుకూరితిమ్మార్యతనూజ, సుగుణాఢ్య సోమనసుకవీంద్రవర్య
రచితమైకర్ణపర్వమున నాశ్వాస, ముచితార్థయుతముగా నొప్పె నేనవది.

S. కర్ణపర్వము 5 ఆశ్వాసములు.

R. సంపూర్ణము. చక్కని వ్రాఁత. తప్పులుగలవు. శైథిల్యముగలదు. గ్రంథపాతములేకపోలేదు. 69, 70 ఆకులు రెండున్ను విరిగినవి.

The author Ātukūri Sōmana is the son of Timmārya. The author dedicated his works to God Śrī Veṅkaṭēśvara of Tirupati.

---

323. మహాభారతము. (శల్య.) (సోమనకవి.)

MAHĀBHĀRATAMU. (ŚALYA.) (Sōmana Kavi.)

M. 108-a ; S—18×1½ ; L—48 (71—119.) ; ll.—6 ; G—1152.

Beginning :

శ్రీరమణీశపూరితకృపావేశ, భూరిపరంధామపూజితనామ
జనమేజయునకు వైశంపాయనుండు, ఘనతతో భారతకథ చెప్పదొడఁగె.

End :

అనిచెప్పెసంజయుండాంబికేయునకు, ననిమునిజనమేజయక్షితిపతికి
చెప్పినగతిజెప్ప చెలఁగియమ్మీఁద, నెప్పాటకథ చెల్లె నెరిగింపుమనిన

* * *

ఘనమహానిహ్వాద్గేహాకలితసందోహ, వినుతప్రకాశ శ్రీవెంకటాధీశ
భక్తవత్సలజగత్పావనమూర్తి, ముక్తిప్రదాయక మ్రొక్కెదనీకు.

Colophon : Same as No. 322.

S. శల్యపర్వము. 3 ఆశ్వాసములు.

R. సమగ్రము. వ్రాలుగుండ్రనివి. కొద్దితప్పులు. శైథిల్యముకలదు. గ్రంథపాతములులేవు. మూఁడవయాశ్వాసాంతమున (Colophon) విడువఁబడియె. మొదటివిరెండుగలవు. Colophon : 322-తో సమానము.

---

324. మహాభారతము. (సౌప్తిక.) (సోమన.)

MAHĀBHĀRATAMU. (SAUPTIKA.) (Sōmana.)

M. 108-b ; S—18×1½ ; L—26 (120—146); ll.—6 ; G—624.

Beginning :

శ్రీవనితాధీశచిన్మయావేశ, భావనాతీతప్రభావవిజ్ఞాత
ఘనతరభవనాశకరుణానివేశ, వినవధరింపు శ్రీవెంకటాధీశ
జనమేజయునకు వైశంపాయనుండు, ఘనతతో భారతకథ చెప్పదొడఁగె,

End:

అనియిట్లుగోవిందుఁడాధర్మరాజు, పనివడిబోధించెభక్తితోననుచు
జనమేజయునకువైశంపాయనుండు, వినిపించెనెంతయువిశదంబుగా. ౫

* * *

భక్తవత్సలజగత్పావనమూర్తి, ముక్తిప్రదాయకశ్రమొక్కెదనీకు.

Colophon: Same as No. 322.

S. సౌప్తికపర్వము 2 ఆశ్వాసములు.

R. ఇదిరెండాశ్వాసములుగలప్రతి. చక్కనివ్రాఁత. తప్పులుగలవు. శైథిల్యగ్రంథ పాతములులేవు. ద్వితీయాశ్వాసాంతమునఁ గవినామాదికమునిర్దేశింపఁబడి (Colophon) గానరాదు. కేవలకృతిపతివర్ణనముసేయఁబడెను. Colophon: 322–తోసమానము.

---

325. మహాభారతము. (స్త్రీ.) (సోమనకవి.)

MAHĀBHĀRATAMU. (STRI.) (Sōmana Kavi.)

M. 108-c; S—18×1½ L—19; ll.—6; G—456.

Beginning:

శ్రీవెంకటాద్రీశసృష్టిప్రకాశ, భావనాతీతప్రభావసర్వేశ
అలమేలుమంగాంగనామనోహర, తిలకించివిను దేవదేవవిన్నపము
జనమేజయునకువైశంపాయనుండు, ఘనతతోభారతకథచెప్పదొడఁగె

* * *

అనఘాత్మతరువాతనైనవృత్తాంత, మనువొప్పఁజెప్పవేయనియడుగుటయును.

End:

భక్తవత్సలజగత్పావనమూర్తి, ముక్తిప్రదాయకశ్రమొక్కెదనీకు.

Colophon: Same as No. 322.

S. స్త్రీపర్వము.

R. రెండాశ్వాసములు. వ్రాఁతమంచిది. తప్పులులేకపోలేదు. శైథిల్యముకలదు. గ్రంథపాతములులేవు. Colophon: 322–తో సమానము.

---

326. మహాభారతము. (శాంతి.) (సోమన.)

MAHĀBHĀRATAMU. (ŚĀNTI.) (Sōmana.)

M. 108-d ; S—18×1½ ; L—57 ; ll. 6 ; G—1608.

Beginning :

శ్రీవెంకటాధీశసృష్టిప్రకాశ, భావనాతీతసౌభాగ్యప్రదాత
కమలామనోహరగజరాజవరద, రమణమంథాద్రిధరచిత్తగింపు
జనమేజయునకువైశంపాయనుండు, ఘనతతోభారతకథచెప్పదొడఁగె.

End :

పాపభంజనదనభావనాతీత, గోపికావల్లభగోపాలబాల
నరకాసురాంతకనాగేంద్రవరద, పురహారనగధరపుండరీకాక్ష
అణురూపఘనరూపఆద్యంతరహిత, మణివక్షకేశవమధుదైత్యహరణ
ఘనమానిహృద్గేహకలితసందోహ, వినుతప్రకాశశ్రీవెంకటాధీశ
భక్తవత్సలజగత్పావనమూర్తి, ముక్తిప్రదాయకమ్రొక్కెదనీకు.

Colophon : Same as No. 322. Colophon : Same as No. 318 (I).

R. అందమైనవ్రాఁత. తప్పులుకలవు. శైథిల్యముకలదు. గ్రంథపాతములులేవు.
నాల్గాశ్వాసములున్నవి.

---

327. మహాభారతము. (ఆనుశాసనిక.) (సోమన.)

MAHĀBHĀRATAMU. (ĀNUŚĀSANIKA.) (Sōmana.)

M. 107 ; S—16×1⅞ ; L—64 ; ll.—5 ; G—1280.

Beginning :

శ్రీగరుడాద్రీశసృష్టిప్రకాశ, ఆగమవినుతశ్రీహరివాసుదేవ
జనమేజయునకువైశంపాయనుండు, ఘనతతోభారతకథచెప్పఁదొడఁగె

* * *

భూమిగౌతమియనుభూసురభామ, ఆమహిబాముచేనటదనసుతుఁడు
మృతుఁడైనవగచుచుమిక్కిలినేడ్వ, రతిమీరమేటికిరాతుఁడొక్కరుఁడ
సొలవకపాముర జ్జునఁగట్టితెచ్చి, మెలనాగకునుజూపియీపాము రెండు
దునుకలుసేతునోదొడరిమోదుదునో, అనవుడుగౌతమియతనికిట్లనియె

వెనుకొని యంతయువిధవశంబునను, గొనిపింకముయిచ్చొ బాముసుచంప
పరగనాపుత్రుండుబ్రతుకునేవిమం వు, మరయంగనీ పామునవినవాండనియె
మదిరాక్షి యీపేదమాటలనాదు, మదినున్న కోపంబుమాను నేయకట
కావునజంపెదకాని యీపాము, బోవంగవిడువనోపూబోణియనిన.

End:

అనఘాత్మతరువాత నైనవృత్తాంత, మనువొప్పచెప్ప వేయనియ ముగుటయును

*　　　*　　　*

వినుతప్రకాశ శ్రీ వెంకటాధీశ, భక్తవత్సలజగత్పావనమూర్తి
ముక్తిప్రదాయకక్రమొక్కెదనీకు.

Colophon: Same as No. 322.

S. అనుశాసనికపర్వము.

R. నాల్గాశ్వాసములగ్రంథము. వ్రాలుగుండ్రనివి. తప్పులుకొన్ని. శైథిల్యము కలదు. గ్రంథపాతములుగలవు. ఇందునాల్గాశ్వాసములుకవిరచించినట్లు Col. పట్టితేలును. వానిలోమూడవయాశ్వాసముగానరాదు. Colophon 322-తో సమానము.

This Ms. contains first, second and fourth Aśvāsās only whreas it should contain the third Āśvāsa also, which is probably missing.

---

328. మహాభారతము. (అశ్వమేధ.) (సోమన.)

MAHĀBHĀRATAMU. (AŚVAMĒDHA.) (Sōmana.)

M. 107-d; S—16×1$\frac{3}{8}$; L—65 (106—171); H.—5; G—1300.

Beginning:

శ్రీసముంచితవాసచిరతరోల్లాస, వాసుకిశయనభూవర వాసుదేవ
ఘనమానిహృద్గేహకలితసందోహ, వినుతప్రకాశ శ్రీ వెంకటాధీశ
జనమేజయునకు వైశంపాయనుండు, ఘనతతో భారతకథ చెప్పఁదొడఁగె.

End:

అనఘాత్మతరువాత నైనవృత్తాంత,మనువొప్పఁజెప్ప వేయనియడఁగుటయును.

Colophon: Same as No. 322. Colophon: Same as No. 318 (I).

S. అశ్వమేధపర్వము.

R. మూఁడాశ్వాసముల గ్రంథము. వ్రాఁతచక్కనిది. తప్పులుకలవు. శైథిల్య గ్రంథపాతములులేవు. దీన 1, 2 ఆశ్వాసములకుమాత్రము (Colophon) లుగలవు. 3-వ ఆశ్వాసముననదిగానరాదు. ఈఆశ్వాసమునశాహాజీరాజు పేర, నింబాజీ, కుప్పయమంత్రిచే నీభారతమునువ్రాయించినట్లుగాఁగాన నగును. వీరలఁగూర్చి 318 నెం. వర్ణితము.

---

329. మహాభారతము. (ఆశ్రమవాస.) (సోమన.)

MAHĀBHĀRATAMU. (ĀŚRAMAVĀSA.) (Sōmana.)

M. 106-d; S—18×1¾; L—47 (413—460.); ll.—4; G—752.

Beginning:

శ్రీవెంకటేశసుస్థిరదయాపూర్ణ, భావజజనకశోభనమనోహర
జనమేజయునకువైశంపాయనుండు, ఘనతతోభారతకథచెప్పదొడఁగె.

End:

అనిమునిజనమేజయక్షితిపతికి, చెప్పినగతిచెప్పిచెలఁగియమ్మీఁద
నెప్పాటకథచెల్లెనెరిగింపుమనిన, * * *
భక్తవత్సలజగత్పావనమూర్తి, ముక్తిప్రదాయకమ్రొక్కెదనీకు.

Colophon: Same as No. 322.

S. ఆశ్రమవాసపర్వము.

R. ఇయ్యదిరెండాశ్వాసములగ్రంథము. వ్రాలుచక్కనివి. తప్పులులేవు. శైథిల్యముకలదు. గ్రంథపాతములు లేవు.

---

330. మహాభారతము. (మౌసల.) (సోమన.)

MAHĀBHĀRATAMU. (MAUSALA.) (Sōmana.)

M. 107-a; S—16×1⅞; L—23 (65—85.); ll.—5; G—460.

Beginning:

శ్రీమహిళానాథజితదైత్యనాథ, సోమభాస్కరనేత్రశోభితగాత్ర
జనమేజయునకువైశంపాయనుండు, ఘనతతోభారతకథచెప్పఁదొడఁగె.

End:

అనఘాత్మతరువాత నైనవృత్తాంత, మనుచొప్పఁజెప్ప వేయనియడుగుటయును.

* * *

మణివత్సగోవిందమధుదైత్యహరణ, ఘనమానివ్యాదేహకలితసందోహ
వినుతప్రకాశశ్రీవెంకటాధీశ, భక్తవత్సలజగత్పావనమూర్తి
ముక్తిప్రదాయకమ్రొక్కెదనీకు.

Colophon: Same as No. 322.

S. మౌసలపర్వము. 1 ఆశ్వాసము.

R. సమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులుకొద్ది. శైథిల్యగ్రంథపాఠములు లేవు.

---

331. మహాభారతము. (మహాప్రస్థానము.) (సోమన.)

MAHĀBHĀRATAMU. (MAHĀPRASTHĀNA.) (Sōmana.)

M. 107-b; S—16×1$\frac{7}{8}$; L—9 (88—97); ll.—5; G—180.

Beginning:

శ్రీసర్వభూధరసృష్టివిహార, వాసవార్చితకృత్తివాససంస్తుత్య
జనమేజయునకు వైశంపాయనుండు, ఘనమైనభారతకథ చెప్పదొడఁగె
పార్థివచంద్రయిప్పగిదికిరీటి, అర్థిమైరుక్మిణియాదిగాఁగలుగు
సతులకునప్పుడునగ్నికృత్యములు, పడతురగావించెసంయ్యమిచంద్రుఁ
డైనవ్యాసులవాక్యమంగీకరించి, పూనికకరిపురంబునకేతెంచి
యమతనూజునకత్తెఱంగెల్ల, క్రమమునవినుపింపఁగాధర్మసుతుఁడు
మానిమహాప్రస్థానమునకుఁజిత్తంబు, దగిలివున్నదినేఁడుతని మేననఘ
పదిలమేయిది యేనిపార్థనావుడును.

End:

ఆరూఢిసౌఖ్యంబుఅనుభవించెదను, అదియెనామనసునకానందకరము
అదనుగానని పల్కెనర్థితోననుచు, జనమేజయునకు వైశంపాయనుండు
వినిపించెనని చెప్ప వెండియుమునులు, అనఘాత్మతరువాత నైనవృత్తాంత
మనుచొప్పఁజెప్ప వేయనియడుగుటయును.

Colophon : Nil.

S. మహాప్రస్థానపర్వము, ఆశ్వాసము.

R. సంపూర్ణము. వ్రాఁత చక్కనిది. తప్పులుగలవు. శైథిల్యములేదు. గ్రంథపాతములులేవు. ఆశ్వాసాంతమున Colophon గానరాదు. కాని శైలినిబట్టి సోమనకవియే కర్తయని యూహింపవచ్చును.

There is no colophon. But judged by its style and form. The fact that there is continued pagination with the previous Ms. This work also appears to be the production of Ātukūri Sōmana.

---

332. మహాభారతము. (స్వర్గారోహణ.) (సోమన.)

MAHĀBHĀRATAMU. (SVARGĀRŌHAṆA.) (Sōmana.)

M. 107-c; S—16×1⅝; L—9 (97—106.); ll—5; G—108.

Beginning :

శ్రీరమణీనాథజితదైత్యనాథ, వారధిశయనశ్రీవత్సాంకయీశ
జనమేజయునకువైశంపాయనుండు, ఘనతతోభారతకథచెప్పఁదొడగె
ధర్మజుండారీతిదమ్ములఁజూడ, నర్మిలిగోరినయాఖండలుండు
తగువానిరావించిధర్మసూనునకు, మగువనుదమ్ములమరియునుంగలుగు
బాంధవులనుంజూడభావంబునందు, బంధురంబుగగోర్కెబట్టియున్నదియు
అతనిదోకొనిపోయియెల్లబాంధవుల, జతురతజూపుముచనుముశీఘ్రమున.

End :

భారతకథవినుపంచమవేద, సారమైయెసగునిశ్చలభాగ్యమొసఁగు
యిమ్మహాభారతంబేకాక్షరంబు, నెమ్మితోవిన్నట్టినిర్మలాత్ములకు
మునుకొనివ్రాసినపుణ్యవంతులకు, ఘనముగాచదివించుకలితదూరులకు
భూదానగోదానభూరిదానములు, నాదరంబెసఁగకన్యాదానములును
చేసినపుణ్యంబుచేకూరుననుచు, వాసిగానుగ్రశ్రవసుఁడైనకడకు
అంచితంబుగశౌనకాదులకెల్ల, మించిచెప్పినవారుమెచ్చిరాఘనుని.

Colophon : Nil.

S. స్వర్గారోహణము, 1 ఆశ్వాసము.

R. సమగ్రము. వ్రాఁత సొంపైనది. తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతములులేవు కవినామముగానరాదు. కాని సోమకవియే గ్రంథకర్తయైయుండునోపు.

For remarks see previous number.

---

333. మైరావణ చరిత్రము.

MAIRĀVAṆA CARITRAMU.

M. 223; S—15×1½; L—33; Il—7; G—924.

Beginning:

శ్రీరామచంద్రుఁడాశ్రితవత్సలుండు, కారుణ్యజలనిధికౌసల్యతనయుఁడు
సుజనరక్షకుఁడుత్రిలోకవందితుఁడు, అమరారిపతిఁగూల్చియరితోనపుడు
రాజచిహ్నంబులురమణతోఁదాల్చి, అంతనయోధ్యకునతివేగవచ్చి.

End:

తలఁచినంతటవారితలపుసిద్ధించు, మీకృపవడసిన మిహిరనందనుఁడు
ఆతనిదలఁచినయెల్లకార్యములు, పడయుదురటుగానభానుకులేశ
అటుగానసీవిట్టు........, తంగులసమ్మునీశ్వరుఁడు......
పరఁగశ్రీరామునిప్రస్తుతిసేయ, మ్రొక్కిహనుమంతుఁడుమునివరునకపుడు
సద్భక్తి......ంగ మొరకి, మోరకంకణంబులు......
......పట్టుపచ్చడము, కట్టంగనిచ్చినకడుభక్తితోడ
ధనముధాన్యంబులు................

Colophon: Nil.

S. మైరావణచరిత్ర. శ్రీరాముఁడు రాక్షసరాజునువధించి సుఖంబుననగరికేతెంచినయనంతరంబు నారదాదిమునీశ్వరులొక్కనాడువేడ్క రామునిజూడవచ్చి యుద్ధసమయంబుననాంజనేయుఁడుమైరావణునిమర్దించినవిధమునుశ్రీరామునకెరింగించుకథదీనఁగాననగును.

R. అసమగ్రము. వ్రాఁతయొకవిధము. తప్పులుగలవు. శైథిల్యముమిక్కుటము. గ్రంథపాతములుగలవు. గ్రంథకర్త తెల్పియుదు.

The author is not known. The destruction of Mairāvaṇa by Āñjanēya is described herein.

---

334. రఘునాథనాయకాభ్యుదయము.

(విజయరాఘవ.)

RAGHUNĀTHANĀYAKĀBHYUDAYAMU.

(Vijayarāghva.)

M. 357; S—16½×1½; L—88; ll.—3; G—880.

Beginning:

శ్రీరాజగోపాలచిరకీర్తిజాల, కారుణ్యగుణశీలకల్యాణలోల
గోవర్ధనోద్ధారగోపకుమార, భావజసమరూపబహుళప్రతాప
* * *

అనియిష్టదేవతాప్రార్థనచేసి, * * *
సారెకుతాతయాచార్యులగొలిచి, * * *
లలితశుభస్వప్నలబ్ధయైనన్ను, సారసారస్వతసంపన్నుజేసి
గారవించినవాణికల్యాణిదలంచి, తనదుదేవతపేరుదాల్చితిననుచు
ఘనవైష్ణవమతంబుగైకొంటినంచు, నిరతంబునామీఁదనెనరుంచినట్టి
పరమవైష్ణవుఁడైనభవునిభావించి, * * *
శృంగారకావ్యంబుసేయనూహించి, * * *
పురణింపనొకమహాపురుషశేఖరుఁడు, * * *
విజయరాఘవవత్సవినుముమామాట, * * *
బాగుగానిన్నుజేపట్టిమాపట్టి, వనిమెంచిమాతల్లియరుణాబ్జవల్లి
* * పురాణ, దంపతులమునీకుతల్లిదండ్రులము
విరవాజిపొంకంబువిప్పినరీతి, సరసవాక్యంబులసరణిమీరంగ
పదములుమంజరీప్రముఖకావ్యములు, మొదలమాకంకితంబులుచేసితీవు
చతురతమించద్విపదకావ్యంబు, నీచేతనందుకోనేడువచ్చితిమి
మీయయ్యయైధైర్యమేరువైమించి, అఘటనఘటనాసమర్థుఁడైవెలయు
రఘునాథమేదినీరమణునిచర్య, ధీకౌశలమునుమించద్విపదగావించి.

మాకంకితముచేసిమనుము వేయేండ్లు, అనిపల్కియపుడాదయాపయోరాశి
ననుగటాక్షించియంతర్హితుండైన, * * *
వినవయ్యమీవంశవృత్తాంతమెల్ల, వినిపింతునీకుసవిస్తరఫణితి
* * * , వారిలోకృష్ణభూవరుఁడులావణ్య
కారుణ్యగుణములఘనకీర్తిఁగాంచె, అమ్మహామహునకునాత్మజుండైన
తిమ్మభూపాలుండుధీరతవెలసె, బయ్యాంబికవహించిప్రౌఢివహించె
నయ్యిరువురుగాంచిరాత్మసంభవుల, పెదచెవ్వభూపాలుచినచెవ్వవిభుని
పెదమల్లభూజానిపినమల్లనృపతి, వారిలోచినచెవ్వవసుధావలారి
మేరుధీరుఁడనంగమేదినివెలసె, చిరతరంబుగభక్తిశ్రీశైలమందు
* * * , కైంకర్యములుచేసిఘనకీర్తిఁగాంచె
సుగుణసంతతికిసచ్చ్యుతరాయసతికి, తగినసోదరికృశోదరిమూర్తిమాంబ
అతనికిభార్యయైయఖిలభూపాల, సతులలోనార్యయైసన్నుతిగాంచె
అచ్యుతేంద్రుఁడువారికాత్మజుండగుచు, అచ్యుతుండితఁడెయనిజనులుపొగడ
రంగధామునకుశ్రీరంగంబునందు, బంగారుసజ్జలుప్రాకారములును
రంగుమీరుకిరీటరాజంబుమేలి, సింగారవనములుచెలువొందజేసి
యెదిరినమన్నీలయేపునగదిసి, కదనంబులోగెల్చికవ్వడియనగ
సతికిభారతిశ్రీసతికరుంధతికి, ప్రతివచ్చుమూర్తిమాంబనువరియించె
కౌసల్యదశరథక్ష్మారమణుండు, వాసిమీరగరఘూద్వహుఁగన్నరీతి
అలమూర్తిమాంబయునచ్యుతేంద్రుండు, నలనిభురఘునాథనరనాథుఁగనిరి
రసికుఁడాయచ్యుతరఘునాథవిభుఁడు, వసుమతీరాజ్యనిర్వాహకుండగుచు
తుండీరవీరునిదురములోదరిమి, చండించిఖండించెజగ్గభూవిభుని
ఆలంబుచేసిపాండ్యావనీపాలు, పాలెంబుడాసితద్బాలికామణుల
మొరవెట్టగాతనమూకలచేత, చెరవట్టితెప్పించిచెలగెనాపట్ల
మన్నారుమీయయ్యమాయవతార, మన్నమాటయథార్థమగునైనవినుము
ఆయవతారవిహారంబుకన్న, నీయవతారమందిదిగదావింత
జలకేళిసవరించుజలజలోచనల, వలువలామన్నారువంచించితెచ్చె
రణకేళిసవరించురాజులసతుల, మణుఁగులుదెచ్చెనిమ్మనుజేశ్వరుఁడు

ఇంతమాత్రముకన్న నీయుద్ధరికిని, వింతయేమున్నది వెండియునతఁడు
చెలగుచుఘనగిరిసింహాసనమున, అలరామదేవరాయలదెచ్చినిలిపె
ఆదరంబునపదియాఱుదానములు, వేదకోవిదులైనవిప్రులకొసఁగె
కోదండదీక్షాదిగురుఁడైనరాముఁ, డేదైవమనియెంచునెంచఁడన్యులను
ఆరఘునాథనాయకశిరోమణికి, నారీలలామయైనా రాయణునకు
* * * , ప్రణుతిగైకొనివెంపరాజచంద్రునకు,
పరగులక్ష్మాంబకుపట్టియైబుట్టి, పరమపతివ్రతాభరణమైమించు
లావణ్యవతికికళావతీసతికి, యావిర్భవించినీవభివృద్ధినొంది
విజయరాఘవనామవిఖ్యాతిగాంచి, నిజభుజంబుననుర్వినిర్వహించితివి
కురులుగూడనినాడెగురిదొరల్ బొగడ, దురములోపడమటిదొరనుగెల్చితివి
పట్టాభిషేకవైభవముగైకొన్న, అట్టిసంవత్సరమందాకనాట
నవలీలగాపదియాఱుదానములు, సవరించిద్విజులకొసంగితివీవు
ధీరుఁడాసవరమువేంకటపతిని, పారదోలించినీపంపులచేత
పట్టైనసీమతోపందనెల్లూరు, గట్టించితివిఘటికామాత్రముననె
శ్రీరంగరాయలచేపట్టినిల్పి, యారాయకార్యంబులొగాదటంచు
దుండగించినపాండ్యతుండీరపతుల, ఖండించివాకిలిగావజేసితివి
* * * , నవనవంబుగరఘునాథపురాది
వివిధాగ్రహారముల్ వెలయజేసితివి, ఏకాలమునుతండ్రియేదైవమనుచు
చేకొనిపూజలుచేసెదవీవు, గావుననడకకుమెచ్చియిష్ట
దైవమాదక్షిణద్వారకావిభుఁడు, నీకుఁబ్రసన్నుఁడైనీవుగావించు
నాకావ్యమందుదుననియానతిచ్చె, మన్నారనుమతిమాయనుమతియు
గన్నావుగనుకయాకనకాంబరునకు, తారహారముగమీతండ్రిచారిత్ర
మారూఢిద్విపదగావ్యముసేయుమనగ, సాక్షాత్కరించిప్రసన్నుఁడైయున్న
దక్షిణద్వారకాధ్యక్షుఁడైమించు, తిరుమలశ్రీతాతదేశికోత్తముఁడు
కరుణించియనుమతిగావించెగనుక, వరవైఖరులనేనువర్ణింపఁబూను
చరితంబుమద్గురుచరితమేకనుక, * * *
గుణశీలునకురాజగోపాలునకును, అంకితంబుగ * *

నవ్యమారఘునాథనాయకాభ్యుదయము, కావ్యంబుఁ దగ సాక్రమము నుడివితిని.

End:

దివసవికాసంబు దీపించె నంత, చిత్రశేఖరుఁడు నా [illegible] చేపట్టి

ధాత్రీశ్వరుని వినోదములు వ్రాయించి, చారుకవి [illegible] కల్పనా రసంబున

తీరుగా ముద్రించి దినచరిక యిమ్మ. క్రమమున సపరమునకు [illegible] నాయకులకు

సమయచారుఁడు గొంచు చను.

Colophon:

శ్రీరాజగోపాలసేవానిరూఢ. సాహిత్యసారస్వ [illegible] భాగ్యశాలి

చినచెవ్వయాచ్యుతక్షితిపాలవంశ, ఘనవాహనా [illegible] కల్పభూరుహాను

వర్ధిష్ణురఘునాథవసుమతినాథ, ముఖ్యా [illegible] వసుధా [illegible] సుధాకరుఁడు

శ్రీమత్కళావతీశ్రీమంజవతిక, నోములపంట్ల సుమతి కెక్కు మేటి

తిరుమలశ్రీతాతదేశికాదేశ, పరమో [illegible] దేశ [illegible] ప్రమాణ [illegible]

* * * , అష్టభాషావిశేషాభిజ్ఞ సుకవి

పుష్టిదాననిదానభోజభూజాని, కమనీయరుక్మిణీకల్యాణముఖ్య

సమధికనాటకసంవిధాయకుఁడు, మహనీయపదపద్యము [illegible] ముఖ్య

బహుళప్రబంధనిబంధనశాలి, [illegible] కపది [illegible] దాన [illegible] లోకఁ

గడియలో జేసిన ఘనదానపరుఁడు, అవనిచం [illegible] కాభిధానమున

వివిధాగ్రహారముల్ వెలయించు మేటి, నవరసికుల [illegible] నాయకుఁ [illegible]

కవిరాజు విజయరాఘవమహీవిభుఁడు, పలు [illegible] పంచదారలను

తిలకించు తియ్యని తేటమాటలను, కమనీయ [illegible] సంపద

విమలవైఖరి మించ విరచించినట్టి, నవ్యమారఘునాథనాయకాభ్యుదయ

కావ్యరాజమునందు కవులు వర్ణింప, సాంద్రశృంగారరసప్రసంగమున

నారూఢమగు ద్వితీయాశ్వాసము,

S. రఘునాథనాయకాభ్యుదయము. ఈగ్రంథమునకర్త [illegible] రఘునాథ నాయకుని చరిత్రమును వర్ణించియున్నాఁడు.

R. సంపూర్ణముగాదు. మూఁడవయాశ్వాసమునఁ గొంతమాత్రము గలదు. వ్రాఁత యందమయినది. తప్పులులేవనరాదు. గ్రంథపాతి [illegible] ములు గన్పట్టు. ౬౫-వ పత్రము గొంత నష్టము. విశేషములు దాహ్యాదివలనఁ దెలియునది,

Vijayarāghava Nāyak, one of the Nāyak Rulers of Tanjore, has described herein the history of his father Ragunātha Nāyak who ruled Tanjore from 1633, A. D.—1673, A. D.

---

335. రామకథ.

RĀMAKATHA.

M. 370; S—15×1¼; L—43; ll.—5; G—688.

Beginning:

శ్రీరామునకువచ్చిచెప్పఁజెప్పుటయు, నారావణునిమీదనర్కవంశజుఁడు
ఘోరవానరవీరకోటితోఁగూడి, ఆ...డబలశాలియైలంకమీఁద
బోరునదండెత్తిపోయివారాశి, తీరంబునందుఏతెంచివిడియుటయు.

End:

అనఘచరిత్రునియావిభీషణుని, చెలువొందగానభిషిక్తుగావించి
పరగరాక్షసరాజపట్టభద్రుఁడుగ, శ్రీరామచంద్రుఁడాశ్రితరక్షుఁడగుట
ఆచంద్రతారార్కమనుచుదీవింప, తపనజామలుదీవించిరిమ్ముఁలను
నృపవరుకరుణానునురుకీర్తి............................

Colophon: Nil.

S. రామకథ.

R. సమగ్రముగాదు. ఆద్యంతములగపడవు. వ్రాలునుంచివి. తప్పులుగలవు. గ్రంథపాతముగలదు. శైథిల్యము మెండు. గ్రంథగ్రంథకర్తృనామములదెలిసి కొనుటకాధారములులేవు.

The names of the author and the work, the colophon, the beginning and the end of the work—none of these is to be found.

336–350. * రామాయణము. (బుద్ధభూవిభుఁడు.)

RĀMĀYAṆAMU. (Buddhabhūvibhu.)

336.	M.	7	$18\times1\frac{1}{2}$	400	1-6 కాండములు.	సమగ్రము
337.	,,	8	$18\times1\frac{1}{2}$	433	,,	,,

338.	M.	9	19×1¾	296	1-6 కాండములు.	సమగ్రము.
339.	,,	10	17×1½	292	,,	,,
340.	,,	11	15×1⅝	292	,,	,,
341.	,,	12	16×1½	264	1-5 కాండములు.	అసమగ్రము.
342.	,,	13	19×1¾	301	,,	,,
343.	,,	14	17×1⅛	193	,,	,,
344.	,,	15	17×1 2/8			,,
345.	,,	18	18×1½			,,
346.	,,	19	17×1½	256	యుద్ధకాండము.	,,
347.	,,	20	15×1 6/8	249	,,	,,
348.	,,	22	19×1¾	42	సుందరకాండము.	,,
349.	,,	22-a	19×1¾	48	యుద్ధకాండము.	,,
350.	,,	17	18×1 4/10	225	మూడుకాండములు.	,,

R. 344. పత్రసంఖ్యతారుమారుగానుండె. ప్రారంభముననాదిత్యహృదయము కలదు.

349. ఇందుత్తరగోపురవచనమనిగొంతభాగముకలదు.

ఈరామాయణమునకురంగనాథరామాయణమనివాడుకకలదు.

This work is otherwise known as Raṅganātharāmāyaṇamu.

---

351. రామాయణము. (కట్ట వరదరాజు.)

RĀMĀYAṆAMU. (Kaṭṭā Varadarāzu.)

M. 6; S—18×1¾; L—412; ll—8; G—19776.

Beginning:

శ్రీకరభోగీంద్రశిఖరవిహారి, లోకరక్షణకళాలోకప్రచారి
కలశాంబునిధిరాజకన్యావినోది, అలఘుసత్వవిహంగహయవరసాది
వేదవేదాంతార్థవిద్యావినోది, ఆదిమధ్యాంతక్రియాపరిచ్ఛేది
నవరత్నమయభూషణవిభావిభాసి, రవికోటిసంకాశరమ్యవిభాసి

సకలకల్యాణరాజద్గుణాకరుఁడు, వికచాబ్జనయనుఁడు వేంకటేశుండు
ధారుణీపారిజాతంబుమాకెపుడు, కోరికలెల్లఁ జేకూరుచుంగాత
* * *
రతిరాజుగురుకృపారాజితువిజిత, రతిరాజుయతిరాజరాజదాకారు
యతిరాజయోగిమదాచార్యచరణ, శతపత్రములుసహచరములౌగాత
* * *
అట్టియాదిమకావ్యమందమైతేట, వుట్టంగనవరసంబులుపిచ్చిలంగ
జల్లిమాటలుసపశబ్దముల్ జజ్జు, టల్లికల్ ప్రావలందదుకుఁబల్కులును
పునరుక్తములువట్టిపూదెలుకాకుఁ, దెనుఁగులీచలునుసందిగ్ధముల్ ప్రాలు
మాలికల్ కటువులేమరపులుకొసరు, లాలంబములువెత్తియతకడంబులును
ఛాయలెత్తుటలర్థచౌర్యముల్ పెట్టుఁ, జాయలులేకలక్షణసమ్మతముఁగ
అందమైసుకవులౌరాయనచెవుల, విందుగాకపురంబువెదఁజల్లినట్లు
ధ్వనులువ్యంగ్యములువింతలువాసనలును, మినుకులజిగిబిగిమెరవడుల్ జాతి
వార్తలునుపములువర్ణనాంశములు, మూర్తిమద్వాక్యములముద్దులుచూప
నొకమాటకన్నవేరొకమాటవింత, యొకపాదమునకన్ననొకపాదమొరపు
నొకదళంబునకన్ననొకదళంబంద, మొకయుత్తరమునుమించనొకయుత్తరంబు
వెలయంగద్విపదగావింపచిత్తమునఁ, దలఁచియేనొకశుభోత్కటదినంబునను
సుఖనిద్రితుండనైనచోఁబూర్వపుణ్య, సఖమైనయొకసుఖస్వప్నంబునందు
కలకలనవ్వుచక్కని నెమ్మొగంబు, * * *
యొకదివ్యమూర్తినాయెద్దఁజూపట్టి, * * *
నినుమెచ్చివచ్చితినీతలంపెరిఁగి, ననుదిరువెంగళనాథుఁగాఁదెలియు
పద్యకావ్యముచేసిపరమభాగవత, హృద్యచరిత్రంబునిచ్చితిమాకు
మంగళప్రదమసామ్యముశతాధ్యాయి, రంగమాహాత్మ్యంబురచియించినావు
మాపేరనిపుడురామాయణద్విపద, యేపుమీరఁగరచియింపుమింపలర
* * *, ద్విపదకావింపుముతేటతెల్లముగ
నిపుణతశ్రీరామునికథాక్రమంబు, వాలాయమిదియథావాల్మీకముఁగను
* * *
శ్రీకరుఁడైధరిత్రీచక్రమేలె, నాకల్పవిఖ్యాతుఁడగుచోళవిభుఁడు

ఆకరికాళచోళాధీశుకీర్తి, * * *

అతఁడుకావేరికల్లనకట్టగట్ట, నతిశయించెనుదనీయాన్వవాయమున

బుట్టినరవివంశభూభుజావళికి, కట్టిన్వయులనంగకలితతేజమున

అందులో వెలుఁగుబిజ్జావనీవిభుఁడు, కుందేందుమందారగురుకీర్తిశాలి

వార్తగాహత్తుమువ్వరగండబిరుదు, కర్తహన్నిబ్బరగండవిక్రముఁడు

వెండికిగండండువీరాగ్రయాయి, వాండికిగండండవార్యదోర్బలుఁడు

లీలబారామండలికరగండ, నాళీకతాటకీనారాయణుండు

దళితారినవలక్షదళవిభాళాంక, కలితుండుమీసరగండసాహసుఁడు

కీర్తివంతుండుపాతకీపుత్రబిరుద, కర్తబిజ్జలుమహీకాంతుండు వెలసె

ఆసంతతినిబుట్టెసహితగజేంద్ర, కేసరితాతనకేసరియగుచు

కొట్టిచంగఁగదోలికుటిలారివరుల, మట్టుఱుంగనిదానమహిమచేమించె

నిట్టిరుంగమటంచునెల్లరుఁజొగడ, కట్టరంగక్షమాకాంతశేఖరుఁడు

ఆరాజదేవేంద్రునాత్మజుండయ్యె, హారాజభామినీహారియశుండు

పరవధూద్రవ్యచాపల్యదూరుండు, హరిదాసరాజైనహరిదాసరాజు

అంగనాభూషణంబగుపోచిరాజు, శింగరిరాజన్యశేఖరుసంతను

బాళిమైకృష్ణమాంబనువరియించె, నాలేమతోఁబుట్టువగునోబమాంబ

అర్థిశ్రీరంగరాయలునాల్గుపూరు, షార్థముల్గలుగకల్యాణమైమించె

ఆయశోనిధిసుతుఁడైరామదేవ, రాయలుమారటరాముఁడై వెలసె

హరిదాసరాజుకృష్ణాంబయందులను, హరిసుదర్శనమూర్తియగురామరాజు

రాజభగీరథురవితేజువరద, రాజునునినుదాతరాయనింగాంచె

రచియింపుమీవుశ్రీరామాయణంబు.

End:

తనరంగచంద్రశీతలభావమంది, జనకజప్రియుఁడు రాజ్యముసేయుచుండె

విలసిల్లెనవేదవేద్యునిపేర, నలమేలుమంగాంగనాధీశుపేర

అంచితకరుణాకటాక్షునిపేర, కాంచనమణిమయాకల్పునిపేర

ఆదిత్యకోటిప్రభాంకునిపేర, వేదవేదాంతార్థవినుతునిపేర

కంకణాంగదరత్నకటకాఢ్యుపేర, వెంకటేశునిపేరవిశ్వాత్ముపేర.

Colophon:

అంకితంబుగ వెంకటాధీశ చరణ, పంకజ సేవానుభావమానసుఁడు
హరిదాసమణికట్టహరిదాసరాజు, వరదరాజునితాంతవర దానశాలి
వచియించువాల్మీకిరామాయణంబు, * * *
ఆదికావ్యంబుసమస్తపూజ్యంబు, వేదసమానంబువిశ్వసమ్మతము
ఉపనిషత్సమముగాయుద్ధకాండంబు, విపులార్థరచనలవిలసిల్లగాత.

S. రామాయణము. 1-6 కాండములు.

R. సమగ్రము. వ్రాఁతచక్కనిదే. తప్పులులేకపోలేదు. శైథిల్యముగలదు. గ్రంథపాతములులేవు. చక్కని కవిత్వము.

This work is Rāmāyaṇa containing six Kāṇḍās. The author is Kaṭṭā Varadarāzu, son of Haridāsa Rāzu and Kṛṣṇāmba. He belongs to the family of Cōḷa Kings. This work is a rendering into Telugu of Vālmīki's Rāmāyaṇa to the end of Yuddhakāṇḍa.

---

352. రామాయణము. (భోసల ఏకోజీ కవి.)

RĀMĀYAṆAMU. (Bhōsala Ēkōjī Kavi.)

M. 16; S—16×1¾; L.—202; ll.—5; G—2525.

Beginning:

శ్రీగణనాథునాశ్రితపారిజాతు, బాగుగానుతియించివాక్సిద్ధికిపుడు
శ్రీశారదాదేవిచిత్తాంబుజమున, భాసిల్లప్రార్థించిభక్తితోడుతను
వాసవప్రముఖగీర్వాణవందితుని, భోసలాన్వయరాజపూజితపదుని
ఫాలనేత్రునిభక్తపాలునిచంద్ర, మౌళీశ్వరునిదయామానసుదలచి
ధరణిరామాయణోద్యానసంచార, వరకోకిలంబైనవాల్మీకిదలచి
వ్యాసశుకాదులవర్ణించికాళి, దాసాదికవులకుఁదగఁగేలుమోడ్చి
కులదైవతమ్ములకొనియాడిమదిని, పొలుపొందుసత్కవిబుధులసమ్మతిని
భోసలకలశాబ్ధిపూర్ణచంద్రుండు, భాసురమాలోజిపార్థివసుతుఁడు
సాహసాంకుఁడునిత్యసత్యసంధుండు, శాహభూపాలుఁడుచతురమానసుఁడు
అతనితనూజుఁడేకావనీపాలుఁ, డతనిబాలకుఁడుశాహక్షితీపాలుఁ

డతనిసోదరుఁడుమహాకీర్తి శాలి, చతురుఁడుశరభ రాజన్య దేవేంద్రుం
డా రాజసోదరుండతులవిక్రముఁడు, ధీరుండునయ శాలిదీపాంబసుతుఁడు
చోళభూపాలుండుసుగుణహారుండు, పాలితసుజనుండుపరమపావనుఁడు
పనువడితుళుజభూపాలుఁడా రాజ, ...డేకధరణిపాలకుండు
యతులప్రాసంబులనర్థసంగతుల, ప్రతిలేనినవరసభావములఁ దనర
నిరుపమాలంకారనియతులే............, గావాల్మీకియులరామకథను
రచియించినట్లుసారముగా గద్విపద, రచియింప దక్కఁక్రమమెట్టిదనిన
ఘనతపస్స్వాధ్యాయకలితమానసుని, మునినారదునిజూచిమదమునబలికె.

End:

పనివడియువరాజపదమునభరత, సౌమిత్రులనునిలిపిసామ్రాజ్యసౌఖ్య
మామహీజనుగూడియనుభవింపుచును, రాజిల్లి రాముఁడురహి నశ్వమేధ
వాజపేయాదులవరుసఁ జేయుచును, ధర్మంబునీతియుదప్పకప్రజల
కూర్మిబ్రోచుచుపద్నొకొండువేలేండ్లు, పాలించిరాజ్యంబుప్రజలుధర్మాత్ము
లై లక్షణాఢ్యులై లలిమీరిరపుడు, తూలెదుర్భిక్షములఁ తొలఁగెపాపములు
తాలిమియుసత్యధర్మములఁ బొల్చె, పరహితాచారతత్పరులై రిమనుజు
లరుదుగాసంపదలభివృద్ధిపొందె.

Colophon:

అనిభోసలాబ్ధిసుధాంశుఁడుత్తముఁడు, ధననాథతుల్యుండుదారవిక్రముఁడు
సరససాహిత్యలక్షణచక్రవర్తి, కరుణాసముద్రుండుకవికల్పకంబు
విలసిల్లుతుళుజభూవిభుకుమారకుఁడు, పొలుపొందుయేకోజిభూమిపాలకుఁడు
తనతండ్రితుళుజేంద్రధరణీశుపేర, ఘనుఁ పొందుమకరందబిరుదాంకుపేర
రమణీయమైనయీరామాయణమును, కమనీయసుందరకాండంబుఁ జెప్పె
* * *, భువిలోనవారికిపుత్రసంపదలు
ఘనమైనకీర్తులకరితురగముల, మనసురంజిలఁ జేయుమానినీమణుల
పరఁగదీర్ఘాయుష్యభాగ్యంబులొసఁగు, ధరణిలోనాచంద్రతారార్కముగను.

S. రామాయణము. 1–6 కాండములు.

R. సమగ్రము. చక్కనివ్రాఁత. తప్పులుగలవు. శైథిల్యముకొద్దికలదు. గ్రంథ
పాతములులేవు. కవియేకోజీ. ఈతఁడుమహారాష్ట్రుఁడు. ఈతనితండ్రితుళుజ

రాజు. ఈకవితంజావూరును బాలించినమహారాష్ట్రరాజులలో నొకఁడు. యుద్ధ కాండాంతమున Colophon గానరాదు.

Ekōjī Mahārāja, the author, ruled Tanjore from 1676 A. D. to 1683 A. D.

---

353. రుక్మాంగదచరిత్రము. (కవిగిరి.)

RUKMĀṄGADACARITRAMU. (Kavigiri.)

M. 199; S—$13\frac{1}{2}\times1\frac{1}{4}$; L—179; ll.—4; G—2148.

Beginning:

శ్రీరుక్మిణీనాథుజితదైత్యనాథు, నారూఢకారుణ్యునఖిలశరణ్యు
పారికాంక్షిస్వాంతపద్మసంచారు, చారుచమూరువాంఛకమిత్రనేత్రు
ప్రణుతబర్హకలాపుప్రణవస్వరూపు, * * *
శ్రీరాజగోపాలసేవాధురీణుఁ, డారూఢహారహారాగనీహార
* * *, ఆయుతమాళివంశాబ్జవిచిత్ర
రాయపుత్రుఁడుశత్రురాజభీకరుఁడు, * * *
నయినఖండోజిరాయాఖండలుండు, దయదలిర్పగవేడ్కతానొక్కనాడు
* * *
సదయరుక్మాంగదక్ష్మాపాలచరిత, మదిబుధానందనంబదిపుణ్యాహం
* * *, విస్మయంబుఘటింపవిరచింతువేడ్క
అస్మత్కులక్రమంబదియెట్టులనిన, నిర్భరలోకవర్ణితదయాశాలి
దర్భవంశాంభోధితారావిభుండు, సుగుణుఁడాపస్తంబసూత్రుఁడుత్తముఁడు
నిగమాంతసుజ్ఞాననిరతమానసుఁడు, లోహితగోత్రుఁడులోలవర్తనుఁడు
గోహీరసమకీర్తిగోపాలమంత్రి, మంగళదేవతామహిమదీపించు
చెంగమాంబికయందుశ్రీమించగాంచె, సర్వంసహాసమక్షమగలవాని
* * *, విదితశాస్త్రపురాణవిదునోభలన్న
నామహామహునకునసఘశీలునకు, భామాశిరోమణిప్రస్తాయమాన
* * *, జానకాంబకు నిత్యసంతోసమొదవ

సుతులుద్భవించిరిసుజనత మెరయ, అతులితగుణశాలియందగ్రజుండు
నలలితకీర్తియజాతశత్రుండు, కులదీపనుండైనగోపనాహ్వయుండు
* * * , మార్తాండకులశాహామహీపాలుసభను,
కీర్తికెక్కినవాఁడుగిరి రాజసుకవి, సంగీతకళరహస్యముగన్నవాఁడు
వెంగనార్యుండువివేకధనుండు, ముఖ్వారిప్రేమకుమూలమైవేడ్క
నివ్వటిల్లంగనెన్నికకెక్కువాండు, కమలాంబికాలబ్ధకవితావితానుఁ,
* * * , కవిగిరియనుపేరుకలిగినవాఁడ
నవనినాచంద్రతారార్కమైవెలయ, నేనొనర్పగబూనునీకథాసంవి
ధానమెట్లన్ననంతయువిన్నవింతు.

End:

దినములుగడపుచుదివ్యులుబెగడ, దిననాథకులుఁడువర్ధిల్లుచునుండె.

Colophon:

అనిలోకవినుతదర్భాన్వయజలధి, జనితుఁడౌభళమంత్రిజానకాంబికయు
క్రమమునమన్నింపకడకదీవింప, కమలాంబికాదేవికరుణపోషింప
పంకజాక్షునిపాదభక్తియుక్తుండు, వెంకటగిరికవివిష్ణునిపేర
శ్రీసతీపతిపేరజిష్ణునిపేర, * * *
* * రుక్మాంగదుచరిత, మంకురింపగతృతీయాశ్వాసమయ్యె.

S. రుక్మాంగదచరిత్రము.

R. సమగ్రము. వ్రాలుచక్కనివి. తప్పులులేకపోలేదు. శైథిల్యమల్పము. గ్రంథపాతములేదు. కవీశ్వరుండుతననామమునుకవిగిరి, వెంకటగిరికవి యనిరెండు విధములఁజేర్కొనియున్నాఁడు. విశేషములుదాహృతమువలనంజెలియుఁడు.

Kavigiri, the author is also known as Veṅkaṭagiri.

---

354. వరదరాజమంజరి. (అప్పన సుకవి.)

VARADARĀJAMAÑJARI. (Appana Sukavi.)

M. 402-a; S—17×1¼; L—9; ll.—4-5; G—180.

Beginning:

శ్రీరఘుకులవర శేఖరశుభకర, శ్రితఫలదాయకసీతానాయక

*   *   *

తగ వేంచేసెను తాతాచార్యులు, కనుగొనిపుడమినిగలజనులెల్లను

*   *   *

అనుదినమును ఈతిరుమహోత్సవ, మమరియుండెహరికాఱుదినంబులు.

End:

వేంచేసెనుతిరువీధులవెంటను, కన్యాంతరములుగడచియుముదమున
అంబుజనయనలుహారతులియ్యగ, భాసురనిజభవనంబుననుండెను.

Colophon:

అప్పనసుకవియునతిమోదంబున, మంజరినవరసమయముగచెప్పెను
ఈమంజరిభువినెవ్వరుభక్తిని, వినినను వ్రాసినవేడుకతోడను
సకలసంపదలుసంభవమగును.

S. వరదరాజమంజరి. ఈగ్రంథమునకంచినగరమునవేంచేసియున్న వరదరాజుల వారియుత్సవదినములుచక్కగవర్ణింపఁబడెను.

R. సమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులులేవు. శైథిల్యముగలదు. గ్రంథపాతముం గన్పట్టు. గ్రంథనామమిదమిత్థమనిగ్రంథమునచెప్పుటను జేర్కొనఁబడియుండ లేదు. గ్రంథాదినిమాత్రము "కంచిదండకం" అనియున్నది. గ్రంథముఖపత్ర మున "వరదరాజదండకం" అనిగన్పట్టెడి. వరదరాజులవారియుత్సవము, మంజరీద్విపదరూపముగావ్రాయఁబడుటచే "వరదరాజమంజరి" అనిపేర్కొ నఁబడియె. దండకరూపముగాకుంటదండకమనుటసమంజసముగాదేమోయని తోఁచెడిని.

This work describes the festival of God Varadarāja of Kāñci.

---

355. విక్రమార్కుని కథలు.

VIKRAMĀRKUNIKATHALU.

M. 360; S—14×1⅜; L—160; ll.—5; G—2880.

Beginning :

శ్రీవంజుళానాథశ్రీజగన్నాథ, శ్రీవాసుదేవయాశ్రితకల్పభూజ
చిత్తజాజనకసంసేవితాసనక, చిత్తగింపుముదేవచిత్తజానంద
అనఘాత్ముఁడగువిక్రమార్కునికథలు, మునుకొనిచెప్పెదముప్పదిరెండు.

End :

ఇలదీనినెరుగవెయిదియోగ్యమగునె, తనయుశ్లాఘ్యాజుతనయభిమానంబు
అనఘసత్యముజూదమాడినబో, ...గానినికనైననాడకజూద
మిటనుండిమానుమీయిదికొలఁగాదు, అనిసుజూదరివిక్రమార్కునకనియె.

Colophon : Nil.

S. విక్రమార్కునికథలు 26 మాత్రము. సాలభంజికలుభోజునకుఁజెప్పినట్లుగా
నీశ్వరునిచేఁబార్వతికిఁజెప్పఁబడియె.

R. అసమగ్రము. వ్రాలుగుండ్రన. తప్పులులేవు. శైథిల్యములేదు. గ్రంథపాత
ములుగలవు. కవితెలియదు.

The author's name is not to be found. This work contains 26 stories only.

---

356. విభీషణబుద్ధి.

VIBHISANABUDDHI.

M. 395 ; S—17¼×1 ; L—35 ; ll.—4–5 ; G—700.

Beginning :

అక్కడరావణుఁడఖిలమంత్రులను, తక్కకరావించితగవారికనియె.

End :

ఎనయంగచెడుత్రోవలేటికివగవ, అడరంగనీతనియజ్ఞానబుద్ధి
పుడకలతోగానిపోవునేయనుచు, చనియెకైకశిసభాసదనంబువిడిచి
తననగరికిపోయెతద్దయుచింత.

Colophon : Nil.

S. విభీషణబుద్ధి. ఈగ్రంథమునవిభీషణాదులురావణునకుబుద్ధిసెప్పుటకానవనగును.

R. సంపూర్ణముగాదు. గ్రంథాదినిగొంతకొంతయునితోచెడిని. వ్రాలుమంచివి.

తప్పులుకలవు. శైథిల్యములేదు. గ్రంథపాతముచూపట్టు. గ్రంథకర్తృనా
మము తెలియదు.

This work describes the advice given by Vibhīṣaṇa and others to Rāvaṇa in regard to his attitude to Sīta. The name of the author is not to be found.

---

357. శంకరసంహిత.

ŚAṄKARASAMHITA.

M. 266; S—16×1½; L—178; ll.—4-5; G—3560.

Beginning:

..................దారుం, డీరాజరాజాప్తుండీమహాదేవు
యుల్లుడై నప్పుడేయాశీతశైల, * * *
వలనొప్పనంతప్రవాళవల్లికిని, వెలయనుద్భవమయ్యెవీరాంతకుండు
వారిజాననవీరవల్లిశైలేంద్ర, ధీరాగ్రణినివీరధీరునిగనిమె
నలువొప్పతల్లులనాభిమార్గముల, వెలువడియానవవీరులుత్తములు.

End:

అతులయబలశాలియగుజయంతుండు, వారణరాజమైరావతంబపుడు
* * *
పట్టించికట్టించిపరగదోడ్కొనుచు, పట్టణంబున కేగి.........

Colophon: Nil.

S. శంకరసంహిత.స్కాందపురాణాంతర్గతంబగుశంకరసంహితకుఁదెలుఁగుసేత.

R. సంపూర్ణముగాదు. వ్రాఁతమంచిది. శైథిల్యమమిక్కుటము. గ్రంథపాతము
మెండు. తప్పులుగలవు. ఆద్యంతములులేవు. ఏవిధమగువిభాగములుగూడ
గన్పట్టవు. "అసురకాండము" అనిమాత్రము 125-వపత్రముననగానవచ్చెడి.
గ్రంథకర్తృనామాదికము తెలిసికొనుటకెట్టియవకాశములు నీగ్రంథమునదు
ర్లభములు. ఈగ్రంథముతుదిని విశ్వరూపుఁడు, సాలకేతుఁడు, సుచిత్తకుఁడు
ఇట్లు పెక్కురపేర్లు వ్రాయఁబడియున్నవి.

R. అసమగ్రము. వ్రాఁతచక్కనిది. తప్పులులేవు. గ్రంథపాతములుహెచ్చు. శైథిల్యము మెండు.

---

465. వెంకటేశపదములు.

VEṄKATĒŚAPADAMULU.

B. 11658; S—$19\frac{1}{10}\times1\frac{6}{10}$; L—88; ll.—3; G—550.

Beginning:

శ్రీరస్తు. కేదారగౌళ. త్రిపుటతాళము. సంకీర్తన.

వనితరో నెవానిమనసెల్లకనుటకు, కనుసన్న జేసిరమ్మనియంటినె, మనసీకమొగమిచ్చినను జూచినవ్వీదాని వెను వెంటబోయె నేమనవచ్చునె ॥ పల్లవి ॥

End:

కూరిమివాఁడిందురాఁగాకొంకకనావాడిగోళ్ల, జీరలుగానొడలెల్లజీ...... మ్మ్మచు జేరి, ధీరతవెంకటగిరిదేవుండైనవానికి, నానేరుపల్లాజూపకనానెగులేలతీరునె, అయ్యయ్యో.

Colophon: Nil.

S. వెంకటేశపదములు.

R. సమగ్రము. వ్రాఁతమిక్కిలిచక్కనిది. తప్పులులేకపోలేదు. శైథిల్యముకలదు. గ్రంథపాతములులేవు.

---

466. వెంకటేశపదములు.

VEṄKATĒŚAPADAMULU.

M. 174; S—$16\times1\frac{3}{5}$; L—57; ll.—3–5; G—800

Beginning:

సారంగ. ఆదితాళం.

కోరినప్పుడె కాంతుని తెచ్చెననికోమలినమ్మితె స్తివి, వారిజనాభుండై నవర వెంక టేశుని, వాలాయముగ వానివిడిదికి తేవాల.

End:

త్యాగశింగపెరుమాళ్లదేవా, బాగుగాశాహేంద్రవినుతా, భోగముమీరి నీకుఅందు, వేగమెయిందువచ్చినదెభాగ్యమాయను.

Colophon: Nil.

S. పదములు. ౧౧౧.

R. అసమగ్రము. తప్పులుగలవు. వ్రాఁతచక్కనిదే. శైథిల్యగ్రంథపాతములు లేవు. ముఖపత్రమునదిట్లున్నది. "శాహమహారాజుకవిత్వం, పదాలు తెనుఁగులిపినా మయ్యవ్రాశింది. ఆకులు ౨౦౪. ఇనినెఆశ ౮ జిలుకాదు ౧౪ తేది ప్రవేశం."

---

467. వెంకటేశపదములు.

VEṄKATĒŚAPADAMULU.

M. 40; S—10×4½; Sheets—20; ll.—5–8; G—225.

Beginning:

యమునాకల్యాణి. ఆది.

తెలియాజెప్పరమ్మానా చెలువునికిమీరైననూ తెలియా, చెలిమితోవచ్చిననన్ను చెయిబట్టినసామీమా చెలువెంకటేశ్వరుడు చెలము జేసుకఉన్నాడు తెలియ.

End:

ఆదిమూలమని కరియనరక్షించిన వేదవినుతుడు చెలువ వెంకటేశ్వరుని, సోద రైనమంచి, శుకవాణీమీనాంబ, నీదుచిత్తమునాదుభాగ్యమనిన్ను గొలిచి నానమ్మా.

Colophon: Nil.

S. వెంకటేశపదములు.

R. సమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులుగలవు. గ్రంథపాతశైథిల్యములు లేవు. ఇది దేవనాగరిలిపిలో వ్రాయఁబడియున్నది.

This is a Paper Manuscript.

---

468. శాహజీయము.

SĀHAJĪYAMU.

B. 11628. S—18×1$\frac{1}{10}$; L—30; ll.—2-3; G—350.

Beginning:

నిన్నునమ్మినదానగాన, సామినిజమునాదుకన్నులాన, న, చిన్ననాటిచందాన, నిన్ను, చెనకుచుమడుపందుకొన, ఆనాటిదయనీకులేదా, చాలు, అవురనీకునా తోవాద, యిమానమునీసొమ్ముగాద, నా, మాటనీకువినరాదా.

End:

యిందుకుయింతియేమందు......సఖియూరో, కందర్పవెతలాను బొందించి నన్నెంత, కొంచపరిచెనె, మేలుమీారనన్నేలుకొన్న శ్రీచోళనాథుఁడుయాల మెంచక, పాలుమాలిఅల్లబాలానుగూడినన్నేలాడు, చొక్కనాథపాలా శాహేంద్రుండు, కొంచపరిచెనె, మంచివాండనిమెంచివుంటినెచంచలనేత్రి.

Colophon: Nil.

S. శాహజీయము.

R. అసమగ్రము. వ్రాఁతయొకవిధము. తప్పులతడక. శైథిల్యగ్రంథపాతములులేవు. గ్రంథకర్తృనామముగానరాదు. గ్రంథనామమునిర్దేశింపఁబడియుండలేదు.

---

469. శాహజీయము.

SĀHAJĪYAMU.

B. 11635; S—16×1$\frac{6}{10}$; L—7; ll.—4; G—50.

Beginning:

సకలశుభమంగళంజయమంగళం ॥ ప ॥ మంగళంతుభుజమహీ, పాలచంద్రునికి జయ, మంగళంభూలోకదేవేంద్రునికిని ॥ అ ॥ ధన్యునికిజయకలిత, జన్యునికి, సరసపా, జన్యునికినీదీపాంబజన్యునికినీ, మాన్యునికికలితధన, ధాన్యునికి శ్రితశైల, కన్యునికిరాజరాజన్యునికిని.

End :

సురట. ఝంపె.

పరరాజవరులెల్ల, పారగనుభీతిల్లి శరణాగతులనెల్లకరుణింపుచు, యిరవొంద ఏకరాజేంద్రవినుతుండుచోళ, ధరణిపాలక, తుళజనర పాలుండువేడ్క.

Colophon : Nil.

S. శాహరాజుమీఁదిపదములు.

R. అసమగ్రము. వ్రాఁతయొకవిధము. తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతములు లేవు. గ్రంథకర్తృనామము తెలియదు. గ్రంథనామముకూడనిదమిత్థమని నిర్దేశింపఁబడియుండలేదు.

---

470. శాహరాజసాహిత్యము.

ŚĀHARĀJASĀHITYAMU.

B. 11627; S—17×1$\frac{1}{10}$; L—75; ll.—2-3; G—500.

Beginning :

యంతకవశేకితేలంతబలముకలదనెడింతైనా తెలియవటే...........మనసు నవకటిమాటలవకటియా, * * *

పొసగగముస్నల్లపూర్ణేందువదనకై, దెసతప్పిచేకొన్నదనముచేరిచెను.

End :

మగువాతగవావగలుజేసేదిమేర, మగువానాతోయింతనగవానన్నెంచేది, తగవాయిందుకునేనగవయింతలోబిగువ, పలుకవేలనీకలుక, చెరకువిలు కాండుశరముల, చిలుకనామేనుఁలుక, కలికి, చిలుకలుపలికి, నాను......

Colophon : Nil.

S. శాహరాజసాహిత్యము.

R. అసమగ్రము. వ్రాఁతయొకమాదిరిది. తప్పులుగలవు. గ్రంథపాతశైథిల్యములు సూపట్టు. గ్రంథమునగ్రంథతత్కర్తృనామంబులుమృగ్యంబులు. త్యాగరాజు పేరుమాత్రముపలుమారునిర్దేశింపఁబడినది.

---

471. శృంగారపదములు.

ŚṚṄGĀRAPADAMULU.

B. 11632; S—$15\frac{7}{10}\times1\frac{1}{2}$; L—29; ll—3-4; G—348.

Beginning

మధ్యమావతి, ఆది.

సామిరారా, నేనీకుమొక్కే, సామీరారా, సామిరారాభోసలశ్రీ, శరభోజి రాజేంద్ర ॥ అ ॥ వలచినదాననురా, వలపునిలుపలేరా, వలరాయనిబారికి, వశముగాదు తాళరా.

End:

మంగళం భూలోకదేవేంద్రునకు, మంగళం తుళజన్నృపాలుకు, మంగళంయే కేంద్రవినుతునకు, మంగళంచంద్రమౌళీశ్వరభక్తునకు.

Colophon: Nil.

S. శృంగారపదములు. దీనశరభరాజు, శాహరాజు, తుళజరాజు అనువారల మీఁదఁజేయఁబడిన పదములుగాననగు.

R. సమగ్రము. వ్రాఁతమంచిదే. తప్పులుకుప్పలు. శైథిల్యగ్రంథపాతములుగలవు. గ్రంథాదినిదీనన్నపదములసూచీపత్రముచూపఁబడెను.

---

472. స్వరజతి.

SVARAJATI.

B. 11605-c; S—$14\frac{1}{10}\times1\frac{1}{10}$; L—65; ll.—4-5; G—800.

Beginning:

ఉశాని. ఆది.

రిగామాపామగరిరీ, మగరిగరిసరీసా, నిసరిరిసా. ఔరానాసామివినరా, వగలుతెలిసెలేరాచెనకకురా.

End:

తకఝుం, నిసగగ, నెనుతధిం, టనవో, చెలియరో, వినెవెయా, గరినిసా, తకిటతకత్రోం, గమతధింగిణతోం, ధరణిలో, సకలమునునే, తినచతురుడట, అలవాని.

Colophon : Nil.

S. స్వరజతి.

R. అసమగ్రము. వ్రాఁతచక్కనిది. తప్పులులేకపోలేదు. శైథిల్యగ్రంథపాతములు లేవనవచ్చు. గ్రంథాదిని "వీరభద్రయ్యస్వరజతి" అనియుంటవీరభద్రయ్య కర్తయేమోయనితోఁచెడి. గ్రంథలిపిలోనున్నది.

---

473. ఉషాపరిణయము.

USĀPARIṆAYAMU.

M. 316 ; 16×1½ ; L—46 ; ll.—8 ; G—1472.

Beginning :

శా॥ శ్రీకాంతాంఘ్రిసరోజసక్తమధుపంశ్శృంగారరత్నాకరం
శ్రీకంఠప్రముఖాఖిలామరగణస్తుత్య . దోర్విక్రమమ్ ।
లోకాభీష్టఫలప్రదానసురభూజంవిఘ్నసంహారకం
లోకేశస్తుతపాదపద్మయుగవిష్వక్సేనమాద్యంభజే ॥
"యేతీరుననంతేను" శ్రీకాంతా—శ్రీమహాలక్ష్మికి, కాంతా—నాయకుడైన శ్రీమహావిష్ణువుయొక్క.

* * *

క॥ ఏకథలయందుపుణ్య, శ్లోక . . . చెప్పఁబడుసూరిజనముచే
నాకథలుపుణ్యకథలని, యాకర్ణింపుదురుపెద్దలతిహర్షమునన్.
ఆతీరునపెద్దలచే ఆకర్ణింపఁబడిన.

ఆ॥ భాగవతముతెల్పిపల్కుటచిత్రంబు, శూలికైనతమ్మిచూలికైన
విభులచేతవిన్నంతకన్నంత, తెలియవచ్చినంతతేటపరుతు.

వ॥ అనియీతీరుశ్రీమహాభాగవతమునందుద్వాదశస్కంధములలోనున్న లలిత స్కంధముకృష్ణమూలమైనటువంటిదశమస్కంధమునందువుషాపరిణయమనం బరగినకథావిధసూత్రమేతీరుననంతేను.

* * *

End :

వ॥ అనియీవిధాన ద్వారకానగరము మహనీయ మరకతతోరణమండితస్తంభ సురభికుసుమమాలికాక్షతాలంకృతంబును, శంఖదుందుభిభేరీ మృదంగకలిత

ఘోషంబును, గలిగి, అతిమనోహరవిభవాభిరామంబైన ద్వారకానగరము ప్రవేశించి, కామినీజనులుకర్పూరనీరాజనంబులనివాళింపనిజమందిరంబు.... కాముండుపరమానందభరితుండై అనిరుద్ధ వుషాకన్యకలకు వివాహంబు సేయించి, ద్వారకానగరమందునెలకొనిసుఖాలనుండెను.

క॥ శ్రీకృష్ణు.................................

గైకొనియిహపరసౌఖ్యము, లాకల్పోన్నతివహింతురవనీనాథా.

Colophon: Nil.

S. ఉషాపరిణయము. యక్షగానము.

R. సంపూర్ణము. వ్రాతయొకతీరు. తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతములుగలవు. గ్రంథకర్తృనామముని ర్దేశింపఁబడియుండలేదు.

474–475. కపోతవాక్యము. (బలభద్రదాశి.)

KAPŌTAVĀKYAMU. (Balabhadradāśi.)

M. 368; S—16×1⅝; L—25; ll.—5; G—400.

Beginning:

క్షీరసాగరమందు శేషునిశయ్యమీద,

వేడుకచేరిపరవుగనున్న శ్రీనరసింహుదలతు.

* * *

ద్విపద॥ అట్టిశ్రీహరిపాదమాత్మలోవలను, పట్టిసేవింతునాభక్తవత్సలుఁడు

సోమయబసువని...మీర, ప్రేమతోబలభద్రుపేరొనరించి

కరుణతోమన్నించిగారవంబునను, వరమిచ్చెనొకమహావాక్యమూహించి

* * *

పక్షులుచేసినపరవుపకార, మే...గానంబుగానెల్లవారలకు

కప్పరచెన్నుండికథతనపేర, చెప్పమన్నాడిట్టిచరితమంతయును.

End:

క॥ కడలేనికర్మవారిధి, కడవెళ్లఁగనింతలేకకళవెళపడుచుఁ

పొడగంటినిన్నుకన్నుల, కడగంటనుకరుణజూడుకప్పరనిలయా,

మధ్యనడలూ. అనియీాకథాసితి.

అఖిలలోకములందువినుతికెక్కినజగద్విఖ్యాతుపేర

*   *   *   , చెలువొందుకర్పరచెన్నునిపేరన్.

హరిదాసుఁడనంగమదినిమించి, మరుఁడన్న భాతినిమహిం వెలయువానిన్.

Colophon:

సోమయసోముకుశుభగుణాన్వితయైన, భామమల్లాంబికకుపట్టియైన

ధరవెలయుబలభద్రదాశిచెప్పెనుయీ, చరితంబుకర్పరచెన్నునిపేరన్.

S. కపోతవాక్యము.

R. సంపూర్ణము. వ్రాఁతమంచిదే. తప్పులుగలవు. శైథిల్యముగలదు. గ్రంథపాతములుసూపట్టు. విశేషములుదాహృతములవలనందెలియుఁడు.

This work is Kapōtavākyamu by Balabhadradāśi, son of Sōmaya and Mallāmbika and is dedicated to Karpara Cennu.

475. M. 369 $13\frac{1}{2}\times1\frac{1}{4}$ 40 అసమగ్రము.

R. పూర్వగ్రంథమునకునుదీనికినిపాఠభేదములుకన్పట్టుచున్నవి.

476–477. కిరాతార్జునీయము. (శంబరధరుఁడు.)

KIRĀTĀRJUNĪYAMU. (Śambaradhara.)

M. 190; S—$14\times1\frac{1}{4}$; L—15; ll.—7; G—480.

Beginning:

ఉ॥ శ్రీనగజాతజాహ్నవియుచీటికిమాటికివాదుచేయగా
మానకయిద్దరంఘుళ్లకుమ్రొక్కవమ్రొక్కుచునల్కదీయగా
మేనకపుత్రినంగమునమేదినిగంగనుమౌళినుంచిన
న్మానమొనర్చుశంభుఁడొలిమాకునొసంగుతమీప్సితార్థముల్.

వ॥ అనినుతియించి యీాకృతికధీశ్వరుఁడగు యాజగదీశ్వరు నేమని వినుతింపుచున్నారు.

ఆట తాళం.

నిత్యనిర్మలమోహనాంగానిగమసాంగాసంతతసత్యజనాంతరంగాశంభులింగా,

*   *   *

End:

వ॥ అనిమంగళతూర్యంబులు మ్రోయగా చనుదెంచి అన్నకు సాష్టాంగంబుగా వించి తమ్ములనాలింగనంబున గారవించి సహృదయుండై వనవాసాజ్ఞాతవాసంబులు నిర్వర్తించి, అనంతరంబున క్రోధపాపాత్ములగు దుర్యోధనాది యోధులదును మాడి శ్రీకృష్ణసహాయంబున నభయులై ధర్మరాజును పట్టాభిషిక్తునింజేసి సకల భోగభాగ్యంబులనుభవింపుచు, ప్రత్యూషబహుళతిమిరాదిత్యుఁడు సత్కీర్తి భారతిసన్నిభ సత్ప్రత్యులన్మతివ్రతుఁడు హరినిత్యుడ నాగాంబయప్పని బ్రియమెస గను సుఖంబుండిరంత.

ద్వి॥ అనియిట్లు సకలలోకాధీశు పేర, వినుతసమ్మతివంద్యు విశ్వేశు పేర
పురణింపు పురగంపు భూషణు పేర, గిరిచెమ్మరసనశృంగారుని పేర
వాణీశవినుతగీర్వాణేశు పేర, యేణాంకధరుఁడైన యీశ్వరు పేర
ఫాలలోచన సత్యపాలుని పేర, లీలతో శ్రీశంభులింగని పేర.

Colophon:

అంకితంబుగ బొమ్మలాటశాసనుఁడు, పొంకమా ఘనకావ్యభూషణుఁడైన
సంబయ్యతమ్ముడు సరసుఁడొనట్టి, శంబరధరుండు ప్రశంభుని పేర
నెనయంగరచియించెనిదిలోకహితము, ఈచరిత్రంబు ధాత్రీశులసభల
ఆచంద్రతారార్కమైయొప్పగాత.

R. సంపూర్ణము. వ్రాఁతలోఁదప్పులుగలవు. గ్రంథపాతశైథిల్యములు లేవు. దేవ నాగరిలిపిలోనున్న నెం. 477 గ్రంథమునీగ్రంథముస్వల్పములగు పాఠభేదము లతోఁదుల్యముగనున్నవి. కాని దేవనాగరిలిపిగ్రంథములో కర్తృనామము లేదు. లేకున్నను శంబరధరుఁడేకర్తయని గ్రంథతౌల్యము నిర్ణాయకమగుచున్నది.

This work is Kirātārjunīyamu by Śambaradhara, the brother of Sambhayya. The name of the author is, however, not to be found in No. 477 which is in Dēvanāgari Script and which agrees with this to a great extent.

477. M. 21 $9 \times 4\frac{1}{4}$ 28 దేవనాగరిలిపిలోనున్నది. సమగ్రము.

This is on Paper and is in Dēvanāgari Script.

---

478. కృష్ణవిలాసము.

KṚṢṆAVILĀSAMU.

M. 383; S—16×1¾; L—30 (29–59); ll.—4; G—360.

Beginning:

శ్రీమించుప్రియురాలుచిలుకభరంబున, ముడిచినపుష్పులుముడుచుజాణా
ననువొంద వెడమాటలాడీవిప్రుని వెల, కొమరెనుగూర్చినకోడగీడు
కరమొప్ప వేయుదలల్ కదలునిద్దపుబొన్పు, నెమ్మితోపవళించుపుట్టిభోగి
కడ...రనుదుటిపైకమ్మకస్తూరి, నెలవంకనామంబుదీర్చువన్నెకాడు
వరకవరసుతామనోహరసరసరోచి,కాంతిమృదుగంధవాహనాశాంతరాళ
రంగమందిరసంస్థాయిరంగశాయి, యెలమితోడనభీష్టములిచ్చుగాక.

వ॥ అనికృతిరచనాపరుండైనజగదీశ్వరుండగు వెంకటేశ్వరునియేమనికొనియాడు
చున్నాండు.

త్రిపుడ॥ చుట్టుకైదువువిల్లుకరమునచుట్టుబూనినవానిబంగరు. * *
చారుతరగుణనిధికిశ్రీరంగపతికిఁ.

వ॥ అంకితంబుగానాయొనర్పంబూనినకృష్ణవిలాసంబునకథాక్రమంబెట్టిదనిన.

జంపెతాళం.

శివతరగృహాజ్వలముశ్రీవిహారస్థలమునవవత్ససంకులమునందగోకులము.
* * *

End:

వనితయొక్కతెయలసిగ్రాలగామాధవుఁడు,వనరంగతనభుజమువోతగావించె
కొమ్మయొక్కతెదప్పికొనియున్నవిభుఁడు,
కెమ్మోవిదేనియల్ నెమ్మితోనొసఁగుఁ.
వనితయొక్కతెబడలికనుజూచినకృష్ణు, తనువుగానపుడుగంధంబుపైనలదెఁ
........................., సురటిగొనివిభుమువిసరెన్.

క॥ ఈలీలరాచకేళిని, లోలనుఁడై శౌరిగోప.........
......................., డెననవరతంబునూ.
అనిగోపికామనోహరుని పేర, త...................

తమణికౌస్తుభాభరణుని పేర, తపనకోటిసహస్రధాముని పేర,
తపనీయమగురంగ.........................

Colophon :

అంకితంబుగ వేంకటాధిపుపాద, పంకజముదయుగ భ్రమరాయమాన...
కరతిమ్మయదండనాథ, తనుశంభుఁడుఆప్రధానుండు
ఖచితసమస్త........., ఆచతురాబ్ధినేలావనియందు
ఆచంద్రతారార్కమైయొప్పగాత.

S. కృష్ణవిలాసము. యక్షగానము. కృష్ణునియొక్క లీలలన్నియునిందువర్ణితములు.

R. సంపూర్ణము. వ్రాఁతయొకవిధము. తప్పులతడక. శైథిల్యముమెండు. గ్రంథపాతములులేకపోలేదు. కవినామమునుగూర్చి సంశయింపవలసియున్నది. గద్యయందుఁదిమ్మయదండనాథయనియున్నది. కావునసదికవినామమైనట్లు తోఁచును.

It is doubtful whether the expression 'Timmaya Daṇḍanātha' in the Colophon represents the name of the author.

479—480. గరుడాచలవిలాసము. (ఓబయమంత్రి.)

GARUDĀCALAVILĀSAMU. (Ōbayamantri.)

M. 259; S—16×1¼; L—29; ll.—4; G—444.

Beginning :

శ్రీరామచంద్రాయనమః.

క॥ శ్రీగరుడాచలదేవుం, డాగమవేద్యుండుదురితహరుఁడున్నృసింహుం
డాగజవరదుండనిశము, బాగుగమముబ్రోచుసత్కృపామతితోడన్.

వ॥ అనిమరియు ద్దేవతాసార్వభౌమునేమనికొనియాడుచున్నాఁడు.

సౌరాష్ట్రి. ఆటతాళం.

పటలజగదాధారయగణితభవవిదూరా,నరహరి, చటులదైత్యవిదారగరుడాచలవిహారా, భూరికరుణాసారమతివిస్ఫుటవిచారా, కేశవా, చారుసత్యాచారగరుడాచలవిహార, ప్రకటమునిమందారవిశ్వంభరశరీరా.
మురహరి॥ సకలలోకాచారగరుడాచలవిహార. మరిన్నెటువలెనూ.

End:

సత్యమూ ర్తియనంగగరుడాచలమునందూ, నిత్యనిరుపమవై భవంబులనెగడు

చుండెన్ ॥ ద్విపద ॥ కాంభోది ॥

అనినసాసకలలోకాధీశుపేర, వనజభవామరవందితుపేర

కరివరదునిపేరకమలాత్మపేర, పరమాత్ముపేరవిశ్వాంబరుపేర.

* * * , హరిపేరగరుడాచలాధీశుపేర.

Colophon:

వన్నెకెక్కనసందవరశాసనుండు, చిన్నమాంబాగర్భసింధుచంద్రుండు

దినకరతేజు......హివోబ, ఘనునివోబయమంత్రికవివరేణ్యుండు

గరుడేశ్వరునిపాదకమలంబులకును, పరమభక్తినిసమర్పణముపూజింప

విరచింపనీకథవిఖ్యాతివెలయు, ధరణినాచంద్రతారార్కంబుగాను.

S. గరుడాచలవిలాసము.

R. సమగ్రము. వ్రాలుచక్కనివి. తప్పులులేకపోలేదు. శైథిల్యముస్వల్పము. గ్రంథపాతమునల్లే.

480. M. 260 $10\times1\frac{1}{4}$ 30 సమగ్రము.

R. ఈప్రతితుదిని "యాదిసంయమమాత్రేణ కథం ముక్తస్స్యాన్న తావన్మాత్ర" అనిప్రారంభించివ్రాయఁబడినసంస్కృతగ్రంథము 2 పత్రములలోనున్నది.

తుదినిట్లుగలదు. రక్తాక్షినామసంవత్సరంమార్గళినెల ౨౫-వతేది గరుడాచలవిలాసపుస్తకంవ్రాశినదినందిమండలం అప్పళరాజు వ్రాశినగరుడాచలపుస్తకంసంపూర్ణం."

The scribe's name is Nandimaṇḍala Appalarāzu.

481-482. జానకీపరిణయము.

JĀNAKĪPARIṆAYAMU.

M. 293; S—$15\times1\frac{1}{2}$; L—27; ll.—5-6; G—567.

Beginning:

శా॥ శ్రీకాంతాకుచకోరకములన్ నాకోకప్రతి......చలుం

జోకల్ మించినతేటిగుంపులనగాశోభిల్లులక్ష్మీశుఁడా

సాకేతాధిపుఁడిచ్చుమాసకలైశ్వర్యస్వభావోన్నతుల్

వ॥ అనికృతిరచనాపరుండగునాశ్రితజనపోషకుండును నైనదశరథకులభూషణుం డైనరఘుపతిని యేమనివినుతింపుచున్నాండూ.

ఏకతాళి.

ఖగవాహనుండగుఖగసుతపతియగుఖగసుతుంబ్రోచినఘనుఁనిదలంతుఁగా
ఉగ్రతగాసురనిగ్రహమునకై ఆగ్రహించుభరతాగ్రజుగొలుతుఁగా
దారుణదానవవారణములకును, ఘోరమృగేంద్రవిహారునిగొలుతుఁగా.

End:

రామధ్యానాలు-శ్లోకాలు.

శ్రీరామాశ్రితపారిజాతకరుణాసింధోరఘూణాంపతే
గోవిందాచ్యుతకృష్ణకేశవహరేనారాయణశ్రీపతే।
వైకుంఠామరవల్లభాంజనయనానందాంకిత...సహో
సహోథియ...హృదయాంబుజెగుణనిధేసీతాపతేపాహిమామ్ ॥

Colophon:

వేడుకశ్రీరామవిభుసత్కరుణ, కమనీయశబ్దార్థగౌరవృత్తి
నవరసాలంకారరమణీయసరణి, పరగినజానకీపరిణయంబునిదె
కరమరుదగుయక్షగానంబుచేసె, సరసులునుతిచేయచాలంగవెలయ
ధరణినాచంద్రతారార్కంబుగాను.

S. జానకీపరిణయము.

R. సంపూర్ణము. వ్రాంత యొకతీరు. తప్పులకుప్ప. శైథిల్యము మెండు. గ్రంథపాతము కొద్ది. కవి యెవఁడో తెలియదు. కానితుదిపత్రముననిట్లు వ్రాయఁబడెను:—
"తిమ్మయ్యవ్రాశిన సీతాకళ్యాణంపుస్తకం."

482. M. 371-a $13\frac{1}{2}\times1$ 9 అసమగ్రము.

---

483. * నౌకాచరిత్రము. (త్యాగరాజస్వామి.)

NAUKĀCARITRAMU. (Tyāgarāja Svāmi.)

M. 697 $14\frac{1}{2}\times1\frac{3}{8}$ 19 గ్రంథలిపిలోనున్నది. సమగ్రము.

---

484. పారిజాతము—బాలింతకథ. (చెంగల్వరాయ?)

PĀRIJĀTAMU—BĀLIṄTAKATHA. (Ceṅgalvarāya ?)

B. 670; S—$8\frac{3}{4}\times1\frac{1}{2}$; L—6; ll.—7; G—90.

Beginning:

క॥ శ్రీకృష్ణునిజననంబును, నీకృపచేరచనసేతునింగిచెలంగ౯
యాకృతిశుభమొసగుముల, ప్రాకృతకైలాసవాసరాజివిలాసా.

వ॥ అవధరింపుమవ్విధంబునసూతుఁడుశౌనకాదితపోధనులకెఱిగించినప్రకారంబున
పారాశర్యపౌత్రుండుదెలిపినవినిపార్థివపౌత్రుండిట్లనియె.

కేదారగౌళ. త్రిపుట.

ఏవిధంబునహరిజనించెనుయదుకులంబుననూ, భవహరంబుగతత్ప్రకారము
భ్రాంతిగావినగోరితినినే॥యే॥ దేవకీవసుదేవులకుబలదేవసహితముగాజనించి
నభావమేమోవినగవలయునుపరమమునినాథా॥యే॥ యెంతభక్తినితలచికోల
చినమెరుకగాకుండాది విష్ణువుభ్రాంతియై దేవకీదేవికిపట్టియైహరిబుట్టెనంటివి
॥యే॥ వుల్లమలరగగర్భచిన్నెలుయువిదయేమిధరించెవెన్నెలఅల్లరేపల్లెవాసు
విత్పల్లముగగోపాలకుండై.

క॥ అనవినిశుకయోగిట్లని, యెనువసుదేవుండుదేవకీసహితుండై
మునుఘనతపమొనరించెను, అనవింటివెహరియువారికవ్వరమిచ్చె౯.

వ॥ తత్ప్రకారంబుకై క్రూరాత్ముండైనకంసనియోగంబునజ్ఞానగారంబుననుండిహ
రిభక్తిమత్తచిత్తుండైయున్నయయ్యవసరంబున,

క॥ గర్భంబుదాల్చితానొక, యర్భకునింగాంచెకంసుఁడాగ్రహముగ
నిర్భాగ్యుఁడగుచుద్రుంచెనునా, యర్భకులన్వేరువేరనార్గురికిన్క౯.

End:

తే॥ దీనమందారకరుణించుదేవదేవ, శరణుకావవెపన్నగశాయివరద
తప్పులెన్నకననుబ్రోవుధవళనయన, రావెరక్షింపుటకుదిక్కునీవెకావె.

వ॥ అనినుతియించినయవసరంబునకోటిసూర్యప్రకాశుండును శంఖచక్రమలాలం
కృతుండునుపీతాంబరధరుండునై దేవకీగర్భంబువెడలిబాలుని విధంబుననుండె
నంత, చెలులుమజ్జనాదికృత్యంబులొనరించిబాలుతొట్లనుంచిలాలిపాడికథా
ర్థయెటువలెను.

జోజోకమదశిక్షణా, జోజోమృగరాజమధ్య, జోజోకృష్ణా, జోజోపల్లవకర
పద, జోజోపూర్ణేందువదనజోజోయనుచుఁ.

Colophon : Nil.

S. బాలింతకథ. దీన దేవకీదేవి బాలెంతతనమును గూర్చి చెప్పబడు.

R. సమగ్రము. వ్రాఁతచక్కనిది. తప్పులు లేవు. శైథిల్యము లేదు. గ్రంథపాతముం జూపట్టదు. ఈ గ్రంథపు ముఖపత్రమున "పారిజాతము" అని పేర్కొనఁబడినది. కావున నీప్రతియందున్న బాలెంతకథమున్నగువానికిఁ బారిజాతము ముఖ్యనామమైయుండును. 484, 485, 486, 487, 488 నెంబర్లుగల కథలందవాంతర విభాగములుగాఁ దెలియునది. గ్రంథకర్తృనామము గన్పట్టుటలేదు. ఈప్రతిలోనుండుమరికొన్ని కథలు వ్రాసిన "చెంగల్వరాయఁడే" యీగ్రంథకర్తయునై యుండును.

This work, Pārijātamu by name is a collection of five works, namel, No. 484 Bālintakatha, No. 485 Gollakatha, No. 486 Yerukalakatha, No. 487 Rādhakatha and No. 488 Satyabhāmakatha. Ceṅgalvarāya of the Vijayanagara dynasty, who is mentioned as the author of some of the works included in this collection, may also be the author of the other works.

---

485. గొల్లకథ. (చెంగల్వరాయ)

GOLLAKATHA. (Ceṅgalvarāya.)

M. 670-a ; S—$8\frac{3}{4}\times1\frac{1}{2}$; L—15 ; ll—7 ; G—225.

Beginning :

శ్రీరాయపురమేలి చెలఁగు శ్రీహరికి, నారూఢిగణనాథునకు వాణికెలమి
నలుఁవొందగా విజయనగరవంశజుఁడు, రసికత చెంగల్వరాయాహ్వయుండు
అసమానమగు దేవతానుగ్రహమున, కరమరితో గొల్లకథ రచియించె
సరసులు వినుఁడింక జవ్వనియొకతె, వలనొప్ప రేపల్లెవాడలోనుండి
చెలువుల మేల్బంతి చిత్తజు దంతికలికి చిలుకలకొల్కి కమ్మపూముల్కి
కులుకుముద్దులగుమ్మ గొజ్జంగిరెమ్మ.

End :

ద॥ ఆట॥ విడువరా కొంగు విడువరా విడువరా నా కొంగు తడబడినా పైనిబడరా

కురామారుబాసాలవాడవు ॥ విడువరా ॥ విడువనేకొంగువిడువనే, విడువనే
నీకొంగునొడిసిపట్టితిననిర్ఘుడిపించెవాగొల్లచానరో యింక ॥ విడువనే ॥
క॥ ఇందరుచూడగమరిమరి, పొందుగనాకొంగుబట్టిపోరాడినబల్
నిందలునీపై జెందును, నందుననీకేమిఫలమునరుముకొండా.

Colophon: Nil.

S. గొల్లకథ. దీననొకగొల్లభామవృత్తాంతంబువర్ణింపఁబడియె.

R. సమగ్రము. తప్పులులేకపోలేదు. వ్రాలుచక్కనివి. శైథిల్యగ్రంథపాతములు గన్పట్టుటలేదు. ఇదిపారిజాతములోనిగొల్లకథ.

---

486. యెరుకలకథ. (చెంగల్వరాయ.)

YERUKALAKATHA. (Ceṅgalvarāya.)

M. 670-b; S—$8\frac{3}{4}\times1\frac{1}{2}$; L—16; ll.—7; G—240.

Beginning:

క॥ ఇలవిజయనగరవంశో, జ్వలుఁడగుచెంగల్వరాయజనవరుఁడెలమిఁ
లలితోక్తులయెరుకులకథ, తెలియఁగఁజెప్పెనునృసింహదేవునికరుణఁ.
ద్వి॥ అంతసత్రాజితియలరులవిల్తు, డెంతయుబాధింపయిచ్చలోబ్రహ్మ
దేవునిచేతగాదెలిసిచింతింప, ఆవేళనలువనిజాంగనబిలిచి
కొమ్మరోవేవేగకొరవంజివేష, మిమ్ముగాధరియించియేగియాసత్య
భామినీమణిమనోభావంబుదెలిపి, రమ్మనసప్పుడారాజీవభవుని
సమ్మతివీడ్కొనిసరగునవెడలి, కులుకుముద్దులగుమ్మగొజ్జంగిరెమ్మ.

* * *

End:

దర్వు॥ ఏమిదెల్పుదునేఓలలనాయేమిదెల్పుదునేయేమిదెల్పుదునేపరభామలమర
గినాడుమరుకేళిగలయుడు ॥యే॥ చిటుకుమంటేకోపమే, అతనితోనెటువలెని
వేదింతునేమటు మాయదైవముమత్సరించేనేమోకటికి కోటరికముగానామె
నాబ్రతుక...లువపాలికరిగె.

ఆ॥ యెరుకచెప్పినట్లుయెలనాగపలుకుల, చందమెల్లయెరిగిసత్యభామ
హర్షమందెనపుడునయ్యబ్జముఖిమోము, వెలసెరాహుముక్తవిధునిబోలి,

Colophon : Nil.

S. మొరుకలకథ. ఇద్దాన, శారదాదేవినలువయానచొప్పునసత్యభామకెఱుకచెప్పుటప్రతిపాదింపఁబడు.

R. సమగ్రము. వ్రాఁతచక్కనిది. తప్పులులేవనవచ్చు. శైథిల్యమల్పము. గ్రంథపాతములేదు. ఇది పారిజాతములోని మొరుకలకథ.

---

487. రాధకథ. (చెంగల్వరాయ ?)

RĀDHAKATHA. (Ceṅgalvarāya ?)

M. 670-c ; S—8¾×1½ ; L—12 ; ll.—7 ; G—180.

Beginning :

విరిబోఁడివిన వెనావృత్తాంత మెల్ల, స్థిర మైనయమునానదీతీరమునను
కలదమ్మసకలభాగ్యములచెన్నొంది, వలనొప్ప రేపల్లెవాడయనంగ
ఆనగరమునకునధిపతినందుఁ, డానందుఁడునునాకుఅన్న గావలెను
మాయన్న కొడుకమ్మమదనగురుండు, బాయకనేవానిబాల్యాననుండి.

* * *

దరువు॥ వద్దికనిద్దరము, నిలుఁవుటద్దమునీడజూచినుద్దులదేలించివానిముద్దుపెట్టుకుందునమ్మా, యేమిసేతునమ్మా, వోయమ్మలార, యేమిసేతునమ్మా, తెప్పునచారవికెముడివిప్పినాపాలిండ్లమీాద, పుప్పొడిచేగొట్టివాడుగుప్పించిపుప్పొంగునమ్మా ॥ యేమి.

End :

దర్వు॥ రావేనాచక్కనిరాధికా, నన్నురక్షింపగదవోయిమాధవా, మ్రొక్కేనే చక్కనిరాధికా, నీవుదిక్కనియున్నారమాధవా, వలపునిలుపలేనేరాధికా, నన్నుకళలంటికూడరమాధవా, ముద్దైనబెట్టవేరాధికా, నిన్నువద్దంటినటవోయిమాధవా, నిన్నికనెడబాయరాధికా, నమ్మియున్నారనరుకూరికేశవా.

వ॥ ఇవ్విధంబుహోరాధాహోకృష్ణాయనిగాఢాలింగనంబులు చేసుకొనిసుఖాసీనులయికూర్చున్న సమయంబునసత్యభామవచ్చేవిధంబెటువలెనూ.

Colophon : Nil.

S. రాధకథ. ఈగ్రంథమున రాధామాధవులపొలయలుకయుసమాగమంబును సత్యయాగమనంబునుంగలవు.

R. సమగ్రము. వ్రాలుచక్కనివి. తప్పులు లేకపోలేదు. శైథిల్యమల్పము. గ్రంథ పాతముగూడనస్లే. దీనగ్రంథకర్త్రునామంబు గానరాదు. ఈప్రతియందుఁగల కొన్నిటికిగ్రంథకర్తయనివ్రాసికొనియున్న "చెంగల్వరాయఁడు" దీనికిఁగర్త కానోపుననితోఁచెడి. ఇదిపారిజాతమునందలి రాధకథ.

---

488. సత్యభామకథ. (చెంగల్వరాయ?)

SATYABHĀMAKATHA. (Ceṅgalvarāya ?)

M. 670.d ; S—8¾×1½ ; L—32 ; ll.—7 ; G—480.

Beginning :

చెలులారవినరమ్మ చెప్పెదనాదు, కలతెరంగెల్లసాకల్యంబుగాను
సిరిమించుమాతండ్రిస్థిరతరంబుగను, తరణితోస్నేహంబుతగనాచరింప
అతఁడుశమంతకమనురత్నమొకటి, హితవుతోమాతంఢ్రికిచ్చెనిచ్చినను
అదితెచ్చితనయింటనర్చింపుచున్న, మదనగురుండునామణివచ్చియడుగ
అతిలోభియైయివ్వడాయెమాతండ్రి, ముదముతోనితనితమ్ముఁడుప్రసేనుండు
మమతతోనాదివ్యమణిధరియించి, విమలుఁడైయడవికివేటబోయినను.

*　　　*　　　*

ఆ॥ ద॥ ప్రాణనాథునిజూపరమ్మ, వోయమ్మలార, ప్రాణ; చానలారసుమబాణుని వేదనమానజాలదయఁబూనినేడునా, ప్రాణ.

End :

మంచిదికానీ వెరుక్మిణీ, వేలువంచావేలెసత్యభామినీ, నాసరిదానవరుక్మిణీభా మినీసారివారిలోదెలుసుకో, గద్దారితనములువిడువవె, భామసుద్దూలకే మాయెవేగదె, కొంచాపుగుణములుమానవే, నీకొంచాపువగలెల్లవిడువవే, కయ్యానికొచ్చినవిధమేమి, నీగయ్యాళిసుద్దులభయమేమె.

*　　　*　　　*

జాతికొద్దిమాటలాడవే, అక్కనీతిగాదునోరుమయ్యవే, మంచులవారివే రుక్మిణీ,నీవిందారిలోనిజముచేసుమీ,చేతులుదిప్పాకెరుక్మిణీమాతులుదిప్పాకె భామినీ.........కృష్ణునిసేవజేసియుందామా.

Colophon : Nil.

S. సత్యభామకథ. సత్యభామవృత్తాంతమిందుజెప్పఁబడు.

R. అసమగ్రము. వ్రాఁతయందమైనది. తప్పులుగలవు. శైథిల్యముగలదు. గ్రంథపాతముంజూపట్టు. గ్రంథకర్తృనామముగన్పట్టుటలేదు. ఈప్రతిలోనికొన్ని గ్రంథములకుఁగర్తయగు చెంగల్వరాయఁడే, యీగ్రంథమునకుఁగూడ కర్తగానోపు. ఇది పారిజాతములోని సత్యభామకథ.

489–493. భీమసేనవిజయము.

BHIMASENAVIJAYAMU.

M. 321 ; S—$16\frac{1}{2}\times1\frac{4}{8}$; L—30 ; (210—240) ll.—4-6 ; G—744.

Beginning :

సీ॥ శ్రీదేవియురమునభూదేవిమూపున, చేర్చివర్తించుదాక్షిణ్యశాలి
బహువిధాలంకారపరిపూర్తిచేనంద, మైవన్నెకెక్కుకల్యాణమూర్తి
జగన్నాథుఁడైసంతతోత్సవముల, వలనొప్పుశాశ్వతవైభవుండు
తనపాదసేవకతతిమతంబెడలించి, బాగుమించినలోకబాంధవుండు

తే॥ కమలసంభవపాకశాసనాది, మానిమాణిక్యదేదీప్యమానచరణ
తోయజుండగువెంకటరాయఁడెలమి, నిష్టార్థసిద్ధిగావించుగాక.

వ॥ అనికృతిరచనాపరుండగువెంకటపతినేమనికొనియాడుచున్నాండూ.
......శ్రితసురమునిపాలాశ్రీలోలాశతముఖమణిమేచకఘనలీలా.

* * *

వ॥ మరియునద్దేవతాసార్వభౌమునినేమనికొనియాడుచున్నాడూ.

జంపె॥ కలవానితోపొందు, గలవానిసతివినుతి, గలవానిమంచిసిరిగలవాని గొలుతున్.

* * * *

జంపె॥ అననేయులమేల్మంగయెద నెపుడు నెసగంగఘనతతో నుండు వెంకటరాయనికిని.

వ॥ అంకితంబుగానాయొనర్పంబూనిన భీమసేనవిజయంబును యక్షగానంబునకు కథాక్రమంబెట్టిదనిన.

లఘుశేఖరతాళం॥ హరిపురంబునకు బిడుయక్షనగరమునకుజోడు, బెరసిమెంచగగూడుసిరుల నెప్పుడుమీనుపీండూ.

End:

అనిరమాధిపు పేరనగధీరు పేర, దనుజాధి పేరనందకధరు పేర
సురరక్షు పేరకౌస్తుభవక్షు పేర, కరిపోషు పేర శ్రీకరవేషు పేర
వనమాలి పేర సేవకపాలి పేర, ఘననిభు పేర వెంకటేశు పేర.

Colophon :

అంకితంబుగా వెంకటాధీశుపాద, పంకజయోగమదభ్రిమరాయమాన
మతియుతశ్రీరామమంత్రిగర్భాబ్ధి, శీతకరవాగ్వి...తశేషభాశేష
మనసిజాకారతిమ్మయదండనాథ, తనయమంత్రికృతంబై తనర్చుసుజనసం
స్తుత్యభాసురభీమసేనవిజయ, కావ్యములోకవిఖ్యాతమగుచు
నాచతురాబ్ధివేలావనియందు, నాచంద్రతారార్కమై యొప్పగాతా.

S. భీమసేనవిజయము. యక్షగానము. పాండవు లజ్ఞాతవాసమునవిరటుని పట్టణమున నున్నతఱిని భీమసేనుఁడు కీచకోపకీచకులసంహరించుటదీనవర్ణింపఁబడు.

R. సమగ్రము. వ్రాఁతయొకతీరు. తప్పులకుప్ప. శైథిల్యములేదు. గ్రంథపాతములు లేవు. గ్రంథముతుది నిట్లున్నది :—

"వ్రాలాశేశ్రఖలుతప్పలు, చాలంగలవేను శెప్పసంగతు లెరుగం
గేలింబెట్టకనప్పక, పోలంగాదిద్దిరయ్యబోధజనులారా.
విభవనామసంవత్సర ఆషాఢ పున్నలు భీమశేనవిజయం పూర్వప్రతినున్న
క్రమానచరికొండపెద్దిరాజుస్వహస్తంతనకువ్రాసుకొనెను.
పూవులుకొప్పునందురిమిపొందుగగౌనశియాడుచుండగా
జేవునజంగచాచివొకచాతనురోకలిబూనివొయ్యన
నవ్వుమోఘంబుతోడతననంట్టనుబాడుచునాథుచూచుచుం
సువ్వియసువ్వలంచునొకసుందరిబియ్యముదంచెముంగిటన్."

గ్రంథాదినిట్లున్నది. "దుందుభిసంవత్సరఫాల్గుణమా సం చెరకు వెంకటార ణప్పకొమారుడు రాశినపుస్తకం."

The Scribe's name is Peddirāzu.

490.	M.	322	15×1¼	17	సమగ్రము.
491.	,,	323	17×1½	21	అసమగ్రము.
492.	,,	324	10×1	25	,,
493.	,,	21-b	9×4¼	24	దేవనాగరిలిపినున్నది. సమగ్రము.

R. 490. దీనియందు గ్రంథకర్తృనామమిూక్రిందివిధముగానియ్యఁబడినది :—

"మనిసిజాకారుతిమ్మయదండనాథ, తనయుడక్కయసత్కృతంబై తనర్చు."

ఈప్రతికిని యితరములకును పెక్కులు పాఠభేదములు గానవచ్చుచున్నవి.

493. This is a Paper Manuscript.

---

494. వాసంతికాపరిణయము. (వెంకటాద్రి.)

VĀSAṄTIKĀPARIṆAYAMU. (Veṅkaṭādri.)

M. 678; S—16×1½; L—20; ll—5-6; G—400.

Beginning :

శ్రీమించుకర్ణాటసింహాసనంబున, బరగియు హోబలప్రాంతమునను

చెలగికో.........గుళదూర్తి, యని పేరుగలయగ్రహార మొకటి

కలితవిద్వజ్జనకంఠీరవులనాతవేద, ...త

యజనాదిషట్కర్మభజనాదిపరులచేత, నిరతసదాచారనిధులచేత

తే॥ నెనసిత్రొరగంటినరసరాజేంద్రదత్త, మగుచు వెల.........గను.

జంపె॥ ఆయగ్రహారమునలరుచును క్రాంజవంశాయతుండై తిరుమలార్యుండు ప్రబ

..............ణికియాత్మజుండగుచు...విఖ్యాతమునప్రబలెకొండార్యుండు

భువిని. ఆకొండుభట్లకున.........శైకశ్రుతుఁడుసింగరిభట్లుపుట్టె.

తివుడ॥ అతనికినిసరసాగ్రగణ్యుండతుల శాస్త్రవిశ......ణీధ్యుఁడుకొండుభట్లు

ధ్దయించెమహిని, ఆసుధీరత్నమునకునులింగాంబికకుసంజ.............గణి

వెంకటాద్రికవీశ్వరుండు. సుకవిజనవందనవిలోలుండునుకవిజనదుర్మదవిషలుండునకలలక్షణలక్ష్యమర్మవిశారదుండు సాహితీవిద్యాప్రచండుండునరసగానకళాప్రవీణుండు శ్రీహరిపదాంభోజయుగసంసేవకుండు. ఏతాదృశగుణవిశిష్టుండైనయీ వెంకటాద్రికియొక్కనాటిరాత్రిసమయంబున.

*　　　*　　　*

వ॥ ఇట్లుస్వప్నమునవచ్చి మదంకితంబుగానొక్కయక్షగానంబు రచియించుమని యానతిచ్చినయతఁడు గ్రక్కునసంతోషభరభరితుండై యీయక్షగానరచనకుద్యుక్తుండై తనయిష్టదైవంబైన వెంకటాచలపతిని కవీశ్వరుండేమనివర్ణింపుచున్నాఁడు.

*　　　*　　　*

క॥ కాకవితారచనాపర, కాకవితానములనొరయకాకవితతికే
కాకవితాసర్వజ్ఞుల, కాకవితారచననొరయనర్హంబగునే.

వ॥ అనియిష్టదేవతాప్రార్థనంబును సుకవిజనసంస్తవనంబునుకుకవిజన నిందనంబునుగావించికృతిభర్తయైనవెంకటభర్తనుకవీశ్వరుండేమని వర్ణింపుచున్నాఁడు. షష్ఠ్యంతాలు.

*　　　*　　　*　　　ఖరదితిజహాతికివెంకటశైలపతికి.

వ॥ అంకితంబుగానాయొనర్పంబూనిన వాసంతికాపరిణయంబనుయక్షగాన కథాక్రమంబెట్టిదనిన.

End:

ఖ్యాతిగారక్షించగలవైఖరులువానికెకలుగునే, వ్రేతలనువలపెంచనేర్చినవీకవానికిచెల్లునే, నాతు...దరులు నూరారచంచులనారసింహునిజూతమూ, అంచగమనలగలయువేళలయందగఁడనిపించునే.

Colophon: Nil.

S. వాసంతికాపరిణయము. యక్షగానము.

R. అసమగ్రము. వ్రాఁతయొకమాదిరిది. తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతములుహెచ్చు.

495. విష్ణుమాయావిలాసము. (కంకంటి పాపరాజు.)

VIṢṆUMĀYĀVILĀSAMU. (Kaṅkaṇṭi Pāparāzu.)

M. 255; S—14½×1¼; L—38; ll.—4–5; G—840.

Beginning:

ఉ॥ శ్రీలలితాంగినిత్యముధరించియురంబునలోకరూషిగా
నేలెడుసన్నొకప్పుడిదియేటిప్రియంబనినన్ను నాత్మనే
వేళవహించుటీ వెఱుగ వేయనిరాధనుగారవించుగో
పాలకశేఖరుండురుకృపావిభవంబునమమ్ముబ్రోవుత౯.

వ॥ అనికవీశ్వరుండుభక్తియుక్తుండయి శక్తిత్రయంబునేమని ప్రార్థించుచున్నాఁడు.

* * *

వ॥ విష్ణుమాయావిలాసంబనుయక్షగానంబురచియింప యీకృతికి యేవేల్పునధి
పతిజేయుదుననితలంచుచున్న మదీయహితకార్యఘటనాభిముఖులైన కవి
తిమ్మనార్యప్రముఖులనేమని నుతింపుచున్నాడు.

సీ॥ వరసమీముత్తాతవల్లభామాత్యుండు, కృతకృత్యుఁడైమించెకృష్ణుగొలిచి
ఘనుఁడుమీతాతఅయ్యనమంత్రిమదనగో, పాలమంత్రోపాస్తిప్రతిభచెందె
కరుణాబ్ధిమీతండ్రికంకంటిఅప్పయ్య, ప్రభుఁడుతాద్యశకీర్తిబాగుగామీర
శ్రీవత్సగోత్రవారిధికౌస్తుభమురీతి, వారికంటెనునీవుమీరినావు

తే॥ సరసమాగర్భజలధిరత్నంబునీదు, తమ్ముఁడగునారసింహంబుచిదంబునిదివొ
భక్తికృతియిమ్ముమదనగోపాలునకును, సద్గుణనివాసపాపరాజప్రధాన.

End:

ద్విపద॥ అనిదయాధికగుణోదారునిపేర, దనుజేంద్రసేనావిదారునిపేర
అతులకౌస్తుభరత్నహారునిపేర, యతిమనఃకమలవిహారునిపేర
సరసగుణోపాంగచారునిపేర, సురుచిరనవనీతచోరునిపేర
తతవక్షుపేరపద్మదళాక్షుపేర, నతపక్షుపేరదైత్యవిపక్షుపేర
జగయాయిపేరలోకవిధాయిపేర, నగధారిపేరపన్నగధారిపేర
వనమాలిపేరపావనకేళిపేర, ఘనదేహుపేరశ్రీకరబాహుపేర
కృతుపాలుపేరభక్తకృపాళుపేర, ప్రతిలేనిమదనగోపాలునిపేర.

Colophon :

అంకితంబుగతత్కటాక్షప్రభావ, సంకలితకవిత్వసాహిత్యశాలి
కంకంటిఅప్పనార్యగణికుమారుండు, పంకజలోచనపంచబాణుండు
పాపరాజొనరించెబహుపదార్థముల, వ్యాపించివిష్ణుమాయావిలాసంబు
భూమినితిలకించిబుధులెల్లఁబొగడ, ఆమిత్రతారార్కమైవిభాసిల్ల.

S. విష్ణుమాయావిలాసము. ఇందుకృష్ణభగవానునిమాయలువర్ణింపఁబడియె.

R. సంపూర్ణము. వ్రాతమంచిది. గ్రంథపాతములేదు. శైథిల్యముగానరాదు. తప్పులుగలవు. ఇదియక్షగానమనికవియేచెప్పియున్నాఁడు. ఇందు 80–వ పుట మొదలుగన్పట్టుచున్నది.అదియేగ్రంథమునకాదిభాగము.అక్కతనీపుటసంఖ్య దుష్టమనితోచెడిని. విశేషములుదాహృతభాగమువలనందెలియునది.

This work is Viṣṇumāyāvilāsamu by Kaṅkaṇṭi Pāparāju, the author of Uttara Rāmāyaṇamu, where this is referred to.

---

496. శాహేంద్రచరితము. (గిరిరాజు.)

ŚĀHĒṄDRACARITAMU. (Girirāzu.)

M. 649-a ; S—14×1 ; L—23 ; ll.—3–4 ; G—200.

Beginning :

వాణిద్రుతస్వాంతర్వాణి స్తుతమధురకీరవాణి సకింకుర్వాణి కృనానాగీర్వాణి విహరించుశాహావరుముఖవీథినిగా.

* * *

ద్విపద॥ అప్పుడయ్యింతికాయజుబాణవహ్ని, కప్పడెప్పరమైనకాకకుగాక
శాహామహీపాలచంద్రునిమీద, మోహంబుమిక్కిలిమోహరింపంగ
అళుకుచుమిక్కిలియుసురుసురనుచు, కలగుచుచంద్రునిగాంచియిట్లనియె.

దరువు॥ వలనొప్పచల్లనివాండవుగ, దవోయిచందమామచాలవలవంనున్నయిం తులనెలిచనేటికిచందమామ.

వ॥ ఈరీతిని యాకలికినిగూడుచుండుసమయంబునఅంతప్రభాతంబైనశాహామహారాజదేవేంద్రుండుముచియొక్కమాతకుశాఘుహేమాదులొసంగిసంతోషితు

రాలుం జేసిఆకన్యనుగూడివిలాసంబుగానుండునంత.

శ్రీకరుపేరయాశ్రితరక్షుపేర, ఏకేంద్రసుతుపేరయినవంశుపేర
సరససాహిత్యలక్షణవిదుపేర, ఇరవొందశాహరాజేంద్రునిపేర.

Colophon:

కండచక్కెరలీలగల్పించిరుచుల, గండుమీరినయక్షగానంబుమిగుల
గరిమెనగిరిరాజుకవివిరచించె, ధరణిలోనాచంద్రతారార్కముగను.

S. శాహేంద్రుచరితము.

R. సంపూర్ణము. వ్రాఁతజిలుగు. తప్పులుకుప్పలు. శైథిల్యముమెండు. గ్రంథపాతముగలదు. ఈగ్రంథనామము యక్షగానము అనిమాత్రమునిర్దేశింపఁబడె. శాహేంద్రుచరితమునువ్రాకుచ్చునదగుట "శాహేంద్రచరితము" అనిపేర్కొనఁబడెను. ముఖపత్రమున, "వాదజయకౌరవంజనాటకం" అనియున్నది. ఆనాటకమీపుస్తకములోగన్పట్టుటలేదు.

This work is śāhēndracaritamu, as is to be inferred from the subject-matter.

497–498. సుగ్రీవవిజయము. (గుణరుద్రకవి.)

SUGRĪVAVIJAYAMU. (Guṇarudra Kavi.)

M. 405 ; S—15×1¾ ; L—17 ; ll.—6 ; G—408.

Beginning:

ఉ॥ శ్రీవిభుగొల్చిశంకరుభజించిచతుర్ముఖునెంచివారిధి
గ్రావసుతాసరస్వతులప్రార్థనజేసిగణేశుపాదపూ
జావిధిసల్పివిప్రకులసంస్తవనంబొనరించికావ్యవి
ద్యావిధులంగణించికవితాళకులన్నిరసించివేడుకన్.

వ॥ అనికృతీశ్వరుండగుజనార్దనస్వామినియేమనికీర్తింపుచున్నాండు.

*   *   *

వ॥ అంకితంబుగానాయొనర్పంబూనిన సుగ్రీవవిజయంబను యక్షగానంబునకు కథాక్రమంబెటువలెనూ.

End :

అనిభానుసుతుబంపిఅనుజుఁడు దాను, మనుజేశ్వరుఁడుబో యెమాల్యవంతముకు యినతనూజుఁడుకిష్కింధ కేతెంచి, తారానమేతుఁడై తరుణితో గూడి సారంబులటు వేట్క సలుపుచూనుండె.

Colophon :

అనిసమస్తతమస్తకరాముపేర, వినిహాత్సనిజభుజవిక్రముపేర

*　　*　　*　　*

కందుకూరిజనార్దనస్వామిపేర, అంకితంబుగాకాళికాంబాప్రసాద సంకలితకవిత్వచాతుర్యధుర్య, తావజిపెద్దలింగమనార్యతనూజ కోవిదస్తవనీయగుణరుద్రధీర, విరచితసుగ్రీవవిజయాభిధాన కరుణభాసురయక్షగానప్రబంధ, మాచక్రవాళశైలా...యందు నాచంద్రతారార్క మైయొప్పగాత.

S. సుగ్రీవవిజయము.

R. సమగ్రము. వ్రాఁతయొకతీరు. తప్పులుగలవు, శైథిల్యముమెండు. గ్రంథపాతములులేవు.

Gunarudra Kavi is the son of Pedalingamanārya.

498. M. 404 17×1 20 అసమగ్రము.

---

499. అన్నపూర్ణాపరిణయము. (శివాజీమహారాజు.)

ANNAPŪRṆĀPARIṆAYAMU. (Śivāji Mahārāja.)

M. 662; S—15×1⅓; L—49; ll.—6; G—1225.

Beginning :

జయకనకమయవాసేజయమంజుళవిలాసే

జయభక్తహృద్వాసేజయశుభావాసె

*　　*　　*

క॥ తంజాపురంబటంచును, రంజిల్లినపట్టణంబురహినివహించుకా కుంజరములురథవాజులు, అంజనవీరభటజనులుఅద్భుతలీలన్.

సూ॥ వ॥ ఇటువంటిపట్టణంబునందు సకలవిద్యాప్రవీణులయిన సభ్యులఁగూడి యున్నారుగనుక యీసభకుచితంబైన అన్నపూర్ణాపరిణయంబను, నూతన నాటకంబునటియింపజేసి ఆత్మనుకృతార్థతజెందవలెననియిచ్ఛ యిస్తున్నాను ॥ పా ॥ యెవరయ్యాయీదివ్యప్రబంధనిర్మాత । సూ ॥

క॥ వివిధాలంకృతిగలిగియు, భువిజనులనుప్రేమప్రోచుపుణ్యాత్ముఁడై అవిరళదానఘనుండై, కవినుతుఁడుశివాజిరాజుఘనసద్గుణుఁడై.

పా॥ సకలకళాప్రవీణుండయిన శ్రీశివాజీరాజేంద్రుఁడా యీగ్రంథనిర్మాతఅయితే మనమనోరథంబులన్నియుసఫలమవును. అతనిగుణాతిశయంబుఁబువినవలెనని యిచ్ఛయిస్తూన్నాను. సూ॥ చెప్పెదవినూ.

సీ॥ దయచేసిధారుణీతలముపాలించుచో, ప్రతిలేనిశ్రీరామభద్రుఁడనఁగ
ముదమందిసుదతులమోహింపఁజేయుచో, బాగైనసవపుష్పబాణుఁడనఁగ
బెదరించిరిపులనుభేదింపజేయుచో, మురువైనశ్రీకృష్ణమూర్తియనఁగ
కవిజనంబులనెల్లగాచిరక్షించుచో, రహిమించుశ్రీభోజరాజనంగ

తే॥ వెలసెనుశివాజిచంద్రునివిమలగుణము, లెవ్వరికినైనగల్గునేయెంచిచూడ
అనుచుసకలజనంబులుఅభినుతింప, వెలయుతంజాపురంబునవేడ్కమీర.

ద్వి॥ ఆవిభువద్దనుఅమరియున్నట్టి, శ్రీవిలసత్సదాశివరాయఘనుఁడు
అతులసౌభాగ్యంబులమరినవాఁడు, మతిమంతుఁడైనట్టిమంత్రివర్యుండు
అతనిసోదరుఁడైనఅద్భుతగుణుఁడు, మతిశాలియైనట్టిమాన్యుఁడుజగతి
వితతభుజాబలవిఖ్యాతయశుఁడు, ప్రతిలేనిసేనాధిపతియైనవాఁడు
ఆర్తజనులప్రోచుఅలకల్పకంబు, కీర్తిగల్గినయట్టికృష్ణరాయండు
బహువుపకారియుభాగ్యపూర్ణుండు, మహనీయగుణశాలిమంచిసత్ప్రభువు

* * *

గానవిద్యలలోనఘనుఁడైనవాఁడు, సేనాధురంధరశ్రీగల్గువాఁడు
వరయోగశాలియావరహేంద్రఘనుఁడు, పరిపూర్ణవిద్యలప్రబలినవాఁడు
యిటువంటిమిత్రులుయిరువంకగొలువ, పటువుగావిలసిల్లుభాగ్యముప్పొంగ
శ్రీశివాజేంద్రుండుచెలగుసద్విభుఁడు, ఆశాంతభూపులననువుగాప్రోచి
ధీచమత్కృతులచేతేజరిల్లువాడు, భూచక్రవర్తియైపొల్పొందువాఁడు.

పా॥ వోయీసూత్రధారాయిటువంటిమహారాజువంశక్రమంబు దెలుపవోయి.

సూ॥ ఆర్గుగుచక్రవర్తులు పదార్గురురాజులంబోలి రాజ్యంబు చేయుచునుండు
శ్రీశివాజీరాజేంద్రునివంశక్రమంబుసవిస్తరంబుగాఁదెలిపెదవినుము.

ద్విపద॥ శ్రీశాహజేంద్రుండుచిరసద్గుణుండు, వాసిగాను వెలుంగవైపుమీరగను
యేకోజియనుపుత్రుయెలమిగానపుడు, జోకతోగాంచెనుసొంపుమీరగను
శ్రీమించియేకోజిచెలువుచెందగను, ప్రేమగాయీచోళభూమిపాలించి
తుక్కోజియనుపుత్రుతుల్యునిగనియె, చక్కనౌసౌందర్యశాలితుక్కోజి
చెలువుడైనప్రతాపసింహేంద్రుగాంచె, యిలలోనజనులెల్ల హెచ్చుగాపొగడ.

వ॥ ఇవ్విధంబునప్రతాపసింహేంద్రుండుపూర్వరాజర్షులంబోలి రాజ్యంబుచేయుచు
నుండితులజేంద్రుండనుకుమారునింగాంచెనివ్విధంబుగా.

ద్విపద॥ ఆతులజేంద్రుండుఅద్భుతగుణుఁడు, ఖ్యాతుఁడైవిలసిల్లిఘనులపోషించి
బహుయోగశాలియైభాగ్యసంపదలు, సహజముగాగాంచిసౌందర్యఘనుని
శరభేంద్రుఁడనుపుత్రుచెలువుగాగాంచి, పరిపూర్ణసామ్రాజ్యపదమునసుంచె
ఆశరభేంద్రుండుఅతిసుందరుండు, శ్రీశివభక్తుండుస్థిరయశోధనుఁడు
మహాదేవుసత్కృపామహిమంబువలన, వహిమించినశివాజివర్యునిగాంచె
భోసలకులరాజపుంగవులెల్ల, వీసముబోలరీవిభుగుణంబులకు
బహుదాతబహునేమిభవ్యసద్గుణుడు,
మహనీయసౌందర్యమాన్యుఁడువిభుఁడు
ప్రఖ్యాతుడైచాలభాసిల్లిమిగుల, సౌఖ్యసమృద్ధుడైజగమేలుచుండు
శ్రీశివభక్తుండుచిరయశోధనుఁడు, దేశాధిపతులెల్లతెలిసితఁబొగడ
తులజేంద్రపౌత్రుండుదారలలోఘనుఁడు,
వెలయుచంద్రునిబోలువిమలముఖుండు
యీచోళరాజ్యంబుయింపుమీరగను, భూచక్రముననేలుపురుషోత్తముండు
శ్రీచంద్రమౌళీశుచిరకృపవలన, ఆచంద్రతారార్కమవనేలువాఁడు
రహిమించుశ్రీఅహల్యాంబికాగర్భ, మహితశుక్త్యుద్భవమౌక్తికమనుచు
ప్రఖ్యాతుఁడైభువిభాసిల్లువాఁడు, సౌఖ్యాభివృద్ధిచేసదయుఁడౌవాఁడు.

సూ॥ వ॥ ఇవ్విధంబునవంశక్రమంబుతెలిపినపిమ్మటకథాక్రమంబెటువలెనంటేనూ.

End :

ఈ క్షణమేఅష్టలక్ష్మీ కటాక్షమస్తు.

సూ॥ ఈవిధంబునఆశీర్వాదంబుచేయగాసమస్తసభ్యులు తథాస్తు తథాస్తు అని బల్కుచునుండిరంత.

Colophon :

ఇతిశ్రీమద్భోసలకులకలశాంబునిధిపూర్ణశశాంకభూమండలాఖండలశ్రీశివాజీ మహారాజఛత్రపతీనృపవరవిరచితంబైనఅన్నపూర్ణాపరిణయంబనుఆంధ్రనాటకమునందుద్వితీయాశ్వాసము.

S. అన్నపూర్ణాపరిణయము. తంజపురంబుననుండుకొంకణేశ్వర అన్నపూర్ణల పూర్వోదంతమువారిపరిణయముఅనునవి యీనాటకమునఁ జెప్పఁబడును. 1–2 అంకములు.

R. సమగ్రము. వ్రాలుచక్కనివి. తప్పులులేకపోలేదు. శైథిల్యముస్వల్పము. గ్రంథపాతముగాన్పించెడి. గ్రంథాంతమునసీనాటకమునవచ్చుపాత్రలు, ఆపాత్రధారులపేరులువ్రాయఁబడియున్నవి. ఈనాటకంబుతుదినిప్రతివిలేఖరియిట్లు వ్రాసికొనియున్నాఁడు :—

"జయనామసంవత్సరంభాద్రపదశుద్ధనవమిగురువారంనాడురాజశ్రీమధ్యస్థులవారిఉత్తరవుప్రకారంనగరిలోఉండేభాగవతమేళంసబసీసుదగ్గర యీఅన్నపూర్ణాంబికాపరిణయనాటకపుస్తకంవ్రాయించిఅమృతకవితులసీరంగయ్యంగారు నగరివార్కివ్రాయించియిచ్చినదివ్రాశినఆకులు ౪౯."

వంశవృక్షము :— శాహరాజు.

|

ఏకోజి.

|

తుకోజి.

|

ప్రతాపసింహేంద్రుఁడు.

|

తులజేంద్రుండు.

|

శరభేంద్రుఁడు (భార్య) అహల్యాంబిక.

|

శివాజి. (ప్రస్తుతనాటకకర్త.)

This work deals with the marriage of Koṅkaṇēśvara and Annapūrṇā Dēvi, the two deities in the Koṅkaṇēśvara temple at Tanjore.

---

500. కాళీయమర్దనము. (విజయరాఘవ.)

KĀLIYAMARDANAMU. (Vijayarāghava.)

M. 707; S—16×1½; L—5; ll.—6; G—120.

Beginning:

శుభమస్తు.

సీ॥ భోజకన్యాముఖాంభోజరాజమరాళ, సత్యాఘనస్తనస్తబకభృంగ
జాంబవతీవిలోచనచకోరశశాంక, మిత్రవిందాకోటిమేఘరూప
.................., నరసుదంతావనమనోమృగేంద్ర
లక్షణరూపకలాపినీపర్జన్య, భానుసుతాలతాపారిజాత
తే॥ షోడశస్త్రీసహస్రచక్షుఃప్రసార, హా................
విజయరాఘవభూపాలభజనశీల, కేలుమోడ్చెదరాజగోపాలనీకు.

* * *

వ॥ కనకాబ్జనాయికగన్నమీాచిన్నికుమారుండు గనుకతనకవితావితానశ్శృంగా
...... పేరహావణించినకాళీయమర్దననాటకంబు.

End:

వ॥ ఇటువలెనటించిననటనంబునకుమెచ్చివియచ్చరులుగురియించుపుష్పవర్షంబు
లకుహర్షింపుచువిజయరాఘవభూపాలభవనంబున రత్నసింహాసనానుండైర
క్తాబ్జనాయికగూడినిండుకొల్వుండురాజగోపాలస్వామితనకునాటకచాటుకవి
తాకన్యనొసంగిన విజరాఘవభూమండలాఖండలునకు నవఖండమండితమహీ
మండలాధిపత్యనిత్యాయురారోగ్యభాగ్య దిగ్విజయంబులు పాలించిరక్షించు
గాత కాళీయమర్దననాటకంసంపూర్ణము.

Colophon: Nil.

S. కాళీయమర్దనము.

R. సమగ్రము. వ్రాతయందమైన దే.తప్పులుగలవు.శైథిల్యగ్రంథపాతములున్నవి.

Vijayarāghava is one of the Nayak kings of Tanjore who ruled from 1633 to 1673 A.D.

501–504. కిరాతవిలాసము. (శాహమహారాజు.)

KIRĀTAVILĀSAMU. (Śāha Mahārāja.)

M. 616; S—18¾×1; L—29; ll.—3; G—348.

Beginning:

జయపార్వతీరమణ, జయజానకీరమణ, జయఅంతకదమన, జయమధుసూదనా, జయత్రిపురసంహరణ, జయవేదోద్ధరణ, జయఅఖిలనుతచరణ, జయజనాభరణ.

* * *

సూ॥ ఈవిధంబున సకలదేవతాప్రార్థనంచేసిన యాతదనంతరంబున శ్రీశాహమహారాజప్రణీతంబైనకిరాతవిలాసంబనెడునాటకంబునందుతొలుతకథాక్రమం వినిపించేమార్గం.

ద్వి॥ శ్రీసదాశివుడు రాజతగిరీశుండు, భాసిలుచునున్న యీపార్వతితోడ
పన్నిదమొనరించిపగడశాలాడి, విన్నైనచంచులవేషంబుబూని
వెడలెరుద్రాణియావిధమువహించి, పుడమిచరియించిభూతేశునిజూడ
సరసంబులనుకొంతసయ్యాటములను, యిరువురుగావించి యేకమాటయును
అనుకతలనుచాలనమరుకిరాత, ఘనవిలాసము శాహఘనుఁడుగావించె
సరససత్కవివరుల్ సన్నుతిశాయ, ధరణిలోనాచంద్రతారార్కముగను.

సూ॥ ఈవిధంబునకథాసంవిధానంబుండు నాటకంవినిపించినయాతదనంతరంబున శ్రీశాహమహారాజప్రణీతంబునందుతొలుతవినాయకప్రార్థనంశాయగావిఘ్నేశ్వరుండువచ్చేమార్గంపరాకు.

End:

సూ॥ వ॥ ఈవిధంబున పార్వతీపరమేశ్వరులుకూడియుండుసమయంబున నారదకిన్నరకింపురుషులుమంగళంపాడేమార్గం.

మాయాకిరాతహరునికిమంగళం, నిత్యంమాయాకిరాతదేవికిమంగళం అమరవందితుని...... శాహమహారాజదేవునికిమంగళం.

Colophon: Nil.

S. కిరాతవిలాసము.

R. సమగ్రము. వ్రాతమంచిది. తప్పులుకుప్పలు. శైథిల్యగ్రంథపాతములుగలవు.

The story of Īśvara as the God of Kirāta is told here.

502.	M.	615	$15\times1\frac{1}{4}$	33		సమగ్రము.
503.	,,	617	$16\frac{1}{2}\times1\frac{1}{4}$	31		,,
504.	,,	20	$9\frac{1}{2}\times4$	32	దేవనాగరిలిపినున్నది.	,,

పైమూటియందుఁగథాసంగ్రహప్రతిపాదనము మొదలుగన్నట్టిడి. పాఠభేదములు పెక్కులుచూపట్టు.

504. This is a Paper Manuscript.

505–506. కృష్ణలీలావిలాసము. (శాహమహారాజు.)

KRṢṆALĪLĀVILĀSAMU. (Śāha Mahārāja.)

M. 17; S—9×4; Sheets 46; ll.—6; G—460.

Beginning:

జయ దేవకీపుత్ర జయదివ్యనుతిపాత్ర, జయకృష్ణసుచరిత్రజయజగన్మిత్ర, జయ శుభావహగాత్రజయజగత్కృతిసూత్ర, జయభానుశశినేత్రజయజితామిత్ర, జయజయా.

* * *

సూ॥ వ॥ అవ్వురాయీావిధంబునఅభీష్టదేవతావందనంబుగావించిసభానాయకాదు కునభివర్ణించియాతదనంతరంబున శ్రీశాహమహారాజప్రణీతంబైన కృష్ణలీలావిలాసంబుకథాక్రమంబుగానువినుపించేమువిననౌధరింపవయ్యా.

End:

అవ్వురాయీావిధంబునయాకన్యవచ్చినయాతదనంతరంబునసుముహూర్తమందుకృష్ణునికిసత్యభామకువివాహంసేయుసమయంబుననారదకిన్నరకింపురుషులు మంగళంపాడేమార్గంపరాకు. మందరధరునికిమాధవునికినందకుమారునికినరహరికిపొందుగానసత్యభామనుపెండ్లాడినగోవిందునికియశోదనందనునికి, శోభానే, శోభనమే,

Colophon: Nil.

S. కృష్ణలీలావిలాసము. శ్రీదేవకీగర్భమున శ్రీకృష్ణుఁడవతరించుటయు నాతని చిన్న నాటి చేష్టలును సత్యను నాతఁడు పరిణయమాడుటయు ననుకథలనొప్పు.

R. సమగ్రము. వ్రాఁతచక్కనిది. తప్పులుగలవు. శైథిల్యముస్వల్పము. గ్రంథపాతముగలదు.

506. M. 18 9×5 172 పాఠభేదములు పెక్కులుగలవు. సమగ్రము.

Colophon:

ఇతి శ్రీమద్భోసలకుల శాహమహారాజవిరచితం శ్రీకృష్ణలీలావిలాసనాటకం సకల విద్వజ్జనప్రీతయే సకలశ్రేయసే శ్రీత్యాగేశసాంబశివపూర్ణానందార్పణమస్తు.

R. మఱియు నీప్రతితుదిని విలేఖకుని చేనిట్లు మహారాష్ట్రభాషయందు వ్రాయఁబడియెను. దానియర్థమును దెలుఁగున వ్రాసెదను. "ఆశ్వయుజశు॥౧౫ వఱకు నేనిమిది నాటకములు వ్రాసిదివాణ్ వారికి సమర్పించితిని. పరిశోధింపఁబడలేదు. పరిశోధింపఁదగియున్నవి" అని దానియర్థము. ఇవి దేవనాగరిలిపినున్నవి.

These are Paper Manuscripts.

---

507. కృష్ణలీలావిలాసము.

KṚṢṆALĪLĀVILĀSAMU.

B. 11539-c; S—17 $\frac{3}{10}$×1 $\frac{3}{10}$; L—3; ll—6; G—55.

Beginning:

శుక్లాంబరధరం + శాంతయే.
అగజాన + ఉపాస్మహే.

* * *

ఇష్టువంటిగణపతినిగూర్చివందనంబు.

End:

భరతకులభాగ్యకలితే భావరసానందపరిణాతాకారే ।
జగదేకమోహనకలేజయజయరంగాధిదేవతే దేవి ॥

ఇష్టువంటి రంగాధిదేవతనుగూర్చివందనంబు, అంతట శ్రీకృష్ణలీలావిలాస నాటకనాట్యారంభానికి కథాక్రమంబెట్టిదనినా.

Colophon : Nil.

S. కృష్ణలీలావిలాస.

R. అసమగ్రము. వ్రాతమంచిదే. తప్పులుగలవు. గ్రంథ పాత శైథిల్యములు లేవు. నాటకముకథాక్రమమువఱకుమాత్రమున్నది. గ్రంథకర్తృనామముగానము. ఇదిగ్రంథలిపితో వ్రాయఁబడియున్నది.

This work, Kṛṣṇalīlāvilāsamu of unknown authorship, in Grandha script is incomplete.

---

508. కృష్ణలీలావిలాసము.

KṚṢṆALĪLĀVILĀSAMU.

B. 11539-d; S—$17\frac{3}{10}$×$1\frac{3}{10}$; L—6; ll.—6; G—100.

Beginning :

నాదనామక్రియా.

శ్రీవరదనీకృపచాతనుభావమలరమిగుల తెలుగుపదరసములకు, రావనగా శ్రీకృష్ణలీలావిలాసనాటకముగనటియించెదను.

End :

ఆడకురాకుఅక్కడకుపొమ్మంటేమెక్కడికిపోదామననే, పద్ధతికోకముడివిడువవద్దంటేపగపగమనితానగునె, నడురేయియివ్వేళలనిడుదపామునుదెచ్చినాపక్కలవేశెనే, పక్కకురమ్మనిపిలిచితేనీకోకపాడయ్యేననియెనే, మందకుపోయినేరాగదోవకట్టిమగనిపేరుఅడిగెనే.

Colophon : Nil.

S. కృష్ణలీలావిలాసము.

R. అసమగ్రము. వ్రాతమంచిది. తప్పులుగలవు. గ్రంథపాతశైథిల్యములుగానను. గ్రంథకర్తృనామమగపడుటలేదు. ఇదిగ్రంథలిపిలోనున్నది.

This work, Kṛṣṇalīlāvilāsamu of unknown authorship, in Grandha script is incomplete.

509–511. రాజమోహనకొరవంజి. (గిరిరాజు.)

RĀJAMŌHANAKORAVAÑJI. (Girirāja.)

M. 524; S—18×1¼; L—24; ll.—4; G—384.

Beginning:

శ్రీసుతతుల్యుఁడై చెలువొందునట్టి, భోసలకులశాహభూపాలుమీద
చెన్నుగా మోహితచిత్తయై రాజ, కన్యకామణిసరికాంతలుగొలువ
గరిమెతోడుతమునకదలివచ్చుటయు, విరహాభరంబుచే వెతలజెందుటయు
యెరకతెవచ్చి తానెరుకజెప్పుటయు, గురుతుగా శాహేంద్రుకూడియుండుటయు
అనియెడిరాజమోహానకొరవంజి, పనువడిశాహేంద్రుపైనంకితముగ
ఘనతతో గిరిరాజకవిరచియించ, జనులెల్లమేలనిసంతసిల్లగను.

End:

సూ॥ ఈవిధంబున రాజకన్యక శాహరాజ దేవేంద్రునికూడియుండగా వద్దనుండేచె
లికత్తెలుశోభానమంగళంపాడేమార్గం. * * *
యేకేంద్రసుతునికిభోసలేంద్రునికి, శోభానె, శోభనమె. * *
దీపాంబతనయునికి, గిరిరాజపాలునికి, సరసునికి, * * సరిసాటిలే
నట్టిశాహేంద్రునికి. * * *
తంజాపురీశునికి, తరుణిపాంచాలునికి, మంజుళభాషునికిమంగళం.
వాసవనిభునికి, వరసాహిత్యభోజునికిమా శాహరాజేంద్రునికిమంగళం.

Colophon: Nil.

S. రాజమోహనకొరవంజి.

R. సమగ్రము. వ్రాతచక్కనిది. తప్పులుగలవు. గ్రంథపాతశైథిల్యములుగలవు. గ్రంథాదినిట్లువ్రాయఁబడియున్నది. "కొరవంజినాటకంనాగమయ్యవ్రాశినది."

The scribe's name is Nāgamayya.

510.	M.	525	19½×1	25	సమగ్రము.
511.	,,	22	9½×4	16	,,

R. 511. పాఠభేదములుపెక్కులుగలవు. దేవనాగరిలిపినున్నది.

This work is dedicated to Śāha Mahārāja. This is a Paper Manuscript.

512. * క్రీడాభిరామము. (వల్లభరాయుఁడు.)

KRĪḌĀBHIRĀMAMU. (Vallabharāya.)

M. 396. $18\frac{1}{2}\times1\frac{1}{4}$ 32 సమగ్రము.

R. దీనిని క్రీడాభిరంజనమని వాడుటకలదు.

513–518. గంగాపార్వతీసంవాదము. (శాహమహారాజు.)

GANGĀPĀRVATĪSAMVĀDAMU. (Śāha Mahārāja.)

M. 491; S—$16\frac{1}{4}\times1\frac{1}{4}$; L—35; ll.—3–4; G—560.

Beginning:

జయరమాపురవాస, జయచంద్రికాహాస, జయసుమేరుశరాస, జయకృత్తివాస, జయజయ.

సూ॥ ఇత్తెరంగునపలుకాకులైనకాకవినికరంబులంబక్షుంబులనుగ్గాడి, కవనవనసుకవులైనసుకవులకుజోహారుజేసి, చతురుదధివసనవలయుతరసాతలరాజమానరాజన్యమస్తకమణిముకుటమసారమరీచిమంజరీపుంజమైబిందుమాలికామనోహరపాదారవిందుండును, * * * భోసలకులజలనిధిశశాంకుండును. * *

గుణభరితసకలభాషాచతుర్విధసాహితీనిర్వాహకుండును దీపాంబికాగర్భశుక్తిముక్తాఫలంబగు శ్రీశాహవసుంధరాపురందరుండు రచియించినశృంగారంబునబొంగారుగంగాపార్వతీసంవాదంబనెడునాటకంబునకుగథాక్రమంబెట్టిదనినవినిపించెదమువిననవధరింపుమునాస్వామీ.

End:

ద్వి॥ శ్రీగిరీశునిపేరసితతనుపేర, భోగిభూషణుపేరపురహరుపేర
కైలాసపతిపేరగౌరీశుపేర, ఫాలలోచనుపేరభవహరుపేర.

Colophon:

అంకితంబుగభోసలాన్వయజలధి, పంకజవైరిదీపాంబికాసుతుండు

సరసనద్గుణుఁడగు శాహభూవిభుఁడు, తెరలగంగాపార్వతీవివాదంబు
రచియించెరసికులవినుతులుచేయ, ధరణిలోనాచంద్రతారార్కముగను.

S. గంగాపార్వతీసంవాదము.సర్వేశ్వరుఁడుగంగనుగలసిశృంగారవనముననుండె. అపుడచటకు కలహభోజనుండగునారదుండేతెంచి గంగనుస్తుతించి పార్వతిని నిందించియేఁగెను. ఆసమయమునచటనున్నపార్వతిసఖురాలుదీనినంతయు విని యీశ్వరునివెతకుచువచ్చినదేవికిదెల్పగావినియాపెగంగతోఁగలహంబు సేసెను.సవతులకుఁగయ్యముమాన్పుటకై యీశ్వరుఁడొకతెనుశరీరమందును రెండవయామెనుశిరముననుధరించెననుకథగలదు.

R. సమగ్రము. తప్పులుగలవు. వ్రాతచక్కనిదే. శైథిల్యముగలదు. గ్రంథపాత ముంజూపట్టు. గ్రంథాంతముననిట్లున్నది :—

" వ్రాలాశుద్ధలుతప్పులు, చాలాగలవేనుశబ్దసంగతులెరుగన్
గేలింబెట్టకసవ్వక, పోలంగాఁజూడరయ్య బుధజనులారా.
నట్టుచక్రవర్తివ్రాలు "

514.	M.	488	$18\times1\frac{1}{2}$	10	అసమగ్రము.
515.	,,	489	$18\frac{1}{2}\times1\frac{1}{4}$	20	,,
516.	,,	492	$19\frac{1}{2}\times1\frac{1}{8}$	19	,,
517.	,,	493	17×1	18	,,
518.	,,	23	10×4	10	,,

R. 518. దేవనాగరిలిపినున్నది. పైవానికిదీనికిపాఠభేదములు పెక్కుగలవు.

This is a Paper Manuscript.

---

519. చంద్రశేఖరవిలాసము. (అష్టావధానికవి.)

CAṄDRASEKHARAVILĀSAMU. (Aṣṭāvadhāni Kavi.)

B. 11542; S—$9\frac{6}{10}\times1\frac{1}{10}$; L—26; ll.—4–6; G—300.

Beginning:

శ్రీమచ్చంద్రకలాధరస్యచరితం, శృంగారలీలాన్వితం, కేయుంకిన్నరనారద

ముఖం, కీర్త్యావహంజాయతాం, ఆదోకీపచురంజహారజహితంఆనందసందో
హతాం, శ్రీర్మంనాటకమిషనటితంఅష్టావధానికవిః॥

ద్వి॥ శ్రీకరాకారుండుసిద్ధసేవ్యుండు, లోకరక్షకుడుఆద్రిలోకాద్రిదాత
ముక్కంటిజడదారిమున్నుశూర్పనఖ, ముక్కంటకోశినమునకానిపేర
......కాంబుని తెలుపుతగభక్తి, తతికితారకాధిపకళాధరుడు
శంకరుడువెసవెసమోహనవేషంబు, అసమాస్త్రిగెలిచినఅతడితడనగ.

End:

దరువు॥ అంతాతాగి తెలిచ్చాయతాలితానితాలెల్లెలో, మీరుమాతరులు, మే
ముమీబిరలం, బిరలుంతరులుంగూడుకొనిఆడవారితల్లియాడినమ్మ.
కల్లుపదిగలమాకరువాడు ముక్కలనాకలమాశల్లుపదిగలంగలమాంశణానెకు
రవాకల్లె, గోకుడుపకల్లెనీవాక్కమరంగొండాడాయోతాలితాలితాలెల్లెలో
తాలెల్లలెల్లలెల్లలో.

Colophon: Nil.

S. చంద్రశేఖరవిలాసము. నాట్యలక్షణ తాళలక్షణములు.

R. అసమగ్రము. వ్రాతయొక మాదిరి. తప్పులుమెండు. శైథిల్యగ్రంథపాతములు
లేవు. ఇందుఁగొంతభాగముమహారాష్ట్రముకలదు.

The Ms. is incomplete.

---

520. చిత్రకూటమాహాత్మ్యము. (తిరుమలకవి.)

CITRAKŪṬAMĀHĀTMYAMU. (Tirumala Kavi.)

M. 671; S.—16×1$\frac{3}{4}$; L—35; ll.—4; G—560.

Beginning:

సీ॥ శ్రీలచేననుపమలీలచే నెంతయు, నలువొందుద్వారకానగరమునను
కాంతమైజితవైజయంతమైజిగిమీరు, మెరుగారుబంగారుమేడమీద
పొందుగాకనుదోయివిందుగాగనుబట్టు, డంబైనకొలువుకూటంబునందు
కెంపురాసంతననింపురాణించుకుం, దనపుగద్దియనుండుదైవరాయ

తే॥ రంగకృష్ణముద్దులరాయవీర, రాజసుతుఁడుశ్రీవిజయరంగచొక్కనాథా
వనీంద్రుఁడేలమికోరినకోరికలిచ్చు దేవ, నీకుమ్రొక్కెదనసవద్యనిగమవేద్య.

కై వారం॥ * * నీయెదుటనుఁహటువగకోపులమరనమరనాయకసభాంతరమున
నటియించుతెరగంటితెరవల త్తెరంగుప్రకటించునించుబోఁణులు నటియించు,
చిత్రకూటమాహాత్మ్యమహానాటకసంవిధానంబుచూడనవధరించునాస్వామి,
జయీభవదిగ్విజయీభవ.

End:

ద. రామకలి. ఆట.

జలకేళిచాలించికొలనువెల్వడివచ్చి, చెలులతోఁజతగూడివలువధరించి
చలువగంధమలందిసతియుశంకరుఁడు, నలువొందనిజసదనముచేరిరెలమిన్.

ద. కల్యాణి. ఝంపె.

గౌరియును......నలకనడసభనఖిలభోగంబులనుభవింపుచునుండిరచటన్.

Colophon:

ద్విపద॥ అనియనివార్యశౌర్యాన్వితుపేర, అనుపమసత్కీర్తి...గుశౌరిపేర
కృష్ణచారిత్రకీలితుఁడైనరంగ, కృష్ణముద్దులవీరనృపపుత్రుఁడగుచు
జయశాలియ...నెసంగినశ్రీవి, జయరంగచొక్కరాయాధీశునగర
నెనరుమీరవసించినిరుపమానంద, మనుభవింపుచునుండుననఘునిపేర
శ్రీలచేదనరుచునృపవరనిత్య, లాలితుండయినబాలసరస్వతిమఖి
సుతముఖ్యుఁడగుచునిస్తులకళాప్రౌఢి, నతనిమించినవెంకటాధ్వరిసుతుఁడు
తిర్మలకవిపార్వతీపతిభజన, నిర్మలమతివిష్ణునిత్యసేవకుఁడు
సంగీతసాహిత్యచతురుఁడౌవిజయ, రంగచొక్కావనీరమణునికృపను
కర్ణభూషణములుకరభూషణములు, స్వర్ణాంబరంబులుసరిపెనల్తాళి
యనుఁవొందునందలంబగ్రహారాది, ఘనబహుమానముల్గాంచినవాఁడు
వచనచమత్కారవైఖరిమీర, రచనసేయగనునర్తనయోగ్యముగను
గానబుమీరినచిత్రకూటమాహాత్మ్య, మనునాటకమువిద్యలరూఢిగన్న
కవులెన్ననానిశాకరతారకముగ, నవనీశ్వరసభార్హమైయొప్పుగాత.

S. చిత్రకూటమాహాత్మ్యము. సర్వేశ్వరుఁ డొకనాఁడు ప్రమథగణంబులగూడి
కొలువుండి వారినిపార్వతిజాడయడుగ వారలామెచిత్రకూటమున తిల్లయను

పేరునుగాంచియున్నదనిరి. అపుడీశ్వరుఁడుపల్లవాధరనిపుడుచూడకసొంపుసంధిల్లదు. ఆమెనాట్యమునతనవన్నె, వాసి ధరణిలోఁ బొగడన్నెడఁబాసియొంటిగాఁదిల్లవనినిబొందె. అలవాలుగంటెని తలఁచుకొంటినియని వేఁటాడునెపముననటకు వెడలియచట నాల్గుదినంబులుండిపార్వతినిగలసితమకుందనపుమేడకువచ్చుటయిందువర్ణితము.

R. సంపూర్ణము. వ్రాఁతచక్కనిదే. తప్పులు లేకపోలేదు. శైథిల్యముకలదు. గ్రంథపాతములులేవు. గ్రంథాద్యంతపత్రములనిట్లున్నది. "తిల్లగోవిందరాజనాటకముతెలుంగులిపినిఆకులు 35 ట్కి పుస్తకం ౧ ట్కి హుజూరునుంచివచ్చింది మానాజిగుజార్తిసభాఅశ్వర్షంసఫర్ నెల9తొమ్మిదవ తేదిమహల్ప్రవేశం." చివరనధికముగానున్నభాగము. "తిరుచనాపల్లెముఖాంహరకారవైద్యనాధుండిసంబంధం."

Tirumala Kavi is the son of Veṅkaṭādhvarin.

521–527. జలక్రీడలు. (శాహమహారాజు.)

JALAKRIḌALU. (Śāha Mahārāja.)

M. 598; S—18×1; L.—27; ll.—3; G—324.

Beginning:

జయ దేవకీపుత్ర జయదివ్యనుతిపాత్ర, జయకృష్ణసుచరిత్రజయజగన్మిత్ర
జయశుభావహగాత్రజయజగత్పతిసూత్ర, జయ భానుశశి నేత్రజయజితామిత్ర.

* * *

సూ॥ వ॥ అవురాయీవిధంబునఅభీష్టదేవతావందనంబుగావించి సభానాయకామలనభివర్ణించి శ్రీశాహమహారాజప్రణీతంబైనజలక్రీడలనియెడు నాటకంబుకథాక్రమంగావినిపించేమువిననవధరించరయ్యా.

End:

మంగళంబులుపాడేమార్గంబుపరాకు.

దరువు॥ మంఁదరధరునికి, మాధవునికి, నందకొమారునికినరహరికి, పొందుగగోపకన్యలనుపెండ్లాడినగోవిందునికి, యశోదనందనునికి, శోభానే, శోభనమే,

భోసల శాహాజిభూవిభునిభాసిల్లుప్రేమనుపాలించువాసిగ శోభన వైభవసంతతి ధీసంపదలిడుదేవునికి, శోభానే, శోభనమే.

Colophon : Nil.

S. జలక్రీడలు. గోపికలుగుంపులుకూడుకొనిజలక్రీడలాడుటకువచ్చితమ వలువలుఁ దీసిగట్టుననుంచిస్నానముచేయుచుండ శ్రీకృష్ణుఁడువారికనుమొరగిచీరలెత్తుకపోయెను. అనంతరమువారలుపీరలవేడవానినివారికొసంగివారిని శ్రీకృష్ణుఁడు పెండ్లాడెననుకథవర్ణితము.

R. సంపూర్ణము. వ్రాఁతచక్కనిది. తప్పులుఅంతగాలేవు. శైథిల్యగ్రంథపాతములుగలవు.

522.	M.	599	$16 \times 1\frac{1}{4}$	27		సమగ్రము.
523.	,,	600	19×1	20		,,
524.	,,	601	$15 \times 1\frac{1}{4}$	9		అసమగ్రము.
525.	,,	602	$18 \times 1\frac{1}{2}$	12		,,
526.	,,	24	9×5	172	దేవనాగరిలిపి.	సమగ్రము.
527.	,,	25	$9\frac{1}{2} \times 4$	34	,,	,,

R. 522. ప్రతివ్రాసికొన్నయాతఁడిట్లు వ్రాయుచున్నాఁడు. "యీాయలేఖమందు మొదటినాటకంకృష్ణలీలావిలాసంరెండోనాటకమైనయీాజలక్రీడలనే నాటకం సంపూర్ణమగునట్టుగానువ్రాశినవరుండు వెంకటరంగయ్య."

The scribe's name is Veṅkaṭaraṅgayya.

526–527. పలువిధంబులగుపాఠభేదంబులుగన్పట్టెడి.

These are Paper Manuscripts.

---

528. జీవనాటకము.

JIVANĀṬAKAMU.

M. 703; S—16×1; L—41; ll.—3; G—49

Beginning :

నాదనిర్ముక్తసత్వంనపావకోనోమరుత్...... గగనం నచాపరే।
విశ్వవిలాసనాటకసాక్షిణే, సంవిదేవపరితోవిజృంభతే॥
అన్నాడుగనుక.

జగదంకురకందాయ సచ్చిదానందరూపిణే ।
నమస్తజగదాధార మూర్తయేబ్రహ్మణేనమః ॥
అన్నాడుకనుకనిటువంటిసచ్చిదానందమూర్తివందనంబాచరించి.

* * *

అదృశ్యంబైనబ్రహ్మనాటకంబుప్రత్యక్షంబుగాదెలిసేటికొరకై మోక్షకాంతా కల్యాణంబనియెడి నామధేయంబున వేషభాషాదియుక్తముగ నాటకకథా క్రమంబెటువలెనంటేను.

End:

వివేకసమేతుండై సేనాధిపత్యంబునకభిషిక్తునింజేసి సకలపరివార సమేతుండై మాయాపురంబుమీదయుద్ధార్థంబుగాచనిపురసమీపంబున పురంబావరించి యున్న మాయాటవింజూచి దోవగానక కస్తిపడి గురుస్వామితోయేమను చున్నాడు.

Colophon: Nil.

S. జీవనాటకము. వేదాంతగ్రంథము. ముక్తికాంతనుజీవుఁడువివాహమగుట.

R. అసమగ్రము. వ్రాఁతయొకతీరు. తప్పులుకుప్పలు. శైథిల్యముమెండు. గ్రంథ పాతమధికము. గ్రంథకర్తృనామ తెలియదు. దీనికిజీవనాటకము, ముక్తి కాంతాకల్యాణము అనిరెండునామములుగలవు. ఇదియసమగ్రముగానుం డుట 557—558. నెం॥ గ్రంథముల వేఱొకప్రతియనినిర్ణయింప శక్యముగా కున్నది. ప్రతిపాద్యముమాత్రముతుల్యము.

This work, Jīvanātakamu otherwise known as Muktikāntākalyāṇamu is incomplete. It is rather difficult to determine its relation with Mss. Nos. 557 and 558. The author's name is unknown.

---

529. తంజాపురాన్నదానమహానాటకము.

(పురుషోత్తమదీక్షితుఁడు.)

TAÑJĀPURĀNNADĀNAMAHĀNĀṬAKAMU.
(Puruṣōttamadīkṣita.)

M. 684; S—17×1½; L—21; (256—277) ll.—7; G—588.

Beginning :

శుభమస్తు. కైవారం.

శ్రీరాజగోపాలకరుణాకటాక్షవీక్షాలబ్ధశాశ్వతైశ్వర్య, ఘోరావహాపరాభూతివీరవర్య, పాండ్యతుండీరమండలాఖండలఖండనోద్దండదోర్దండ, చండతరప్రతాపమార్తండ, వీరాధివీర, వితరణకర్ణావతార, విజయరాఘవధీర, పరాకుస్వామీపరాకు.

* * *

విలాసినీజనమోహనరూపధేయుండవై, విజయరాఘవనామధేయుండవై వెలయునీవును, అనవరతశతలక్షవిప్రాభీష్టమృష్టాన్నప్రదాతలుగావున, సకలజనశ్లాఘాపాత్రంబగునీదుమహాసత్రంబునభుజియింపవేంజేసిన, * *

తదీయారాధనంబునతిహర్షంబునపురుషోత్తమదీక్షితుండు విశిష్టదేశికాభీష్టదేవతారూపుండైనశ్రీనివాసస్వామినినిజమానసనివాసునింజేసి, శృంగారహాస్యాద్భుతరసప్రధానంబుగా హవణించిన తంజాపురాన్నదాన నామకమహానాటకంబునకుకథాసంవిధానంబెటువలెను.

End :

వ॥ అనినవినిబోగాలవారుజోడుగూడినటించిరటయెటువలెను.

ద॥ పారులిరువురుసానిపడంతులతోగూడి, కూరిమినటించిరినేరుపుల్ మెరయ.

Colophon :

భరతవాక్యం॥

ఇవ్విధంబుసననవరతలక్షబ్రహ్మాన్నదానదాతయగుమన్నారుదాసనృపాలునకు హేమాబ్జనాయికారాజగోపాలకులుఆయురారోగ్యంబులమితభోగ భాగ్యంబులుసంతానసమృద్ధియుసామ్రాజ్యాభివృద్ధియుసకలదిగ్విజయంబును బాలించి లాలించిరక్షింతురుగాత, మన్నారుదేవికిమంగళం సత్రమరులు నాటకము సంపూర్ణము.

S. తంజాపురాన్నదాననాటకము.

R. సమగ్రము. వ్రాంతయందమైనదే. తప్పులు లేవు. శైథిల్యగ్రంథపాతములు లేవు. గ్రంథమందచ్చటచ్చటపాత్రలసంభాషణయందఅవముగూడవాడఁబడె. దీనికి సత్రమరులని నామాంతమురము.

This work is also called 'Satramarul.'

530–534. త్యాగరాజవినోదచిత్రప్రబంధ నాటకము.

(శాహమహారాజు.)

TYĀGARĀJAVINŌDACITRAPRABAṄDHANĀṬAKAMU.

(Śāha Mahārāja.)

M. 572; S—16½×1¼; L—109; ll.—4; G—1744.

Beginning:

ఏవంకవినాట్యారంభేఇష్టదేవతాప్రార్థనంకరోమి. చూర్ణిక॥ ఇహాఖిలుచరాచరవందితపాదారవిందే. * * *

సూత్ర॥ అపురాయీవిధంబునపగరనుకొనియాడిత్యాగవినోదచిత్ర ప్రబంధంబునందు సరససకలవిద్యాపారంగతసకలభాషాభిజ్ఞమదుశుచిత్ర విస్తారకవితానిర్వాహకవిద్వాంసులకు కర్ణరసాయనంబుగా త్యాగేశనామాంకితవిద్యాసుధావారిధిజనితసంగీతసాహిత్యతరంగంబులలోయథోచితంబుగా తోంచిన అణుమాత్రంబుగాకవివిస్తరించను, నిష్కపటులాతప్పులుదిద్ది వినవాధరించరయ్యా.

R. ఇయ్యది సంస్కృతము, తెలుగు, మహారాష్ట్రము అనుమూండుభాషలతో వ్రాయంబడిన నాటకము. ఆయాపాత్రలీ మూడుభాషలనుగూడ నుపయోగించును. ఏపాత్ర యేసందర్భమున, నేభాషను వ్యవహరించుననువిషయము నిర్ణయించుటకుశక్యముగాకున్నది. దీననాఅంకములుగలవు. ఆయంకముల నచ్చటచ్చట తెలుగువ్యవహరింపంబడియె. సంస్కృతబహుళంబుగానుండుటచే సంస్కృతనాటక సమాఖ్యకుందగియున్నది. తెనుంగునకుగూడ నిద్రానప్రవేశముంటదీనంప్రసక్తికలిగినది.

531.	M.	573	16×1¼	190	సమగ్రము.
532.	,,	574	15×1	36	అసమగ్రము.
533.	,,	575	21×1	26	,,
534.	,,	576	21¼×1	27	,,

R. వీనిలో పెక్కు పాఠభేదములుగానగు.

Most of the characters are made to speak in Sanskrit while the rest speak either Telugu or Mahrāṭhi.

535–538. ద్రౌపదీకల్యాణము. (శాహమహారాజు.)

DRAUPADĪKALYĀṆAMU. (śāha Mahārāja.)

M. 551; S—19×1¾; L—29; ll.—3; G—348.

Beginning:

తోడ్యం॥ జయపార్వతీరమణ జయమనోభవహరణ జయభుజంగాభరణ జయ
లోకశరణ. * * *
జయజయైకమహీతలేశ్వరతనూజ, జయజయోదారభోసలశాహరాజ.

End:

సూ॥ వ॥ అవ్వురాయీవిధంబునవచ్చినవ్యాసులకుయెదురొక్కనివందనమాచరించి
వుచితాసనంబునకూర్చుండనెమించియావ్యాసులజూచి ద్రుపదభూపాలుండు
పలికేమార్గం.

క॥ వరమునిసందోహపరం, దరధరమీ కెరగనట్టిధర్మముకలదె
వెరవేమికన్యకువేగుయు, పెరుముటులుఅనిపలికెకుంతిపెద్దకుమారుండు.

సూ॥ వ॥ అవ్వురాయీవిధంబునపలికినద్రుపదునివాక్యంబు.

Colophon: Nil.

S. ద్రౌపదీకల్యాణము.

R. అసమగ్రము. వ్రాంతచక్కనిదే. తప్పులతడక. శైథిల్యములేకపోలేదు. గ్రంథపాతములుగలవు. ఈగ్రంథమునకంతములేదు. 537 గ్రంథమునకంత్యభాగముగానవచ్చెడి. అదియిట్లు:—"సూ॥ యీవిధంబునపలికినవ్యాసులవచనప్రకారంబుగ, ద్రుపదరాజుపంచపాండవులకువివాహంబు జేయుసమయంబున సకలజనులు సంతసమందిమంగళంబులుపాడేక్రమం." 537 ప్రతితుదిని ప్రతిలేఖకుండిట్లు వ్రాసికొనియున్నాడు:—"శ్రీహరిశ్చంద్ర మహారాజువారి నగరిగ్రంథంసుబ్బయ్యభాగోతులచేతివ్రాలు." ఈప్రతిలోనిమొదటిగ్రంథము తెలుగుకాదు.

536.	M.	550	14×1	22	శిథిలము.	ఆద్యన్తరహితము.
537.	,,	688-a	16×1⅛	12	పాఠభేదములు పెక్కు.	అసమగ్రము.
538.	,,	639–a.	10×1	48		సమగ్రము.

This Ms. does not contain the concluding portion, whereas No. 537 does not contain the beginning of the work.

---

539. పంచకన్యాపరిణయము. (బాలకవి.)

PAÑCAKANYĀPARIṆAYAMU. (Bāla Kavi)

M. 679; S—17×1; L—32; ll.—3; G—384.

Beginning:

శ్రీరామచంద్రాయనమః.

శ్రీమంగళాకారశ్రీ.........................

*   *   *

సహ్యజయును, గలిగివిలసిల్లుసకలలోకములు మెచ్చ, మహిమచెన్నొందగను చోళమండలంబు.

వ॥ తద్దేశంబులోన సకలజనాధారంబై రంజిల్లు తంజాపురంబును మంజుళంబుగ బాలించుయేకభూపాలునికుమారుండైన శాహామహారాజ దేవేంద్రుండొక్క నాడు శుభదినంబునసకల వైభవంబులు మెరయ సమాత్యభృత్యహితపురోహితకవీశ్వరగాయకవైణికనటవికట ముఖ్యజనంబులుపరివేష్టించి కొలువపేరోలగంబుననుండిననుంజూచి యేమనుచున్నాండు.

ద్విపద॥ మొదలసుదాహుండుమురవైరితోడ, కదిసికందుకమాడ గానోడిమరుదినంబునగెలిచెదననివచ్చుటయును, యంబుజాక్షుండువానియభిలాషదీర్చ కదలిరాగాపంచకన్యకామణులు, యెదురైనచూచి మోహించివారుంపు భవనముదెలియపాపనియొక్కనిచి, సవరణమీరతాచనుదెంచి యోసు దామునిగాంచితద్దయువారిచెల్వు, వేమరువానితోవివరించుటయును యబ్బాలుండటుబోయియాగృహంబరసి,నిబ్బరంబురంబునవచ్చినీరజాక్షునకు దెలుపసుదామునిదిక్కువీక్షించి, పలికెవెన్నుండువారిపైతనమనసు

నిలిచెకావునసేడెసినేర్పుమెరయు, జలజాక్షులకునాకుసంభోగమొనర
జేయుమనుటయుమచ్చికవల్లెనతఁడు, నాయానతినిబూనియబ్బాలువెంట
తగబోయిచెలులనుద్యానవ...ని, కెగువనున్నకొలంకుకేతేరవారి
సకిచేతకార్యంబుజతగూర్చివచ్చి, ప్రకటంబుగారమాపతికిదెల్పుటయు
నంతనందరుగొల్వనటకేగిసఖుల, నంతంతనిలిపితానంబుజాకరము
చెంతకుబోయియాస్త్రీలచేలములు, నంతయుగొనివారలడుగవచ్చినను
బెదరించిపెండ్లాడిపిదపొకరొకరు, కదనమాడుచునుండగామాన్పివారి
నతిశయంబునకృష్ణుఁడలరించెననెడి, కతమునుమించినపంచకన్యలపెండ్లి
బాలకవీంద్రాంధ్రభాషచేసీవు, చెలిమిగనుపట్టిమెరయనీవేళ
మాకు...ంబుగామంజునాటకము, వేడుకతోరచియింపుసుకవీంద్రులెన్న.

End:

వ॥ అవురాయివ్విధంబున మవ్వంబు...రహావణించిన పంచకన్యాపరిణయంబను
నాటకంబునకధీశ్వరుండైనశాహామహారాజ దేవేంద్రునికి యిలువేలుపయిన
శంకరుండు.......నిత్యాయురారోగ్యభాగ్యంబులబాలించిరక్షించుగాతా.
శ్రీరామచంద్రానీవేగతి.

Colophon: Nil.

S. పంచకన్యాపరిణయము. శ్రీకృష్ణుఁడుపంచకన్యలనువివాహమాడుట.

R. సంపూర్ణము. వ్రాఁతమంచిది. తప్పులుగలవు. శైథిల్యముమెండు. గ్రంథపాత
ములుఁగలవు. ఆదిపత్రమర్ధాధికమువినష్టము. కవినామముగన్పట్టదు. కాని
యిందుబాలకవీంద్రాయనికృతిపతిచేసినసంబోధనమొండుగాననగు. అయ్యది
బిరుదముపలెగన్పట్టు.

This work, Pañcakanyāpariṇayamu relates the marriage of Śri Kṛṣṇa and five Kanyās or girls. It is doubtful whether the term 'Bāla Kavi' found in the work, represents the name of the author or his title.

---

540. పంచరత్నప్రబంధము. (శాహామహారాజు.)

PAÑCARATNAPRABANḌHAMU. (Śāhamahārāja.)

M. 685; S—17×1; L—38; ll.—5; G—760.

Beginning:

జయరమాపురవాసజయచంద్రికాహాస, జయసుమేరుశరాసజయకృత్తివాస.

*   *   *

సర్వగుణభరితసకలభాషాచతుర్విధసాహితీనిర్వాహకుండును,దీపాంబాగర్భశుక్తిముక్తాఫలంబగు, శ్రీశాహవసుంధరాపురందరుండురచియించినపంచరత్నప్రబంధంబునందుతొలుతవిఘ్నేశ్వరప్రార్థనచేయఁగావిఘ్నేశ్వరుఁడువచ్చేమార్గం ॥ దరువు. ॥

End:

ద్విపద॥ శ్రీకంధరునిపేరసితదేహుపేర, లోకనాయకుపేరరుద్రునిపేర
పురుహూతనుతుపేరపురహరుపేర, కరుణాంబునిధిపేరగౌరీశుపేర

*   *   *

సాహితీపుంభావశారదయైన, శాహభూపాకశాసనుఁడురచించ
సరససత్కృవులెల్లసన్నుతిచేయ, ధరణిలోనాచంద్రతారార్కముగను.

Colophon: Nil.

సూ॥ ఇత్తైరంగునఉదారవేషభాషాభూషితంబగుశ్రీశాహమహారాజప్రణీతంబైన పంచరత్న ప్రబంధంబునందు రసికజనమనోహరమైసకలకవికర్ణ భూషణమైరాణించుమహాప్రబంధంబుత్యాగేశ్వరప్రీతికరమైవిలసిల్లుగాక.

S. పంచరత్నప్రబంధము. నటశిఖామణియగునీశ్వరునియెదుటబిరుదుమిటారులు తమనాట్యవిద్యాకౌశలమునుజూపుటవారుబహుమానములఁజేయుటయునిటులనేనవసిద్ధజోగి, చెంచు, బిరుదుబంటులనువారలుతమతమగాన, నాట్య, అభినయాదివిద్యలకౌశలమునుజూపుటయిందువర్ణితము.

R. సమగ్రము.వ్రాఁతయందమైనదే.తప్పులుగలవు.శైథిల్యగ్రంథపాతములున్నవి. తుదినిట్లున్నది :—

"వ్రాలాశభగ్నిలుతప్పులు, చాలాగలవేనుశబ్దసంగతులెరుగక
గేలింబెట్టకనవ్వక, పోలంగాజూడరయ్యబుధజనులారా.
నట్టువగట్టుసింహునివ్రాలు నట్టువచక్రవర్తివ్రాసిన రామాయణచూళాది సంపూర్ణము."

541. ప్రహ్లాదచరిత్రము. (విజయరాఘవనృపాల.)

PRAHLĀDACARITRAMU. (Vijayarāghava.)

M. 692; S—17×1½; L—17; ll.—5-6; G—350.

Beginning:

శ్రీవాండరాజగోపాలవిలాసనా, టకముసందర్భించుసుకవివంద్య
మధురోక్తులను చెంగమలవల్లిపరిణయం, బొనతిచ్చినప్రతిభానిధాన
కోవిదుల్ గొనియాడగోవర్ధనోద్ధర, ణమురచించినకల్పనాధురీణ
రతిమన్మథవిలాసకృతిరాజ మొనరించి, పరగుప్రాబంధికపట్టభద్ర
భువినిరాసక్రీడనవనీతచోరంబు, హావణించి వెలయుమహానుభావ
చాతురిచేపారిజాతాపహరణంబు, రచన చేసినమృదువచనధుర్య
ఘనమైనరుక్మిణీకల్యాణమనుకృతి, నిర్వహించినబుధసార్వభౌమ
వరుసరాధామాధవవివాదముధనాభి, రామంబొనర్చుసర్వజ్ఞతిలక
పాండిత్యమునసత్యభామావివాహవ, ర్ణనయొనర్చినకవిరాజరాజ
ప్రాజ్ఞులౌననుపాపరిణయనాటకం, బమర జేసిన శారదావతార
దక్షిణద్వారకాస్థలవర్ణనాభాగ, ముద్ధరించినసుప్రసిద్ధచరిత
మహిమచే కాళియమర్దనంబొనరించు, సరిలేనిరాజులచక్రవర్తి
ధరరఘునాథాభ్యుదయము నాటకముగా, ద్విపదగారచియించుధీరవర్య
అల మోహినీవిలాసాఖ్యద్విపదకృతి, నాటకంబొనరించునలసమాన
అతిపవిత్రంబుప్రహ్లాదచరిత్రంబు, సవరించుఘనమనీషాధురీణ
హరువునపూతనాహరణంబ నెడునాట, కంబొనరించుశృంగారలోల
తగుమంజరీద్విపదప్రబంధము నాట, కంబుగాహావణించుగానచతుర
విప్రనారాయణవిద్వత్కథాసంవి, ధానంబొనర్చినధీనిధాన
బుధులుమెచ్చసముద్రమథననాటక రాజ, మొనరించుభువన మోహనచరిత్ర
లలితమాకృష్ణవిలాసనాటకమణి, సల్పినయష్టభాషాధురీణ
ఘనతరంబగు పాదుకాసహస్రంబెల్ల, ద్విపద జేయుకళావతీతనూజ

రసికులుప్రణుతింపప్రణయకలహమును, కృతియొనర్చినచమత్కృతిధురీణ
అతులితప్రౌఢిచేనలకంసవిజయంబు, ఘటియించుభువనవిఖ్యాతశీల
ఘనమైనజానకీకల్యాణనాటకం, బమరించువావదూకాగ్రగణ్య
నవపుణ్యకవ్రతనాటకవైఖరి, సేకరించినవాగ్విశేషశేష
కేళిమైగోపికాగీతలుభ్రమరగీ, తలుతెనింగించునద్వితనభాజ
సరిలేనిపాల్గుణోత్సవమెల్లరగడచొ, పదములొనర్చినభవ్యచరిత
ధరరాజగోపాలదండకసందర్భ, వైదర్భిగన్నవిద్వత్కవీంద్ర
సారమావీరశృంగారసాంగత్యంబు, మెరయించురసికులమేలుబంతి
సంపంగిమన్నారుసాంగత్యమునమర్చి, జగతినెచ్చిననెరజాణరాయ
గోపాలునకువేండుకోలువిన్నపములు, దరువులొనర్చునౌదార్యధుర్య
యెలలువీడిపదాల్ హెచ్చుసంకీర్తన, లధ్యాత్మలొనరించునతులచర్య
వాల్విచిగుజ్జరివిల్వోడుదండులా, స్యముకంతుకక్రీడయుల్లికయును
కౌరవంజిశుభలీలగుజరాతిదేశిచొ, పదముజక్కిణిదురుపదముమదన
బదదూత్యమునుజోగిపదచాళిశారదా, సామ్రాజ్యమునుచిందుసవతిమచ్చ
రంబులునాట్యకదంబుమొదలైన, నాట్యముల్ హావణించునవరసజ్ఞ

తే॥ మహితగాంభీర్యచోళసామ్రాజ్యధుర్య, కోటిమన్మథరూపసద్గుణకలాప
విక్రమకుమారరఘునాథవిభుకుమార, ధ్రువముగామనువిజయరాఘవనృపాల.
పరాకుస్వామివారుహావణించినప్రహ్లాదకథానాటకంబు నటనపటిమగనుపించ
వినుపించేమువిననవధరించుండ.

* * *

వ॥ అని యిష్టదేవతా ప్రార్థనంబుగావించి నాటక చాటుకావ్యంబు నిర్వహింప
బూనినవిజయరాఘవసార్వభౌముండయ్యాదిమదంపతులకు నేమనివిన్నవింపు
చున్నాడు. * * *
సఫలంబుగానాటకచాటుకావ్యరీతివర్ణించెదనాకర్ణింపరయ్యా.

వ॥ అనివిన్నవించివిజయరాఘవధాత్రీకళత్రుండుహావణించినప్రహ్లాదచరిత్రంబునకు
కథాక్రమంబెటువలెనూ.

End:

మన్నారుదేవికిమంగళం ॥ వ ॥ ఇవ్విధంబునప్రహ్లాదునకు త్రైలోక్యసామ్రాజ్య సింహాసనంబుపాలించిన నృసింహస్వామి అచ్చుతవిజయరాఘవభూపాలునకు ఆయురారోగ్య అయిశ్వర్యాభివృద్ధిన్ని ధనకనకవస్తువాహనసమృద్ధిన్ని అఖండ భూమండలాధిపత్యమున్ను కలుగజేసిరక్షించుగాత.

Colophon: Nil.

S. ప్రహ్లాదచరిత్రము.

R. సంపూర్ణము. వ్రాఁలుచక్కనివి. తప్పులులేకపోలేదు. శైథిల్యముస్వల్పము. గ్రంథపాతముసూపబ్డెడి. దీన 14–వ పత్రముకొంతభాగముమాత్రముకను పట్టుచున్నది. విశేషములుదాహృతగ్రంథమువలనందెలియునది.

This work is Prahlādacaritramu from the pen of Vijayarāghava Nāyak who ruled Tanjore from 1633 to 1673 A. D. The various works of this author are enumerated here; most of which are unfortunately lost to us.

---

542. పాండవాజ్ఞాతవాసము.

PĀṆḌAVĀJÑĀTAVĀSAMU.

M. 702; S—16×1½; L—32; ll.—8-9; G—1280.

Beginning:

...నికంబుఅశ్వమేధ పర్వమాశ్రమవాసంబుభాసురమగు, మౌసలంబను పర్వంబుమఱియునందుకలదుమహాప్రస్థానికాఖ్యనొకటి, యాఢికెక్కను స్వర్గ యారోహణంబు, అనియీలీరున యెన్నదగినపదునెనిమిదిపర్వములను, విదితంబై వెలసెలోకవిఖ్యాతంబై.

* * *

ఆదౌపాండవధార్తరాష్ట్రజననంలాక్షాగృహేదాహనం
ద్యూతశ్రీహరణంవనేవిహరణంమత్స్యాలయేవర్తనమ్ ।
లీలాగోగ్రహణంరణేవతరణంసంధిక్రియాజృంభణం
పశ్చాద్భీష్మసుయోధనాదిమరణంచైతన్మహాభారతమ్ ॥

* * *

అని ఆతీరునధర్మజుండు సన్యాసియై మచ్చమేదినీశ్వరునికొలువుకుయేవిధాన వచ్చెనూ.

ద॥ పొంకమైనభూతిపూండ్రాముబెట్టి, కొంకకనొకదంటికోలచేపట్టి, సంకోచమున రాజుసముఖానకువచ్చె, కంకుభట్టుపేరుగలిగిధర్మజుడు.

End :

క॥ పదిదినములై దుప్రొద్దులు, పదపడి రెన్నాళ్లువొక్కపవలుఁ రేయుఁ కదనంబు సేసిమడిసిరి, నదిసుతగురుకర్ణశల్యనాగపురీశుల్.

వ॥ అనియీవిధానపాండవులుసకలబలములనున్నుహతముసేసి భూభారనివారణ కర్తయైనటువంటిశ్రీకృష్ణస్వామికటాక్షముచేతహస్తినాపురమందు ధర్మప్రకారమునధర్మరాజుతమ్ములసహాయమునరాజ్యముపరిపాలనసేయుచున్ను సుఖాన వుండెను.

Colophon : Nil.

S. పాండవాజ్ఞాతవాసము.

R. సమగ్రముగాదు. వ్రాఁతయొకతీరుది. తప్పులుగలవు. శైథిల్యముచూపట్టు. గ్రంథపాతముగలదు. ఈగ్రంథాదిస్వల్పముగానష్టమాయెననితోఁచెడి. ప్రతి పాద్యమునుబట్టిగ్రంథనామము నిర్దేశింపఁబడెను. ఈగ్రంథాంతముననిట్లున్నది.

క॥ "అచ్చుగయీకథచదివిన, మచ్చికతోవిన్నయట్టిమనుజులకెల్లఁ నిచ్చలుసీతారమణుడు, యిచ్చునుకల్యాణతతులుయిమ్మహిలోనఁ."

ఈప్రతియొక్కముఖపత్రమున "విరాట్‌పురుషనాటకఁ" అనియున్నది.

The Ms. is incomplete. The author is not traceable.

---

543. పారిజాతాపహరణము. (మాతృభూతకవి.)

PĀRIJĀTĀPAHARAṆAMU. (Mātṛbhūta Kavi.)

M. 506 ; S—16×1½ ; L—108 ; ll.—6 ; G—2592.

Beginning :

జయజగత్పరిపాల, జయరుక్మిణీలోల, జయమధురవాగ్జాల, జయకృపావాల జయఘనాఘననీలజయసురామరసాల, జయదళితశిశుపాలజయగోపాల

* * *

ప్రకటమౌమద్గురుస్వామినిదలచి, గురుతరశాండిల్యగోత్రపావనుఁడ
వరకవిరంగార్యవరతనూభవుఁడ, గురుకృపాసౌగంధికుంతళాదేవి
వరముచేజనియించిప్రబలినవాఁడ, మాతృభూతస్వామిమహితకటాక్ష
చాతుర్యపరిలబ్ధసరససాహిత్య, సంగీతమధురవాగ్ఝరిగల్గువాఁడ
శృంగారరసముఁదెలిసినమేలువాఁడ, కవిమాతృభూతనాఖ్యానంబుచేత
భువిలోపలప్రసిద్ధిబొందినవాఁడ, గరిమచేలోకవిఖ్యాంతబుగాను
సరవిమీరగపారిజాతాపహరణ, మనుమహానాటకంబందరుమెచ్చ
వినుపింత్తుత్రైలోక్యవిఖ్యాతముగను.

వ॥ అని * * * కృతిపతినభివర్ణించెద నెటువలెనూ.

ద్వి॥ శ్రీభోసలకులాబ్ధిశీతాంశుఁడనగ, ప్రాభవంబందినపరమపుణ్యుండు
శ్రీకరమై...లునుభాసిలుచోళరాజ్య, మేకచక్రంబుగానేలెడువాండు
మకరందముఖ్యసమంచితబిరుదు, లకలంకముగబూనియమరినవాండు
పొలుపైనశ్రీతంజపుటభేదనమను, తెలిదీవికినివిష్ణుదేవుడౌవాఁడు
* * *
నిరతంబుతుళుజావనీమహీపాలునికి, కరమొప్పపౌత్రుఁడై కడగినవాఁడు
మరియుఁప్రతాపసింహక్షితీంద్రునికి, సొరిదినిసుపుత్రుఁడై శోభిల్లువాఁడు
వ్యక్తమైతగుయమునాంబికాగర్భ, శుక్తిమౌక్తికముగాసొంపొందువాఁడు
సారజ్ఞుఁడౌతుళుజావనీంద్రునికి, కూరిమియనుజుఁడై కొమరొందువాఁడు
* * *
రహిచంద్రమౌళీశ్వరప్రసాదంబు, బహుళంబుగాగల్గిభాసిల్లువాఁడు
* * *
యింతటియమరసింహేంద్రుఁడౌనృపతి, చెంతఠాయకయుండుశివరాయమంత్రి
* * *
రమణకెక్కినకృష్ణరాయలచెంత, విమలుఁడైయప్పాజివెలసినరీతి
* * *
విహితధర్మముచేతవెలసిశంభాజి, రాయనితనయుఁడై రాష్ట్రింబునందు
నాయతకీర్తిచేనమరినవాండు, * * *

అలత్రియంబకమంత్రికనుజుఁడైనవాఁడు, కలితనాగోజిశంకరులకగ్రజుఁడు

వెలమినీయమరసింహేంద్రునిసభను, నలుగురు మెచ్చంగనను బిలుపించి

యాచంద్రతారార్కమానట్టుగాను * * *

భవ్యమైతగుగద్యపద్యాత్మకముగ, నలపారిజాతాపహరణంబుముద్దు.

End:

వ॥ అనిగోపస్త్రీలుమ్రొక్కిరట యెటువలెనూ.

గుమ్మకాంభోది. ఆది.

చేరిమ్రొక్కిరిగోపాలాంగనలు చేరిమ్రొక్కిరి,

చేరిమ్రొక్కిరిసిగ్గు చేతకనులుమూసుక

సారెత్రిశిరగిరీశుసఖుఁడైనశ్రీహరికి, మొనగుబ్బలుకరహారబాహుమూల

రుచులుపొదలకనకపుపల్లెములనగతత,

తవనునవిలుతుదివాణములు తెలియగా చేరి.

వ॥ ఇట్లుమ్రొక్కినసమయంబున గోపాలమూర్తిగోపస్త్రీసర్వాంగదర్శన సంజాత కుతూహలుండై చీరలొసంగినధరియించుకొనిసంతుష్టాంతరంగలై గోపస్త్రీలు స్వామినిపరివేష్టించుకొనియేమనికొనియాడుచున్నారు.

శ్లో॥ తవకథామృతంతప్తజీవనం, కవిభిరీడితంకల్మషాపహమ్ ।

శ్రవణమంగళం శ్రీమదాతతంభువిగృణంతియేభూరిదాజనాః.

అంగనామంగనా దేవకీనందనః.

Colophon:

గద్య॥ ఇదిశ్రీచోళసింహాసనాధ్యక్షభోసలప్రతాపసింహరాజపూర్వపుణ్యపరిపాక స్వరూపయమునాంబికాగర్భ శుక్తిమౌక్తికాయమానామరసింహ మండలాధీశ్వరనామాంకితంబైనమంత్రిమార్తాండశివరాయమంత్రికారితంబైన శ్రీమత్సుగంధికుంతలేశ్వరకరుణాకటాక్షవీక్షణసుధాసారసంజనితచతుర్విధకవితానిర్వాహకశాండిల్యగోత్రపవిత్రకవి రంగయార్యపుత్ర విద్వజ్జనవిధేయమాత్రభూతకవినామధేయప్రణీతంబైనపారిజాతాపహరణనాటకమందు * * * * సర్వంబునుపంచమాంకము.

S. పారిజాతాపహరణనాటకము. 1—5 అంకములు.

R. సంపూర్ణము. వ్రాతయొకతీరు. తప్పులుకొద్ది. శైథిల్యగ్రంథపాతములులేవు.

Matṛbhūta Kavi is the son of Raṅgayārya. This work contains five acts.

---

544. పారిజాతాపహారము.

PĀRIJĀTĀPAHĀRAMU.

B. 10298-b; S—$9\frac{1}{10}\times1\frac{1}{5}$; L—19; (21–40)ll.—6–7; G—150.

Beginning:

పారిజాతాపహారాఖ్యంనాటకమభినీయతే.

* * *

వ॥ అవురా ఈవిధంబునఅంతట(శ్రీపారిజాతనాటకనాట్యవైఖరికివిఘ్నంబుగాకుండు విఘ్నేశ్వరుండువచ్చేమార్గంబుపరాకు.

దరువు॥ వచ్చెనేగణపతిదిగోచాలవరదుడై మిగులనువన్నెమీరగను.

End:

సవతీనాతోనీకుచలమేభామ, భావించిచూడవేభాగ్యమెప్పరిదిం

అవనీమండలచంద్రుడఖిలపాలకుడు, శివనారాయణతీర్థసేవితాధిపుడు

వ॥ అంతటనీలాగునరుక్మిణిఅమ్మవారుచేతసత్యభామఅవమానంబుపొంది తనయింటికివచ్చికోపాగారమందుప్రవేశించేటపుడుయేమనిప్రలాపిస్తూన్నది.

దరువు॥ యేమిసేతునేఓయమ్మాబంగారుబొమ్మముద్దులగుమ్మా.

Colophon: Nil.

S. పారిజాతాపహారనాటకం.

R. అసమగ్రము. వ్రాతచక్కనిది. గ్రంథపాత్రశైథిల్యములుగాననగును. "శివనారాయణతీర్థసేవితాధిపుడు" అనుదానివలన "శివనారాయణతీర్థు" లుగ్రంథకర్తలగుచుగా. దీనమటికొన్నిగ్రంథములుగాననగు. గ్రంథలిపిలోనున్నది.

The Ms. is incomplete. The author is not traceable.

545–553. పార్వతీపరిణయము. (శాహమహారాజు.)

PĀRVATĪPARIṆAYAMU. (Sāhamahārāja.)

M. 508; S—$15\times1\frac{1}{4}$; L—44; ll.—4–5; G—884.

Beginning:

జయపార్వతీరమణా, జయమనోభవహరణా, జయభుజంగాభరణా, జయలోక శరణా.

* * *

సూత్రధారి॥ వ ॥ అపురాఈవిధంబునమరిన్నే విధాననంటేను,

సీ॥ సకలవిద్యావిలాసములచేరంజిల్లు, శాహభూపాలునిసన్నుతించి
అతనిసభాసీమనమరుధీరులచతు, ర్వేదవేదాంతాదివిదులపొగడి
అందునానందించుఅనవద్యసాహిత్య, వరులమహాకవీశ్వరులవేడి
సంగీతభరతశాస్త్రకళాధురీణుల, నేర్పులమదినెంచియేర్పరించి

తే॥ ఆమహారాజుపరమేశ్వరాంకితముగ, పరగచేసినపార్వతీపరిణయాఖ్య
మనెడునాటకమారాజునమతమున, వేషభాషాదియుతముగావిస్తరింతు.

వ॥ అన్నండుగనక, అపురాయీవిధంబున అభీష్టదేవతావందనంబుగావించిసభా నాయకాదులనుఅభివర్ణించిశ్రీశాహమహారాజప్రణీతంబైన పార్వతీకల్యాణం బనియెడు నాటకంబు, కథాసంవిధానంబుగా వినుపించెదము వినవధరించ రయ్యా, కథాసంవిధానం.

End:

సూ॥ ఈవిధంబునబ్రహ్మేంద్రాదిదేవతలుపార్వతీపరమేశ్వరులవివాహమహో త్సవంబుశాయంగా ఆసమయంబున గంధర్వకిన్నరకింపురుషులు పుష్పవర్షం బులువర్షించియీ మహోత్సవంబునతుంబురనారదాదులు మంగళంబులు శోభనంబులుపాడేమార్గంపరాకు. * * *
మహేంద్రశాహరాజాయమంగళంనిత్యమహితకల్యాణమంగళం

* * * *

శ్రీచోళనాయకాయశ్రీవాసుదేవకవివచస్సంతుష్టాయమంగళం.

Colophon: Nil.

S. పార్వతీకల్యాణము.

R. సంపూర్ణము. వ్రాతమంచిదే. తప్పులుగలవు. శైథిల్యముగలదు. గ్రంథపా తముంజూపట్టు. గ్రంథాంతమునినిట్లున్నది. "ఈయలేఖమందు మొదటినా

టకంవిఘ్నేశ్వరుండు, రెండవదిసరస్వతి, మూడోదిపార్వతీకల్యాణంసంపూర్ణ మగునట్లుగాను వ్రాశినవరుండు లేఖరివెంకటరంగయ్య." మూడు నాటకము లిందులేవు. పార్వతీపరిణయనాటకముఒక్కటిగానంబడు.

546.	M.	504	$19\frac{1}{2}\times1$	28		అసమగ్రము.
547.	,,	505	$15\times1\frac{1}{4}$	50		,,
548.	,,	507	$19\frac{1}{2}\times1$	28		సమగ్రము.
549.	,,	509	18×1	44		,,
550.	,,	13	$9\frac{1}{4}\times4$	60	దేవనాగరిలిపి	,,
551.	,,	14	$9\frac{1}{2}\times5$	120	,,	,,
552.	,,	15	8×4	72	,,	,,
553.	,,	16	10×5	62	,,	,,

పాఠభేదములుపెక్కుగలవు.

R. 550–553. These are Paper Manuscripts.

---

554. పూతనాహరణము. (విజయరాఘవభూపాల.)

PŪTANĀHARAṆAMU. (Vijayarāghava Bhūpāla.)

M. 677 ; S—$17\times1\frac{1}{2}$; L—16 ; ll.—6 ; G—348.

Beginning :

శుభమస్తు. శ్రీరామచంద్రాయనమః

సీ॥ భోజకన్యాముఖాంభోజరాజమరాళ, సత్యాఘనస్తనస్తబకభృంగ
జాంబవతీలోచనచకోరశశాంక, మిత్రవిందాతటిన్మేఘరూప
భద్రావశావశాభద్రదంతావళ, వరసుదంతామనోవనమృగేంద్ర
లక్షణారూపకలాపిపర్జన్య, భానుసుతాలతాపారిజాత

తే॥ షోడశస్త్రీసహస్రచక్షుఃప్రసార, హారసారమసారమోహనశరీర
విజయరాఘవభూపాలభజనలోల, కేలుమోడ్చెదరాజగోపాలనీకు.

వరాహుస్వామి.

శ్రీరాజగోపాలచరణారవిందభజనానందసాంద్రరఘునాథనాయకరత్నరత్నా కరావతీర్ణసంపూర్ణపూర్ణిమాచంద్ర, పాండ్యతుండీరాదివైరివీరగజకంఠీరవ

కిశోర, కళావత్యంబికాకుమార, చంద్రోపేంద్రసురేంద్రనందనకందర్పకోటి సౌందర్యధుర్య జీర్ణకర్ణాటక సామ్రాజ్యసింహాసనస్థాపనాచార్య సమసమయ సమాచరితసమ స్తనిస్తులతులా పురుషాదిమహాదానాపదాన ప్రవర్తితకీర్తిధారేయ, సంగరరంగగాంగేయ, ప్రతిదినబ్రాహ్మణసహస్రాభీష్టమృష్టాన్నదాన దీక్షాధురీణ, మానినీనూతనపంచాబాణ, విశ్వవిశ్వంభరాభారభరణవిచక్షణదక్షిణభుజాదండ, శాశ్వతైశ్వర్యధారాధుర్యమేరుకోదండ, దక్షిణసింహాసనపట్టభద్ర, కలియుగరామభద్ర, చతుర్విధకవితానిర్వాహకసార్వభౌమ బిరుదాంగదవిరాజమానచరణాంభోజ, కవిసమాజభోజజనకచరణరాజీవసేవావిధాయక, విజయరాఘవనాయక, పరాకుస్వామివారుహావణించినపూతనాహరణ నాటకంబునటనపటిమగనుపించవినుపించేముచూడనవధరించుండ.

End :

వ॥ ఇవ్విధంబుననానందంబుజెందినయానంద నందనునిపై దివ్యదుందుభిఘోషంబుతో మందారపుష్పవృష్టిగురిసెనట యెటువలెను.

వ॥ ఇవ్విధంబునకుమారునకుశుభాచారంబులునడపించినయుత్సాహ బాహుళ్యంబున యశోదరంగమధ్యంబున మంగళప్రదము గానటించెనట యెటువలెనూ, మన్నారుదేవికిమంగళం.

Colophon :

భరతవాక్యము.

ఇవ్విధంబునపూతనాభంజనంబుసేసిన, సనాతనదేవతాచక్రవర్తి, రాజగోపాలమూర్తి, అచ్యుత విజయరాఘవేంద్రునకాచంద్రార్కంబుగావిశ్వవిశ్వంభరాధిపత్యనిత్యాయురారోగ్యభాగ్యంబులుపాలించిరక్షించుగాత పూతనాహరణనాటకంసంపూర్ణము.

S. పూతనాహరణము. శ్రీకృష్ణుడుపూతనయనురక్కసినిబరిమార్చుట.

R. సమగ్రము. వ్రాలుగుండ్రన. తప్పులులేవు. శైథిల్యగ్రంథపాతములులేవు.

కాముని గన్న చక్కని బాలకృష్ణ, లీలావిలాసలాలితనాటకంబు
భూలోకమున శుభంబులపొల్పుకూర, సరలితోభరతశాస్త్రప్రవీణతను
పరగగకన్నులపండువుగాగ, ఆచతుర్ముఖనిర్మితావనియందు
నాచంద్రతారార్కమైయొప్పుగాత.

S. బాలకృష్ణలీలావిలాసము.

R. సంపూర్ణము. వ్రాలుచక్కనివి. తప్పులు లేకపోలేదు. శైథిల్యముస్వల్పము. గ్రంథపాతముగలదు. గ్రంథాదిని దేవతాప్రార్థనముగన్పట్టుటలేదు. ఏకాంత భాగమయినను లుప్తమాయెనేమో తెలియుటకవకాశముకన్పట్టదు.

"ప్రమోదూతనామసంవత్సర శ్రావణ బ ౨ లు మద్దాలివల్లభుండు వ్రాశినాడు" ఇట్లు గ్రంథముతుదినిగలదు.

Akkanāmātya of Bhāradvājagōtra is the son of Sarabāda Liṅgōji.

The scribe's name is Maddāli Vallabha.

---

556. * మన్నారుదాసవిలాసము. (రంగాజమ్మ.)

MANNĀRUDĀSAVILĀSAMU. (Raṅgājamma)

556 M. 705 $16\frac{1}{2}\times1\frac{1}{2}$ 51 అసమగ్రము.

557–558. ముక్తికాంతాపరిణయము.

(పరమానందతీర్థయతి.)

MUKTIKĀNTĀPARIṆAYAMU. (Paramānandatīrthayati.)

M. 637 ; S—16×1 ; L—36 ; ll—3 ; G—216.

Beginning :

శ్రీమచ్చిదాకారుశివయోగసారు, కామాదిభయదూరుకలుషవిదారు
విమలగుణస్తోమువిశ్వార్థభౌము, కమనీయనిజధాముకల్యాణనాము
పరగసంయమగేయుపావనధ్యేయు, పరగదత్తాత్రేయుభక్తవిధేయు
తలచికీర్తించివందనమాచరించి, అలరుచుతగపరమానందతీర్థ

యతినామధేయుఁడా యతి మోదమునను, చతురతప్రౌఢిచేసజ్జనుల్ పొగడ
కర మొప్పముక్తికాంతావివాహ, మరుదారపదచాళికమరఁజెప్పెదను.

* * *

End :

ద॥ గురుతరమహాద్రికూటాగ్రజమున, పరగెడుమందిరప్రకటస్థలమున
నాడిస్తనద్వయనాసాగ్రమున, జోడుగరవిచేసిజోతులువెలుగ
ఆమునర్చిమయమైనత్రిదువు, ప్రేమాస్పదుచేతిపీఠమసంగ
చెలువొందుచువివేకజీవుఁడుమూర్తి, లలనామణినిగూడిలక్ష్యంబమర్చ
తన్నుతానెరుగకతనువుమరచి, చిన్మయస్థితిగాంచశీఘ్రమునపుడు.

Colophon :

ఫలస్తుతి॥ అనుచుయీరీతిదత్తాత్రేయమాని, ఘనతపదపద్మకలితభృంగమున
అతులితముగపరమానందతీర్థ, యతినామధేయుఁడాయతి మోదమునను
చతురతప్రౌఢిచేసజ్జనుల్ పొగడ, కర మొప్పముక్తికాంతాపరిణయము
అరుదారభూమినెవ్వరతిభక్తివిన్న, యెవ్వరుపాడిన......ర్థంబు
యివ్వసుంధరలోనమొల్లచేకూరు.

S. ముక్తికాంతాపరిణయము. వేదాంతగ్రంథము. జీవుడు ముక్తికాంతనుపెండ్లి యాడుటప్రతిపాదింపఁబడును.

R. సమగ్రము. వ్రాఁతయొకతీరు. తప్పులధికములు. శైథిల్యములేదు. గ్రంథపాత ముఁగలదు. దీనవేఱొకముక్తికాంతాపరిణయమసమగ్రముగానున్నది.

This is a philosophical drama entitled Muktikāntāpariṇayamu in which the Puruṣa or the individual soul takes Mukti or salvation for his bride. The author is Paramānandatīrthayati.

558. M. 638 26 సమగ్రము.

559–560. రఘునాథాభ్యుదయము.

(విజయరాఘవనాయకుఁడు.)

RAGHUNĀTHĀBHYUDAYAMU. (Vijayarāghava Nāyak.)

M. 687; S—17×1½; L—26; ll—6; G—624.

Beginning :

శుభమస్తు.

సీ॥ భోజకన్యాముఖాంభోజరాజమరాళ, సత్యాఘనస్తనస్తబకభృంగ
జాంబవతీవిలోచనచకోరశశాంక, మిత్రవిందాతటిన్మేఘరూప
భద్రవశా..............., సుదంతావరమనోమృగేంద్ర
లక్షణారూపకలాపినిపర్జన్య, భానుసుతాలతాపారిజాత

తే॥ షోడశస్త్రీసహస్రచక్షుఃప్రసార, హారసారమసారమోహనశరీర
విజయరాఘవభ.........ల, కేలుమోడ్చెదరాజగోపాలసీకు.

* * *

వ॥ ఇవ్విధంబునవచ్చిన విజయరాఘవపట్టభద్రుండు భద్రసింహాసనాసీనుండైన
* * * సరగునతాతయాచార్యులువచ్చె.

వ॥ ఇవ్విధంబున వచ్చినయాచార్యులచరణారవిందంబులకు వందనంబు గావించి
అతనియర్ధాసనంబుననుంచితానున్నగూర్చున్నక్రమమెట్టువలెను.

వ॥ ఆసమయంబున విజయరాఘవసార్వభౌముండునాటి యరుణోదయావసరం
బునగాంచినస్వప్నవృత్తాంతంబుచింతించి ఆచార్యులసీక్షించి వర్షాసమయసం
భూతనవాంభోధరగంభీరస్వరనిగుంభనవిజృంభణంబుతోనేమనుచున్నాండు.

ద్వి॥ అలఘుతపోధుర్యయాచార్యవర్య, కలగంటివినవయ్యకల్యాణశీల
నిన్నరేయొకవింతసీటుమీరంగ, కన్నెపాయమువాండుకందర్ప...
* * * , యొకచెల్వగొల్వనాయొద్దికివచ్చి
విజయరాఘవవత్సవినుముమామాట, భజియింపుచునుమమ్ముప్రతివత్సరంబు
* * * , ఫలకమోహనచిత్రరూప
విధముగైకొనిమేమువేడ్కతోనిలిచి, యాగర్భమందునీవావిర్భవింప
* * * , * * పురాణ
దంపతులమునీకుతల్లిదండ్రులము, విరవాదితావులువెలసినరీతి
సరసవాక్యంబులసరణులుమీర, పదములుమంజరీప్రముఖకావ్యములు
మొదలమాకంకితంబులుసేసితీవు, * * *
ధీచతురాననద్విపదకావ్యంబు, నీచేతనందుకోనేకువచ్చితిమి
* * * , రఘునాథమేదినీరమణునిచర్య

ధీకౌశలముమించద్విపదగావించి, మాకంకితముసేసిమనుమువేయేండ్లు
* * * , ననుగటాక్షించియంతర్హితుండయ్యె.

వ॥ అనివిన్నవింప * * జూచిఆచార్యులేమనుచున్నారు.

ద్వి॥ భుజవిక్రమాధారభోజావతార, విజయరాఘవధీరవీరాధివీర
వినవయ్యమీవంశవృత్తాంతమెల్ల, వినుపింతునీకుసవిస్తరఫణితి
వనజాక్షుపదములవరలువాహినికి, ననుజమైమించునాలవజాతిజగతి
నాజాతిలోఁచాలనధికులైనట్టి, రాజులుగొందరుప్రఖ్యాతిగనిరి
వారిలోఁకృష్ణభూవరుఁడులావణ్య, కారుణ్యగుణములఘనకీర్తిగాంచె
అమ్మహామహునకునాత్మజుండైన, తిమ్మభూపాలుండుధీరతవెలసె
బయ్యాంబికవరించిప్రౌఢివహించె, నయ్యిరువురుగాంచిరాత్మసంభవుల
పెదచెవ్వభూపాలుచినచెవ్వవిభుని, పెదమల్లభూజానిపినమల్లనృపతి
వారిలోఁచినచెవ్వవసుధావలారి, మేరుధీరుఁడనంగమేదినివెలసె
చిరతరంబుగభక్తిశ్రీశైలమందు, ...దాచలంబులనను
శంకరార్పణముగాశాశ్వతానేక, కైంకర్యములుచేసిఘనకీర్తిగాంచె
సుగుణసంతతికినచ్యుతరాయసతికి, తగినసోదరికృశోద......ంబ
యాతనికిభార్యయైయఖిలభూపాల, సతులలోనార్యయైసన్నుతిగాంచె
అచ్యుతేంద్రుఁడువారికాత్మజుఁడగుచు, అచ్యుతుండితఁడేయనిజను.
......మునకుశ్రీరంగంబునందు, బంగారుసజ్జలుప్రాకారములును
రంగమీరకిరీటరాజంబుమేలి, శృంగారవనములుచెలువొంద...
......న్నిలయేపునగదిసి, * * *
ప్రతివచ్చుమూర్తిమాంబనుఁవరియించె, కౌసల్యదేశ......మణుండు
వాసిమీరంగరఘూద్వహుఁగన్నరీతి,
అలమూర్తిమాంబయునచ్యుతేంద్రుండు
నలనిభునిరఘునాథనరనాథుగనిరి, రసికుఁడాయచ్యుతరఘునాథవిభుఁడు
వసుమతిరాజ్యనిర్వాహకుండగుచు, తుండీరవీరునిందురములోదరిమె
* * * , మన్నారుమీయయ్యమాయవతార
మన్నమాటయథార్థ...నవినుము, ఆయవతారవిహారంబుకన్న

నీయవతారమందిదిగ దావింత, * * *

ఆరఘునాథనాయకశిరోమణికి, నారీలలామయైనారాయణునకు

పట్టపురాణియాపాలముస్నిట,........యాపరమకల్యాణి

* * * , ప్రణుతిగైకొని వెంపరాజచంద్రునకు

బరగులక్ష్మాంబకుబట్టియైపుట్టి, పరమపతివ్రతా............

లావణ్యవతికికళావతీసతికి, ఆవిర్భవించినీవభివృద్ధిజెందు

విజయరాఘవనామవిఖ్యాతిగాంచి, నిజభుజంబునభూమినిర్వహించితివి

* * *

తారహారముగమీతండ్రిచారిత్ర, మారూఢిద్విపదకావ్యము సేయమయ్య

* * * , గుణశీలునకురాజగోపాల నకును

అంకితంబుగమనోహరవచోరచన, లంకరింపగ నేనుహావణింపబూను

నవ్యమౌరఘునాథనాయకాభ్యుదయ, కావ్యంబునకుకథాక్రమమెట్టిదనిన.

End:

వ॥ అని యుపచరించిన రమణీమణి కేలుగీలించి రఘునాథభూపాలుండు కేలిభవనంబుప్రవేశించి, పంచశర కళాప్రపంచంబెరింగించి యమ్మోరుంగుబోణినికరంగించియచ్చటముచ్చటదీరనమ్మచ్చెకంటినిపంచవింటిదొరతనంబునకు గురిసేసియేలుచునిజలీలావిలాస శృంగాటకంబుగా నాటకంబుహావణించిన తనముద్దుబట్టియగు విజయరాఘవపట్టభద్రునకు సామ్రాజ్యపట్టంబుగట్టి, అఖండుగావించువివిధోపచారంబులకుహర్షింపుచుసమరులు పుష్పవర్షంబు వర్షింపశుభోదర్కంబుగానటించెనటయెటువలెను.

మన్నారుదేవికిమంగళం. రఘునాథాభ్యుదయంసంపూర్ణం.

Colophon: Nil.

S. రఘునాథాభ్యుదయము. రఘునాథనాయకునివిజయములువర్ణితములు.

R. సంపూర్ణము. వ్రాంత చక్కనిది. తప్పులులేకపోలేదు. శైథిల్యముకలదు. గ్రంథపాతములులేవు. కొంతభాగముమూషికభక్షితము. రఘునాథనాయకునికుమారుండేయీగ్రంథకర్త. కృతిపతి రాజమన్నారు. ద్విపదగరచింపుమనినట్లుగ్రంథమునఁగలదు. కానిమధ్యవచనములు దరువులుమొదలగునవిగలవు. ఇయ్యది నాటకము.

The poet describes here the history of his father, the famous Raghunātha Nāyak who ruled Tanjore from 1614 A.D. to 1633 A.D.

560. M. 19 9×4 50 నాగరిలిపి. సమగ్రము.

This is a Paper Manuscript.

561–567. రతీకల్యాణము. (శాహమహారాజు.)

RATIKALYĀṆAMU. (śāha Mahārāja.)

M. 537; S—21×1; L—28; ll.—4; G—448.

Beginning:

జయదేవిశార్వాణిజయవినుతగీర్వాణి, జయకీరవరవాణిజయమృదులపాణి
జయశుభగుణశ్రేణిజయగౌరికల్యాణి, జయవిభవనిశ్రేణిజయఘనాశ్రోణి.

* * *

సూ॥ ఈరీతిని నాంద్యారంభమందు ఇష్టదేవతావందనంబుగావించిసభానాయకుని అభివర్ణించి శ్రీశాహమహారాజప్రణీతంబైన రతీకల్యాణనాటకం కథాక్రమం బుగావినుపించేమువిననవధరించరయ్యా.

End:

సూ॥ ఈవిధంబున సకలదేవతలువచ్చినతరువాతనువివాహశ్రేయంగా మంగళం పాడేమార్గం ॥ మంగళం ॥ గౌరికిరమ్యవిహారిణికి, సారకృపారసహారిణికి, మీరినప్రేమనుధీరులబ్రోచుచుకోరికలొసగెడుగుణనిధికి, దేవునికిమహాదేవునికి, దేవాధిపనుతభావునికి, శ్రీవైభవములుతగపావనుండైతగుసేవకనిధియగు శివునికిని, భోసలశాహజిభూవిభుని, భాసిలుప్రేమనుపాలించు, వాసిగశోభనవైభవసంతతిధీసంపదలిడుదేవునికి, శోభానె, శోభనమె.

Colophon: Nil.

S. రతీకల్యాణము. రతీమన్మథులవివాహము.

R. సంపూర్ణము. వ్రాంతచక్కనిది. తప్పులుకప్పలు. శైథిల్యముగలదు. గ్రంథ పాతముగన్పట్టు.

562.	M.	538	$17\frac{1}{2}\times1\frac{1}{4}$	35		సమగ్రము.
563.	,,	539	$16\times1\frac{1}{2}$	29		,,
564.	,,	540	$16\times1\frac{1}{4}$	13		,,
565.	,,	541	$15\times1\frac{1}{4}$	56		,,
566.	,,	28	9×5	65	నాగరిలిపి.	,,
567.	,,	34	$17\times1\frac{1}{2}$	37	పాఠభేదములుగన్పట్టు.	,,

R. 563. ప్రతితుదినిట్లున్నది. "యీాయ లేఖమునందు యెనిమిదవనాటకంబైన రతీమన్మథవివాహంబనెడునాటకంసంపూర్ణమగునట్టు లేఖరి వెంకటరంగయ్య చేతి వ్రాలు." ఈప్రతిలో వేఱొకనాటకంబేదియునగపడదు. పాఠభేదమధికము.

564. "విజయగోపాలునిచేతివ్రాలు" అని తుదినిగలదు.

566. Colophon: ఇతి శ్రీమద్భోసలకులశాహమహారాజవిరచిత రతీమన్మథవిలాస మహానాటకంసకలవిద్వజ్జనప్రీతయేసకలశ్రేయసే శ్రీత్యాగేశసాంబసదాశివశ్రీపూర్ణానందార్పణమస్తు.

No. 563. The scribe's name is Veṅkaṭaraṅgayya.
No. 566. This is a Paper Manuscript.

568–569. రాజకన్యాపరిణయము. (గిరిరాజు.)

RĀJAKANYĀPARIṆAYAMU. (Girirāja.)

M. 544; S—$19\times1\frac{3}{4}$; L—18; ll.—3; G—216.

Beginning:

శ్రీకరంబైనరాజశేఖరుండైన, యేకేంద్రసుతుఁడు శాహేంద్రుఁడువింత
సారిరాఁగాఁజూచిసఖినిదాఁగూడి, యీరాజకన్యకలలరి మోహించి
వచ్చుటయునుసఖ మువచ్చుటముదము, హెచ్చుకన్యకు దాదికెలమిభాషణము
దనరంగయాకన్యతలితండ్రులపుడు, మునుకొనివచ్చుటముద్దుతనూజ
వితమెల్లదాదిచేవినిహరుషించి, సుతనుశాహేంద్రుకుసారిదినిచ్చుటయు
అన్నవవితములనమరినరాజ, కన్యాపరిణయంబుఘనతతోడుతను
గరిమనుగిరిరాజకవిరచించె, ధరణిలోనాచంద్రతారార్కమైపొగడ.

End:

మంగళం॥ మహారాజశాహేంద్రునికిమంగళం, మిగుల మహనీయశీలునికిమంగళం ॥ పల్లవి ॥ వనధిగంభీరునికి, వనజలోచనునికి మనసిజరూపునికిమంగళం, తంజాపురీంద్రునికితరుణీపాంచాలునికిమంజులభాషణునికిమంగళం, వాసవనిభునికివరసాహిత్యభోజునికి మాశాహరాజేంద్రునికిమంగళం.

Colophon: Nil.

S. రాజకన్యాపరిణయము. శాహరాజు వాహ్యాళివెడలఁగా నొకరాజకన్యవానిఁజూచి మోహించుటయునామెయొక్కయభిప్రాయమును దల్లిదండ్రులెఱింగియామెను శాహేంద్రునికిచ్చివివాహంబు సేయుటయునిందువర్ణితము.

R. సమగ్రము. వ్రాతమంచిదే. తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతములులేవు.

The story of the love-marriage between Śāha Mahārāja and a royal girl is described here.

569. M. 542 15×1¾ 15 శైథిల్యముమెండు. సమగ్రము.

---

570. రాజమోహనకొరవంజి. (గిరిరాజు.)

RĀJAMŌHANAKORAVAÑJI. (Girirāja.)

M. 645-a 16×⅝ 8. అసమగ్రము.

R. ఇది 509—511 నెంబర్లతో సమానము.

This work is same as Nos. 509–511.

---

571. రామనాటకము.

RĀMANĀṬAKAMU.

B. 11539-e; S—17$\frac{3}{10}$×1$\frac{3}{10}$; L—6 (1–6); ll.—6; G—115.

Beginning:

విశ్వామిత్రవేషం.

ద్వి॥ వినవోయిదశరథవిపులాధిపేంద్ర, సనయుద్దాయగణితసద్గుణసాంద్రరవికులంబునబుట్టరాజశేఖరులువివరులుచాలనభీష్టదాయకులుయెన్ననీసంతతులయేపునువిననుసంతోసమాయెనుసారెకునిలను.

End:

వరుసతోడుత స్వయంవరము చూడగ అరుదెంచిహరువిల్లు అవలీలద్రుంచి యెల్లరాజులుసన్నుతింపంగ రామడల్లుడాయెనుధన్యుడై తివిపుడు.

Colophon: Nil.

S. రామకథ. నాటకము. ఏకదేశము.

R. అసమగ్రము. వ్రాంతమంచిదే. తప్పులుగలవు. గ్రంథపాత్రశైథిల్యములున్నవి. ఇదిగ్రంథలిపిలోనున్న గ్రంథము.

The Ms. is incomplete and the author is not known.

572–577. రామపట్టాభిషేకము. (శాహమహారాజు.)

RĀMAPAṬṬĀBHIṢĒKAMU. (Śāha Mahārāja.)

M. 581; S—$15\frac{1}{2}\times1\frac{3}{8}$; L—25; ll.—4; G—300.

Beginning:

జయదశరథపుత్రజయ రామసుచరిత్ర జయదివ్యనుతిపాత్రజయజగన్మిత్రజయ జయ జయశుభావహగాత్ర, జయజగత్కృతిసూత్ర జయ భాను శశి నేత్ర జయజయా.

*　　　　*　　　　*

సూ॥ అవురాయీవిధంబున అభీష్టదేవతావందనంబుగావించి సభానాయకాదుల నభివర్ణించి శ్రీశాహమహారాజప్రణీతంబైన రామపట్టాభిషేకమనెడునాటకంబుకథాక్రమముగావినువిపించేమువినవదరించరయ్యా.

End:

సూ॥ వ॥ అవురాయివ్విధంబున యాదేవేంద్రాది దేవతలు యారామస్వామిని కనకసభయందు నవరత్నఖచితసింహాసనంబున కూర్చుండనియమించి సకల మైనతీర్థములచేతపట్టాభిషేకంబు సేయుసమయంబున, నారదకిన్నరకింపురుషులు, మంగళంబు పాడేమార్గంబుపరాకు. మారామభద్రునికిమంగాళం, మాసీతాదేవికిమంగాళం, వనజాతనేత్రునికి. శ్రీశాహమహీపాలదేవునికిమంగళం.

Colophon :

శ్రీవెలయంగనాశ్రితరక్షకుండు, భావజాకారుండుపరమపుణ్యుండు
భోసలకులసింధుపూర్ణచంద్రుండు, శ్రీశాహభూపాలశేఖరుండిపుడు
శ్రీరామపట్టాభిషేకనాటకము, కోరిగావించెనెక్కువభక్తిమీర
నెవ్వరుచదివిననెవ్వరువిన్న, నెవ్వరాడిననుమరియెవరుచదివినను
ధనధాన్యములుతరుచైనసతులు, ఘనమైనసంపదల్ కరిరథాశ్వములు
అరుదైనభక్తినౌనతిశోభనములు, గరుడవాహనుడిచ్చుగరిమమీరగను
ధరణిలోనాచంద్రతారార్కముగను.

S. రామపట్టాభిషేకము.

R. సమగ్రము.తప్పులుగలవు. వ్రాతమంచిది. శైథిల్యముగలదు. గ్రంథపాతముంగన్పట్టు. విశేషములకుదాహృతమరయునది.

573.	M.	582	$17\frac{1}{2}\times1$	24		సమగ్రము.
574.	,,	580	$15\times1\frac{1}{4}$	27		,,
575.	,,	583	14×1	15		అసమగ్రము.
576.	,,	29	$9\frac{3}{4}\times4$	35	దేవనాగరిలిపి.	సమగ్రము.
577.	,,	30	9×5	124	,,	,,

R. 577. ఈప్రతితుదినిట్లుగలదు. "తారణనామసంవత్సరే భాద్రపదమాసేకృష్ణపక్షేఏకదశ్యాంసౌమ్యవాసరే తంజాపుర్యాంచేళువబాండాస్థానే ప్రసన్నానంతశ్రీనివాసముఖోద్గతేలేఖనం ప్రతాపరామోపనామ్నాతుకదేవసుతవిఠ్ఠలేనలిఖితం."

No. 577. The scribe's name is Vittal and the date of transcription is Wednesday the eleventh day of the dark fortnight of the Bhādrapada month in the year Tāraṇa.

Nos. 576, 577. These are Paper Manuscripts.

---

578. రుక్మాంగదచరిత్రము.

RUKMĀṄGADACARITRAMU.

M. 655; S—$19\frac{1}{2}\times1\frac{1}{4}$; L—31; (1—31) ll.—6; G—375.

Beginning:

శ్రీగణాధిపతయేనమః. రాగం ఉశాని. తాళం ఆ.

వచ్చెమరద్వతిఇదుగో యెన్నుముసటగాతనమగని చెంతకును
పలుచని మోకెంజిగురుదీనితముకు చెక్కులుఅద్దములనై నకోరి
వెలయు మోముముద్దుగారువచ్చెలలనయిదుగోచాలరసికతమీరు.

End:

ద్వి॥ ధరలోనరుక్మాంగదచరితంబుమిగుల, గరిమనుపఠించుఘనులైనవారు.

* * *

వేడుకెంతోగల్కివివరంబుగల్గి, చిరకాలముగచిరసంజీవిగాయిలలో
వరుసతో వెలయుదురువన్నెమీరగను, మంగళంమంగళంనిత్యమంగళం.

Colophon: Nil.

S. రుక్మాంగదచరిత్రము.

R. సమగ్రము. వ్రాలుచక్కనివి. తప్పులుగలవు. గ్రంథపాతముగానరాదు. శైథిల్యముస్వల్పము. గ్రంథాంతమున "వరదరాజస్వామిసహాయం ఇందనాటకపుస్తకంశప్పయెడిదినది" అనియున్నది. మరికొన్నిసంస్కృతపుస్తకములు గూడదీనగలవు.

The author is not known.

579. రుక్మాంగదచరిత్రము.

RUKMĀṄGADACARITRAMU.

M. 704; S—15×1½; L—30; ll.—4; G—480.

Beginning:

ఉ॥ తుండమునేకదంతమునుగణాధిపనీకుమ్రొక్కెదన్.

* * *

సూ॥ వ॥ అపురాయీవిధంబునసభానాయకాదులనభివర్ణించిన యాతదనంతరంబునరుక్మాంగదచరిత్రయనెడునాటకంబునందుకథాసంగ్రహంబువినుపించెము విననవధరించరయ్యా.

End:

వినవె మోహనాంగి, చాలాసంతోషమాయెనునీకున్న తగతులుకల్పించెను.

విష్ణు॥ క॥ ముదముచద్వాదశిదినమున, నిదిరించినవారిపుణ్యనేమములోనన్
సుదతీమణివినునీకును, పదియూరిటనొక్క పాలుప్రాపించునుమీా.

సూ॥ వ॥ అపురాయీావిధంబున మహావిష్ణు మోహినికివరమిచ్చినతర్వాతనారదకి
న్నరకింపురుషులుమంగళంబులు పాడేమార్గం.

Colophon: Nil.

S. రుక్మాంగద చరిత్రనాటకము.

R. సమగ్రము. వ్రాతయొకతీరు. తప్పులుగలవు. శైథిల్యము మెండు. గ్రంథపాత ములులేవు. గ్రంథాదినిసూచీపత్రముకలదు. కవి తెలియదు. గ్రంథాదినిట్లు న్నది. "ప్రభవనామసంవత్సర ఆశ్వయుజశుద్ధవిజయదశమినాడుకాటయిపురు షోత్తమయకుమారుడుచేవందిలింగంవ్రాసిన యేకాదశీవ్రతం రుక్మాంగదచరిత్ర యక్షగానంపుస్తకము గోపాలార్పణమస్తు. తుదినిట్లున్నది." "వెంకటాచలం రుక్మాంగదచరిత్రయెత్తినవాండుయిచ్చేది."

This work is Rukmāṅgadacaritramu by another author, whose name is also not known. The scribe's name is Cēvandiliṅgam.

580–581. రుక్మాంగదచరిత్రము.

RUKMĀṄGADACARITRAMU.

M. 196-a; S—18×1¼; L—69; ll.—5; G—1380.

Beginning:

శుభమస్తు. అవిఘ్నమస్తు.

సీ॥ గండస్థలంబులకనుపట్టుమదధార, లందుతుమ్మెదపింజసందడింప

* * *

వ॥ ఈలాగున సకలయిష్టదేవతాప్రార్థనగావించి నేడువినుపించె రుక్మాంగదచరిత్ర యనెనాటకంబునకుకథాసంవిధానం బేలాగుననంటెన్ను,

End :

శా॥ ఆవైకుంఠపురంబునందుసురకన్యారత్నముల్ గొల్వగా
జీవాస్థాన్వయుఁడంగనాసహితుఁడై శ్రీవిష్ణుపాదాబ్జసం
సేవామానసనిశ్చలస్థితికివచ్చెన్ దివ్యహర్మ్యంబులన్
శ్రీవిఖ్యాతిసమగ్రవైభవములన్ చిత్తంబు మోదింపగన్.

Colophon : Nil.

S. రుక్మాంగదునికథ. నాటకము.

R. సమగ్రము. వ్రాఁతయొకవిధము. తప్పులుగలవు. శైథిల్యముమిక్కుటము. గ్రంథపాతములులేవు. కవినామముగానరాదు. ఇందితరగ్రంథములందలి పద్యములుసమయానుకూలముగాఁగూర్పఁబడినవి. (End) తుదిభాగముమాత్రము నెం. 581 ప్రతినిపోలియున్నది. తుదినిట్లున్నది. "ప్రసంగిరంగప్పరచన."

ద్వితీయపత్రమున నిట్లున్నది. "రుక్మాంగదచరిత్రనాటకప్రసంగ్గంగజశింహ్యుండువ్రాశినఆకులు ౭౭". ప్రస్తుతము 69 ఆకులుగన్పట్టుచున్నవి

This work is Rukmāṅgadacaritramu of unknown authorship. The ending of this work seems to be the same as No. 581. Scribes' names are Prasaṅgi Raṅgappa and Gajasimha.

581. M. 200 20×1 62 అసమగ్రము.

---

582. రుక్మాంగదము.

RUKMĀṄGADAMU.

M. 42 ; S—16½×1½ ; L—6 ; ll.—5;; G—120.

Beginning :

క॥ శ్రీకువ్వముసామికృపన్, ప్రాకటనాటకనిరూఢిపదరససంద
ర్భాకృతిరుక్మాంగదుకథ, శ్రీకరముగనాటకంబుసేయుదుగరిమన్.

ద్వి॥ శ్రీకరంబై యొప్పుసింధుసౌవీర, ప్రాకటదేశముల్ బహుభంగినొప్పు
ధరణిదేవతకర్ణతాటంకమనగ, పరులకసాధ్యమైపరగినవిదిశ
పురమునందునచాలఫోలుచుక్కోటయును,

వ॥ అప్పు రాయీవిధంబునరుక్మాంగదమహారాజు కొలువుకువచ్చేటందుకుమునక లగాయాస్థానకోలాహలుండైనకటికవాడువచ్చేక్రమంబెవిధానసం టేను.

End:

వ॥ అప్పురాయీవిధంబునబలుకురాజునుకనుంగొనియామంత్రులేమనుచున్నారు.

ద్వి॥ అనఘాత్మ మేలుమహాప్రసాదంబు, నీవంటిధర్మాత్మునికిగాకయిట్టి వ్రతమబ్బునేపరవారలకెల్ల.

Colophon: Nil.

S. రుక్మాంగదము.

R. అసమగ్రము. వ్రాతమంచిది. తప్పులుగలవు. శైథిల్యముగలదు. గ్రంథపాత ముంజూపట్టు. గ్రంథకర్తృనామముగానరాదు.

This work is Rukmāṅgadamu of unknown authorship. The Ms. is incomplete.

583–586. రుక్మిణీసత్యభామాసంవాదము.

(శాహమహారాజు.)

RUKMIṆĪSATYABHĀMĀSAMVĀDAMU. (Sāha Mahārāja.)

M. 605; S.—18×1⅓; L—14; ll.—6; G—350.

Beginning:

చెలువొందరుక్మిణిశ్రీసత్యభామ, తొలుతవచ్చుటయుముద్దులకృష్ణుడంత
చనుదెంచిరుక్మిణిసాదరంబునను, అరయుచుసరసములాడుచుండుటయు
చక్కనికృష్ణునిసత్యభామపుడు, పెక్కువచెలిచేతపిలువనంపుటయు
చెలువునివితమెల్లచెలితెల్పిదెలిసి, కలగుచురుక్మిణికాంతారమునను
పాదరింటికరుదెంచిపొంచివుండుటయు.

* * *

సూ॥ వ॥ అప్పు రాయీవిధంబునతొలుతకథాసంవిధానంవినిపించిన యాతదనంత రంబునశ్రీశాహమహారాజప్రణీతంబైన రుక్మిణీసత్యభామా సంవాదంబనెడు నాటకంబునందు, తొలుత నిర్విఘ్నంబుగాను విఘ్నేశ్వరప్రార్థన చేయుగా విఘ్నేశ్వరుండువచ్చేమార్గం.

End:

సూ॥ ఈరీతిని పలుకగా వారు కృష్ణునితోనేమన్నారు. వృత్తదరువు. చెలువుగా నీపాదసేవచేసెదమునీపలుకులువినిమేముపరగనడిచెదము పొలుపొందయిది నిజముపూవిల్తుపదమాన హాయింకవెలయుంగ మమ్మేలరా శ్రీకృష్ణవేడుక మీరగరారా.

Colophon: Nil.

S. రుక్మిణీసత్యభామాసంవాదము.

R. సమగ్రము. వ్రాంతయొకమాదిరిది. తప్పులుగలవు. శైథిల్యమల్పము. గ్రంథపాతముగస్పట్టు. రుక్మిణీసత్యభామాసంవాదమనునాటకమునకు 4 ప్రతులు గలవు. వానిలోమూంఁడుతాళపత్రములు. ఒకటికాగితపుప్రతి. ఇయ్యదిదేవనాగరిలిపిలోవ్రాయఁబడియె. ఈనాల్గుప్రతులలోపలను గ్రంథాదినిదేవతాస్తుతి, గ్రంథాంతమున మంగళము అనునవి మృగ్యంబులు. అక్కతననిదినాటకాంతరములకంటె విలక్షణమనఁదగును.

584.	M.	603	$18\frac{1}{2}\times1\frac{1}{4}$	36		సమగ్రము.
585.	,,	604	$18\times1\frac{1}{4}$	21		,,
586.	,,	31	$9\frac{1}{2}\times4$	34	దేవనాగరిలిపినున్నది.	,,

R. 586 This is a Paper Manuscript.

---

587. లీలావతీకల్యాణము. (గిరిరాజు.)

LILĀVATIKALYĀṆAMU. (Girirāja.)

M. 630; S—17×1¼; L—31; ll.—4; G—400.

Beginning:

.................................దుల్లస
ద్దేవకిరీటకోటిమణిదీధితిదీప్తపదాంబుజద్వయీ
పావనశేషతల్పు..................తానువర్తిరా
జీవదళాక్షుఁడీవుతవిశేషశుభాళిశరీభశౌరికిన్.

* * *

క॥ కవులాధునికులుశేరునాఁ, కవితకుమాధుర్యధుర్యగరిమమునీర్చఁ
కవికాళిదాసబిల్హణ, భవభూతిమయూరభట్టబాణులదలతుఁ.

ఉ॥ పన్నుచుగానిపోనిపదపద్యములూరకెయూరలేనియ
భ్యున్నతిగాంచిమంచిబుధులుండినచోటికినచ్చుకాకవుల్
కన్నపుటచ్చరావళులగంతలుగట్టిమహీశతాళికిఁ
చెన్నగనమ్మజూచుజడచిత్తులకుఁ సయిదోడులేగదా.

ద్విపద॥ శ్రీజన్మభూమియైచెలువంబుకలిసి, రాజిల్లునలమహారాష్ట్రదేశమున
ప్రజలపాలిటివాఁడుపరమపావనుఁడు, రజనీకరాన్వయరాజరత్నంబు
తాళిమిగలవాఁడుధర్మతత్పరుఁడు, మేలిమిగనిమెచ్చుమేలైనదాత
కీర్తిచంద్రికలుమిక్కిలితేజరిల్లు, కీర్తిచంద్రాహ్వయక్షితిపాలమౌళి
కలిమియుబలిమియుకడలుకొనంగ, పొలుపారకల్యాణపురినేలునెపుడు.

దరువు॥ లీలావతివెడలెహాయిలుమీర । లీ । పటుదగుపయ్యదచనగవపొదల
నటునిటుముత్యపుహారముగదల, సచగరమయనిసుదతులుచూడ, కచకుచ
భారముకొనసియాడ, అందెలరొదరాయంచలబిలువ, చెందినవేడుకచెలు
వలుగెలవ, వలపులుగలజిగివాతెరచాయ, విలసిలుచిరునగువెన్నెలగాయ.

ఉ॥ పూచెనుమాధవీలతలుపూవులతేనెలుద్రావిజుమ్మనఁ
లేచెనుగండుతుమ్మెదలులేమలయీలువుగొల్లలాడగా
జూచెనుపంచసాయకుడుసోమరితెమ్మెరపిల్లలెల్లెడఁ
వీచెనుచూడవమ్మవనవీథులకాంతవసంతవైఖరుల్.

* * *

End :

గిరిరాజనుతలీలశరభోజిభూపాల, సురతకేళినన్నుచొక్కజేసితివి.

ద్వి॥ యోగిని॥ శ్రీసద్గుణోదార సింధుగంభీర, భోసలాన్వయచంద్ర భూసత్ర
దేవేంద్ర, జననాథదినరాజశరభోజిరాజ, వినుమునీదాననావిన్నపంబొకటి.

* * *

యాచంద్రతారార్కమైయుండవయ్యా.

మంగళం. శ్రీరామచంద్రార్పణమస్తు.

Colophon : Nil.

S. లీలావతీకల్యాణము. దీనలీలావతీశరభేంద్రులకల్యాణకథగాననగు.

R. సమగ్రము. మంగళమయినపిదప "దరువు" తగినప్రాణేశుండు లేని తరుణుల జన్మమేలనే" యనిప్రారంభించి స్వల్పభాగమే చెప్పఁబడెను. వ్రాఁతయొకమాదిరిది. తప్పులుగలవు. గ్రంథపాతముగలదు. శైథిల్యముమెండు. గ్రంథాని గొన్ని దేవతాస్తుతిరూపములగు పద్యములులుప్తములు. గిరిరాజీ గ్రంథకర్త యనిచెప్పుటకులేకున్నను, "గిరిరాజనుతలీల" యను శాహరాజ సంభోధనముచే గ్రంథకర్త గిరిరాజయియుండనోపు.

The author seems to be Girirāja as indicated by the expression 'Girirājanutalīla' in the end.

588–589. లీలావతీశాహరాజీయము.

(బాలకవి సుబ్బన్న.)

LĪLĀVATĪŚĀHARĀJĪYAMU. (Bālakavi Subbanna.)

M. 629; S—9×1¼; L—26; ll.—4; G—250.

Beginning:

సీ॥ శ్రితజనస్వాంతవారిజమత్తరోలంబ, గురువరస్తవనీయగుణకదంబ
హారహీరపటీరశారదాభ్రనిభాంగ, విమలకృపాపాంగవృషతురంగ
త్రిపురదానవమదద్విరదమృగాధీశ, భాసురహాసకైలాసవాస
కరధృతశూలమార్కండేయనుతిజాల, వహ్నిలోచనఫాలవ్యాఘ్రచేల

తే॥ భుజగకేయూరదుష్కృతాంబుదసమీర, శైలరాట్చాపనూతనశశికలాప
అఖిలలోకేశకోటిసూర్యప్రకాశ, నీకువందనమొనరింతునీలకంఠ.

కైవారం॥ శ్రీమన్మహాదేవసేవాధురీణ, సీమంతినీనూతనపంచబాణకనకనగధైర్య

* * *

నిరుపమమహాదానదీక్షాధురంధర, దీపాంబికాగర్భశుక్తిస్ఫురన్మౌక్తికాకార, దివ్యతరకేయూర, చోళభూమండలాఖండల, సుకవిరాజమండల, యేకమహారాజకలశపారావారపూర్ణిమాసుధాకర, హితవరశ్రీకర, సంగీతసాహిత్యవిద్యావిలోలశాహాజీమహీపాల, పరాకుసరికవులెన్న బాలకవిసుబ్బన్న మేలిమిమీరహవణించిన లీలావతీశాహరాజీయంబనునాటకంబు నటనపటిమగనుపింపవినుపించెదము దత్తావధానుండవై వినసవధరింపుము.

End:

వ॥ ఇవ్విధంబున నాజవ్వనులు శోభానలు పాడు సమయంబున భేరీమృదంగ ఢక్కా హుడుక్కాదివాద్యధ్వనులు నింగిముట్టి చెలంగ నుప్పొంగి లీలావతిమంగళంబు పాడుచున టించెనట యెట్లనవలెను. శాహ రాజేంద్రునికిజయమంగళం, దివ్యసహజాలంకారునికిజయమంగళం, విలసితాకారునికి. ధీరాధిధీరునికి, జలధిగంభీరునికిజయమంగళం.

Colophon:

ఇవ్విధంబున మవ్వంబుమీర వార్తాచమత్కృతి వెలయ సరికవులెన్న బాలకవిసుబ్బన్న మేలిమిమీర హవణించిన లీలావతీశాహ రాజీయ్యంబను నాటకంబునకధీశ్వరు.

S. లీలావతీశాహ రాజీయము. లీలావతియను రాచకన్యక శాహభూపాలుంజూచి వరించియాయదంతంబుతనతండ్రికెఱిగించుటయునాతండువల్లెయనియాపెను శాహభూరమణునికిచ్చివివాహముసేయుటయునను నదిదీనంబ్రతిపాద్యంబు.

R. సమగ్రము. గ్రంథాంతమున నత్యల్పభాగములు స్తంబు. వ్రాలుచక్కనివి. తప్పులులేకపోలేదు. శైథిల్యముస్వల్పము. గ్రంథపాతములేదనరాదు.

The plot relates to the romance between Līlāvatī a young lady of noble descent and Śāha Mahārāja.

589. M. 526 $9 \times 1\frac{1}{4}$ 14 పాఠభేదంబులు పెక్కు. అసమగ్రము.

590–596. వల్లీకల్యాణము. (శాహమహారాజు.)

VALLĪKALYĀṆAMU. (Sāha Mahārāja.)

M. 466; S—$15 \times 1\frac{3}{4}$; L—37; ll.—4; G—592.

Beginning:

జయపార్వతీరమణ, జయమనోభవహరణ,
జయభుజంగాభరణ, జయలోకశరణ
జయజాహ్నవీధరణ, జయజితాంతఃకరణ
జయసరోరుహచరణ, జయజగత్తరణా. జయజయా,

అవ్వరాయీవిధంబునవిఘ్నేశ్వరునిపాదపద్మంబులకువందనమాచరించియాత దనంతరంబునమరిన్నేవిధాననంజేసెను.

శ్లో॥ నృత్తైర్విరకారగత్తైః కరాబ్జవలనైః తాలాయుతఃకంకణః
ప్రక్వాణైః స్మృతితాంగత్తైర్ముఖవలల్లోలాంబమాలారుత్తైః।
వీణాయామృదుగీతిభిఃపరవశానాళీజనాన్ కుర్వతీ
వాగ్దేవీవదనాంబుజేనివసతిశ్రీశాహపృథ్వీపతేః॥

* * *

End:

సూ॥ వ॥ అవ్వరాయీవిధంబున కుమారస్వామికి వల్లీదేవికి వివాహంబుసేయు సమయంబున నారదకిన్నరకింపురుషులు మంగళంబులుపాడేమార్గం పరాకు.

మంగళం॥ శౌరీశరమ్యవిహారునికి సారెక్కపారసహారునికి మీరినప్రేమను ధీరుల బ్రోచుచుకోరికలొసగెడుగుణనిధికిదేవునికిమహాదేవునికి దేవాధిపనుతభావునికి శ్రీవిభవములపావనుడై తగుసేవకనిధియగుశివునికినిభోసలశాహాజిభూవిభుని భాసిలుప్రేమనుపాలించువాసిగశోభనవైభవసంతతిధీసంపదలిడుదేవునకు.

Colophon:

ఫలస్తుతి.

ద్విపద॥ ఖండేందుధరపాదకంజంబులందు, మెండైనభక్తిచేమీరినవాండు
వాసవవిభుడుచిరయశోధనుడు, భోసలకలశాబ్ధిపూర్ణచంద్రుండు
సత్యసంధుడుసదాచారసంపన్నుడ, డత్యంతదయశాలియతిమానసుండు
సరసశిరోమణిశాహభూవరుడు, ఇరవొందగారచించినశక్తిధరుని
కల్యాణంబుధరణిలోనెవడుచదివిన,
నెవడువినినవెవండాడినవెవరుచూచినను
సుతులుధనంబులుశుభములుమిగుల,
అతులితమైనట్టిమైశ్వర్యములును
పొందుగాకృపనుపొలుపొందవారలకు,
ఇందుశేఖరుడిచ్చుయీప్సితార్థములు.

S. వల్లీకల్యాణనాటకము. ఈశ్వరపుత్రుడగు కుమారస్వామికి వల్లియనునామె నిచ్చివివాహంబుసేయుటయిందువర్ణింపబడుకథ.

R. సంపూర్ణము. వ్రాఁత బాగులేదు. తప్పులకుప్ప. శైథిల్యములేకపోలేదు. గ్రంథపాఠములు లేవు. కవి శాహమహారాజు.

591.	M.	467	$15 \times 1\frac{3}{4}$	26	సమగ్రము.
592.	,,	468	18×1	20	,,
593.	,,	469	18×1	29	,,
594.	,,	470	$16 \times 1\frac{1}{2}$	5	అసమగ్రము.
595.	,,	26	9×5	51	సమగ్రము.
596.	,,	27	9×4	18	,,

R. 594. దీనియందుఁగథాప్రారంభమునుండికలదు.

596. ఏతద్గ్రంథముఖపత్రమునఁ బ్రతాపరాయకృతమని వ్రాయఁబడెను. కాని గ్రంథమందు శాహరాజురచించిన శ్లోకానసగు. దీనియంత్యపత్రములనిట్లున్నది. "తారణనామసంవత్సరే, ఆశ్వీయుజమాసే శుక్లపక్షే షష్ఠీస్థిరవాసరే నవరాత్రే విఘ్నలోపనామ్నా ప్రతాపరాయుఁడు లేలేఖసంపరిపూర్ణమస్తు."

చివరకాగితమునసిట్లుండుటంబట్టి లేఖకులకుఁ బై ప్రమాదము వాటిల్లినట్లు తోఁచెడిని. కాఁగా శాహమహారాజేయీగ్రంథకర్తయని తేలినది.

The date of transcription is Saturday the sixth day of the bright fortnight of the month Aśviyuja in the year Tārana.

The scribe's name is Pratāparāya. The story of the marriage of Kumārasvāmin and a girl named Vallī is dramatised here.

Nos. 595, 596. These are Paper Manuscripts.

---

597. వాదజయకొరవంజి.

VĀDAJAYAKORAVAÑJI.

M. 649; S—$16\frac{1}{2} \times 1\frac{3}{8}$; L—8; ll.—5; G—160.

Beginning:

మునివందితచరణుని చంద్రధరునికటకంతుని నగచాపునిఅహీశకంకణునివిజిత పంచశరుని ముకుందవినుతశీలుని భవబంధ........నినతవశంకరునిగిరిశుని

గుణవంతునికనకవసంతుని వరదైవంబగుపరమేశునిముదమందుచు నిజహృదయంబున...మిదితో సదయుండ్రవగుచువిదితంబుగకడు నయమొందగధరనేలితో కవిరాజశేఖరధరాధిపా.

*　　*　　*

End:

మొలకనగవువెలయగనుపులకముల, పొడమవగవగలసరసములాడిసతులంద్రులనతులాయగు చెలినలయింపు ముదమునసదయకళలు మదిపొదలగళరవముచెలగనొనరుపుము, శాహధరణీశా కరిరాజగమననివుడేలితో.

Colophon: Nil.

S. వాదజయకొరవంజి.

R. అసమగ్రము. తప్పులుకుప్పలు. వ్రాంతజిలుగు. శైథిల్యముగలదు. గ్రంథపాతమంతగాలేదు. గ్రంథనామముగాని తత్కర్తృనామముగాని తెలియ నవకాశముగాన్పింపదు. గ్రంథప్రతిపాద్యముగూడఁదెలియుటకష్టతరము. ముఖపత్రమున "వాదజయకొరవంజినాటకం" అనినిర్దేశింపఁబడెను.

This drama is Vādajayakoravañji of unknown authorship. The Ms. is incomplete.

598–601. వాదజయము. (గిరిరాజు.)

VĀDAJAYAMU. (Girirāja.)

M. 645; S—16×1½; L—36; ll.—4; G—576.

Beginning:

శ్రీగిరిజానాథుజితరిపుయూథు, నాగచర్మాంబరునాగకేయూరు
ఈశుసర్వేశుత్యాగేశునేపొంను, భాసురముగామనఃపద్మంబునందు
తలచిసద్భక్తిచేదనరినధీర, జలనిధిగంభీరశత్రుసంహార
రతిపతిసమరూపరవికులదీప, సతతశుభాచారసద్గుణాసార
చోళమహీపాలసురుచిరశీల, లాలితకవిపాలరమణీయలీల
వాసవసంపూర్ణవైభవవిమల, భోసలకులశాహభూపాలచంద్ర
ఘాంకంబుమీరపెంపొందనీమీద, అంకితంబుగనతులవైఖరిని

వాదజయంబను వరనాటకంబు, మోదంబుతోఁ దుకొనిమిపుడు
గావించెదను నేను కవులునుతింప, భూవలయంబున పూజ్యమైపొగడ.

సూ॥ వ॥ అవురా యీవిధంబున గిరిరాజకవి శాహరాజదేవేంద్రుపై అంకితంబుగ నొనర్చిన వాదజయంబను నాటకమునందు కథాసంవిధానముగా వినిపించేము వినన వధరించరయా.

End:

సరిసాటిలేనట్టి శాహేంద్రునికిని శోభానశోభానమే.

మంగళం॥ మహారాజ శాహేంద్రునికిమంగళంమిగుల, మహనీయశీలునికిమంగళం
వనధిగంభీరునికివనజలోచనునికి, మనసిజరూపునికిమంగళం
తంజాపురీంద్రునికితరుణీపాంచాలునికి, మంజులభాషునికిమంగళం
వాసవనిభునికివరసాహిత్యభోజునికి, మారాజ శాహేంద్రునికిమంగళం.

Colophon: Nil.

S. వాదజయనాటకము.

R. సమగ్రము. వ్రాఁత యొకవిధము. తప్పులుగలవు. శైథిల్య గ్రంథపాతములు లేవు. ఇందు సత్యభామా కొరవంజియను గ్రంథముకూడఁగలదు.

This work is Vādajayamu by Girirāja, who dedicated it to Śāha Mahārāja.

599.	M.	646	17×1	31	అసమగ్రము.
600.	,,	647	15½×1½	30	,,
601.	,,	648	18×1	33	,,

---

602. విజయరాఘవకల్యాణము. (కోనేటి దీక్షితచంద్రుఁడు.)

VIJAYARĀGHAVAKALYĀṆAMU. (Kōnēṭi Dīkṣitacandra.)

M. 701; S—16¼×1½; L—50; ll.—6; G—1200.

Beginning:

శుభమస్తు.

శ్రీవత్సకౌస్తుభశ్రీసమన్వితవక్ష, చక్రనిర్దళితనిర్జరవిపక్షనీలనీరదవిభానిభరమణీయాంగ, * * * అఖిలజనవైష్ణవభాగధేయ,

శతక్రతుచతుర్వేదితిరుమల శ్రీనివాసతాతయార్యపదపద్మభృంగాయమానాం
తరంగ, చతురవిలాసవతీరంజితనాట్యరంగ, అఖండచోళమండలరక్షణదీక్షా
విచక్షణ, అఖిలావయవసంశోభితశుభలక్షణవిజయరాఘవమహీపాల విజ
యలక్ష్మీవిశాలపరాకుదత్తావధానుండనై చిత్తగింపుము. శ్రీమద్రామాయణో
పదేశసంతుష్టాంతరంగ * * * *
గురురాజ శతక్రతు శ్రీనివాసదేశికప్రతిష్ఠాపితోపాధ్యాయ వైభవధుర్యుం
డును, సకలసద్గుణసాంద్రుండునగు కోనేటిదీక్షితచంద్రుండు కందళద్రసగర్భ
సందర్భంబులనందంబుగా హావణించిన విజయరాఘవకల్యాణంబను నాటక
రాజంబునటనపటిమగనుపించవినుపించేరువిననవధరించుండ.

End:

పదం. కాంభోజి. ఆది.

నిన్న గేయిదానిగూడినీటుమీరి, నిదురమంపునవచ్చితివౌరవోరి, మన్నె
హావీరయిప్పుడునన్ను జేరి, మచ్చుగప్పంగవచ్చిననీదారి.

Colophon:

భరతవాక్యం॥ అనియివ్విధంబున శ్రీమద్రామాయణోపదేశసంతుష్టాంతరంగవిజ
యరాఘవభూపాలకృపాపాంగవీక్షణానుక్షణప్రాప్తసారాగ్రహార తారహార
చిరత్నరత్న కంకణోదార తారానురూపముక్తాకలాపహృద్యతర బిరుదవాద్య
నానావాహనాది సన్మానమాననీయ శాశ్వతైశ్వర్యధుర్యుండును, బహు
వారరచితయాగభాగసంతర్పితాఖిలదేవతావర్యుండును, సంగీతసాహిత్యవి
ద్యాధురీణవరేణ్యుండును, రామానుజాచార్యతనయాగ్రగణ్యుండును, భారత
భాగవతాది శిక్షావైచక్షణ్య విజితవిబుధాచార్యుండును, గురురాజ శతక్రతు
శ్రీనివాసదేశికప్రతిష్ఠాపితోపాధ్యాయవైభవధుర్యుండును, ప్రతిపక్షవిశిక్షణ
విచక్షణుండును, సకలసద్గుణసాంద్రుండునునగు కోనేటిదీక్షితచంద్రుండు
కందళద్రసగర్భసందర్భంబులహావణించిన విజయరాఘవకల్యాణంబనుమహా
నాటకంబునకుకథానాయకుండునునిజనాయకుండునైనయచ్చుతవిజయరాఘ
వనాయకునకు హేమాబ్జనాయికా రాజగోపాలులు ఆయురారోగ్యసమృద్ధి
యునైశ్వర్యాభివృద్ధియుసర్వశాత్రవనివృత్తియు, సకలసామ్రాజ్య ప్రాప్తియు

నుంగలుగ బాలించిలాలింపుదురుగాత అను ఆశీర్వాదము వేదతుల్యముగా వెల యుగావుత.

S. విజయరాఘవ కల్యాణము. దీని విజయరాఘవనాయక మదనమంజరుల వివాహమహోత్సవంబు నాటకరూపంబుగా వర్ణింపఁబడె.

R. సమగ్రము. వ్రాఁతచక్కనిది. తప్పులులేకపోలేదు. శైథిల్యముగలదు. గ్రంథ పాతము లేదనవచ్చు.

---

603. విజయరాఘవచంద్రికావిలాసము.

(కామరుసు వెంకటపతి సోమయాజి.)

VIJAYARĀGHAVACANDRIKĀVILĀSAMU.

(Kāmarusu Veṅkaṭapati Sōmayāji.)

M. 686; S—$16\frac{1}{2}\times1\frac{1}{2}$; L—27; ll.—6; G—500.

Beginning:

శ్రీరాజగోపాల కరుణాకటాక్ష వీక్షాలబ్ధవిశ్వవిశ్వంభరాశాశ్వతైశ్వర్యధుర్య నేపాళభూపాలస్థాపనాచార్య * * * చినచెవ్వనృపాలాన్వయ కలశ జలనిధిసంపూర్ణపూర్ణిమాసుధాకర పాండ్యతుండీరాదిసమదవిరోధియోధ యూథభీకర సరసకలావిలాసనిస్తంద్రసత్యభామాహరిశ్చంద్రకళావత్యంబికా గర్భశుక్తికామూక్తికాకార * * భువనైకవీరాధివీరరఘు నాథభూపాలకుమారరత్నాకరగభీరరత్నసానుధీర రమణీరమణీయాకారవిమ లకల్యాణగుణశీలవిద్వజ్జనవిలోలవిదళితరిపుజాలవిజయరాఘవ భూపాలపరా కు * * బహువిధప్రబంధనిబంధలీలాధురంధరుండవై నసీకుప్రబం ధంబొసంగి మెప్పించెదనని యెంచినవాండగానసీకువిన్నపించియున్నరలోకపాక శాసనకృపాపరిపాకసామరస్యంబు వడసిన కామర్సు వెంకటపతిసోమయాజి విజయరాఘవచంద్రుని చంద్రికావిహారశృంగారలీలావిలాసంబు వక్కాణించు విజయరాఘవచంద్రికావిహారంబను పేరు హావణించి కవిజిహ్వారంగశృంగాట కంబులధాటిసల్పు భారతిఘోటకంబుగా శృంగారరసవర్ణావిర్భావంబునకు గర్భోద్ఘటకంబుగా నొక నాటకంబు నిర్వహింపఁబూని తన యిష్టదేవతయైన

రాఘవస్వామియే విజయరాఘవస్వామి కనుకయితనిం బ్రార్థించినాందీశుభాచారం బాచరించెనటయెటువలెను.

ద. మధ్యమాది. ఆది.

శ్రీరాజగోపాలసేవాలోల, మొక్కెనుమొక్కెనయా
నారీపాంచాలవైరివిఖాద, మొక్కెనుమొక్కెనయా.

End:

మనవులకై గడిమన్నె రాజులు కొనివచ్చియిచ్చినకొమ్మలచే దినదినమువిద్యలువినిమెచ్చివారికి చనవులుబాలించుసరసుసకతుండీరదేశంపుదొరకూతురు పాండినిపట్టిమైనపద్మలోచన కొండొకపాయంపుపెండ్లికూంతువై సేవచేయనిండువేడుకనుండునెరజాణకు.

వ॥ ఆసమయంబున లీలావతీ విజయరాఘవులు మంగళంబుపాడుచూనటించిరటయెటువలెను. మన్నారుదేవికిమంగళం.

Colophon:

భరతవాక్యము.

ఇవ్విధంబునవిజయరాఘవపట్టభద్రునిపట్టంపుకవియైన కామరుసు వెంకటపతిసోమయాజిహావణించినవిజయరాఘవచంద్రికావిలాసనాటకచాటుకావ్యంబునకుకథానాయకుండైనవిజయరాఘవస్వామికిఅతనియిష్టదేవతయైన రాజగోపాలస్వామి ఆచంద్రార్కంబుగావిశ్వవిశ్వంభరాధిపత్యనిత్యాయురారోగ్యంబులుపాలించిరక్షించుగాత. విజయరాఘవచంద్రికావిహారంసంపూర్ణం.

S. విజయరాఘవచంద్రికావిలాసము.

R. సమగ్రము. వ్రాలుసొగసైనవి. తప్పులులేవనవచ్చును. శైథిల్యముస్వల్పము. గ్రంథపాతముగలదు.

604–605. వివేకవిజయము. (చల్ల సూరయ.)

VIVĒKAVIJAYAMU. (Calla Sūraya.)

M. 497; S—17½×1⅞; L—43; ll.—6; G—1032.

Beginning :

శ్రీమత్సదానందచిన్మయయోగి, ధీమహిఁ తేక్షితదివ్యప్రకాశు
నాదబిందుకళాదినానాస్వరూపు, పాదుకోనిజభావపదవినిఁజేర్చి

* * *

అగణితుభవవైద్యుఁడగునట్టియాద్యు, తలపోసిముదిగురుతప్పకదలచి
వెలయనల్లవివేకవిజయమన్వ్యో, సలలితంబగుపుణ్యచరితంబుమిగుల
* * *, చేసెదనావంశశీలమెట్లనిన
పొందవాకాహ్వయపురవాసిసాంగ, వేదాధ్యయనశాలివిమలమానసుఁడు
చల్లవంశాంబుధిచంద్రుఁడైనిష్ఠ, నెల్లవారలుమెచ్చహెచ్చినయతఁడు
సురుచిరాపస్తంభసూత్రికౌండిన్య, వరగోత్రుఁడద్వైతవాసైకపరుఁడు
సూరుభట్టార్యునిసుతుఁడుపాపమ్మ, కోరికన్నట్టియాగుణగణాకరుఁడు
సూరయార్యుఁడునాగశోభిల్లునతని, కూరిమియిల్లాలుగుణవంతురాలు
భువిలక్ష్మమయనంగపొగడొందుసాధ్వి, సవతులేనట్టియాసౌభాగ్యగరిమ
నాయిర్వురకుసుతుఁడైనట్టివాఁడు, పాయకరాజగోపాలునిగొలిచి
కవితాచమత్కృతిగాంచినవాఁడు, కవిసూరయనుపేరుగాంచినవాఁడు
నాటకముఖమునసవ్యకావ్యముల, బాటించికవివరుల్ బాగుగానాత్మ
వంశవర్ణనచేయవలెననికృతుల, సంశయింపకయొక్కసంకేతముగను
వాటికమీరంగవాదిరిగాన, పాడిదప్పకవారిపదవిజేకొనియె.

End :

వ॥ ఈలాగునముక్తికాంతావివాహంబునెరవేర్చివిష్ణుభక్తినిజావాసమునకుజనియె. వివేకేంద్రుండు ఉపనిషత్కాంతనుగూడిప్రమోదంబునొందె. అద్వైతసార్వభౌముండైన జీవేశ్వరుండుముక్తికాంతగూడి యమందతరానందకందళితుండై యుండెనటయెటువలెను.

ద్వి॥ ముదమునజీవేశమూర్తియుముక్తి, గదిసిభేదముమానికలయికబొంది
కడలేనివేడుకకనరానిచెలిమి, ఉడివోనిమోదమునుజ్వాలానంద
మునుబొందిసుఖమందిముల్లోకములను, తనదుతేజముకీర్తిదట్టమైనిగుడ
తనసాటిలేదనితనుదానదెలిసి, వినుతవైభములవెలయుచునుండె,

Colophon:

అనుచు శ్రీరాజమన్నారైనస్వామి, ఘనకృపావర్ధితకవితాతిశయుఁడు
పొండవాకాహ్వయపురనిత్యవాసి, వేదవేదాంగాదివిద్యావిదుండు
చల్లవంశాంబుధిచంద్రుఁడు సూరి, తల్లజుండైనయాతత్వసంవేది
సూరయార్యునకగ్రసుతుఁడైనవాండు, సూరిజనస్తుతిసురుచిరాత్మకుఁడు
కవిసూరయాఖ్యుండు ఘనతత్వవిదుఁడు, విపరింపఁగ వివేకవిజయనాటకము
తనపాలవెలయుచింతామణిపేర, కనకవసముచంగమలనుగూడి
సిరులొసంగుచునున్న శ్రీదేవుపేర, కరిగాచిరక్షించుకరుణాత్ముపేర
దక్షిణద్వారకాధాముని పేర, నాచంద్రతారార్కమై భూమి వెలయ

* * *

తామరతంపరై తమకులంబరయ, సేమమెలర్పంగ చిరముండు రెపుడు.

చ॥ అలరఁగనీవివేకవిజయాభిధనాటకమెవ్వరేనిని
శ్చలమగుభక్తిచేఁజదువజాలితదీయపదార్థభావముల్
సలలితచిత్తవృత్తిననిశంబును చింతనసేసిరేనివా
రలఘుతరాత్మతత్వపదమందిశుభస్థితిగాంతు రెప్పుడున్.

S. వివేకవిజయనాటకము.

R. సమగ్రము. వ్రాతచక్కనిదే. తప్పులుకొద్ది. శైథిల్యగ్రంథపాతములు లేవు. కవిగృహనామము చల్లవారు. కవిపేరు సూరయ. ఈతనితండ్రిసూరయ. తల్లి లక్ష్మమ్మ. తాతసూరభట్టు. తాతభార్యపాపమ్మ. వీరిగ్రామము పొండవాక. తంజావూరుజిల్లాలోనున్న మన్నారగుడియనగ్రామమున నవేంజేసియున్న రాజగోపాలస్వామి యీతనియిష్టదైవము. సంస్కృతప్రబోధచంద్రోదయమువంటిది.

This work is a philosophical drama by Calla Sūraya, the son of Sūru Bhaṭṭu and Pāpamma and a resident of Pondavāka. The plot relates to the matrimonial union of the Puruṣa or individual soul with Muktikāntā or the lady of salvation.

605. M. 682 16×1 46 సమగ్రము.

R. వ్రాఁతయందమైనదే. గ్రంథకర్తయు, గ్రంథప్రతిపాదిత విషయమును నొకటియే కాని పాఠభేదమధికము. తుదిపత్రమున మంగళము కలదు.

606–609. విఘ్నేశ్వరకల్యాణము. (ఏకమహారాజు.)

VIGHNĒŚVARAKALYĀṆAMU. (Ēka Mahārāja.)

M. 515-a S—10×1; L—15; ll.—4; G—150.

Beginning:

జయభక్తపాలకాజయకీర్తిదాయకాజయశ్రీప్రదాయకాజయముదితలోకా.

* * *

భోసలవంశంబువర్ణించేమార్గం.

చూర్ణిక॥ శ్రీమద్భోసల కులశిరోమణియైన, శాహామహారాజు తనూజుండైన లోకైకపాకశాసనుండైన ఏకమహారాజతనయుండైన శాహామహారాజు సహోదరుండైనశరభరాజస్యానుజుండైనదీపాంబికాగర్భాబ్ధిపూర్ణచంద్రుండైనసూర్యవంశజనపాలుండైన శ్రీమత్తుళజమహారాజకులమానినీ శిరోమణియైన రాజకుమారాంబికానందనుండైనయేకమహారాజప్రణీతంబైనవిఘ్నహరగణేశపరిణయముసకలవిద్వజ్జనశ్లాఘనీయమైసాంబశివప్రీతికరమై సంతానసంపత్ప్రదంబై ఆచంద్రతారార్కమైయుండును.

End:

వ॥ ఇట్లనగావ్యాసభవానీశంకర లక్ష్మీనారాయణాదిసకలదేవతలున్ను తథాస్తు అనుసమయంబునతుంబురునారదాదులు మంగళములుపాడేమార్గం.

సౌరాష్ట్రి॥ శాపు॥ మాగణనాథునికిమంగళంశుభమంగళం, సిద్ధిబుద్ధుల పెండ్లాడిన శ్రీశంకరతనయునికి.

ద్వి॥ రాజేంద్రశరభోజిరాజనందనుఁడు, రాజహంసాంబికారమ్యసుతుండు
శ్రీకరగుణములచెలువొందునట్టి, యేకేంద్రవిరచితమీచరిత్రంబు
ఎలమితోతుళజేంద్రయేకేంద్రునికిని, బలములుసంతానభాగ్యసంపదలు
ప్రణవస్వరూపుండుభక్తపాలకుఁడు, గణనాయకుండిచ్చుగణనమీరగను.

Colophon:

సూ॥ వ॥ ఇతిశ్రీమద్భోసలకులకలశాంభోధిసుధాకర తుళజమహారాజ తనూజ ఏకమహారాజప్రణీతం విఘ్నేశ్వరపరిణయంనామనాటకం సాంబశివప్రీతయే విఘ్నేశ్వరప్రీతయే......న్ముదేసకలశ్రేయసేస్తు.

S. విఘ్నేశ్వరకల్యాణము.

R. సమగ్రము. వ్రాంతమంచిదే. తప్పులు లేకపోలేదు. శైథిల్యగ్రంథపాతములులేవు. చివరనిట్లున్నది. "గురువయ్యవ్రాలు."

607.	M.	517	$17 \times 1\frac{1}{2}$	11	సమగ్రము.
608.	,,	520	$20 \times 1\frac{3}{4}$	14	,,
609.	,,	522	$18 \times 1\frac{3}{4}$	12	,,

610–616. విఘ్నేశ్వరకల్యాణము. (శాహమహారాజు.)

VIGHNĒŚVARAKALYĀṆAMU. (Śāhamahārāja.)

M. 523; S—$15 \times 1\frac{1}{2}$; L—29; ll.—4; G—464.

Beginning:

తోడెం. రాగం నాట. తాళం ఝంపె.

జయపార్వతీరమణ, జయమనోభవహరణ, * * *

సూ॥ వ॥ అవురా యీవిధంబున నిష్టదేవతాప్రార్థనసేసిన యాతదనంతరంబున శ్రీశాహమహారాజప్రణీతంబైన విఘ్నేశ్వరకల్యాణమనెడు నాటకంబు కథాసంగ్రహంబుగావినిపించెదము, వినవొథరించరయ్యా.

End:

దరువు. ఆదితాళం. గుమ్మకాంబోదిరాగం. మాతృక.

మాగజముఖునికిమంగళం నిత్యంమదనహరసుతునికిమంగళం రంజితభక్తునికి రాజశిరోమణికి మంజుళరూపునికిమంగళం శాహజిరాజేంద్రు పాలసతతము మెలంగుసామికిమహనీయరూపునికిమంగళం.

Colophon:

సూత్రధారవచనం ॥

ఇతిశ్రీమద్భోసలకుల శాహమహారాజవిరచితం విఘ్నేశ్వరకల్యాణనాటకం సకలరసికవిద్వజ్జనప్రీతయేశ్రీత్యాగేశసాంబశివార్పణమస్తు.

S. విఘ్నేశ్వరకల్యాణము.

R. సంపూర్ణము. వ్రాఁతయొకవిధము. తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతములు లేవు. గ్రంథాంతమునని ట్లున్నది. "భోసలకులశాహామహారాజ ప్రణీతంబైన విఘ్నేశ్వరకళ్యాణంబను మహానాటకంసంపూర్ణమగునట్లుగా వ్రాసినవరుండు లేఖరి వెంకటరంగయ్య."

611.	M.	518	16×1	32		సమగ్రము.
612.	,,	519	$18\times1\frac{1}{2}$	13		అసమగ్రము.
613.	,,	521	18×1	17		,,
614.	,,	1	10×4	16	నాగరిలిపిలో వ్రాయఁబడె.	సమగ్రము.
615.	,,	2	9×5	48	,,	,,
616.	,,	26	$16\frac{1}{2}\times1\frac{1}{10}$	61	గ్రంథలిపిలో నున్నది.	,,

Nos. 614, 615. These are Paper Manuscripts.

---

617. విప్రనారాయణచరిత్రము.

(విజయరాఘవనాయకుఁడు.)

VIPRANĀRĀYAṆACARITRAMU. (Vijayarāghava Nāyak.)

M. 706; S—$16\times1\frac{1}{2}$; L—28; ll.—6; G—672.

Beginning:

సీ॥ భోజకన్యాముఖాంభోజరాజమరాళ, + కేలుమోడ్చెద రాజగోపాలనీకు.

*   *   *

వ॥ విజయరాఘవనాయకపరాకుస్వామివారుహావణించినవిప్రనారాయణచరిత్రం బనువిచిత్రనాటకంబునటనపటిమగనుపించవినుపించేమువిన నాధరించరయ్యా.

End:

వ॥ మన్నారుదేవికిమంగళం శ్రీరామా శ్రీరుక్మిణీసత్యభామాసమేత శ్రీరాజ గోపాలాయమంగళం శ్రీఅలమేలుమంగాసమేత శ్రీవెంకటేశాయమంగళం శ్రీగోపాలకృష్ణాయనమః.

Colophon: Nil.

S. విప్రనారాయణచరిత్ర.

R. సమగ్రము. వ్రాతయందమైనదే. తప్పులుగలవు. శైథిల్యముమెండు. గ్రంథపాతములులేవు.

618–619. విష్ణుపల్లకిసేవాప్రబంధము.

(భోసల శాహమహారాజు.)

VIṢṆUPALLAKISĒVĀPRABANDHAMU.

(Bhōsala Śāhamahārāja.)

M. 651; S—17×1¾; L—29; ll.—4; G—464.

Beginning:

జయరమాపురవాసజయచంద్రికాహాస, జయసుమేరుశరాసజయకృత్తివాస.

* * *

సూ॥ ఇత్తెరంగునపలుగాకులైనకాకవినికరంబులపక్షంబులనుగ్గాడికవనవనసుకవులైన సుకవులకు జోహారుజేసి చతురుదధివసనవలయితరసాతలరాజమానరాజన్యమస్తకన్యస్తమణిముకుటమసారమరీచిమంజరీపుంజమిళిందమాలికామనోహరపాదారవిందుండునుసుందరీబృందమకరందసాయకుండునుమకరమకరందఝషముఖప్రముఖబిరుదాంకుండును భోసలకులజలనిధిశశాంకుండును పరాశరప్రభవకణాశనపణినసుతపతంజలిగవీగుంభనజరీజృంభదుట్టంకన సముద్ధృతరాద్ధాంతకలనాద్వితీయుండును మహారాజవిలాసనివాసనిబరీసనీకు వేలవందనమాలికారచనాచణకటాక్షాలక్ష్మీవశంవదుఁడును కలితసంగీతతానశృతిస్వరస్థానరాగాంగగాన క్రియా స్థాయి గమక ప్రబంధధాతుగాయనగుణతతానద్ధదాక్షాహకుండును? దీపాంబికాగర్భశుక్తిముక్తాఫలంబగు శ్రీశాహవసుంధరాపురందరుండురచియించిన పల్లకీసేవప్రబంధంబునతొలుత విఘ్నేశ్వరప్రార్థనసేయగావిఘ్నేశ్వరుండువచ్చేమార్గం.

End:

సూ॥ ఇత్తెరంగున స్వామిమేలుకొన్నతదనంతరంబున శోభనమునుడివే క్రమము పరాకు.

శోభానమే శ్రీహరికి శోభానమె శ్రీపతికి శోభానమె శోభానమే శౌరికిని శోభా
నమె లక్ష్మీశకిని శోభానమె నగవరోద్ధారునికి నగసన్నిభకుచయుగకు గగనవర్ణు
నికి గగనమధ్యకును శోభానమె శంబరరూపునకు శంబరినయనకు అంబుజనాభు
నికి అంబుజగేహకును శోభానమె త్యాగేశమిత్రునికి త్యాగేశసోదరికి భోగీశ
శాయికిని భోగేశవేణికిని శోభానమె ॥ మంగళం.

Colophon :

ద్విపద॥ శ్రీలోలు పేర నాశ్రితపాలు పేర, నీలవర్ణుని పేర నిరుపము పేర
నారాయణుని పేర నగధరు పేర, వారిజోదరు పేర వైకుంఠు పేర
పల్లకిసేవప్రబంధరత్నంబు, పల్లవాయుధసమప్రభ గలవాఁడు
భూపాలమణి యేకభూధవపత్ని, దీపాంబగర్భాబ్ధిదివ్యరత్నంబు
సత్యభాషాహరిశ్చంద్రుఁడుత్తముఁడు, సత్యాగరాజాంఘ్రిసన్నుతిపరుఁడు
వాసుదేవచరిత్రవర్ణనారతుఁడు, భోసలకులశాహభూపాలమౌళి
విరచించె సత్కృపుల్ విస్మయమంద, ధరణిలో నాచంద్రతారార్కముగను.

S. విష్ణుపల్లకిసేవాప్రబంధము.

R. సమగ్రము. వ్రాఁతచక్కనిదే. తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతములు లేవు.
"వ్రాలాశభ్రిలుతప్పులు, చాలాగల వేను శబ్దసంగతులెరుగన్
గేలింబెట్టక నవ్వక, పోలంగాజూడరయ్య బుధజనులారా. ఇంద్రజిత్తు వ్రాలు."
అనితుదినున్నది.

619. M. 653 16×1¾ 10 అసమగ్రము.

R. కథాప్రారంభమునుండి గలదు. 618 నెం. ప్రతియందుదాహృతమగు కవివర్ణ
నాదికమిందుగన్పట్టదు. తుదినిట్లున్నది. "కరకృతమపరాధంక్షంతుమర్హంతి
సంతః" కథావిషయము సరెండునొకటియే. ఏకకర్తృకములునగును.

620–624. శంకరపల్లకిసేవాప్రబంధము.

(భోసలశాహమహారాజు.)

ŚAṄKARAPALLAKISĒVĀPRABANDHAMU.

(Bhōsala Śāhamahārāja.)

M. 650; S—6×1; L—41; ll.—4; G—328.

Beginning :

శ్రీకరిముఖునిపోషితచతుర్ముఖుని, ఏకదంతునిదురితేభకేసరిని
తారకదైత్యవిదారినిగుహుని, గారవంబునఁగన్నగౌరీశంకరుల
పల్లకిసేవప్రబంధంబుగాను, ఉల్లాసమునచతురోదధివలయ
సర్వసర్వంసహాచక్రంబునేలు, సర్వపాదాంబుజసన్నుతిపరుఁడు
వాసరవల్లభాన్వయరాజమౌళి, భోసలశ్రీశాహభూపురందరుఁడు
విరచించెకవులెల్లవేనోళ్లఁబొగడ, ధరణిలోనాచంద్రతారార్కముగను.

End :

మాపాలిదేవునికిమంగళం మముగన్నతల్లికిమంగళం । పల్ల । గంగాధరునికి
కరుణాబ్ధికిదివ్య మంగళదేహునికిమంగళం సంగీతరసికకుజలజాక్షికి సర్వమంగ
ళకుదేవికిమంగళం ముదితశంకరునికి మోహనాకారునికి మదనసంహారునికి
మంగళం సదయాపాంగకు స్మరజవనదాయినికి మదవతిగిరిజకుమంగళం రహి
గలత్యాగేశుకు రాజమౌళికి శాహమహీపాలదేవునికిమంగళం గజముఖులను
కూరిమితోగన్నమహితగుణాఢ్యకుమంగళం.

Colophon :

శ్రీశంకరునిపేరశ్రీగౌరిపేర, వాసవార్చితుపేరపార్వతిపేర
కేశవనుతిపేరగిరిసుతపేర, ఈశునిపేరసర్వేశ్వరిపేర
భోగిభూషణుపేరపూబోణిపేర, త్యాగేశుపేరకాత్యాయనిపేర
పల్లకిసేవాప్రబంధంబుదివస, వల్లభాన్వయుఁడేకవసుధేశధర్మ
పత్నిదీపాంబగర్భస్నిగ్ధపేటి, రత్నంబుశ్రీశాహరాజదేవేంద్రుఁ
డొనరించెకవులెల్లనుల్లసిల్లంగ, దనరుచునాచంద్రతారార్కముగను.

S. శంకరపల్లకిసేవాప్రబంధము.

R. సమగ్రము. వ్రాఁతయొకవిధము. తప్పులున్నవి. శైథిల్యగ్రంథపాతములులల్లే.

621.	M.	652	14×1	21		సమగ్రము.
622.	,,	8	9×4	18	నాగరిలిపిలోవ్రాయఁబడియె.	,,
623.	,,	9	5×2½	17	,,	,,
624.	,,	10	6½×4	10	,,	,,

R. 623. చివరన "ఈనాటకమనంతయ్యస్వహస్తలిఖితము" అనియున్నది.

Nos. 622–624. These are Paper Manuscripts.

625–627 శచీపురందరము. (శాహమహారాజు.)

SACIPURANDARAMU. (Śāhamahārāja.)

M. 548; S—15×1⅜; L—40; Il.—5; G—760.

Beginning:

తోడె. నాటరాగం. ఝంపెతాళం.

జయపార్వతీరమణజయమనోభవహరణ, * * *

సూత్రధారవచనం॥ అపురాయీవిధంబునసభీష్టదేవతావందనంబుగావించి సభానాయకాదులనభివర్ణించిశ్రీశాహమహారాజప్రణీతంబైనశచీపురందరంబనెడు నాటకంబుకథాక్రమంబుగావినుపించెదమువినవధరించరయ్యా.

End:

పావనుండై తగుసేవకనిధియగు శివునికిని, భోసలశాహజి భూవిభునిభాసిలు ప్రేమనుపాలించువాసిగశోభనవై భవసంతతిధీసంపదలిడు దేవునకుఁ.

Colophon:

ఇతిశ్రీభోసలశాహమహారాజవిరచితశచీపురందరకల్యాణమహానాటకంసకల రసికవిద్వజ్జనప్రీతయేసకలశ్రేయసేశ్రీత్యాగేశసాంబశివార్పణమస్తు.

S. శచీపురందరము.

R. సమగ్రము.తప్పులుగలవు.వ్రాలుచక్కనివి.శైథిల్యముగలదు. గ్రంథపాతముంజూపట్టు. "ఈయులేఖమునందు ప్రథమనాటకం గణపతి రెండోది సరస్వతి మూడోది పార్వతి నాలుగోది సీత అయిదోది రామపట్టాభిషేకం ఆరోది యీనాటకం దీనికిపేరు శచీపురందరం సంపూర్ణమగునట్లువ్రాశిన తాళ్ళేకులు రం వెంకటరంగయ్యవ్రాశినా...

The scribe's name is Veṅkaṭaraṅgayya.

The author is Śāha Mahārāja who ruled Tanjore from 1684 A.D. to 1710 A.D.

626.	M.	547	$15\times1\frac{1}{4}$	52	పాఠభేదంబులుపెక్కు.	సమగ్రము.
627.	,,	549	18×1	18	,,	అసమగ్రము.

628–630. శాంతాకల్యాణము. (భోసల శాహమహారాజు.)

ŚĀNTĀKALYĀṆAMU. (Bhōsala Śāhamahārāja.)

M. 619; S—18×1; L—26; ll.—4; G—416.

Beginning:

జయపార్వతీరమణజయమనోభవహరణ * * *

అనియెడికథలచేనమరివేడుకను, దనరుచునుండుశాంతాపరిణయము

ఘనుఁడుశాహేంద్రుండుగావించెభువిని, పనివడియానందభరితుఁడైచాల

సరసపత్కవివరుల్ సన్నుతిచేయ, ధరణిలోనాచంద్రతారార్కముగను.

End:

సూ॥ వ॥ అపురాయీవిధంబున ఆ ఋష్యశృంగమునీశ్వరునికిన్ని శాంతాదేవికిన్ని

వివాహంబుచేసేసమయంబున ఆ నారదకిన్నరకింపురుషులు మంగళంబులు

పాడేమార్గంపరాకు. మంగళంపాడేది. మన్నారుదేవికిమంగళం.

Colophon: Nil.

S. శాంతాకల్యాణము.

R. సమగ్రము. వ్రాఁతమంచిదే. తప్పులతడక. శైథిల్యగ్రంథపాతములులేవు.

629.	M.	618	$16\times1\frac{5}{8}$	28	మూషికదంశితము.	అసమగ్రము.
630.	,,	620	18×1	25		సమగ్రము.

631. శాహమహారాజకల్యాణము.

ŚĀHAMAHĀRĀJAKALYĀṆAMU.

M. 680; S—16×1; L—45; ll—3; G—540.

Beginning:

శ్రీమానినీమణిచిత్తాంబురుహభృంగ, కమనీయకాంచనఖగతురంగ

నీలమేఘసమనిరుపమశుభకాయ, సనకాదిమునిభక్తజనవిధేయ.

* * *

...ర్ణింపదగినతంజాపురంబునమంజుభాషణంబులవినుతించెనటుయెటువలెను,

End:

సీ॥ ఎంతకాలముచంద్రుఁడీశునిమౌళిపై, కాంతివంతుండయికదలకుండు

నెంతకాలముదివ్యదంతావళంబులు, దిక్కులయందులఁదియ్యకుండు

నెంతకాలమురాక్షసేంద్రుండులంకలో, పట్టాభిషిక్తుఁడైపరగుచుండు

నెంతకాలమురమాకాంతుండనంతుని, తల్పంబుచేసుకతనరుచుండు

తే॥ నంతకాలము...........

Colophon: Nil.

S. శాహమహారాజకల్యాణము.

R. అసమగ్రము. వ్రాఁతచక్కనిది. తప్పులులేకపోలేదు. శైథిల్యముగలదు. గ్రంథపాతముంజూపట్టు. గ్రంథముతుదిని స్వల్పభాగము నష్టమనితోఁచెడి.

This work is Śāhamahārājakalyāṇamu of unknown authorship. The Ms. is incomplete.

---

632. శాహరాజవిలాసము. (శేషాచలపతి.)

ŚAHARĀJAVILĀSAMU. (Śeṣācalapati.)

M. 676; S—15×1; L—39; ll.—4-5; G—700.

Beginning:

శా॥ శ్రీమద్గౌరికటాక్షమీశముఖరాజీవంబునన్షట్పద

స్తోమంబాతరినిచ్చెనెచ్చెలియగ్రంధుల్లజ్జయాతల్లికిన్

ప్రేమన్సమ్మతిసేయసంగతసుఖాప్తిన్మీరునాదంపతుల్

స్థేమన్లబ్ధకుమారుఁజేయుతస్వరీతిన్ శాహభూవల్లభున్.

* * *

సీ॥ శ్రీకరగుణశాలియేకేంద్రసుతమౌళి, సారిరాగానొక్కసరసిజాక్షి

చూచిమోహించుచుశుకముఖ్యదూతిక, లంపిమన్మథవివశాత్మయగుచు

వనకేళిమీనకేతనుపూజలొనరించి, శుభసూచకంబైనసూక్తివలన

అవిలంబముగచెలుల్ ప్రాణేశుఁడౌశాహ, విభునితోఁగూర్చినవిభవమెల్ల

తే॥ లలితగతిశాహరాజవిలాసమనెడు

నాటకమురచించుబుధులుసంతసమునొంద

ధీచమత్కృతి వెలయ శేషాచలపతి
అష్టభాషాకవిత్వంబులమరుసుకృతి.

* * *

భవ్యపరమాయురస్తు దీపాతనూజ, సర్వసంపత్సదాస్తు తే శాహరాజ.
ఈరీతి కథాసూత్రంబునకు పాత్రంబగు భోసల గోత్రావతార చారిత్రం బెట్టిదనిన.
శ్రీకరుండగు చంద్రశేఖరు కరుణ, చేకీర్తితములైన శ్రీకీర్తితతులఁ
బరగి శంకరు పాదపద్మముల్ మోద, సరణిచేఁ బూజించి సంపదల్ గాంచి
హారి మహారాష్ట్రమను మహారాష్ట్రి, ధారుణి భూషించ తనరజనించె
భోసలకులసింధుపూర్ణసచ్చంద్రుఁ, డై సదామించు ప్రఖ్యాతులు గాంచు
శ్రీశాహరాజు భాసితకీర్తితేజుఁ, డై సార్వభౌముఁ డింపలరు శ్రీరాము
పగిది దుర్నామాదిపాపవిచేడి, సగుణశాసనుఁడతి చండశాసనుఁడు
అతని నందనుఁడతులశృంగారుడార్జవగణోదారు, డాతడీ భూలోకమున వుండు దాక్ష
భాతిగానేకాతపత్రసంజాత, శీతలచ్ఛాయగా చిసుఖింపచేయ
ఆతరి భూరాజులనిరియీరాజు, యేకమైధరలోననిరవొందుగాన
యేకరాజన భూమి నెసగు నాసామి, తనకులాంగనలందు తగు ఖ్యాతిఁ జెందు
వినయావలంబ శ్రీ వెలయు దీపాంబ, యందు నందనుల శివాభివందనుల
మందరోన్నతుఁల సన్మార్గసన్నుతుల, గాంచె శాహనృపాలు కమనీయశీలు
అంచితవిభవేంద్రుఁడగు శరభేంద్రు, తుళుజభూపాలు నిస్తులదానశీలు
చెలగిరి వారలూర్జితలక్ష్మి మీఱ, అందగ్రజుండు పర్యవితాగ్రజుండు
కందర్పరూపుఁడు ఖండితాటోపు, డర్కప్రతాపుఁ డాహవదిలీపుండు
అర్కజసమదానుఁడసమానమాను, * * *
యవనాసురులనెల్ల నరి మొనభల్ల, జవనతశిక్షించి జగతి రక్షించి
నంగమ్ముగాంచె ద్రవిణోర్వి మించె, మద్రం బాక్రమించె
వంగభూమి భరించె వపకాశిగాంచె, జాలి గలం బేలె పాంచాలోర్వి ప్రాలె
సౌరాష్ట్రమెట్టెను శకభూమి కట్టె, నారట్టకము చేరె నాంధ్రోర్వి మీఱె.

End:

శంగి॥ నల్లని మేనును నారయు కొడవలి, పల్లవెంట్రుకలు బల్లికడుపు, కల్లుబుంగయు

ను నల్లదట్టియును చిల్లగోలయును చేయామర, వెంగలినడయును వేలచూపులును
కొంగరెక్కలును కుండయును చొంగయుమీరగశింగిచేయుచును.

Colophon : Nil.

S. శాహరాజవిలాసము. దీనశాహరాజుయొక్క విలాసచేష్టితములువర్ణితములు.

R. అసమగ్రము. వ్రాతరోత. తప్పులు పెక్కు. శైథిల్య గ్రంథపాతములధికము.

633–635. శివకామసుందరీపరిణయము.

(తుళజ మహారాజు.)

ŚIVAKĀMASUNDARĪPARIṆAYAMU. (Tuḷaja Mahārāja.)

M. 559; S—21×1⅜; L—39; ll—3; G—468.

Beginning:

జయ సర్వజగదీశ జయశైలజాధీశ, జయ... కేశ జయచిత్ప్రకాశా
జయభక్తభయనాశ జయనిర్జితరతీశ, జయశంకరగిరీశ జయదయనభేశా
జయజయా.

* * *

నాద్యంతేసూత్రధారః. సూ॥ వసంతఋతువర్ణన.

క॥ విలసితకిసలయసమసుమ, ఫలపరిమలశోభితములు భావజచాపో
జ్వలగుణశుకపికముఖరవ, మలయానిలభాసురములుమధువాసరముల్.

వ॥ ఓరీపారిపార్శ్వక యిటువంటిమధుమాసమందు భోసలకులకలశాంభోధిపూర్ణ
చంద్రుమాళోజీరాజపురందరనందనసాహసాంకశాహ మహారాజతనూజభా
మామనోజ్ఞైక మహారాజకుమారశాహమహారాజశరభభూపాలానుజుండగు,
తుళజవసుంధరాపురందరుండు ఆదివరాహస్వామికిమహోత్సవంబుగావింప
గోరిసకలదేశములయందుండిరసికవిద్వజ్జనులువచ్చినారోయి.

చ॥ సురుచిరపుణ్యశీలులనసూయులుసర్వకళావిదుల్ దయా
పరులుకృతజ్ఞులుత్తములుపావనులీసభవారుమెచ్చభా
సురతుళజక్షితీశకృత . దమనశివకామసుందరీ
పరిణయరూపనాటకముబాగుగనాడుదమీసభాస్థలిన్.

End :

మెరుగులీనుబంగారుబొమ్మా, మేలైనమరువంపురెమ్మా, పరమశివునిముద్దు గుమ్మా, వరదేవతాప్రోవవమ్మా. కవిచెలువలమితారి, వలరాయనిచేతి కతారి, సలలితములవొయ్యారి, సకలాగమారామమయూరి.

Colophon : Nil.

S. శివకామసుందరీపరిణయము.

R. సంపూర్ణము. వ్రాఁతబాగు. తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతములునల్లే.

634. M. 560 $19\frac{1}{2}\times1\frac{1}{8}$ 42 పాఠభేదములున్నవి. సంపూర్ణము.

635. „ 561 $18\times1\frac{1}{4}$ 42 „ „

636–637. శివపారిజాతము. (వెంకటకృష్ణ కవి.)

ŚIVAPĀRIJĀTAMU. (Veṅkaṭakṛṣṇa Kavi.)

M. 666; S—18×2; L—18; ll.—6; G—432.

Beginning :

క॥ శ్రీశివపుత్రవినాయక, శ్రీకరముగనీకుమ్రొక్కి శ్రీశివుచరితం
బీశివసభలోఁబొగడెద, వాసిగపలికించవయ్యవరగణనాథా.

* * *

సీ॥ మల్లువంశంబునమాతనింబజచేత, చెల్వైలై వెలసినమల్లులందు
కనకయ్యపుత్రుఁడకమలాక్షుసేవ్యుఁడ, ఘనవసిష్ఠకులుండకవులబంట
వెంకప్పయనుకవిచెప్పినశివకథల్, పుంఖానుపుంఖమైప్రబలుచుండ
పసిబాలుఁడనునేనుపశుపతింబొగడఁగ, రసికులెల్లనువినిరమ్యమొంద
తే॥ వేదములయందుదాగినవింతయొకటి
హరియుఁజెప్పంగనపురూపుహరునికథలు
నారదునిచేతఁదెలిసెనునాణ్యముగను
ధరణిలోనేనుబొగడెదధర్మనిపుణ.

* * * *

వ॥ శ్రీకరంబుగావిఘ్నేశ్వరుఁడువచ్చినవెనుక సకలవిఘ్నాలున్ను తీర్చినవెనుకశివ పారిజాతనాటకమాడేటువంటిమార్గం.

End:

క॥ కందము జెప్పెదవినవే, సుందరినాపక్కజేరుశుభలగ్నమునన్
ఇందుధరుండనె నేనును, పొందుగనన్నేలుకోవేపువ్వులకోమ్మా.

గంగవాక్యం. మంచిదిసామిరారబహు మంచిదిగలుగునునీకు మేలుగా
చంచలమెల్లదీర్చెనను శ్రీశివభోవవెప్రాణనాయకా.

మంగళం, * * *

శృంగారకరముగాఁజెలగిమ్రొక్కి, శ్రీజయముకలుగునని శ్రీ వెంకటుడనేను
శ్రీవెలయఁజెప్పితినిశివకథలును జయమంగళమునిత్యశుభమంగళము.

* * * *

విద్యవిజయములిచ్చిబుద్ధిచిరములనిచ్చి, సిద్ధివరములనొసగిచెలువమొసగు
జయమంగళంనిత్యశుభమంగళం.

Colophon:

శ్రీమత్సకలగుణసంపన్నులయిన అఖండలక్ష్మీప్రసన్నులయిన అష్టలక్ష్మీనివా
సులయిన శిష్టజనరక్షకులయిన నిత్యాన్నదాన గోదాన భూదాన వస్త్రదాన
హిరణ్యదానకన్యకాదాన పరిపాలకులయిన శ్రీరజతాచలహిమాచలకనకా
చలసమానధీరులయిన శ్రీరాజమాన్యరాజరాజరాజశ్రీశివాజీమహాపాలుని
తెలుఁగుకవి వెంకటకృష్ణాజెట్టికనకాజెట్టిచేసినకవిత్వం.

S. శివపారిజాతము.

R. సమగ్రము. వ్రాఁతయొకవిధము. తప్పులతడక. శైథిల్యగ్రంథపాతములు లేవు.
చివరనిట్లున్నది "యీశివపారిజాత నాటకం శ్రీతంజపురీంద్రు శ్రీశివాజీమహీ
పాలునికులదేవుఁడైనశ్రీచంద్రమౌళీశ్వరునికృపచేవ్రాసినకవిత్వం."

Veṅkaṭakṛṣṇa Kavi is the court-poet of Śivāji Mahārāja.

637. M. 690 16×1 36 అసమగ్రము.

R. దీన 636 నెం. కంటెనాదినీదరువుకలదు. "దరువు॥ శరణుశరణుశరణు శ్రీగజ
ముఖ." 636 నెం. ప్రతియందుఁగల Col. ఇందుగానరాదు. మంగళముతోఁ
బూర్తియగుచున్నది. ముఖపత్రమున"దరువులు" అనియున్నది.

638–643. సతిదానశూరము. (భోసల శాహమహారాజు.)

SATIDĀNAŚŪRAMU. (Bhōsala Śāhamahārāja.)

M. 622; S—18×1¾; L—55; ll—4; G—880.

Beginning:

శ్లో॥ జయపార్వతీరమణజయజానకీరమణ,+జనాభరణ.

*　　*　　*

అనిమెడికథలచేనమరి రాజిల్లు, చనుమించుసతిదానశూరనాటకము

విరివిగాశాహభూవిభుఁడుగావించె, ధరణిలోనాచంద్రతారార్కముగను.

సూ॥ అవురాయీవిధంబునశ్రీశాహమహారాజప్రణీతంబైన సతిదానశూరనాట

కంబునందు.

End:

సూత్ర॥ అవురా యీవిధంబునఁబరమేశ్వరుండు బ్రాహ్మణునికి సాయుజ్యమున్ను

మాదిగవానికి సారూప్యమున్ను మతంగభామినికిసామీప్యమున్ను విద్యార్థికి

సాలోక్యమున్ను ఇచ్చిన యా తదనంతరంబున నారదకిన్నరకింపురుషాదులు

మంగళంపాడేమార్గం.

Colophon: Nil.

S. సతిదానశూరనాటకము.

R. సంపూర్ణము. తప్పులులేకపోలేదు.చక్కనిదేవ్రాఁత. శైథిల్యగ్రంథపాతములు

లేవు. ముఖపత్రమున "సతీపతిదానవిలాసము" అనికలదు. కానిలోన సతి

దానశూరమనియుండుటంబట్టియదియేపేర్కొనఁబడెను.

639.	M.	621	$19\times1\frac{1}{8}$	64	ఆద్యంతములుగన్పట్టవు.	అసమగ్రము.
640.	,,	623	$19\times1\frac{3}{4}$	42	ఆది కానరాదు.	,,
641.	,,	688-b	$16\times1\frac{3}{8}$	5		,,
642.	,,	5	10×4	76	దేవనాగరిలిపి.	,,
643.	,,	6	10×4	8	,,	,,

R. 640. ఆద్యంతములయందు "రామయవ్రాసినపుస్తక"మనియున్నది.

పలువిధంబులగుపాఠభేదంబులీప్రతులలోగనుపట్టు.

Nos. 642, 643. These are Paper Manuscripts.

644–650. సతీపతిదానవిలాసము.

(భోసల శాహమహారాజు.)

SATĪPATIDĀNAVILĀSAMU. (Bhōsala Śāhamahārāja.)

M. 624 ; S—18×1¾ ; L—22 ; ll.—4 ; G—352.

Beginning :

జయ దేవకీపుత్ర, జయదివ్యనుతిపాత్ర+జయజితామిత్ర.

*   *   *

అనిమొడికథలచేనమరివేడుకను, దనరుసతీపతిదాననాటకము

సరసశుభోక్తులసంతసంబునను, విరివిగాశాహభూవిభుఁడుగావించ

వరకవీశ్వరులెల్లవర్ణనచేయ, ధరణిలోనాచంద్రతారార్కముగను.

End :

సూత్ర॥ అప్పురాయీవిధంబున నీరీతినారదుఁడుస్తుతిసేయు సమయంబునసురలు

నారదకిన్నరకింపురుషులుమంగళంబులుపాడేమార్గం పరాకు.

దరువు॥ మందరధరునికిమాధవునికి   *   *

శోభానెశోభానమె.భోసలశాహజిభూవిభునిబా.........మువాసిగశోభన

వైభవసంతతిధీసంపదలిడుదేవునికిశోభానెశోభానమె.

Colophon :   Nil.

S. సతీపతిదానవిలాసనాటకము.

R. సంపూర్ణము. వ్రాఁతమంచిదే. తప్పులు లేకపోలేదు. శైథిల్యము మెండు. గ్రంథపాతములు లేవు.

645.	M.	625	16×1¾	26		సమగ్రము.
646.	,,	626	18½×1	21	గ్రంథాంతముగన్పట్టదు.	అసమగ్రము.
647.	,,	627	18×1½	12	గ్రంథాదిగానరాదు.	,,
648.	,,	628	16×1¾	10	ఆద్యంతములుగన్పట్టవు.	,,
649.	,,	3	9×5	68	నాగరిలిపి.	సమగ్రము.
650.	,,	4	9×4	18	,,	అసమగ్రము.

Nos. 649, 650. These are Paper Manuscripts.

651–657. సరస్వతీకల్యాణము. (భోసల శాహమహారాజు.)

SARASVATĪKALYĀṆAMU. (Bhōsala Śāhamahārāja.)

M. 610; S—15×1¾; L—67; ll.—4; G—536.

Beginning:

జయ దేవకీపుత్ర, జయదివ్యనుతిపాత్ర+జయజితామిత్ర.

* * *

అన్నాడుగనుకఅపురాయీవిధంబుననభీష్ట దేవతావందనంబుగావించి సభా నాయకాదులనభివర్ణించి శ్రీశాహమహారాజప్రణీతంబైన సరస్వతీకల్యాణం బనెడునాటకంబుకథాక్రమంబు గావినుపించేము విననాధరించరయ్యా.

* * *

అగుచొక్కనాథమహామాత్యనాథు, సుగుణసత్పుత్రుండుసుజనమిత్రుండు చిరపుణ్యవరమతి శేషాచలపతి, వర శాహవిభు పేరవహించి దైవార చారుశృంగారరసంబులధీరుతో, రాయనుచుమెచ్చహర్షంబు హెచ్చ మొల్లపువ్వులపోట్లములువిప్పినట్లు, చల్లగాపన్నీరుచల్లినతీరు పరగుసరస్వతీపరిణయంబనెడు, సరసనాటకములాస్యములరంజిల్లి భావముల్ తగువేషభాషాదులమర, గావించెభరతులుగాయకుల్ మెచ్చ ఆచక్రవాళాచలాచలాచక్ర, మాచంద్రతారార్కమైయొప్పగాత.

End:

వాణికిపల్లవపాణికివీణాప్రియకవివేణికిని, ఏణనయనకు నెలమిపద్మజునిరాణికిశ్రీ కల్యాణికిని, భోసలశాహజభూవిభునిభాసిలుప్రేమనుపాలించు, వాసిగశోభన వైభవసంతతిధీసంపదలిడు దేవునకు, సకలజగములకుసంతసముఅకలంకాప్త తనమరించు, సుకృతికిసంతతిశోభననిధికిని అకలుషమతియగుఅజునికిని ॥ శో భానమె.

Colophon: Nil.

S. సరస్వతీకల్యాణము.

R. సమగ్రము. వ్రాతయొకతీరు. తప్పులుకుప్పలు. శైథిల్యగ్రంథపాతములులేవు. తొలిపత్రముమార్జినులోనిట్లున్నది. "వెంకటక్రిష్ణయ్యవ్రాశినది."

This work is Sarasvatīkalyāṇamu, by Śeṣācalapati who however surrendered his authorship to Śāha Mahārāja.

652.	M.	516	$15\times1\frac{1}{2}$	46		సమగ్రము.
653.	,,	611	20×1	50		అసమగ్రము.
654.	,,	612	19×1	49		సమగ్రము.
655.	,,	613	22×1	28		,,
656.	,,	614	$16\times1\frac{3}{4}$	17		,,
657.	,,	7	$9\frac{1}{2}\times4$	60	దేవనాగరిలిపిలోనున్నది.	,,

R. 652. "లేఖరి వెంకటరంగయ్య" యనిగలదు.

653. మంగళాష్టకములు తుది గలవు. ఆదిపత్రమువినష్టము.

656. ప్రతితుదిపత్రముననిట్లున్నది. "వెంకటనృశింహలిఖితం కరకృత మపరాధం క్షంతుమర్హంతిసంతః. వ్రాలాశబ్బరతప్పులుచాలాగలవేను శబ్దసంగతులెరుగక, గేలింబెట్టకనవ్వక పాలించుడిప్రాజ్ఞులెల్లబహుమతితోడక."

No. 656. The scribe's name is Veṅkaṭanṛsimha.
No. 657. This is a Paper Manuscript.

658–662. సర్వాంగసుందరీవిలాసము. (గిరిరాజు).

SARVĀṄGASUNDARĪVILĀSAMU. (Girirāja.)

M. 555 ; S—$16\frac{1}{2}\times1\frac{1}{2}$; L—14 ; ll.—6 ; G—336.

Beginning :

తోడెం. నాటరాగం. జంపెతాళం.

జయ దేవకీపుత్రజయదివ్యనుతిపాత్ర, * * *

వ॥ ఈ విధంబున నభీష్టదేవతావందనంబుగావించి సభానాయకుల నభివర్ణించి సర్వాంగసుందరీ విలాసంబనెడు నాటకంబు కథాక్రమంబుగావినుపించెదము, విననవధరించరయ్యా. * * *

అనిమెడికథలచేనమరినశాహా, ధవునిసర్వాంగసుందరివివాహంబు
నవవైఖరులుమీరనాటకంబుగను, గరిమతోగిరిరాజకవిరచియించె
ధరణిలోనాచంద్రతారార్కముగను.

End :

సూ॥అవురాయీవిధంబునపలికినకన్నెను శాహేంద్రుఁడుఅంగీకారము చేసినభావం తెలిసివద్దనున్న చెలులుమంగళంబుపాడేమార్గం పరాకు. మంగళం మహేంద్ర

- శాహరాజాయమంగళం నిత్యం. మహితకల్యాణాయ మంగళం భోగదేవేంద్రాయ భోసలకులదీపాయ వాగీశపాండిత్యాయమంగళం. భూధరధైర్యాయ భువనైకవీరాయ మాధుర్యనిలమాయ మంగళం. శ్రీచోళనాయకాయశ్రీవాసుదేవకవివాచాసంతుష్టాయమంగళం.

Colophon : Nil.

S. సర్వాంగసుందరీవిలాసనాటకము.

R. సమగ్రము. వ్రాఁతయొకతీరు. తప్పులు మెండు. శైథిల్యగ్రంథపాతములుకొద్ది. "ఈ అలేఖమునందు యేషోనాటకంబైన సర్వాంగసుందరీ కల్యాణమహానాటకముసంపూర్ణమగునట్లుగా వ్రాశిన తాటాకులు ౧౪ మంత్రమూర్తి వెంకటరంగయ్యచేతివ్రాలు శ్రీరామచంద్రాయనమః." అనిచివరనున్నది.

659.	M.	556	$14\times1\frac{1}{7}$	14		సమగ్రము.
660.	,,	32	9×5	36	నాగరిలిపి.	,,
661.	,,	558	$16\times1\frac{3}{4}$	8		ఆద్యంతరహితము.
662.	,,	557	18×1	21		సమగ్రము.

R. 657, 658, 661. పాఠభేదములు పెక్కులుగాననగు.

660. లేఖనసమాప్తిపుష్యశుద్ధప్రతిపదాస్థిరవాసరతంజాపుర్యాంతారణాబ్దేలిఖితం.

662. పైవానికినిదీనికినాదిమంగళముభేదముగానియంతకంటెభేదములేదు.

No. 660. The date of transcription is Saturday the first day of the bright fortnight of the Puṣya month in the year Tāraṇa.

663–672. సీతాకల్యాణము. (శాహమహారాజు.)

SITĀKALYĀṆAMU. (Śāhamahārāja.)

M. 515 ; S—$10\times1\frac{3}{4}$; L—26; ll.—5 ; G—325.

Beginning :

రామంశ్యామాభిరామం రవిశశినయనం కోటిసూర్యప్రకాశం
దివ్యందివ్యాస్త్రపాణింశరముఖశరధించారుకోదండహస్తమ్ ।
కాలంకాలాగ్నిరుద్రంరిపువనదహనంవిఘ్నవిచ్ఛేదదక్షం
భీమంభీమాట్టహాసంసకలభయహరంరామచంద్రంభజేహమ్ ॥

తోడి॥ నాటరాగం. ఝంపెతాళం.

జయదశరథపుత్రజయదివ్యనుతిపాత్ర, * * *

జయజయైకమహీతలేశ్వరతనూజ, జయజయోదారభోసలశాహరాజ.

సూ॥ వ॥ అపురాయీవిధంబున నభీష్టదేవతావందనంబుగావించి సభానాయకాదులనభివర్ణించిశ్రీశాహమహారాజప్రణీతంబైనసీతాకళ్యాణంబనెడునాటకంబు కథాక్రమంబుగావినుపించేము, వినవధరించరయ్యా.

End :

మారామభద్రునికిమంగళం, నిత్యంమాసీతాదేవికిమంగళం, వనజాతనేత్రునికి వరకీరవాణికి, మనసిజరూపునికిమంగళం, భానుకులేశునికి, పరమకళ్యాణికి, మానవేంద్రునికిని మంగళం, విహగవాహనునికి, విరిబోణికి శ్రీశాహ మహీపాలునిదేవునికిమంగళం. సీతాకల్యాణంనాటకంసంపూర్ణం.

Colophon : Nil.

S. సీతాకల్యాణనాటకము.

R. సమగ్రము. వ్రాఁతచక్కనిది. తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతములులేవు.

664.	M.	530	$16\times1\frac{3}{4}$	12		సమగ్రము.
665.	,,	531	$15\times1\frac{3}{4}$	27		,,
666.	,,	532	10×1	16		,,
667.	,,	533	18×1	19		,,
668.	,,	534	$15\times1\frac{3}{4}$	59		,,
669.	,,	535	$15\times1\frac{1}{2}$	50		,,
670.	,,	536	17×1	64		,,
671.	,,	11	8×4	18	నాగరిలిపిలోవ్రాయబడెను.	,,
672.	,,	12	9×5	108	,,	,,

R. Nos. 671, 672. These are Paper Manuscripts.

---

673. సీతాకల్యాణము.

SITĀKALYĀṆAMU.

M. 708 ; S—$9\times1\frac{1}{4}$; L—37 ; ll.—8–9 ; G—650.

Beginning :

గణాధిపతయేనమః.

క॥ తిరముగనచ్యుతపురమున, గరిమెనుసీతాపరిణయకథచరితములన్
ధరలోనాటకముగనే, విరచించెదకవులుచాలవినుతింపగను.

End :

కుంభకాంభోది. ఆది.

మునిచంద్రుతోవరసౌమిత్రికిఊర్మిళనిపదమొనరగనిపుడు.

Colophon : Nil.

S. సీతాకల్యాణము.

R. అసమగ్రము. వ్రాంతమంచిది. తప్పులులేకపోలేదు. గ్రంథపాత్రశైథిల్యములు స్వల్పముగానున్నవి. దీని మఱికొన్నిగ్రంథములు భాషాంతరములకుఁజెందినవి గానగును. ఇదిగ్రంథలిపిలోవ్రాయఁబడియున్నది. కర్త తెలియదు.

The author's name is not to be found. The Ms. is incomplete.

---

674. హేమాబ్జనాయికాస్వయంవరము.

(మన్నారుదేవుఁడు.)

HĒMĀBJANĀYIKĀSVAYAMVARAMU. (Mannārudēva.)

M. 675; S—17×1½; L—40; ll.—6; G—960.

Beginning :

శుభమస్తు.

సీ॥ శ్రీరమణీసముజ్జృంభమాణకటాక్ష, హారమణిలసద్భూరివక్ష
వార్తాచమత్కారవైభవప్రదనామ, మార్తాండమండలమహితధామ
మాణిక్యకేయూరమండితభుజదండ, చాణూరగర్వశిక్షాప్రచండ
తంజాపురాధిపస్తవనీయచారిత్ర, కంజాతపత్రసంకాశనేత్ర

తే॥ ద్వారకాధీశకాంచనవననివాస, పాకరిపుమిత్రచంగమలాకళత్ర
మనుగటాక్షించిశుభలీలమనుపుజాల, రాజగోపాలరాధికారతివిలోల.

* * *

వ॥ అనివినతులొనర్చి యనంతగరుడులకనంతనమస్కారంబు లాచరించిపంచా
స్త్రజనకుని పంచాయుధంబులనుతియించి, వన్నెమీరపన్నిద్దరాళ్వారులనిత్య

సూరులనారాధించియాదిమకవుల నాదరించి,కుకవిశ్లోకంబునిరాకరించి,అతు లితాశ్చర్యతపశ్చర్యులగుశతక్రతుశ్రీనివాసతాతాచార్యులకుగంభీరసూక్తుల సంభావన మీరనమస్కరించి, నిజవంశకర్తయైవార్తకెక్కుచెవ్వభూభర్తను గీర్తించి, తనదుప్రపితామహునిమహామహునివీరవైష్ణవసార్వభౌమునియచ్యు తాళ్వారులనభినుతించి,తనదుపితామహునియభినవభోజునిరఘునాథజననాథ బిడౌజునిసన్నుతించిశాశ్వతైశ్వర్యంబులవెలయుచు, విశ్వవిశ్వంభరాచక్రం బాచంద్రతారార్కంబుగాఁబాలింపుచు, చాల వర్ధిల్లుచున్న తన తండ్రియగు విజయరాఘవభూపాలచంద్రుని యుదారపదారవిందంబులకు వందనంబు గావించియతనియనుమతింగాంచి * * * మహితాను భావుండుననగుమన్నారుదేవుండు భువన స్తవనీయంబుగాహవణించుశృంగార రసగర్భసందర్భవిభాసురంబగు హేమాబ్జనాయికాస్వయంవరంబను నాటకం బునకుఁగథాసంవిధానంబెటువలెను.

End:

ఇవ్విధంబునవివాహమహోత్సవంబవధరించినరక్తాబ్జనాయికారాజగోపాల కులజలధిరాజుచేఁబూజలందిదక్షిణద్వారకాపురంబుకన్నదాపురంబైనకలసం పత్పరంపరలనికరంబగుతంజనగరంబు చేరవచ్చి తమముద్దుబట్టియగు విజయ రాఘవపట్టభద్రుండుసవరించువివిధోపచారంబులనుల్లసిల్లుచునతనికిదీర్ఘాయు రారోగ్యభాగ్యంబులుశాశ్వతైశ్వర్యంబులఁబాలింపుచు * * *

మంగళముసంపంగిమన్నారుదేవునకు, మంగళముమహితానుభావునకును
మంగళముసరిలేనిబంగారుబొమ్మకును, మంగళముచక్కనిచెంగమ్మకు
జయమంగళంశుభమంగళం.

Colophon:

భరతవాక్యం.

ఇవ్విధంబునచినచెవ్వయచ్యుతాధిపప్రపౌత్రుండునురఘునాథజననాథపౌత్రుం డును విజయరాఘవభూపాలకప్రియపుత్రుండును రాజగోపాలాంబికాగర్భ కలశజలధికువలయమిత్రుండును, అతులకనకతులాప్రముఖనిఖిలమహాదాన దీక్షాధురీణుండును, అనేకాగ్రహారప్రతిష్ఠాపనప్రవీణుండును, విజయరాఘవా భ్యుదయాది ప్రబంధనిబంధనచాతురీ ధౌరేయుండును, అతులితపితృ భక్తిగురు

భ_క్తిభాగధేయుండును మహితానుభావుండునగుమన్నారుదేవుండు భువనస్తవ
నీయంబుగా హావణించిన హేమాబ్జనాయికాస్వయంవరంబను నాటకంబునకు
కథానాయకులగురత్నాబ్జనాయికా రాజగోపాలకులుతమప్రియపుత్రుండై ధాత్రి
పాలింపుచు చాలవర్ధిల్లుచున్న విజయరాఘవభూపాలునకు సర్వసర్వంసహాధి
పత్యనిత్యాయురారోగ్యభాగ్యంబులు పాలించిరక్షింతురుగాత.

S. హేమాబ్జనాయికాస్వయంవరము. మన్నారుకొలువుండగా నొకనాఁడు దేవ
తలువచ్చివానితో సముద్రమథనవిషయము విన్నవించిరి. మన్నారపుడు వెడలి
పాలమున్నీటఁబుట్టినయమృతంబు దేవతలకొసఁగి సముద్రునికన్యయగురత్నాబ్జ
యనునామెను వివాహమాడెను. ఈకథ యిందువర్ణితము.

R. సమగ్రము. వ్రాఁతచక్కనిది. తప్పులులేవు. శైథిల్యగ్రంథపాతములులేవు.

This work is Hēmābjanāyikāsvayamvaramu by Mannārudēva the son of king Vijayarāghava Nāyak. The author refers herein to another production of his Vijayarāghavābhyudayamu, which is however unfortunately lost to us.

---

675. ఉత్తరగోపురము.

UTTARAGŌPURAMU.

M. 397; S—13½×1¼; L—12; ll.—5, 6; G—144.

Beginning:

వ॥ అయ్యవసరంబునదశకంధరుండును............చలంబున రాఘవేశ్వరుండ
బ్ధిదాటిమర్కటబలంబులతోవచ్చివిడిసెనని శుకచారులునాకుంజెప్పిరి * *
ఉత్తరగోపురంబుచూచి రాముబలంబులను సేనాధిపతులను రామలక్ష్మణుల
నుజూడనపేక్షించిరథంబుడిగ్గియా గోపురంబెక్కి యింద్రజిత్తు అతికాయాదికొ
మారులునుభయపార్శ్వంబులనుండప్రహస్తాదిమంత్రులు వినంగ శుకచారులం
బిలిచి.

End:

ఇంద్రజిత్తుండాడిన వినిరావణుండతండె ధర్మి అతండె కారుణ్యచిత్తుండతండు
కృపామూర్తిగాగ ఆశరంబుఆపట్టధ్వజంబులపై దెంచెగాక మరియించుకవంచి

యేసినమనయిద్దరిశిరంబులుంబోవు * * రాముగుణపౌరుషంబులుమన మునఁదలపోయుచుచింతింపుచుండెనయ్యవసరంబున.

Colophon : Nil.

S. ఉత్తరగోపురము. ఈగ్రంథమునరావణుండుతనయుత్తరగోపురంబెక్కి రాముని సైన్యమునుగనిచింతించుటయనునది ప్రతిపాదనీయాంశము.

R. సమగ్రముగాదు. తప్పులుగలవు. వ్రాఁతయొకమాదిరిది. శైథిల్యముగలదు. గ్రంథపాతముంజూపట్టు. గ్రంథకర్తతనపేరునుజెప్పియుండలేదు. "పరీధావి సంవత్సర మార్గశిర బ ౭ లు నారాయణవనం కుప్పయవాధ్యారిగారుబిల్ల సోమయకుమారుడుబాలయకు ఉత్తరగోపురం సాంగంగాను వ్రాశేను" అని గ్రంథముతుదినివ్రాయఁబడియె.

The scribe's name is Nārāyaṇavanam Kuppaya Vādhyār.

This work is Uttaragōpuramu of unknown authorship. The story of the despondency of Rāvaṇa when he looked at the mighty army of Rāma from his northern tower (Uttaragōpura) is described here.

676–677. ధేనుమాహాత్మ్యము. (తిరుకామ కవి.)

DHĒNUMĀHĀTMYAMU. (Tirukāma Kavi.)

M. 278 ; S—16×1$\frac{4}{8}$; L—59 ; ll.—3–4 ; G—708.

Beginning :

వ॥ సత్యలోకంబుననివియజ్ఞసంగతినివసించు. హేూమమ్ములకెల్లను వీనిపాలు చేచమురునుపయోగించు. గోమ్ములు నెమ్ములుచర్మములునున్ననితోంకనున్న రోమములుపేండ పంచితమ్మునన్నింటికి నుపకరించు. గాలిని చలిని ఎండను వీంటికిబడలిక లేదుగావున నాయాసమయమ్ములతమకునుచితమ్మలై నపనులివి చేయు. కావున నావులు బ్రాహ్మణుండును నేకతత్వమ్ముగుటఁ జేసి పరమపదమ్ము జెందునందునగోబ్రాహ్మణులుసమానవస్తువులని పెద్దలుపలుకరింతురు. రంతిదే వుండను రాజు యజ్ఞంబున * *

ఆవులపా లమృతంబని అమరవిభుండుపలుకరించెగనక ఆవునిచ్చిన అమృత

మిచ్చినఫలము చేకూరును. మేపుతోఁగూడ మేలైనదూడఆవునువృషభమ్మును
నెవ్వండొసంగునతండుస్వర్గంబునందుసుఖంబుఁజెందు. ప్రాణంబులు ధేనువులు
సమంబులనిమునులుపలుకరింతురు. కాఁబట్టిగోదానంబు చేయుజనులకుఁబ్రాణ
దానఫలంబుకలుగును.

End:

ఇతరధర్మంబులు దానంబులు తీర్థయాత్రలు సేసినందువల్లనింత అతిశయమైన
ఫలములుదొరకదు. కావుననావులమహిమలెన్నవలవిగాదు * *
పుత్రపౌత్రాభివృద్ధినికలిగిఆచంద్రార్కముసుఖానుందురు.

Colophon:

చ॥ వివిధకలాకలాపఖనివెంగనలింగమఖేంద్రునాగస
త్కవితిరుకామకోవిదశిఖామణిధీరులుపాకవైరిలో
కవికచకల్పకస్తబకగంధధురంధరసూక్తియుక్తినొ
నవునని మెచ్చనావులమహాత్మ్యమొనర్చెను తేటమాటలన్.

S. ధేనుమాహాత్మ్యము. ధర్మరాజునకుభీష్ముండుగోమహత్వంబును దెల్పుటదీని
యందువర్ణింపఁబడియె.

R. సమగ్రము. వ్రాఁతచక్కనిది. తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతములధికము.
ముఖపత్రములేదు. ఆశ్వాసవిభాగమునుగాన్పింపదు.

This work is Dhēnumāhātmyamu by Tirukāma Kavi. The holiness of the cow is revealed herein to Dharmarāja by Bhīṣma. This does not contain the beginning of the work which is fortunately preserved to us in No. 677.

677. M. 279 19×1½ 35

Beginning:

శా॥ శ్రీరామామణివింతగానురమునంజెన్నొందికొల్వుండనెం
తేరంగంబునుకట్టుమట్టునసదాదీవ్యత్కృపాధారక్షీ
రారూఢిందగకామధేనువవలెన్ రక్షించిలోకంబులో
శ్రీరంగేశుఁడుచొక్కనాథ... శౌరిఁ వేడుకన్ బ్రోవుతన్.

వ॥ శ్రీవెలయనఖిలధర్మంబులు భీష్ముండుధర్మరాజునకు ననుగ్రహింపుచు నిఁకను
శాశ్వతసంకృతనిదానంబగునీశ్వరుండావులతోడతపంబు చేసె. కావుననయ్యా

వులధికతపంబులుచేయు తపసులకంటెమిక్కిలి యెక్కుడగునవి. వీనిమహి మకు మేరగలదే. సత్యలోకంబునవివియజ్ఞసంగతినివసియించు.

End & Colophon : పూర్వమువోలె.

R. సమగ్రము. వ్రాంతరోంత. తప్పులుకుప్పలు. శైథిల్యగ్రంథపాతములుకొద్ది. పత్రములు తాఱుమాఱుగానున్నవి.

---

678. నారదగర్వభంగము.

NĀRADAGARVABHAṄGAMU.

M. 617-a ; S—16½×1¼ ; L—9 ; ll.—6–7 ; G—252.

Beginning :

వ॥ ద్వారకానగరమందు శ్రీకృష్ణస్వామి రుక్మిణీసత్యభామాసమేతుండై యుండే సమయమందునారదుండు శ్రీకృష్ణదేవునియొక్క దర్శనార్థమైరాగానుదవ్వులను వచ్చేనారదమునిఁజూచియెదురుగాపోయిపట్టితోడి తెచ్చిఆసనార్ఘ్యాదిపూజలను సంతుష్టునిఁజేసియిష్టాలాపములుగా వార్తలాడుకొంచునుండే సమయమందు దేవేంద్రునిసముఖమునుంచి దేవదూతవచ్చి శ్రీకృష్ణస్వామి సముఖమందున్న నారదఋషినిజూచి దేవేంద్రుండుపిల్చుకరమ్మనినాఁడు వేంచేయుమని పల్కరించగా * * తనకుసమానమైనవారులోకమందు లేరనియీూషత్తు గర్వముదయించగా శ్రీకృష్ణస్వామిసర్వాంతర్యామిగనుక నారదమునిహృదయం తెలిసిన వాఁడైవీఁడుగర్వయుక్తుఁడైయున్నాఁడు దేవసభకుఁబోయివచ్చినపిమ్మటనువీని గర్వభంగముకావింతామనియెంచియున్నతర్వాత.

End :

నారదఋషికిఆనందకరమయ్యేటట్టివిశ్వరూపంచూపెను. * *
అఖిలాండకోటిబ్రహ్మాండనాయకా నమోనమో శ్రీమన్నారాయణా ఆర్త రక్షకా దేవాదిదేవా పరాత్పరమూర్తివైననీమహిమబ్రహ్మాదులు తెలియవే.

Colophon : Nil.

S. నారదగర్వభంగము. వచనకావ్యము. దీనశ్రీకృష్ణభగవానుఁడు మోహినీ వేషముధరించినారదునిగర్వభంగంబు సేయుటప్రతిపాదింపఁబడియె.

R. అసమగ్రము. గ్రంథము తుదిభాగ మల్పమే లుప్తమనితోఁచెడిని. వ్రాఁత చక్కనిది. తప్పులులేకపోలేదు. శైథిల్యముగలదు. గ్రంథపాతముగన్పట్టెడిని. గ్రంథనామముగాని తత్కర్తృనామముగానిదీనఁగన్పట్టుటలేదు. గ్రంథ శీర్షిక మాత్రమిట్లుగలదు. "నారదగర్వభంగంనాటకం" అని. ఇదినాటకమనుటకు దగియుండలేదు.

This work is Nāradagarvabhaṅgamu of unknown authorship. The colophon is not to be found.

---

679. పంచతంత్రకథ.

PAÑCATANTRAKATHA.

M. 366 ; S—$10\frac{3}{4}\times1\frac{3}{4}$; L—38 ; ll.—7 ; G—550.

Beginning :

క॥ శ్రీరమణీశుభయుగక, స్తూరీకుంకుమపటీరశోభితవక్షున్
నీరజపత్రనిభాక్షున్, శ్రీరామున్ మహితనాము సేవింతుమదిన్.

వ॥ అనిశ్రీరామభద్రునితలంచిపంచతంత్రియనుప్రబంధంబు శ్రీవిలసిల్లువాక్యరూపంబుగావిన్నవించెద నదియెట్లనిన :—పాటలీపురమేలేరాజు. సుదర్శనుండనేవాఁడు. ఆయనకుమాళ్లు విద్యావంతులుంగాక రాజ్యమున్ను జేయనేరక అవివేకులైయుండగాఁజూచిబుద్ధిలేనికొమాళ్లుపదివేలుకనేఅంతకన్నావివేకిఅయినకుమారుఁడొక్కడేచాలుననిక స్తిపడుచున్న రాజునుజూచి.

End :

నీవెవ్వండ వెక్కడికిబోవుచున్నావనంగాను దొంగను తిప్పా వోర్ఘులయింటనేఆవులదొంగిలించబోచున్నాను. ఇద్దరముగూడాపోదామురమ్మని బ్రాహ్మణుని యింటివాకిటికిబోయినవెనక బ్రహ్మరాక్షసుండు దొంగనుంజూచినను తిప్పావోర్ఘులనుపట్టినవెనకనీవుఆవులనుదోలుకపొమ్మనగాదొంగ ఆగ్రహించి నీవుపట్టినపుడే బ్రాహ్మణుఁడుమేలుకొనును. నేనావుల దోలుకపోయినవెనుక నీవుపట్టుమనగాయిద్దరికిన్ని జగడమైకొంతలుబెట్టగా.

Colophon : Nil.

S. పంచతంత్రకథ.

R. సమగ్రముగాదు. వ్రాతచక్కనిది. తప్పులుగలవు. శైథిల్యమధికము. గ్రంథపాతముగాననగు. కీటకదష్టము. గ్రంథకర్త్రునామముమృగ్యము.

This work is Pañcatantrakatha of unknown authorship. This is evidently based upon the same work in Sanskrit. The Ms. is incomplete.

---

680. బంగారుతిమ్మరాజుకథ.

BAṄGĀRUTIMMARĀZUKATHA.

B. 11522-b ; S—17$\frac{3}{10}$×1$\frac{4}{10}$; L—7 ; ll.—4-6 ; G—60.

Beginning :

వ॥ తురుకాతొపపై దినముల నెఱుదేశము పెనగొంట బాధకపన్నెండు దినముల నెడు పాళిముప్పెనకొంట భూమికిముద్రపెట్టింటయ్యనాయులు పెనకొంటాలోరాయులు దేవడుకమ్మరాయమన్యుసుడుశుక్రారమునాడెరాజుకొలువునకూచుంట

*　　　*　　　*

నవమినాడుతంత్రిముఖమునతప్పకచూచెబంగారుతిమ్మరాజు.

End :

క్రమములైనచదివిజూసెనె.ఎలనాగతోకాష్ఠములోనఁబెట్టినాదిబంగారుతిమ్మరాజుకూడిమైనతొప్పించానే యెలనాంగసీతా అత్తలుకోడలు ఇంమరుగూడి గుండానదుమికిరి.

Colophon :　　　Nil.

S. బంగారుతిమ్మరాజుకథ.

R. అసమగ్రము.వ్రాతచక్కనిదే. తప్పులుకుప్పలు.గ్రంథపాతశైథిల్యములున్నవి. కథ స్పష్టముగాలేదు. ఈప్రతిలోఁగొన్ని సంస్కృతగ్రంథములుగాననగు. ఇది గ్రంథలిపిలోనున్నది.

The author's name is not to be found and the story is not quite clear.

---

681. వచనభారతము. (శాంతి.) (నారాయణయ్య.)

VACANABHĀRATAMU. (ŚĀNTI.) (Nārāyaṇayya.)

M. 109; S—$14\frac{1}{2}\times1\frac{1}{4}$; L—150; ll.—4; G—1800.

Beginning:

మఱియునజాతశత్రుండుగాంగేయునవలోకించిబ్రహ్మచారియుగృహస్థుండును వానప్రస్థుండును........ఫలంబులనభిలషించియే దేవతలనర్చనంబు గావింప వలయు. సృజియింపంబడనిపర మనస్తు వెయ్యది. దేవగణంబులకుంబితృవర్గంబుల కనుజనకుండు దేవుండు. ఈసకలప్రపంచంబునకు సృష్టి యెవ్వనివలనఁ గలుగు. ఎవ్వనివలనస్వర్గంబునుముక్తియుఁగలుగు. ముక్తుం డెట్టిసద్గతింగాంచును. మోక్ష స్వరూపం బెయ్యది......

End:

పుణ్యంబగునీకథభార్గవచ్యవనుండుజనకుండను రాజర్షి కి నుపదేశించె........ నారదుండును దేవేంద్రునకుఁ దెలిపె. ఆసహస్రాక్షుండునువసువులను దేవతలకు ....తనకును యుద్ధంబైన యవసరంబుననాకుం దెలియ వివరిం చిరి. నేనునీకుయథార్థంబుగానుపదేశించితి. పుణ్యంబైనయీయాయుపాఖ్యానము విన్నవారలకునుబఠించువారలకును బాపంబుల నెల్ల నెడలించి ఆయురారోగ్యై శ్వర్యంబులనిచ్చు. ఈశాంతిపర్వంబెల్లవినినపురుషుండాచార్యునికిదక్షిణసహి తంబుగాశయ్యాదానంబుగావించివిభవానుసారంబు...

Colophon:

అనునీకథశాంతిపర్వంబున నారాయణీయంబునందు నూటయెనుభై మూఁడో అధ్యాయము. (పుట 14.)

ఈకథశాంతిపర్వంబున మోక్షధర్మంబునందు నూటయేభై యెనిమిదో అధ్యా యము. (పుట 298.)

R. సంపూర్ణముగాదు. వ్రాఁతతప్పులు లేవని చెప్పవచ్చును. గ్రంథపాతశైథిల్యములు లేకపోలేదు. అధ్యాయముల తుదిగద్యములు పైనఁజూపినట్లు రెండువిధముల నున్నవి. ఆద్యంతములున్నట్లు లేవు.

The Ms. is incomplete.

682. వచనభారతము. (ఆనుశాసనిక.)

(తుపాకుల అనంతయ్య.)

VACANABHĀRATAMU. (ĀNUŚĀSANIKA.) (Anantayya.)

M. 110; S— ; L—147; ll.—4, 5; G—2105.

Beginning:

యుధిష్ఠిరుండును, పితామహలోకంబునఁబురుషులకునాయుష్యంబు నూఱుసంవత్సరంబులనియును, అంతపర్యంతంబునకు తేజాబుకలిగియుండుననియును, వినంబడుచున్నయదియట్టులయ్యును కొందఱుబాల్యంబునందయేమిటికి మరణంబుచెందెదరే. ఏకర్మంబువలనదీర్ఘాయుష్యంబులును, ఏకర్మంబువలననాయుర్విఘాతంబునుంజెందుదురు. తపంబును బ్రహ్మచర్యంబును జపంబును హోమంబులును మహాకులసంభవంబును సదాచారంబును ననువీనిలోననేమిచేయశోలాభంబును నైశ్వర్యంబును బడయుదురెరింగింపుమనిన మందాకినీనందనుండునునీ ప్రశ్నంబులకుసదుత్తరంబునొసగెదధర్మనందనా.

End:

అనినయుధిష్ఠిరుండుగాంగేయుంగనుంగొనిలోకంబుననవశ్యంబు నెఱుంగదగినధర్మంబును మహాత్ములగువారలకు నాచరిపదగినయర్థంబునిట్టిదనిసకలశాస్త్రసారంబుగ నాయందుఁగలయనుగ్రహవిశేషంబుననీ వెఱింగింపవలయుననిన.

* * *

తొలుతపుండరీకుండనునొక్క మహానుభావుండు నారదమునీంద్రుంగనుంగొని తనశ్రేయస్కరంబగు * * నారంబులయనంబుగాఁ గలయతండునారాయణుండు. అట్టినారాయణు..................

Colophon:

ఇతిశ్రీమదుభయభాషాసాహిత్యభోజచంద్రగిరికృష్ణనృపతనూజ సాంద్రతేజోవిశాలతుపాకులయనంతభూపాలప్రణీతంబైన శ్రీమహాభారతవచనకావ్యబునందానుశాసనిక పర్వంబునందునరువైరెండోఅధ్యాయం.

R. అసమగ్రము. వ్రాఁతచక్కనిది. తప్పులుకొద్ది. శైథిల్యముకలదు. గ్రంథపాతములున్నవి. కొన్నిస్థలములయందుఁగవివంశావళి వ్రాయఁబడి యుండలేదు. అంతమునఁగొన్నిపత్రములు లేవు.

This work is Ānuśāsanika Parvamu by Tupākula Ananta Bhūpāla, the son of Kṛṣṇanṛpa. The Ms. is incomplete.

---

683. భారతచిల్లరకథలు.

BHĀRATACILLARAKATHALU.

M. 114; S—14×1¼; L—116; ll.—6; G—1784.

Beginning:

...భీమార్జుననకులసహదేవులు......భార్యాసమేతులై అశుచిపరిహారము కొఱకు గంగాతీరమునందిసుకతిన్నెమీఁద.....................

రాజుకుయాగాలుదానధర్మాలు అధ్యయనంప్రజాపరిపాలనందుర్జనశిక్షభయ పడకశత్రులందునుముట ఇది రాజధర్మమనంబడును. అధ్యయనమున్ను దాన ధర్మాలున్ను న్యాయమార్గానబేరమాడుటగోరక్ష సేయుటఇది వైశ్యునిపద్ధతి. ఈబ్రహ్మక్షత్రియవైశ్యులకుశుశ్రూష చేసిపంచినపనులాచరించేది రాజుయేలిక లేకధనధాన్యాదులుగూర్పమిశూద్రపద్ధతి.

End:

నిత్యముసంతుష్టుఁడైన సత్యవంతునిజూచి దేవతలుసుప్రీతింజెందుదురు. అందు వల్ల మిగులసంతోషముగద్దు. అనంగా జాబాలియనేవాడు నీవుకులాచార ధర్మముమానకవున్నకారణమున మెద్దియనంగా వినుము ధర్మమందాసక్తికల్గి దుర్జనసాంగత్యముచేయకకళంకరహితుండయియుండేవాడెదుష్కర్ముడు....

Colophon: Nil.

R. ఆద్యంతములులేవు. వ్రాఁతచక్కనిది. గ్రంథముకీటకదష్టము. "నాలుగోఆశ్వాసము. అయిదోఆశ్వాసము" అనియిట్లాశ్వాసాంతముల గన్పట్టును. కవినామాదికములెక్కడను లేవు.

This work is Bhāratacillarakathalu of unknown authorship. The beginning and end are not to be found.

---

684. భేతాళపంచవింశతి.

BHĒTĀḶAPAÑCAVIMŚATI.

M. 176; S—$10\frac{2}{10}$×$1\frac{2}{10}$; L—68; ll.—5; G—600.

Beginning :

మొదటికథ.

వ॥ శాకృతమను పట్టణముకలదు. ఆపట్టణమునేలేరాజుపేరు ప్రతాపముకుటుండు. ఆరాజకొమారుని పేరువజ్రమకుటుండు. ఆరాజుమంత్రికుమారుండుసద్బుద్ధనె వాఁడు. రాజుకుమారుండైనవజ్రమకుటునివెంటబెట్టుకొని తామిద్దఱునువినోదముగాఁబయలుదేరి వేఁటమార్గముగావచ్చి యొకవనముప్రవేశించి మొదట.

End :

వ॥ అంతట నైదారుమాసములుపోగా భేతాళుండు విక్రమార్కునకు చెప్పినక సంపూర్ణం.

Colophon : Nil.

S. భేతాళపంచవింశతి.

R. సమగ్రము. వ్రాఁతరోఁత. తప్పులతడక. శైథిల్యములేకపోలేదు. గ్రంథపాతములు లేవు.

This work is Bhētāḷapañcavimśati of unknown authorship. This is evidently based upon the same work in Sanskrit.

---

685. విక్రమార్కునికథలు.

VIKRAMĀRKUNIKATHALU.

M. 361 ; S—16×1$\frac{3}{4}$; L—60 ; ll.—8 ; G—1920.

Beginning :

వ॥ కైలాసనగమందు పార్వతీపరమేశ్వరులు వివాహముచేసేవేళ పార్వతీదేవిపరమేశ్వరులజూచి లోకరహస్యమైన శృంగారరసభరితమై వుండేటట్టుగానొక్క కథఆనతియ్యవలెను. అడిగినందులకు పరమేశ్వరులుపార్వతీదేవిని ఆదరించి భారతభాగవత రామాయణపురాణేతిహాససంహితా తాత్పర్యాది సకలధర్మ కథలున్ను మునుపే తెలిపినారంకనక ఇఁకను కలిరాజ్యమైన భూలోకమందు జంబూద్వీపమనివిలసిల్లిన పుణ్యద్వీపమందలిన శేంద్రుంకుచప్పన్న దేశాలుయేలినవిక్రమార్కుఁడెక్కిన సింహాసనానుండిన ప్రతిమలుచెప్పిన కథలు కొన్ని కలవు. అవివివరించెదమువినుమనంగాఁ కాత్యాయనికడువిస్మయమంది ఆకథలు ఆనతియ్యమనగావిరూపాక్షుండువిస్తరించేవిధము.

End :

వ॥ మనోహారిణి వసంతకుసుమ అనుముప్పైయిద్దరున్ను పరిచారము చేసుకుంచు నుండగా పరమేశ్వరుడు కుమారజంగమ వేషం వేసుక మాకు మోహముపుట్టించంగా ఆసన్న పార్వతీదేవి యెరిగి మమ్మున కోపించుకొని ఇంద్రునిసింహాసనాన ప్రతిమలై వుండుమని శాపమియ్యంగా మేము వెరచి మాకు శాపమోచన మెప్పుడు అనిఅడిగినందులకు విక్రమార్కునితర్వాత భోజుఁడు సింహాసన మెక్కవచ్చును. అప్పుడు ముప్పైయిద్దరున్ను ముప్పై రెండు కథలు చెప్పినప్పుడె శాపవిమోచన మవును. అనంగా యిన్నాళ్లువుండి యిప్పుడు నిన్ను శాపవిమోచన మాయెను. మేము పార్వతీదేవి సముఖానకు పొయ్యేము. నీవు సుఖాన రాజ్యమేలుమని పల్కి మేము వెళ్లిపోయినప్పుడె సింహాసనము దేవేంద్రునివద్ద చేరెను. భోజుఁడు రాజ్య మేలుతావుండెను. కనక యీకథ యెవ్వరు చదివినా కాని విన్నా గాని వ్రాసిన గాని ఆయురారోగ్య భాగ్యములు కలుగును.

Colophon : Nil.

S. విక్రమార్కునికథలు. సింహాసనమందలి ప్రతిమలు భోజునకు చెప్పినట్లుగా నీశ్వరుఁడు పార్వతికిఁ జెప్పట.

R. సంపూర్ణము. వ్రాతచక్కనిది. తప్పులకుప్ప. శైథిల్యగ్రంథపాతములు లేవు. కవి తెలియదు.

The author's name is not to be found.

686–689. వెంకటేశవిన్నపములు.

VEṄKAṬĒŚAVINNAPAMULU.

M. 435 ; S—10×1⅝ ; L—100 ; ll.—6 ; G—1800.

Beginning :

క॥ శ్రీరామరామయనుచును, యేమానవుఁడా వెనేము యేర్పడమదిలో
ఆరామవిభునిదలచిన, కారాకులు వొల్లినట్లు కర్మము వొల్లున్.

క॥ నారాయణనీనామము, నారాయణవ్రాయవయ్య నానాలుకపై
నారాయణనినునమ్మితి, నారాయణకావవయ్య నారదవరదా,

శ్రీవెంకటగిరిదేవా నా దేహంబునీవుం డెడినిత్యనివాసంబు, నాజ్ఞానవిజ్ఞానంబులు మీయుభయపార్శ్వంబులదీపంబులు. నాముక్కుచమరలయూర్పులు మీయిరుదెసలంబట్టెడి యాలవట్టంబులు. నామనోరాగంబు మీకుచంద్రకావివలువ. మీకుమ్రొక్కనెత్తినచేతులు రెండునుమరకతతోరణంబులు.

End:

కలికావతారంబున దుష్టనిగ్రహంబును, శిష్టప్రతిపాలనంబును, వర్ణాశ్రమధర్మంబులు నిర్వహించుటయును, * * కర్తాభోక్తాజనార్దనయనుశ్రుతివచనప్రకారంబునఁజేకొనినన్ను కటాక్షవీక్షణంబులనీదాసానుదాసునిగా నెంచినన్ను రక్షింపుము. నమోనమో శ్రీవెంకటేశ్వరా.

Colophon: Nil.

S. వెంకటేశ్వరవిన్నపములు.

R. సమగ్రము. వ్రాఁతచక్కనిది. తప్పులులేకపోలేదు. శైథిల్యముగలదు. గ్రంథపాతంబుగన్పట్టు. గ్రంథకర్తృనామంబుమృగ్యంబు. గ్రంథాదినినాలుగుపత్రములు పూర్వోక్తగ్రంథంబును, నటుపిమ్మటమూఁడుపత్రంబులు వెంకటేశ్వరఅష్టోత్తరశతవిన్నపంబులునుంగలవు. "శ్రీవెంకటగిరిదేవా ౧ నందకాయుధధరా ౨ * * ఉభయవిభూతినాయకా ౧౦౭ అమృతమథనా ౧౦౧ మాయాశరీరధారి ౧౦౨ దేవనారాయణా ౧౦3 హాటకగర్భా ౧౦౪ రమాకళత్రా ౧౦౫ యీఅష్టోత్తరశతవిన్నపాలు శ్రీవెంకటేశ్వరార్పణమస్తు."

This work is Veṅkaṭēśavinnapamulu of unknown authorship.

687.	M.	426	$11\frac{1}{2}\times1\frac{1}{4}$	35	అసమగ్రము.
688.	,,	434	$14\times1\frac{3}{4}$	18	,,
689.	B.	10812-a	$18\frac{4}{10}\times1\frac{8}{10}$	9	,,

R. 688. తుదినిట్లున్నది. "వెంకటేశవిన్నపాలు తెనుఁగులిపి ఆకులు ౧౮ ట్కెఅపూర్తి సుగంధిరామయ్యవ్రాసిన పు ౧ గ్రంథసంఖ్య 400 కబిలాకర్ నెల 15 తేది."

The scribe's name is Sugandhi Rāmayya.

690–691. * కావ్యాలంకారసంగ్రహము.

(బట్టుమూర్తి.)

KĀVYĀLAṄKĀRASAṄGRAHAMU. (Baṭṭumūrti.)

690.	M.	187	$16\frac{1}{2}\times1\frac{5}{8}$	86		అసమగ్రము.
691.	,,	188	$16\frac{1}{2}\times1\frac{3}{8}$	68	1–5 ఆ.	సమగ్రము.

692–693. * కావ్యాలంకార చూడామణి.

(విన్నకోట పెద్దన.)

KĀVYĀLAṄKĀRACŪḌĀMAṆI. (Vinnakōṭa Peddana.)

692.	M.	335	$18\frac{1}{4}\times1\frac{1}{2}$	7	అసమగ్రము.
693.	,,	336	$18\frac{1}{4}\times1\frac{1}{2}$	37	,,

---

694. * అనంతునిఛందము. (అనంతామాత్యుఁడు.)

ANANTUNICHANDAMU. (Anantāmātya).

M.	332	$19\times1\frac{1}{2}$	34	అసమగ్రము.

695–696. ఆంధ్రప్రయోగరత్నాకరము.

ĀNDHRAPRAYŌGARATNĀKARAMU.

B. 10008; S—$19\times1\frac{1}{2}$; L—55; ll.—6; G—1678.

Beginning:

క॥ శ్రీభామానర్మోక్తిక, భాభవనిజమందహాసభాగధగశ్రీ
శోభితశుభతత్కుచకుం, భాభోగవిలాసవెంకటాచలవాసా.

సీ॥ శ్రీమదాదిమకవిశేఖరుల్ చెప్పిన, మునుపటిలక్షణమ్ములనుఛంద
ములుసూచియుందులఁగలయన్నియునుమరి, వారుగాననికొన్నివగలుగూర్చి
బాగుగానాంధ్రప్రయోగరత్నాకర, మనుకృతిసేసిదీననుమునుపటి
కావ్యాళిసుప్రయోగములెన్నిగలవన్ని, యరసిప్రామాణికమాట్కతన

సీ॥ సత్కృవులకెల్లనుపకారసరణిగాఁగ, వరుసవ్రాసితినివిమదివాంఛ దెలియు
నాతఁడెమహాకవియనంగనవనిబరఁగు, వంకజాతాప్తనీకాశవెంకటేశ.

వ॥ అవధరింపుము పిన్నకోట పెద్దిరాజలంకారములో కందము, భీముని ఛందము, లక్ష్యం

క॥ భాసురములగుచుసుకర, ప్రాసానుప్రాసదుష్కరప్రాసాంత్య
ప్రాసద్విప్రాసత్రి, ప్రాసములనషడ్విధములఁబరఁగుఁగృతులఁ.

End:

ప్రాతిశాఖ్యసూత్రం॥ అఘోషాదూష్మణః పరః ప్రథమోభినిధానః స్పర్శపరాత్త
స్సస్థానః॥ ఇందుకర్థము: అఘోషమైన ఊష్మకుస్పర్శపరానమం టేయీరెం
టికిమధ్యే అవర్ణాదితకారము వచ్చును. అభిధానమనంగా ఆగమమనుట.
॥నహకారః॥ హకారముఊష్మగాదనిసూత్రము. హకారఃఅఘోషోనభవతి
స్నాన అనేటప్పుడు అఘోషమైన ఊష్మసకారానకునకారముస్పర్శపరమున
నుండంగామధ్యేతకారమువచ్చి స్తానమనియుండెను. దీనికివర్ణక్రమము.
సకారాభినిధానతకారనకారఆకారాః. * * నన్నయభట్టు
లక్షణసారం.

క॥ భువిప్రాసములకుయతులకు, నవిరళముగఁజెప్పినాఁడనాఖ్యలటువలెఁ
గవులనవలెకాదనువా,రవివేకులువాదమేలనయ్యల్పులతోఁ.

Colophon: Nil.

S. ఆంధ్రప్రయోగరత్నాకరము. ఇదియొక ఛందోవిషయప్రతిపాదకగ్రంథము.
దీనఁబూర్వులగుఛందోలాక్షణికులుచెప్పినలక్షణములు, నన్నయభట్టారకాది
పూర్వకవీశ్వరగ్రంథములలోనితల్లక్ష్యములుగూర్పఁబడియెను.

R. సమగ్రము. వ్రాఁతచక్కనిదే. తప్పులులేకపోలేదు. శైథిల్యమల్పము. గ్రంథ
పాతమునట్లే. దీనగ్రంథకర్తృనామముగన్పట్టుటలేదు. కానియీగ్రంథకర్త
తాను, "సర్వలక్షణశిరోమణి"యనునొక గ్రంథమునువ్రాసినట్లా పద్యముల
దీనవ్రాసియున్నాఁడు.

This work is Āndhraprayōgaratnākaramu of unknown authorship. This is a compilation in prosody from the works of previous writers containing examples also extracted from previous authors.

696. B. 10009 $19\frac{1}{2}\times1\frac{1}{2}$ 50 సమగ్రము.

697–698. కవిగజాంకుశము. (భైరవ కవి.)

KAVIGAJĀṄKUŚAMU. (Bhairava Kavi.)

M. 339 ; S— ; L—9 ; ll.—5 ; G—180.

Beginning :

క॥ నక్షత్రగ్రహగణభూ, తాక్షరగుణదోషనిర్ణయంబొనరింపన్
దక్షులుదారిదిగాదని, శిక్షించినకన్ను లెట్టు జేతురుకుకవుల్.

క॥ కిదుకుచులక్షణమెఱుఁగక, కొదుకుచువడిప్రాసనియతిగూడకమిన్నుల్
వెదకుచుపదసంధులుచెడ, నదుకుచునటుగవితగూర్పనతఁడుంగవియే.

* * *

క॥ సేవించినధనపతిగా, దీవించినహుంకరించితిరిగినభిక్షుం
గావించులక్షణజ్ఞుఁడు, భావింపసమర్థుఁడెన్నఁబనిలేదితరుల్.

* * *

గణాధిదేవతలు.

క॥ జగతిజలానలానిల, గగనసుధాకరసహస్రకరపరమాత్మల్
తగుపతులుమయరసభజ, నగణములకవియుఁబ్రమథనాథునిమూర్తుల్.

End :

రాశిగ్రహంబులెవ్వియనిన.

సీ॥ విభుఁడుమేషమునకువృశ్చికరాశికి, క్రూరస్వభావుఁడంగారకుండు
నాథుండుమిథునకన్యారాశులకుజనా, నందనుండగునిందునందనుండు
అధిపతిమీనచాపాసనరాశుల, కతులప్రభావుఁడయ్యమరగురుఁడు
రాజువృషతులరాశులురెంటికి, పరగుతపోనిధిభార్గవుండు

తే॥ మకరకుంభములకుమార్తాండసూనుండు, పతిత్రివేదమూర్తిభాస్కరుండు
కర్కసింహమునకుఁగర్కోటకాధీశుఁ, డఖిలలోకాధీశుఁడమృతకరుఁడు.

Colophon :

మ॥ గణవర్ణాదులమేలుకీడుతెలియంగాఁజెప్పసాహిత్యల
క్షణదీక్షాగురుఁడైనగౌరనసుధీసంస్తుత్యుఁడత్యుల్లస
ద్గుణరత్నాభరణుండుభైరవకవీంద్రుండెందుఁదద్జ్ఞుల్ తనుఁ
బ్రణుతింపన్ గవితాగజాంకుశముభూప్రఖ్యాతమైమించఁగన్.

S. కవిగజాంకుశము.

R. సంపూర్ణము. వ్రాఁతమంచిదే. తప్పులుకుప్పలు. శైథిల్యగ్రంథపాతములు గన్పట్టవు. 698 నెం॥ ప్రతియందుగ్రంథాదికూడఁగానవయ్యెడి. "మాతృకా ధ్యానం" అనుశీర్షికక్రిందకొన్నివిషయములుగానసగు.

This Ms. does not contain the beginning of the work which is fortunately preserved in No. 698.

698.	M.	340	$15\frac{1}{2}\times1\frac{1}{2}$	6	సమగ్రము.

699–702. * కవిజనాశ్రయము. (వేములవాడ భీమన.)

KAVIJANĀŚRAYAMU. (Vēmulavāḍa Bhīmana.)

699.	M.	337	$15\times1\frac{1}{4}$	19	సమగ్రము.
700.	,,	315	$12\times1\frac{1}{4}$	6	అసమగ్రము.
701.	,,	331	$18\frac{1}{2}\times1\frac{1}{2}$	60	,,
702.	,,	334	$14\frac{1}{2}\times1$	15	,,

R. 701. కొన్నిపద్యములకర్థమువ్రాయఁబడె.

703. కవివాగ్బంధనము. (తిక్కన సోమయాజి.)

KAVIVĀGBANDHANAMU. (Tikkana Sōmayāji.)

M. 342; S—$16\frac{1}{2}\times1\frac{3}{4}$; L—6; ll.—6; G—120.

Beginning:

క॥ విద్యలలోపలనుత్తమ, విద్యకవిత్వంబుమతికవిత్వముఛందో
వేద్యముగావునఁజెప్పెద, హృద్యంబుగఁగవితఛందమేర్పడఁగృష్ణా.

* * *

ఆ॥ చాలుకాలుకూలుసంహారవచనంబు, లోలికావ్యమందునోనరెనేని
ఫాలలోచనుఁడయినభస్మమయిపోవును, బాలవార్ధిశయనబాలకృష్ణా.

End:

మ॥ స్వరవర్గద్రుతముల్ శకంధుగుణముత్వప్రాద్యభేదర్యను
స్వరభిన్నప్రభుకాకునిత్యములుదేశ్యజ్ఞోభయాఖండముల్

సరసాదేశవిభాగవృద్ధులున్మహాసంయుక్తవైకల్ప్యముల్
గరిమంబోలికచక్కటెక్కటియనంగానిర్వదేశాయతుల్.

వ॥ ఇందులోవృద్ధియతికిన్నేమేంద్రులుచెప్పినశతపక్షిసంవాదములోఁబద్యము.

సీ॥ అమలినాక్షరరూపియాద్యంతసకలలో, కైకసంస్తుత్యసురౌఘవంద్య
కమలాసనార్చితకాంతార్ధవరదేహ, కౌశికప్రియరవికైరవాప్త.

Colophon :

క॥ తనరగఁగవివాగ్బంధన, మనుఛందంబవనివెలయహర్షముఁతోఁది
క్కనసోమయాజిచెప్పెను, జనులెల్లనుతింపశాస్త్రసమ్మతిగాఁగన్.

S. కవివాగ్బంధనము. ఈగ్రంథమునగణస్వరూపము, గణాధిదేవతలు, గ్రంథాదిని యాగణప్రయోగమునసంభవించుకీడుమేలులు, వర్ణములు, వర్ణాధిదేవతలు, వర్ణములరంగులు, రాశ్యధిపతులు, వారిమిత్రత్వశత్రుత్వములు, యతులసంఖ్య, వానిలోవృద్ధియతియుదాహరణము మున్నగునవి ప్రతిపాదింపఁబడియె.

R. సంపూర్ణముగాదు. యతిసంఖ్య నిరూపణమాత్రముచేయఁబడియె. తప్పులు గలవు. శైథిల్యముగలదు. గ్రంథపాతముంజూపట్టు. ఈ గ్రంథమున ఁగవిజనాశ్రయమునఁగానంబడు "గగమాయెరెండుగురువులు" మున్నగుపద్యములు గొన్నిగన్పట్టెడి.

The work is incomplete.

---

704. కవిసర్పగారుడము.

KAVISARPAGĀRUḌAMU.

M. 343; S—17×1⅞; L—7; ll.—7; G—196.

Beginning :

మ॥ ధరదైవంబుగృహంబుసౌమ్యుఁడుహరిద్వర్ణంబుసత్కాంతియా
సురమూహింపగణంబుజాతిదలపించున్శ్రీమయ్యోనిదా
కురిణంబుజ్వలతారజ్యేష్ఠరసముద్యద్రౌద్రమూరాశితే
లురుభద్రంబుభలంబునామగణమింపొందున్జనస్తుత్యమై.

యగణమునకు.

మ॥ అలదైవంబుజలంబుబ్రాహ్మ్యముకులంబా . . తల్పార్థమూ
ఫలమూయోగిప్లవంగమూగణముచెప్పెన్మానవంబాగ్రహం

బలశుక్రుంఘురసంబుదాకరుణపూర్వాషాఢనక్షత్రమి
మ్ములకోదండమురాశినాయగణమొప్పన్ కోవిదస్తుత్యమై.

End:

క॥ ఈరికలెత్తెమనంబున, నీరసమిూరెలుగుదానమిూరెయనంగా
నీరనగమిమ్ము చెప్పట, ఈరెడనరేఫలయ్యెనెయ్యెడఁగృష్ణా.

Colophon: Nil.

S. కవిసర్పగారుడము. గణములదైవములు, గణరాశులు, గణయోనులు, గణరసములు, గణనక్షత్రములు మున్నగునవియు రేఫనిర్ణయమును జేయఁబడియె.

R. అసమగ్రము. వ్రాలుచక్కనివికావు. తప్పులుమెండు. శైథిల్యముకొద్ది. గ్రంథపాతములుగలవు. కవి తెలియదు.

The author is not traceable. The work is incomplete.

705–712. ఛందము.

CHANDAMU.

M. 326; S—12×1½; L—125; ll—6; G—1875.

Beginning:

క॥ శ్రీకాంతాత్రిప్రియవా, క్ష్మ్రీకాంతజగత్రయైకసేవితనుతవి
ద్యాకాంతనవ్యకావ్యస, దేకాంతనితాంతకాంతయీూవృతమాకున్.

క॥ విద్యలలోపల + హృద్యంబుగఁగవితఛందమేర్పడఁగృష్ణా.

End:

క॥ ధరజ్యేష్ఠయుఁబూర్వాషా, ధరయుగఁగృత్తికయుస్వాతియటఁబుష్యమియున్
ఇరవుగనుత్తరరోహిణి, గరిమన్యరసతజభనగణతారకముల్.

చ॥ పురహరుముద్దుపట్టిశశిభూషణునార్యజనానురాగిసిం
ధురవదనున్మహామహునిఁదుంబురసంస్తవనీయునంబుజో
దరహరవాసవాదులకుఁదద్దయుఁగోరికలిచ్చువేలుపున్
బరమపవిత్రునంచితకృపాపరిపూర్ణగణేశుఁగొల్చెదన్.

Colophon:

S. ఛందము. వడులు, గణములు, ప్రాసలు, వృత్తలక్షణములు చెప్పఁబడినవి.

R. సమగ్రము. వ్రాలుచక్కనివి. తప్పులులేవు. శైథిల్యగ్రంథపాతములులేవు. గ్రంథమునదీననొకలాక్షణికుఁడు చెప్పినవిషయములుగాక పలువురు చెప్పినవి గానఁగును. గ్రంథకర్తృనామము తెలియదు. పత్రసంఖ్య చాలఁదాఱుమాఱుగానున్నది.

This work is a compilation from works on prosody. Neither the name of the author nor of the work is to be found in the body of the work.

706.	M.	327	$15\times1\frac{3}{8}$	103	అసమగ్రము.
707.	,,	333	15×1	30	,,
708.	,,	341	$16\frac{1}{4}\times1\frac{1}{4}$	6	,,
709.	,,	334	$15\times1\frac{1}{2}$	11	,,
710.	,,	335	$18\times1\frac{3}{4}$	7	,,
711.	,,	336	$18\times1\frac{1}{2}$	37	,,
712.	,,	213-b	$19\frac{1}{2}\times1\frac{5}{8}$	8	,,

R. వివిధలక్షణగ్రంథములనుండియుఁ బ్రబంధములనుండియుఁ బద్యములెత్తి వ్రాయఁబడినవి.

---

713. ఛందోదర్పణము.

CHANDŌDARPAṆAMU.

B. 10017; S—$16\frac{3}{4}\times1\frac{1}{2}$; L—10; ll.—6; G—300.

Beginning:

శుభమస్తు.

సీ॥ ఏకవిసిర్మించెనీశబ్దశాస్త్రప, ద్ధతియెల్లఁగల చింతామణియన
నేకవిచెప్పననేకపుణ్యానల్ప, బంధురసంక్షేపభాగవతము
నేకవిపఠియించె నెల్లభాషలునతి, ప్రకటనిర్భరమతిప్రౌఢిమెరసి
యేకవి తెచ్చెమహీశసంఘముచేత, వారణాశ్వాదినువస్తుచయము

తే॥ నతఁడు వెల్లంకితాతమహాశయాగ్ర, గణ్యుఁడు త్తమసుకవిముఖ్యాధినాథు
డంబరాశావకాశవిఖ్యాతచక్ర, వాళశైలాంతరావాప్తఖేలయశుఁడు.

*　　　*　　　*

క॥ ఛందోమయుస్మృతినుతుస్వ, ఛందోవిహగేంద్రుగొల్చి సన్మునికరుణన్
ఛందోదర్పణమనియొకు, ఛందము చెప్పెదనుసర్వజనసమ్మతిగన్.

క॥ ఛందము రెండు దెరంగుల, నందంబగుజగతిలోననక్షరమాత్రా
సందర్భంబైయక్షర, సందర్భంబులనువృత్తజాతంబొప్పన్.

End:

క॥ రతభమములకుంబుత్రులనన్, జతురతవిలసిల్లుచుండుసజనయలుజగ
న్నుతపీనినెఱుంగవలయును, నతులితకావ్యప్రవీణులైనమహాత్ముల్.

వ॥ కవిజనచింతామణిలోపద్యమిది. ఛందోదర్పణముసంపూర్ణము.

Colophon: Nil.

S. ఛందోదర్పణము.

R. సమగ్రము. వ్రాంతచక్కనిదే. తప్పులుగలవు. శైథిల్యముకలదు. గ్రంథపాతములులేవు. ఈగ్రంథకర్త వెల్లంకితాతంభట్టునునుతించియున్నాఁడు. కర్తృనామముగానరాదు.

This work is Chandōdarpaṇamu of unknown authorship. Containing, as it does, the praise of Vellaṅki Tātambhaṭṭu, this work should not be taken to be identical with Anantunichandassu, which also goes by this other name.

---

714. సర్వలక్షణసారము. (రంగయ.)

SARVALAKṢAṆASĀRAMU. (Raṅgaya.)

M. 328; S—19×1½; L—52; ll.—5; G—832.

Beginning:

సప్తగణముల......కావ్యచింతామణితాతంభట్టు.

క॥ మగణమువలనన్యగణము, యగణమువలనంజనించెనారగణంబా
రగణమువలనన్సగణము, సగణంబునుదగణమునకుజనకంబయ్యెన్.

* * *

గణానాం గురులఘుసంజ్ఞా వృత్తరత్నాకరే.

శ్లో॥ ఆదిమధ్యావసానేషు * *

ఆంధ్రభాషాయాం గోకర్ణఛందసి.

క॥ మొదలనడుమంటలఘువులు, వదలవుయరతలనువానివరుస నెభజసల్
విదితంబులుగురువులుతుద, మొదలనడుమ మనల కెసఁగు మొగిగురులఘువుల్.

* * *

End :

నన్నెచోడకుమారసంభవము.

క॥ నెఱిగలిగినాడునాటికి, గుఱిగడవక జేరిజఘనకుచకచభరముల్
చిఱుదొడలునడుమునట్లును, విఱ...నోయనుచుగిరిజ వెఱచుచునడవన్.

Colophon :

క॥ అక్షరములుతప్పైనను, లక్షణమిదిగాఁగదిద్దరాదని వ్రాసెన్
ఇక్ష్మోణిసురుఁడురంగయ, దక్షకవిప్రభులారదయ సేయవలెన్.

S. ఇదియొకఛందోగ్రంథము. ఈగ్రంథమున సప్తగణోత్పత్తి, గణాధిదేవతలు, వానిప్రయోగనియమము, అక్షరసంఖ్య, అక్షరములవర్ణములు, అమృతాక్షరవిషాక్షరములు, అక్షరములగతులు, అక్షరముఁలయల్పప్రాణమహాప్రాణభేదములు, పంచతత్వములు, నవరసములు, రేఫశకటరేఫములు, వాని ప్రయోగవిషయము, అందులకుఁగొన్ని యుదాహరణములు అనునవి ప్రతిపాదింపఁబడెను.

R. సమగ్రము. వ్రాలుమంచివే. తప్పులుగలవు. గ్రంథపాతశైథిల్యములులేవనరాదు. ఈగ్రంథమున వృత్తరత్నాకరము మంత్రదర్పణము నిధిప్రదీపిక ఛందోదర్పణము. కవిరాజగజాంకుశము మొదలగుగ్రంథము లాయాతావులఁ జేర్కొనఁబడినవి. గ్రంథనామము గ్రంథములోనెక్కడనుగానరాదు. కాని గ్రంథారంభమునకుఁబూర్వము "శుభమస్తు, సర్వలక్షణసారం" అనియున్నది. ముఖపత్రమున "ఛందస్సుసకలలక్షణసారంసాహిత్యలక్షణం" అనియున్నది.

The name of the work is however not to be found in the body of the work.

715–716. * సులక్షణసారము. (తిమ్మకవి.)

SULAKṢAṆASĀRAMU. (Timma Kavi.)

715.	M.	329	$16\frac{3}{4}\times1\frac{3}{4}$	26	అసమగ్రము
716.	,,	330	$18\frac{1}{2}\times1\frac{1}{2}$	20	

R. 716. ఈప్రతిని లేఖరి యిట్లు వ్రాసియున్నాఁడు. "దుర్మతినామసంవత్సర కార్తీక బహుళ ౫ భానువారం రావేలశింగరాజుకుమారుండు భానుమంతయ వ్రాశిన సులక్షణసారం."

The scribe is Bhānumantaya, son of Rāvēla Siṅgarāzu and the date of transcription is Sunday the fifth day of the dark fortnight of the Kārthika Month in the year Durmati.

---

717. లక్షణసారము.

LAKṢAṆASĀRAMU.

B. 10019; S—16½×1½; L—5; ll.—6-8; G—100.

Beginning:

క॥ ఒనరగముఁడెడలను మొదలు, లనడుమతుదిగదియఁగగురులఘువులు నేతెం
చినమభజసనయరతనా, మనిరూపితగణములయ్యె మహివిశ్వేశా.

End:

క॥ భువిప్రాసములకుయతులకు, నవిరళముగఁజెప్పినాఁడ నాఖ్యలటునలేఁ
గవులనవలెకాదనువా, రవివేకులువాద మేలనయ్యల్పులతోఁ.

క॥ సరసులగుకవులనందరఁ, దరిచేర్చుటకొండుయుపమదలఁచిమదినిపూ
ర్వరచితలక్షణములనుండి, సిరిలక్షణసారమనగఁజేసెద మొదలఁ

వ॥ ఇంకనథర్వణాచార్యఛందోపద్యము.

క॥ వారకొన్నది మొదలుకవి, శ్వరుఁడేకవిధంబుగానవరసములుతగఁ
విరచించినట్టికృతి యది, ధరణిఁసత్కావ్యమనగఁదనరుచునుండుఁ.

Colophon: Nil.

S. లక్షణసారము. దీన గణస్వరూపము, గణాధిదేవతలు, ఆయాగణములస్థాననియమము మొదలగువిషయములు చెప్పఁబడియె.

R. సమగ్రము. వ్రాఁతయొకమాదిరిది. తప్పులుగలవు. గ్రంథపాతముగలదు. శైథిల్యముగన్పట్టు. గ్రంథకర్తృనామముగాన రాదు.

This work is Lakṣaṇasāramu of unknown authorship. The elements of prosody are dealt with here.

---

718. అభినయదర్పణము. (విచిత్రరాయవతంస.)

ABHINAYADARPAṆAMU. (Vicitrarāyavatamsa)

B. 11537; S—$18\frac{3}{10}\times1\frac{3}{10}$; L—28; ll.—5; G—425.

Beginning:

ఉ॥ శ్రీకలకంఠకంఠికుచసీమలనొక్కకరంబుదర్పణ
శ్రీకరగండపాళినొకచెయ్యినితంబముమీదనొక్కకే
లాకలకంధరాప్తినొకహస్తముసాఁచిసహస్రబాహుతా
స్వీకరణంబుగోరుహరిచెల్వుగఁబ్రోవుతఖండోజీప్రభుః.

* * *

వ॥ అనియిష్టదేవతావందనంబునుసుకవిజనతావందనంబునుగుకవి నిందనంబునుం గావించియొకానొకప్రబంధంబెద్దియైనరచియింపఁగోరియున్న సమయంబున.

ఉ॥ ఓజదలిర్పప్రేమమునఁనోలగముండిహితాళితోడఖం
డోజివిచిత్రరాయఁడుమనోధృతినన్నటుపిల్వఁబంచిభా
మాజనమానచోరమధుమాసరసాలమరందసాంద్రభా
రాజయచుంచువాక్యములరమ్మనిబల్గుచుకూర్మిగుల్కుచుః.

వ॥ తనయన్తరాసనంబుననుండ నియమించిఅంతరంగంబునదయారసతరంగంబులు పొంగిపొరలుతెరంగులముఖపుండరీకంబు,కొండింపననునిజనామాంకితుఁజూచి యిట్లనునభినయదర్పణంబనుమహాగ్రంథంబుతెనుంగునమెరుంగిడిమదీయకీర్తి ముఖాలంకారంబు సేయుమన్నవల్లెయనియే నుదదారంభముదావహ మాన సుండనై యిట్లంటి.

సీ॥ కౌశికగోత్రరాకాచంద్రుఁడై మించి, ప్రబలఖండేరాయభక్తిగలిగి
పొంగుచుకృష్ణాజిగంగాజియనఁగాంచె, గురుజాయినాథునినరసవిభుని
అతనికిపుత్రుఁడైయలరువిచిత్రరా, యక్షమాసర్వమిభాగాంబయందు
నగవైరిశచియందునలజయంతునిబోలె, రమయందుహరిరతీరమణుఁబోలె

తే॥ నినుగాంచెనలసమాననిరుపమాన, దానదారా...తాంభోనిధీంద్ర
తోయకాంక్షేయమండితధోరజేయ, రాజితసుకీర్తిగేయఖండోజిరాయ.

* * *

వ॥ తదంకితంబుగానొనర్పంబూనిన యేతత్కృతిసందర్భక్రమంబెట్టిదనిన.

End:

క॥ ఎనయుంబతాకగవేశయుగ, మునస్వస్తిక మొప్ప రెండు భుజములనిడినే
ర్పునసొరుకాంతుజూపంగ, మనుహేమంతాభినయము మదగజయానా.

*   *   *

క॥ మల్లవడివరదదశది, గల్లతటీముకురమిళితకాశ్మీర
.........కరణతేజో, హల్లకవిద్వేషిమూర్తిఅనుపమకీర్తి.

Colophon:

ఇది శ్రీకమలాంబికావిమలకృపాలబ్ధసాహిత్య కళావతంస సలోహితగోత్ర హేబళార్యపుత్ర దర్భకులపావనగిరిరాజకవివరానుజవిచిత్రరాయావతంసప్రణీతంబైన అభినయదర్పణంబను మహాగ్రంథంబున ద్వితీయానుబింబమన్నది సంపూర్ణం. (16-ప)

S. అభినయదర్పణము.

R. సమగ్రముగాదు. తృతీయానుబింబంబున Colophon మాత్రముగానరాదు. వ్రాంతచక్కనిది. తప్పులుగలవు. శైథిల్యమల్పము. గ్రంథపాతముంజూపట్టు.

This work is Abhinayadarpaṇamu by Vicitrarāyavatamsa, the brother of Girirāja Kavi and the son of Hebaḷārya. The colophon is not to be seen in the third Anubimba.

---

719. తాళదశాప్రాణప్రదీపిక. (గోవిందకవి.)

TĀḶADAŚĀPRĀṆAPRADĪPIKA. (Gōvinda Kavi.)

B. 11600; S—$15\frac{1}{2}\times1\frac{3}{10}$; L—41; ll.—5; G—800.

Beginning:

శా॥ శ్రీవాణీరమణీవిబుద్ధపదరాజీవోత్తమాంగప్రభా
వావిష్కారపరిష్కృతాధరతలోదాయ.. మునా
ర్యావామాంగవిభాసమానునసమానాంతర్ముఖస్వాంతప
ద్మావాసోత్సవకావిశ్రీయుదవినాథస్వామిఁ బ్రార్థించెదన్.

క॥ రామునిదశముఖదనుజవి, రామునిసజలాంబుదాభిరామునిసీతా
రామునివినమితభార్గవ, రామునిదితయాతుధానరామునిగొలుతుక్.

* * *

వ॥ ఇట్లభీష్టదేవతాభివాదనాచరణంబునుసమస్తసుకవిరాజబహూకరణంబును

* * *

ఒక్కభరతలక్షణగ్రంథంబు బంధురాంధ్రభాషావిశేషవచనరచనా ప్రచురం
బుగారచియింపఁదలంచియుండునవసరంబున.

సీ॥ సర్వేశ్వరునియందుసంభవించిననాల్గు, జాతులలోననిచ్చలముగాఁగఁ
గలియుగంబున మీరు శూద్రజాతంబు, ప్రభగాంచెనందులోపంటకులము
ఆపంటకులములోనతులకీర్తులదాల్చి, చెరుకూరికులమువిస్తీర్ణమగుచు
నామహాకులము లోనటపొగడ్తకు నెక్కె, పెద్దలకును బెద్దపెద్దవిభుఁడు

తే॥ అతనియిల్లాలుపెద్దాంబయనఁగఁదనరు
నానృపాలునకానతికతులగుణుఁడు
పాపనయనంగనొక్కభూపాలతిలకుఁ
డుదయమయ్యెనులోకైకవిదితయశుఁడు.

క॥ అతనికిగల్గిరియేగురు, సుతులతులితభోగభాగ్యసుత్రాములుసు
తతపాతివ్రత్యార్జిత, హితకీర్తికిజీవగఱయెఱ్ఱాంబికకుక్.

మ॥ వరుసక్ బెద్దవిభుండులింగనృపుఁడుక్ వాగాశిగంభీరులా
తిరుకామావనినాథకృష్ణవిభులుక్ దీనార్థిమందారుఁడం
బరచూడాంఘ్రిసరోజపూజవకళాభవ్యుండుశ్రీరామలిం
గరమాకాంతుఁడనంగసంగతసమాఖ్యాభాగులాయేగురుక్.

ఉ॥ వారలలోనముఖ్యుఁడయివంశకరుండగురామలింగభూ
మీరమణాగ్రగణ్యునకమోఘగుణాకరరామకాంబకుక్
ధీరులుగల్గిరేగురుసుధీజనతావినుతాధికప్రభా
ధారులుదారశేఖరులుదాత్తగుణోత్తములుత్తమోత్తముల్.

క॥ శ్రీకరసదాశివాఖ్యమ, హీకాంతుఁడుదవినాయకేంద్రుఁడుఘనపు
ణ్యాకలితుఁడుపాపాజియు, నాకోమరషరామభద్రులనసత్పుత్రుల్.

* * *

క॥ అగ్రజుఁడు వారికెల్లన, మగ్రయశోధనుండుధర్మమార్గణహృదయో
దగ్రుఁడుసదాశివన్నృప, తిగ్రామణియతనిసన్నుతింపఁగఁదరమే.

క॥ అతఁడొక్కనాఁడుసపురో, హితకోవిదసుకవిబంధుహితమంత్రిసుహృ
త్తతిముఖపరిజనపరివే, ష్టితసభలోనిండుకొలువుసేయుచునొకచోన్.

ఉ॥ సన్నిధినున్ననన్నువిలసత్కరుణాస్తకటాక్షవీక్షణా
భ్యున్నతిఁజూచియిట్లనిమెపాలురివంశమణీసుధారసా
ద్యున్నవమాధురీమహితహారిగభీరలసద్వచోవిహా
రోన్నతసత్కవిత్వవిభవోజ్జ్వలఓబయమంత్రినందనా.

క॥ మునుపునుపర్వతనారద, మునినాములచరితమునమున్నతఫణితిన్
ఘనకావ్యంబుగనొనరిచి, తనకిచ్చినఘనుఁడవౌగదాప్రమదమునన్.

* * కృతపూర్వసుకవి గోవిందకవి.

తే॥ బహువిధంబులయినభరతశాస్త్రంబుల, లోనముఖ్యమునఁప్రధానమగుచు
నాదిభరతమునిమహానటప్రోక్తంబు, వెలయుదానియందువిస్తరిలెను.

క॥ తాళదశాప్రాణంబులు, బాళిననవితెనుఁగుచేసిప్రతిపద్యమునన్
వాలాయమువూపేరను, బోలగనంకితముగలుగఁపొంకించఁగదే.

వ॥ అనియానతిచ్చి.

చ॥ సరసుఁడులాస్యదర్శన విశారదశారదతాళ లక్షణం
బరసెఁదలీయ లక్షణమునందరుమెచ్చగతద్గుణంబున
బ్బురముగదెల్పివైఖరికిబోవగరెండవమేరుధన్వియౌ
భరతమువీరరాఘవయపాటిమహానటమౌళికల్గునే.

వ॥ ఇట్టితాళదశాప్రాణలక్షణపరీక్షాపాండిత్య * *
తాళదశాప్రదీపకమ్మనుపేరనొక్కకబ్బంబొనరించి మాకంకితంబు సేయుమని
యునునిట్టిమహాకార్యంబునకునీవెసమర్థుండవుగాని యిచ్చటమరియెవ్వారును
నేతత్కార్యసమర్థులుగారనియుఁజాలఁబ్రార్థించి కర్పూరతాంబూలాదిసత్కా
రంబులచేతబహూకరించినచేకొనినేను బరమానందసందర్భితహృదయారవిం
దుండనగుచుతత్కార్యంబునకుపక్రమించెద. షష్ఠ్యంతాలు.

* * వరభరణికిశ్రీసదాశివనృపాలాగ్రణికిన్.

End:

క॥ మహితాగమప్రచోదిత, విహితప్రథితాత్మధర్మవిదితాచరణా
ప్రహృతమలీమసతాంచ, దహరాంభోజాతనిహితధర్మశతాంగా.
తోదకం॥ అర్జునరోధిరథాపహృతిప్రౌ, ఢార్జునదానమహావిభవప్రా
ప్తార్జునకీర్తిమహాభరణాచా, ర్భూర్జునతాతదిగాదిదిగంతా.

Colophon:

ఇది శ్రీమద్రామభద్రభద్రాయతకరుణాకటాక్షవీక్షణాతిశయసులబ్ధసారస్వత విచిత్రపోలూరిఓబయామాత్యపుత్ర సకలసజ్జనవిధేయగోవిందనామధేయ ప్రణీతంబైన తాళదశాప్రాణప్రదీపిక యనుమహాభరతకావ్యలక్షణంబుద్వితీయాశ్వాసము.

S. తాళదశాప్రాణప్రదీపిక. నాట్యశాస్త్రమునుగూర్చిచెప్పుగ్రంథము.

R. సమగ్రము. వ్రాఁతచక్కనిది. తప్పులుగలవు. గ్రంథపాతశైథిల్యములుగలవు.

This work is Tāḷadaśāprāṇapradīpika by Gōvinda, the son of Ōbayāmātya of the Pōlūri family. This is dedicated to king Sadāśiva.

720–721. తాళదశాప్రాణలక్షణము.

TĀḶADAŚĀPRĀṆALAKṢAṆAMU.

B. 11616; S—$14\frac{3}{10}\times1\frac{2}{5}$; L—39; ll.—6; G—802.

Beginning:

చ॥ శతమఖలోకవంద్యగురుసద్గతిదేరిశకుకీర్తిశర్మకు
యతిలఘుసెప్పనాశ్రితవరాస్వకుభక్తజనానుమోదక
సతతము స్తరాదిమురాంనిరిదారాపతినిఁదలంచి
లాస్యమతపద్ధతిచెప్పెదతాళమానముల్ ?

End:

వ॥ ఈవిధంబునద్రుతాలఘుద్రుతలఘుగురుద్రుతగురుప్లుతమ్ద్రుతప్లుతమ్ఇత్యాదిమాత్రలుమహాత్తురగావ్రాసుకొనేది.ఆమహాత్తుక్రిందనల్పాంగంబువ్రాసియెడమను మహాత్తూర్తికికావలసినయంగంబులుగొప్పయంగంబుమొదటవ్రాసియల్పాంగంబుపిదపవ్రాసేది.

Beginning :

క్షితౌ షట్ పంచాశత్ సమధిక పంచాశదుదకే
హుతాశేద్విషష్టి చతురధిక పంచాశదనిలే ।
ద్వివిద్విషట్ త్రింశన్మనసిచచతుష్షష్టిరితియే
మయూఖాస్తేషామప్యుపరి తవ పాదాబ్జయుగళమ్ ॥

అర్థం. క్షితౌషట్ చతుర్యకయుక్త చతురశ్రలుఆరు. అందులోగాను వృత్తమిచ్చిదళాలుయాభై.

End :

ఇదిమహాచిదంబరశ్రీచక్రం॥ సర్వత్రలోగాను, చిత్రాలకువళాలుయిచ్చేది. కరం ...సౌతులహారిజపాలనకయిచక్రతామ్రానవ్రాసిపూజచేసేది.

Colophon : Nil.

S. సకలైశ్వర్యకరచక్రము. ఐశ్వర్యమునుగలిగించు మంత్రములుగలవు.

R. సమగ్రము. వ్రాంతరోంత, తప్పులతడక. శైథిల్యగ్రంథపాతములులేవు.

---

741. సర్పమంత్రము.

SARPAMANTRAMU.

B. 12259-a ; S—7×1¼ ; L—3 (51–53); ll—6 ; G—15.

Beginning :

ధూళిమహేంద్రజాలి, కాలేకుండలికాలేకుండలిగర.........న...కరువరాదునిట్ట, మరుకట్టుదు, తూర్పునకైలాసముకట్టుదు, దక్షిణ...ళానంకట్టుదు, పడమటకైలాసముకట్టుదు, గిరిలోనున్నపుట్టకట్టుదు.

End :

తేలుఇత్ర. సంభావావేడేయంత్రమ్.

Colophon : Nil.

S. సర్పమంత్రము.

R. అసమగ్రము. వ్రాంతరోంత. తప్పులుగలవు. గ్రంథపాతశైథిల్యములున్నవి.

---

742. జ్ఞానప్రదీపిక.

JÑĀNAPRADĪPIKA.

M. 435-d ; S—10×1⅜ ; L—7 ; ll.—6 ; G—108 ;

Beginning:

శ్లో॥ నిత్యానందాయశుద్ధాయ నిర్మలాయచిదాత్మనే ।
జ్ఞానోత్తమాయగురవే సాక్షిణేబ్రహ్మణేనమః ॥

వ॥ తమకిష్టదేవతయైన గురువులపాదపద్మాలకు నమస్కరించి, గురుశిష్య సంవాదమైన యీ "జ్ఞానప్రదీపిక" అనేప్రకరణము లోకోపకారార్థముగాను జెప్పెదము. తాపత్రయాలనేఅగ్నిచేత కొట్టఁబడి విరక్తుండై నిత్యానిత్యవస్తు వివేకాదిసాధనచతుష్టయసంపన్నుఁడైన యొకానొకశిష్యుఁడు శాంతుండై దాంతుండై పరమానందపరిపూర్ణుండై గురువులవద్దకుపోయివారిదివ్యశ్రీపాద పద్మములకునమస్కారములుచేసి విన్నపముచేస్తూన్నాఁడు.

End:

శ్లో॥ "శరీరమర్థంప్రాణంచశ్రీగురుభ్యోనివేదయేత్" అనియున్నదికనుకశ్రీగురునా థునినారాధించి ఆత్మవిజ్ఞానము తెలుసికొన్నవారలు దుఃఖమనే సముద్రమును దరించి అఖండైకరసానందావాప్తినిచెందుదురు. ఇటనివేదాంతనిశ్చయము. ఈజ్ఞానప్రదీపికాప్రకరణమెవ్వఁడాయెనేమిచదివేను * * *
ఈరహస్యమెవరిచేతఁదెలియఁబడునో ఆగురువులనేనుతింపుచున్నాను. ఇది జ్ఞానప్రదీపికాప్రకరణం సమాప్తమ్.

Colophon: Nil.

S. జ్ఞానప్రదీపిక. వేదాంతవిషయప్రతిపాదకగ్రంథము.

R. సమగ్రము. వ్రాఁతచక్కనిది. తప్పులుగలవు. శైథిల్యముగలదు. గ్రంథ పాతములుగూడనున్నవి. 6 వ పత్రము స్వల్పావశిష్టము. గ్రంథకర్త యెవరో తెలియదు.

This work is Jñānapradīpika of unknown authorship.

---

743. దృగ్దృశ్యవివేకటీక.

DṚGDṚŚYAVIVĒKAṬĪKA.

B. 9916; S—9¾×1½; L—25; ll.—6; G—150.

Beginning:

శ్లో॥ కారణంకార్యజగతాం కారణార్థమనాగసమ్ ।
వారణాననమాత్మానమద్వయంసముపాస్మహే ॥

* * *

శ్లో॥ న ఖ్యాతిలాభపూజేచ్ఛా టీకాకరణకారణమ్ ।
న విద్వత్తాబలంవాత్ర ముక్తిరేవహి కారణమ్ ॥

వ॥ విద్యారణ్యమునీశ్వరులవారు దృగ్దృశ్యవివేకమని యొక్క గ్రంథముచేసినారు. ఆగ్రంథము నజ్ఞానులకు జ్ఞాన ముపదేశించుకొరకై తెనిగింపుచున్నారము.... ముదనుప్రకరణంయొక్క అర్థములెల్లను సంగ్రహించి యొక్కశ్లోకముచేతఁ జెప్పుచున్నారు.

End:

సవికల్పకసమాధి, నిర్వికల్పకసమాధని సమాధిరెండువిధాలవుచున్నది. సవికల్పసమాధిన్ని దృశ్యానువిద్ధసవికల్పసమాధని, శాబ్దానువిద్ధసవికల్ప సమాధనిన్ని రెండువిధాలు. ఈచెప్పినప్రకారమునను దృశ్యానువిద్ధసవికల్ప సమాధని, శబ్దానువిద్ధసవికల్పసమాధని నిర్వకల్పసమాధని మూఁడు.

Colophon: Nil.

S. దృగ్దృశ్యవివేకటీక. వేదాంతవిషయప్రతిపాదకము.

R. అసమగ్రము. వ్రాఁతచక్కని దే. గ్రంథపాతశైథిల్యములు లేకపోలేదు. తప్పులు గలవు. ఇదిగ్రంథలిపిలోవ్రాయఁబడియున్నది. టీకాకర్తపేరు తెలియదు.

This work, Dṛgdṛśyavivēkaṭīka by name is the Commentary on the Dṛgdṛśyavivēka of the famuos Vidyāraṇya Svāmin. The name of the author is not mentioned.

---

744. నిర్గుణపూజావిధానము.

NIRGUṆAPŪJĀVIDHĀNAMU.

B. 11464-g; S—$19\frac{3}{10}\times1\frac{2}{10}$; L—4 (115–118); ll.—6; G—75.

Beginning:

వ॥ త్రిమూర్తిరూపమైనటువంటిసద్గురువుకు సాష్టాంగముగానునమస్కరించిఅడిగే ప్రకారముసకలవేదాంతాలుచదివినప్పటికిన్ని యేమయ్యాఅనుభవానకురాదు అనిఅడిగితేగురువుచెప్పేప్రకారము: చిత్తైకాగ్ర్యముకలుగవలెను.చిత్తైకాగ్ర్యమెటువలెకలుగునంటివా, దేవతాకటాక్షముచేతకలుగవలెను. దేవతాకటాక్షమనగా నెవ్వరంటేను, బ్రహ్మవిష్ణు రుద్రాదులు దేవతలని శాస్త్రాలెల్లా చెప్పుచున్న వేలఅనిఅడిగెను. గురువుచెప్పేప్రకారము:కూతమట్టుపోనేరనివాండా మడదూరముపోయినట్టువలెనే, అనేకజన్మాలయందుభగవద్భక్తులై ఉపాసన చేసి మననశీలుండైనటువంటి ముఖ్యాధికారికి, మేముచెప్పిన పరమాత్మ దేవతఅయ్యా.

End:

ఆత్మకుతనకును అయిక్యముచేసుకొనేటిదేనమస్కారము. ఆత్మకును తనకును పునః అనుసంధానంచేసేటిదే ప్రదక్షిణము. ప్రపంచమంతా బ్రహ్మమయ భావనగాచూచేటిదే ఆస్థానమండపము. నిర్గుణపూజాసమాప్తిః.

Colophon: Nil.

S. నిర్గుణపూజావిధానము. వేదాంతవిషయప్రతిపాదకము.

R. సమగ్రము. వ్రాంతమంచిదే. తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతములులేవు. గ్రంథకర్తృనామముగానము. ఈప్రతిలోసంస్కృతగ్రంథములుకొన్నికలవు.

This work is Nirguṇapūjāvidhānamu of unknown authorship.

---

745. పంచకోశవివేకము.

(అమరేశ్వరస్వామిశిష్యుడు.)

PAÑCAKŌŚAVIVĒKAMU. (Amarēśvarasvāmiśiṣya.)

B. 306; S—18×1¾; L—9; ll.—5; G—144.

Beginning:

వ॥ సచ్చిదానందగురుపాదారవిందాలకు సాష్టాంగంగానమస్కారముచేసి పంచకోశవివేకప్రకారముచెప్పేమనియుద్యోగముచేస్తిమి. ఇందుకధికార్లెవ్వరంటే, సాధనచతుష్టయసంపత్తిగలవారు. మోక్షయిచ్ఛగలిగినటువంటివా

రికిని, నిత్యనైమిత్తికకర్మలీశ్వరార్పణంగా జేసేటువంటివారికిని సర్వదాసద్గురు సేవజేసేవారినికిని పంచకోశప్రకరణముచెప్పేము.

End :

మాయాసంసారము, తుచ్ఛమిదిరోయినిస్సారము, మాయామాయామాయ మర్మముతెలిసితే, దాయాదే నిన్నెడబాయకయుండు ॥ తెలియ ॥ ఆశలేటి కిరా, దుర్జనసహవాసమేటికిరావాసిగసద్గురుదాసుఁడవై అభ్యాసముచేయక భ్రమలజెజిక్కావు ॥ తెలియ ॥ * * గురుతుగనిదిగో సద్గురుండై నఅమరేశ్వరస్వామినిజేరి ॥ తెలియ ॥ శ్రీదక్షిణామూర్తయేనమః.

Colophon : Nil.

S. పంచకోశవివేకము. ఇదియొకవేదాంతగ్రంథము.

R. సంపూర్ణము. వ్రాఁతమంచిది. తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతములుగలవు. గ్రంథకర్త అమరేశ్వరస్వామిశిష్యుఁడు.

746–747. పంచతత్త్వజ్ఞానము.

PAÑCATATTVAJÑĀNAMU.

B. 378-a ; S—17½×1¼ ; L—13 ; ll—6 ; G—325.

Beginning :

భూమి జలము అగ్ని వాయు ఆకాశము ఈ 5 న్ను పంచభూతాలు. రోమాలు చర్మము ఎముకలు నరాలు మాంసాలు భూమియొక్క అంశము. మూత్రము వాస్నీళ్లు నేత...రం చమట వీర్యము జలాంశము. ఆకలి నిద్ర దప్పి ఆలస్యము రతి అగ్నిఅంశము. పారుట తిరుగుట నిలుచుట ఎగయుట ఇచ్చుట వాయువంశము. సగ రాగము మోహము భయము లజ్జ ఆకాశాంశము. ఇదిపంచ భూతాలక్రమము.

End :

సర్వసాక్షియైనపరమాత్మ నేనేయనిచూచితే, సమాధిఅనంబడును.

* * *

ఆత్మ తానేఅవునని వేదాంతము..............................

అర్థము ॥ మంత్రౌషధబలముచేత పాములవాడు యెటువలెపాములలోవున్నను కరుపులుపడకయున్నాఁడో అటువలెనేజ్ఞాని అయినవాడును ఇంద్రియముల నేటి పాములచేత కూడుకొన్నాగాని ఇంద్రియములనేటి పాములచేతకట్టు బడడు. శ్రీగురుభ్యోనమః. శ్రీః.

Colophon : Nil.

S. పంచతత్వజ్ఞానము. వేదాంతవిషయప్రతిపాదకము.

R. సంపూర్ణము. తప్పులుగలవు. గ్రంథపాతముగలదు. శైథిల్యము మెండు. వ్రాఁత యొకతీరుననున్నది. గ్రంథకర్తృనామమెచ్చటనుగనిపింపదు.

The name of the author is not known.

747. M. 435-c $10 \times 1\frac{3}{8}$ 13 సమగ్రము.

---

748. బ్రహ్మవిద్యాసుధార్ణవము. (పరమానందయతి.)

BRAHMAVIDYĀSUDHĀRṆAVAMU. (Paramānandayati.)

M. 308; S—$16\frac{1}{2} \times 1\frac{1}{2}$; L—134; ll.—6; G—3350.

Beginning:

శ్లో॥ బ్రహ్మానందంపరమసుఖదంకేవలంజ్ఞానమూర్తిం
విశ్వాతీతంగగనసదృశంతద్వమ-విలక్ష్యమ్ ।
ఏకంనిత్యంవిమలచరితంసర్వధీసాక్షిభూతం
భావాతీతంగణనరహితంసద్గురుంతంనమామి ॥

* * *

వ॥ శ్రీమద్దత్తాత్రేయగురుచరణ సరోజమత్తమధుకరాయమానులై విమలతత్వార్థరహస్యవేదియైన పరమానందతీర్థులు సమస్తలోకోపకారార్థముగాను వేదాంతరహస్యగ్రంథమురచియింపనిశ్చయించి.

శ్లో॥ యావదాయుస్త్రయోవంద్యా వేదాంతోగురురీశ్వరః ।
ఆదాబోధప్రసిద్ధ్యర్థంకృతఘ్నత్వాపనుత్తయే ॥

వ॥ అనెడిసమయము కద్దుకనకగురుదేవతానమస్కారపూర్వకముగాను.

శ్లో॥ ఆసుప్తేఆమృతేఃకాలాన్నయేద్వేదాంతచింతయా ।
దద్యాన్నావసరంకించిత్కామాదీనాంమనాగపి ॥

అనెడిశాస్త్రోక్తులుగలుగంబట్టిన్ని ప్రాకృతముముక్షువులయొక్క సంశయనివృత్తికొరకున్ను సకలవేదాంతసిద్ధాంతస్మృతీతిహాసపురాణాగమాదితత్వశాస్త్రాలచేతను లౌకికోక్తులచేతను శ్రీమద్దత్తాత్రేయ గురుకృపాలబ్ధస్వానుభవమువల్లను పరమానందమగ్నచిత్తుండనై యొక యనుభవగ్రంథమురచియింప నిశ్చయించితిని.

End:

వ॥ అదిఆవివేకపురుషుండు దేహాదిప్రపంచముగూడియుండగానే...ప్రపంచమున్న లేనిదయ్యేపోవును. అదియేలాగంటే మృగజలముండగానేదబ్బర అయినట్టు

* * *

ఆలింగదేహామేపర్యంతము చెడకుండునో ఆపర్యంతముజననమరణములుజీవులకుగలుగుచుండును. వివేకప్రళయునిచేతగాని లింగదేహభంగముగాదు. అపుడుగాని మోక్షములేదు. ఇదిపంచప్రళయనిర్ణయము. ఇంకప్రపంచనటనావైచిత్ర్యమేలాగంటేముముక్షుజనులకు దృష్టాంతానకానివే....

Colophon:

ఇతి శ్రీపరమహంసపరివ్రాజకాచార్యవర్య పరమానందయతికృతౌ బ్రహ్మవిద్యాసుధార్ణవే యోగశాస్త్రే పంచమప్రయోజననిరూపణంనామ త్రయోదశప్రకరణంసమాప్తమ్.

S. బ్రహ్మవిద్యాసుధార్ణవము. 1—13 అధ్యాయములు. ఇదియొక వేదాంత గ్రంథము.

R. సంపూర్ణముగాదు. పదుమూఁడధ్యాయములుగలవు. తరువాతియధ్యాయము కొంతయున్నది. తప్పులు మెండు. శైథిల్యముగలదు. గ్రంథపాతముంజూపట్టెడి. వ్రాతమంచిదియనుటకువీలులేదు.

---

749. ముముక్షుజనకల్పకము.

MUMUKṢUJANAKALPAKAMU.

M. 308-b; S—17×1¼; L—38; ll.—7; G—608.

Beginning:

శ్రీమతేరామానుజాయనమః.

సీ॥ అఖిలవేదాంతప్రవర్తకాచార్య, పరంపరాజన్మభూమి ?
చేతనాచేతన........, విభవాంతరాత్మార్చవేషధారి
స్వేచ్ఛాగృహీత నిజేష్టవిగ్రహయోగి, నిఖిలహేయప్రత్యనీకకీర్తి
భోగలీలావిభూతిద్వయేశ్వరుండు, అఖిలకల్యాణగుణాకరుండు

తే॥ అతఁడుఫణిశాయిగరుడవాహనుఁడునతఁడు
అతఁడులక్ష్మీశుఁడానందమతుఁడుదానె
అతఁడుకారణకార్యాంతరాత్మయొకఁడె
ధ్యేయుఁడనిచెప్పెలక్ష్మణదేశికుండు.

* * నారాయణాహ్వయుండు అతనికిపరతంత్రులఖిల * *

End:

నారాయణమంత్రము మిగులశ్రేష్ఠము, ఈతిరుమంత్రములకును, తిరువక్షుర
ములకు......పదము......డును, అదియెట్లన్నను......అనిన్ని...నారా
యణాయఅనిన్ని, మూఁడుపదములైయుం......

Colophon:

ఇది ముముక్షుజనకల్పకంబను ప్రబంధంబునందు లక్ష్మణమునివైభవప్రకాశక
ప్రకరణంబుచెప్పుచు స్వవశీకృతాంతశ్శత్రునియమనప్రకారంబును, లక్ష్మణా
ర్యావతారస్థలజ్ఞానాదిగుణ సద్భావవర్ణనంబును హితోపదేశప్రకారంబును,
సదాచార్య ప్రతిపత్తిప్రకారంబును, యతీంద్రగుణసామ్యంబును, తత్వహితా
ద్యుపదేశసమయంబున, విప్రలంభాదిదోషరాహిత్యంబును, శిష్యజ్ఞానాది
నివర్తనప్రకారంబును, తదధిష్ఠితదేశాదివైభవంబును, ప్రాతికూల్యాదినివ
ర్తనప్రకారంబును, తత్ప్రివణజనకృతకృత్యభావంబును, తదనుకూలప్రతికూల
జనలాభాలాభకీర్తనంబును, తిరుకోవలారునిర్వహించినప్రకారంబును, త్రివి
క్రమావతారప్రకారంబును, స్థలవైభవంబును, తన్నిరూపణ ప్రకారంబును,
తద్దివ్యవిగ్రహవర్ణనంబును, తత్కృతోపకారవర్ణనంబును, సంతతకర్తవ్యత్వం
బును, తత్కృపాపాత్రజనవైభవంబును, ఆచార్యగురుదేశికస్వామిశబ్దవాచ్య
త్వంబునునన్నదిదశమప్రకరణము,

S. ముముక్షుజనకల్పకము. 1–10 అధ్యాయములు సమగ్రములు. 11 వ అధ్యాయమసమగ్రము.

R. అసమగ్రము. వ్రాఁతరోఁత. తప్పులుకుప్పలు. శైథిల్యముమిక్కిలి హెచ్చు. గ్రంథపాతములధికము. గ్రంథకర్తృనామముగానరాదు. "అనిలక్ష్మణార్యుల నిరి" యనిప్రతిపద్యముచివరవచ్చుచుండును. దీన నితరులనామములు చాలఁ జేర్కొనఁబడినవి. వీనిలో కవినామమునిర్ణయింపశక్యముగాదు.

This work is Mumukṣujanakalpakamu containing the names of several authors. The eleventh Prakaraṇa is incomplete. It deals with Philosophy.

750–751. వివేకచింతామణి. (పరమానంద తీర్థ.)

VIVĒKACINTĀMAṆI. (Paramānanda Tīrtha.)

M. 309; S—14×1¼; L—242; ll.—5; G—3630.

Beginning:

శ్లో॥ జగదంకురకందాయ సచ్చిదానందమూర్తయే।
గళితాఖిలభేదాయ నమశ్శాంతాయ తేజసే॥

* * *

వ॥ ఇట్లు గురుదేవతానమస్కారపూర్వకంబు మంగళాచరణంబొనరించిశ్రీమద్గురుచరణసరసిజమత్తమధుకరాయమానుండును, సకలతత్వార్థకోవిదుండును నగు పరమానందతీర్థనామధేయుండు సకలలోకోపకారార్థంబుగా వివేకచింతామణియను నొక శాస్త్రంబొనర్పనిశ్చయించి... సద్గురువులకు మనోవాక్కాయకర్మంబులఁగృతాంజలియైనమస్కరించి * * *
ఈ వివేకచింతామణియను యోగశాస్త్రంబు ఖండత్రయంబుగా సమర్థించి యందు ప్రథమఖండంబున మదీయాభిప్రాయంబగు చతుర్వేదమహావాక్యార్థతాత్పర్యంబగు నుపనిషదర్థప్రతిపాదకంబనంబరగు వేదాంతసిద్ధాంతంబును, ద్వితీయఖండంబున శైవసిద్ధాంతంబును, తృతీయఖండంబునబ్రహ్మాండప్రపంచ భువనకోశరచనావిచిత్రంబులునుపన్యసింపంబడియె.

End:

వ॥ ఆ సంచితకర్మంబులలోనొక్క దేహంబారంభించి భోగంబులనిచ్చెడిది ప్రారబ్ధ

కర్మం బకర్మంబగు నాప్రారబ్ధకర్మభోగానుభవంబునకై చేసిన పాపాదికర్మంబులు ముందరి కార్యలక్షణమంగళాచరణంబువలన వివేకచింతామణియను ప్రకరణంబుపరిపూర్ణంబయ్యెనిదికాలక్రమవర్ణనంబు.

ఉ॥ శ్రీమెరయంగ యోగివరసిద్ధమనోహరమైవివేకచిం
తామణినాఁగనీకృతినిధారుణిమానవులెవ్వరేనిస
త్ప్రేమదలిర్పవిన్నమదిపేర్చిదురంతములైనసంశయ
స్తోమములెల్లఁబాసికడుసొంపునఁగాంతురుభోగమోక్షముల్.

Colophon:

ఇతిశ్రీమత్పరమహంసపరివ్రాజకాచార్యవర్య పరమానందతీర్థ యతికృతౌ వివేకచింతామణౌ బ్రహ్మాండప్రపంచభువనకోశవిస్తారవర్ణనం నామ తృతీయః పరిచ్ఛేదః.

S. వివేకచింతామణి. 1—3 పరిచ్ఛేదములు.

R. సమగ్రము. వ్రాఁతయొకతీరు. తప్పులులేవు. శైథిల్యముకొద్ది. గ్రంథపాతములులేవు. తృతీయపరిచ్ఛేదమునఁ బత్రసంఖ్య తాఱుమాఱుగానున్నది. 242-వ పత్రముతోనీగ్రంథముపూర్తియాయెను. 56 పత్రములలో నాద్యంతశూన్యమగు వేఱొకగ్రంథముగలదు. అయ్యదియీగ్రంథపు వేఱొకప్రతిగానోపు.

This work contains three Paricehēdās.

751. M. 309-a $14 \times 1\frac{6}{8}$ 56 అసమగ్రము.

752–755. వివేకసారము.

VIVĒKASĀRAMU.

M. 291-a; S—$18\frac{1}{4} \times 1\frac{1}{2}$; L—83 (175—258); ll.—4, 5; G—1500.

Beginning:

శ్లో॥ వాగీశాద్యాః+గజాననమ్ ॥

శ్లో॥ బోధానందఘనంనిరస్తసకలంకారుణ్యపూర్ణేక్షణం
మూఢానాముపదేశకంచ సతతంపాపాత్మనాంపాపహమ్ ।
వైరాగ్యంచవిరాగిణాంసుఖకరంసంపాదకంసర్వదా
శ్రీమద్దేశికవాసుదేవయతినంమూఢాత్మకోహంభజే

* * *

శ్లో॥ అనుగ్రహార్థంమర్త్యానాంసంస్కృతానధికారిణామ్ ।
వివేకసారఃశ్రోతౄణాంరచ్యతేభాషయామయా ॥

వ॥ అధ్యారోపాపవాదాలచేతనుబ్రహ్మమును నెఱుఁగవలెనని శాస్త్రమందుఁ జెప్పఁబడ్డది. కనుకనధ్యారోపమునుముందుగానిరూపిస్తున్నారము. అధ్యారోపమనంగానేదంటేనువస్తువుయందు నావస్తువుయొక్కఆరోపము. అదెటువలెనంటేనుదృష్టాంతపూర్వకముగానునిరూపింపుచున్నారము.

End :

వ॥ ఈప్రకారాననువిచారించి ఆత్మస్వరూపమేనేనని యెవఁడెఱుంగుచున్నాఁడో వాఁడే సర్వసంసారమువల్లనుండిన్ని విడువంబడ్డవాఁడు వాఁడే కృతకృత్యుండు. వాఁడేపరబ్రహ్మమని సకలశ్రుతిస్మృతి పురాణేతిహాసాగమాభి యుక్తాచార్యవచనాలుఘోషింపుచున్నవి. ఈయర్థమందుసంశయములేదు. సిద్ధము.

శ్లో॥ భూతభౌతికభావేషుస్వకార్యేషుసదాత్మనా ।

* * *

ప్రమాదాదప్రమాదాద్వాయదజ్ఞానాన్మయోదితమ్ ।
తదర్థంతుసమాలోక్యపండితాస్సమదర్శినః ॥

Colophon : Nil.

S. వివేకసారము. 1–12 వర్ణకములు వేదాంతవిషయప్రతిపాదకములు.

R. సమగ్రము. వ్రాఁతమిక్కిలియందమైనదే. తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతములులేవు. కవినామము తెలియదు.

This work is Vivēkasāramu of unknown authorship. Vāsudēvayati is said to be the author's preceptor.

753.	M.	292	$17\frac{1}{2}\times1\frac{1}{2}$	69	సమగ్రము.
754.	,,	314	$17\times1\frac{1}{2}$	76	అసమగ్రము.
755.	,,	303	$16\times1\frac{1}{4}$	38	,,

R. 753. తుదిని "ద్వాదశవర్ణకముసమాప్తము" అనికలదు. ఇందుమఱియు 1 అజ్ఞానప్రకరణము. 2 జ్ఞానప్రకరణము. 3 శరీరత్రయప్రకరణము. 4 ఆత్మానాత్మవివేకము. 5 మహావాక్యార్థము. 6 వేదాంతసారము. 7 ప్రళయప్రకరణము. 8 ఆత్మబోధప్రకరణము మున్నగు వేదాంతమునకు సంబంధించువిషయములు తెనుఁగుభాషలో వ్రాయఁబడినవి.

756. సులభాజనకసంవాదము.

SULABHĀJANAKASAMVĀDAMU.

M. 379; S— ; L—12; ll.—5; G—322.

Beginning:

వ॥ ....కర్మధ్వజుండగు జనకనృపాలుండు వైరాగ్యనిష్ఠుండై మోక్షశాస్త్రపరిజ్ఞానంబున మెలంగుచు నిజసాధువృత్తంబు దెలిసి వేదవిదులయినభూసురోత్తములు..
నంబుగావించుచుండు సమయంబునఁ బ్రేతాయుగంబునందు యోగమార్గం బెఱింగినసులభయనునొక్క కాంతామణిలోకంబునజనకుండు మోక్షశాస్త్ర పరిజ్ఞానంబునందధికుండని విన్యాసధర్మనిరతులగువారలు కొనియాడుచుండ గానాకర్ణించి యిదినిశ్చయంబవునోకాదోయని తెలియుటకునై.

End:

మనోనిగ్రహంబుఁజేయనేరనియతంబు శాంతిం జెందఁజాలఁడు. కావునశూన్యంబగు పరాగారంబున నొకరేయి భిక్షుకుండువసియించు చందంబుననిన్నగరంబునందొకరాత్రి వాసంబుచేసియుత్థాసనంబున నీదు సూనృతవాక్యంబులచేత నాతిథ్యంబుగైకొని సుఖంబున నిచ్చటనిద్రించియెల్లి సూర్యోదయసమయంబున నెచ్చోటికేనియుఁజనియెదనని యాసులభవచియించిన హేతుయుక్తంబులునునర్థసహితంబులునునగు వాక్యంబులు జనకుండాకర్ణించి సంతసంబునం బొదలుచుప్రత్యుత్తరంబునుడువనేరక యూరకుండెనననిన.

Colophon: Nil.

S. సులభాజనకసంవాదము. మహాభారతాంతర్గతంబు.

R. సంపూర్ణముగాదు. తప్పులులేవు. వ్రాలుచక్కనివి. గ్రంథపాతములేదు. శైథిల్యముస్వల్పము. గ్రంథకర్తృనామము తెలియదు.

This is a story from the Mahābhārata. The author's name is not to be found.

---

757. తాళకాదిశుద్ధి.

TĀLAKĀDIŚUDDHI.

B. 10308; S—$15\frac{1}{2}\times1\frac{3}{5}$; L—8 (19–27); ll—5–6; G—100.

Beginning:

వ॥ తమలపాకులరసము కాకరాకురసము నేలతాటిగడ్డలరసము దొండాకురసము దుష్టుపాకురసము మోదుకచెక్కరసము చిత్రమూలపువేరుచెక్కరసము ఊడుగవేళ్లచెక్కరసము రేలవేళ్లు ఉమ్మెత్త గుంటకలగరాకు గలిజేరాకు ఈచెప్పినపసర్లచేతనొక్కొక్కపసరున ౨ సి ఘడియలుమర్దనచేసినద్రావకముగానుమర్దించేది. ఆరసముశుద్ధిఅవును. అవుషధాలకుకూర్చుకునేది. తాళకశుద్ధి. అథతాళకరసశుద్ధిః.

End:

లోహశుద్ధి.

శ్లో॥ లోహశుద్ధ్యథవక్ష్యంతే శాస్త్రభైషజ్యసమ్మతాః ।
సూక్ష్మచూర్ణే కృతంచైవతిలతైలేనవాపచేత్ ॥
తతో....................రత్వాద్రవేరసః ।
పాచ్యతేత్రాతపేక్షిప్త్వాలోహశుద్ధిర్భవిష్యతి ॥

టీ॥ లోహముపొడిగావించి ఆ పొడినూనెలో......నీళ్లకడిగితుమ్మచెక్కరసాన తిరుగావండేది. అందులోజాముప్రొద్దువుండనిస్తేనుశుద్ధిఅవును.

Colophon: Nil.

S. తాళకాదిద్రవ్యశుద్ధి యీగ్రంథ ప్రతిపాద్యము.

R. అసమగ్రము. వ్రాఁతమంచిదే. తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతములు మెండు. ఈవైద్యగ్రంథములకు గ్రంథనామములుగాని కర్తృనామములు గాని గన్పట్టుటలేదు. ఇదియొకసంస్కృతవైద్యగ్రంథమునకు టీకాగ్రంథము.

---

758. నాడీవిజ్ఞానము.

NĀḌĪVIJÑĀNAMU.

B. 10801-a; S—12×1$\frac{2}{10}$; L—6 (16–22); ll.—5; G—120.

Beginning:

శ్లో॥ శ్రీనాథంపార్వతీనాథంవాణీనాథంసరస్వతీమ్ ।
దుర్గాంవటుకహేరంబంసతతంప్రణమామ్యహమ్ ॥

శ్లో॥ నాభేరధస్తుదో పాంత్తు అక్కు-రాయుత్రనిర్గతాః ।
ద్విసప్తతిసహస్రాణి. దేహమధ్యేవ్యవస్థితాః ॥
వ॥ నాభికిందను ఆనాభిచక్రమువిూదనున్న మొలకలు మొలచి మొనలేర్పడి డెబ్భై రెండు వెలనాళ్లు దేహమందుండును.

End:

శ్లో॥ వర్షాకాలగుణోనిశాంతిసమయేజ్ఞేయోభిషజాంక్రమాత్ ॥

Colophon: Nil.

S. నాడీవిజ్ఞానము.

R. సమగ్రము. వ్రాంతయందమైనదే. తప్పులుగలవు. శైథిల్యముగలదు. గ్రంథపాతములు లేవు. గ్రంథకర్తృనామములుగానరావు. సంస్కృతశ్లోకములకుఁగొన్నిటికి టీక యిందుగాననగు.

---

759. నానావిధవైద్యము.

NĀNĀVIDHAVAIDYAMU.

B. 10809; S—$15\frac{3}{10}\times1\frac{3}{10}$; L—112; ll.—5-7; G—1200.

Beginning:

వ॥ చిత్రమూలపువేరుపట్టనూరి ముందునిమ్మకాయంత మంచిబెల్లము నిమ్మకాయంత...నూనె అరపడెడులో వేసికలిపిపోయివిూదపెట్టి మంటవేసేది. రెండు పొంగులువస్తేదించేది. గంజెడేసి లోనికిపుచ్చుకొనేది. వాడిశిబిల్లలు కరగిపోవును. పథ్యము పుప్పుపులుసువర్జితము.

End:

లఘుద్రాక్షాదిచూర్ణము.

శ్లో॥ ద్రాక్షామధూకమధుకం పిప్పలీశాలిబాంబుదైః ।
ఖర్జూరచందనోశీరైః * *

శ్లో॥ కామిలాయాంప్రమేహంచ పైత్యజ్వరవినాశనమ్ । * * *

వ॥ మిరియాలు అరపలం నల్లమేకపాలు అరశేరు నూరి.........

Colophon: Nil.

S. నానావిధవైద్యము. ఇది సంస్కృతవైద్యగ్రంథమునకు టీక.

R. అసమగ్రము. వ్రాంతబాగు. తప్పులుగలవు. గ్రంథపాతశైథిల్యములుగలవు.

---

760. మూలికాప్రయోగము.

MŪLIKĀPRAYŌGAMU.

B. 10816; S—$8\frac{2}{10}\times1\frac{9}{10}$; L—119; ll.—3; G—4680.

Beginning:

వ॥ కుసుమకుమందు పల్లేసుముండ్లు నిమ్మకాయంత.........కుసుమమానును.
* * (18-వ) వాకుడుగింజలు నేతితో నూరి, గుళికెలు చేసిగుంట
గలజేరువేరున్ను కాకరాకుపసరున్ను చలువమిరియాలున్నుకూడా నేతితో
సేవింప నుబ్బసముకాశలుమానును.

End:

వెక్కిళ్లు వెత్తుటసంతాపం యిందులకుకషాయం పిల్లపెసరువేళ్లు చిట్టాముట్టి
పేరాముట్టితుంగముస్తెలు కురివేరుదుంపలు తిప్పతీగె జీలకర్ర యెద్దునాలికె
వేళ్లు కోష్ఠం శ్రీగంధం శొంఠి పట్టువేళ్లు ఇవికషాయముపెట్టేను పైత్యజ్వరాలు
మానును. * * మాడయెత్తుమాధిపలాలు రెండుమాడల
యెత్తురసాననూరేది.

Colophon: Nil.

S. మూలికాప్రయోగము. ఈగ్రంథమున నాయామూలికల యుపయోగపద్ధతి
నిరూపింపఁబడెను.

R. అసమగ్రము. వ్రాఁతమంచిది. తప్పులుగలవు. గ్రంథపాతశైథిల్యములు చూపట్టు.

---

761. రసప్రయోగములు.

RASAPRAYŌGAMULU.

B. 83; S—9×1; L—22; ll.—3; G—120.

Beginning:

వ॥ వండిఆనెయ్యిఆశేసిబిందువులునస్యముచేయశిరోరోగాలుమానును. యీలకు
కల్లు...మణిశిల శిలాజితు పిప్పళ్లు ఇవిపొడిచేసిపసికడుగుగాని బెల్లముతోగాని
ఇయ్యను మూత్రకృచ్ఛ్రాలుమానును. అరళ్వాదిబెట్టి నూనెనువండగాను
సైంధవలవణము శొంఠి పిప్పలిమిరియాలు వగకుమాడయెత్తు వేసివండి నస్య
ముచేయశిరోరోగముమానును,

End:

గౌరీపాషాణమభ్రించవిషంమణిశిలావిషమ్ ।

తంతి.........యోద్విసద్వయం......పత్రరస్సైఃపుళె ॥

టీక॥ గౌరీపాషాణము అభ్రకము వత్సనాభము.

Colophon: Nil.

S. అతిసారకషాయము వాతజ్వరకషాయము అజీర్ణజ్వరకషాయము వాతపిత్త శ్లేష్మజ్వరకషాయములు భూతభైరవరసము నారాయణరసము త్రివిక్రమరసమును గుళకషాయరసప్రయోగము లిందుగలవు.

R. అసమగ్రము. వ్రాతచక్కనిదే. తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతము లధికములు. గ్రంథకర్తృనామముగానరాదు.

---

762. రసవాదప్రక్రియ.

RASAVĀDAPRAKRIYA.

M. 52; S—8×1$\frac{4}{10}$; L—6; ll—5; G—50.

Beginning:

వ॥ మంచిఉప్పు పేట్లుప్పున్ను, ఇందుప్పు చింతపండు అంతుకూడ ఇదల్లాఆత్మజలం విడిచినూరిముద్దచేసి, అముద్దనుప్రమితలోఉంచి మీాదప్రమితమూసి మన్ను రాసి కుక్కుటపుటమువేసేది. వేస్తేభస్మమౌను. ఆభస్మమును సగముయెత్తి పెట్టి సగముభస్మమును పింగానిలోపెట్టి మంచులోపెట్టితే జలముస్రవించును. ఆజలముకుప్పెలోవేసి పదిలముచేసేది. ఆనీళ్లున్ను పటికి పేట్లుప్పు రెండున్ను రెండువేసలలో ఉంచి ఆనీళ్లుపోసి మూాడునాళ్లుయెండలోఉంచియెండించి.

End:

నాలుగుజాములుమంటపెట్టేది......తుసిందూరంవేసికరిగేదిఆవెండినిబంగారునుసమభాగము............

Colophon: Nil.

S. రసవాదప్రక్రియ. దీనవెండిబంగారమువగయారాలు చేయువిధము ప్రతిపాదింపఁబడియెను.

R. అసమగ్రము. వ్రాతమంచిది. తప్పులుకుప్పలు. గ్రంథపాతమునిండు. శైథిల్యమధికము. ఇది దేవనాగరిలిపిలోనున్నది.

---

763. రోగచికిత్సాస్థానము.

RŌGACIKITSĀSTHĀNAMU.

B. 10822; S—$18\frac{7}{10}\times1\frac{4}{10}$; L—29; ll.—6-9; G—350.

Beginning:

వ॥ భస్మమౌను అదికండ్లకు పెసరుబేడంత వేసేది. గోరుచుకండ్లు నేత్రదాహాము ది.........కంటిపువులు అయి రెలుకోడి రెప్పలు పసిబిడ్డనేత్రరోగాలు యివి మానును.

End:

గంటుశోణితవాతానికి.

వ॥ పిప్పళ్లు మిరియాలు ఇంగువ పసుపు యిదివగకుగగ—యిదిపొడిచేసి మెుర్ర పదను......కాంచిదించి లోపలికియిచ్చేది దిన శూలగంట్లు విప్ఫోటివాడిసె శోణితవాతం...మణిగింరుమానును. చెందుపులుసుకా రాదు. నేత్రరోగాలు.

Colophon: Nil.

S. రోగచికిత్సాస్థానము. భస్మములు చూర్ణములు లేహ్యములు అంజనములు మొదలగుమందులనుజేయుపద్ధతులు వానిచేమానురోగములుగలవు.

R. అసమగ్రము.(వ్రాంతయొకమాదిరిది శైథిల్యము హెచ్చు. గ్రంథపాతమల్పము. గ్రంథతత్కర్తృనామములుగానరావు. ముఖపత్రమున "నానావిధవైద్యము" అనియున్నది.

---

764. రోగచికిత్సాస్థానము.

RŌGACIKITSĀSTHĀNAMU.

B. 10821; S— ; L—13; ll.—6; G—150.

Beginning:

వ॥ విప్రతికిఆవునేయిమాహాణీవజ్రసలవారు......తెల్లగిలుకలు వేరు దొండ వేరు మదనగడ్డివేరు ములు వెంపలివేరు......గవేరు నీలివేరు ఇదివగకుపలాలు ౨ తెచ్చిపై పట్టదీసిఆ నేతిలోవేసి శొంఠి పిప్పలి మిరియాలు వోమం వెల్లుల్లిగడ్డలు యిది ౫ పలాలు ఇంగువ గగ ౧ వాయువిళంగాలు కరక్కాయలు సైంధవలవణముచిత్రమూలము చవ్యము కొష్టము నల్లజీలకఱ్ఱ ఇది...లయకొట్టి నేతి

లోవేసి కాంచివడుచుకొనేది. ఇది రేపుమాపును... చేది. యింమున గర్భవి ప్రతివోడు విప్రతి యివిమాను.

End:

అష్టాదశవిషాలు.

వ॥ తిమిరం పటలంకాశం రణశుక్లంశొలకాలుమానును. ఇదిగకుడంజనంనస్యం ఎర్రబీరవిత్తులు మిరియాలు వత్సనాభము. ఇదినిమ్మపులుసున నస్యంచేస్తే దోషజ్వారాదులువిడుచును. ఇదికాళేశ్వరాంజనము.

Colophon: Nil.

S. రోగచికిత్సాస్థానము. చూర్ణ లేహ్య అంజనాదులతయారుచేయువిధము. అవిమాన్ను రోగములుకలవు.

R. అసమగ్రము. వ్రాతయొకమాదిరి. తప్పులుగలవు. శైథిల్యము హెచ్చు. గ్రంథపాతములుగలవు.

---

765. వైద్యచింతామణి. (సటీక.) (యల్లుభట్ట.)

VAIDYACINTĀMAṆI (SAṬĪKA.) (Ellubhaṭṭa.)

B. 10771; S—$14\frac{1}{10}\times1\frac{4}{10}$; L—56; ll. 6—8; G—1450.

Beginning:

శ్లో॥ వాగీశాద్యాః+గజాననమ్. * * *

శో॥ శ్రీవత్సగోత్రతిలకోజగద్వైద్యోపితామహః ।
కూచినార్యాసభట్టస్య ప్రియసూనుగుణోత్తమః ॥

శో॥ తస్యపుత్రేణమహతా విషమాతాచయష్టినా ।
యల్లుభట్టేనరచితంజనానాంహితకామ్యయా ।
వైద్యచింతాణిర్నామభైషజ్యగ్రంథముత్తమమ్ ॥

టీక॥ ఇవ్విధంబుననిష్టదేవతాప్రార్థనఁజేసి శ్రీవత్సగోత్రతిలకుండును జగమందుల గలసకలవైద్యులకున్ను తాతయును కూచిపండితులకు ప్రియకుమారుండును నయినయల్లుభట్లచేతను భూలోకోపకారార్థముగాను వైద్యశాస్త్రంబునఁగల సకలోత్తమసంగ్రహంబున వైద్యచింతామణియనియెడు పేరుగల శాస్త్రంబును జెప్పంబడెను,

శ్లో॥ నిదానంద్రవ్యశుద్ధిశ్చ రసయోగంకషాయకమ్ ।
వక్ష్యతేవైద్యలాభాయ ఏతత్సర్వంసవిస్తరమ్ ॥

టీ॥ వ్యాధినిదానమున్ను ద్రవ్యాదులశుద్ధిన్ని.

End :

వ॥ పచ్చకర్పూరము పలుగురాతిబోడిగవ్వగాల్చినపొడి పండుమిరియాలు మాని పసపు మంచిపసపుసైంధవలవణము పాలతుత్తమైలతుత్తము * * తేనెబోసి నాలుగుజాములుమర్దించి కణికెలుచేసిపెట్టుకొని తేనెలోనురాచి కన్నులఁబెట్టితేను సకలమైననేత్రరోగాలుమానును.

Colophon : Nil.

S. వైద్యచింతామణి సటీక. దీనసంస్కృతగ్రంథమునకు టీకావ్రాయఁబడెను.

R. అసమగ్రము. వ్రాఁతమంచిదే. తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతములున్నవి.

---

766. వైద్యము.

VAIDYAMU.

B. 10761-b ; S—16×1$\frac{7}{10}$; L—8 ; ll—4 ; G—100.

Beginning :

ఉ॥ గజ్జలుపాదపద్మములఘల్లనిమ్రోయఁగముద్దుగుల్కుచుఁ
బొజ్జసియాడతుండమునభూస్థలిద్రిప్పుచుమేనువిప్పుచుఁ
ముజ్జగముల్ నుతింపహారుముందటఁదాండవమొప్పనాడునా
గజ్జవినాయకున్ గొలుతుఁగోర్కెఫలింపఁగనిష్టసిద్ధికిన్.

వ॥ దీపముముక్కునఉత్తరేణుబూడిదనెల్లికాయగంధకము 9 పాళ్లున్నకూడాకలిపి అదిచేతపట్టుకుని దీపముముక్కున అంటించేది. తేలు దాటించెందుకు పాపట కాయచెట్లకుఆదివారమునాడుకంకణముకట్టి ఆదివారమునాడెచెట్లకాయతో డమెయిక్కడబెట్టిమొడిచిఆరసంపాతికమెత్తుపోసేదికంకణముకట్టిననాడ్డేకోసి నకాయమాత్రము విడిచిపెట్టిమిగిలినకాయలు పువ్వులు గిల్లి వేసేది. ఆరసము మెండక పాశినకాయమెండిన పప్పకోసుకొనివచ్చి విత్తులుతీసివేసి ఆరస ములో మెదిగించేది. నీరుగొబ్బివిత్తులుకొంటవచ్చియెదుగానైన కొంచెమైన తెచ్చిపసుపునుండేనీళ్లలోకలిపిపద్నాలుగుపాళ్లుపసుపున్నూవొకపాలునీరుగొబ్బి విత్తులువేసేది. ఆనీళ్లుముద్దవును. వెర్రికుక్కకరిచినందుకు.

End:

నెత్తురుపారేటందుకు.

వ॥ కడుపునొచ్చి నెత్తురుపారేటందుకు గచ్చపప్పు, ఇందుప్పు, వోమం, శొంఠి యీనాలుగున పొడిజేసి మంచిబెల్లముకూర్చిమూడుదినాలుతినేది. పొదంజరి ప్పలకుముత్తురుపాళానికి వట్టతుత్తిరివిత్తులు పిడికెడు మేకపంచితముతోను మూన్నాళ్లూరనిచ్చినాలుగోనాడు నిమ్మపండ్లరసానమూరియిచ్చేది. అయిదో నాడుతీరును. నరుదాళిఆకునిమ్మపంటిరసము కాలడడుపెరుగున ఇచ్చేది నీరు కట్టు శుక్లప్రమేయమునిలుచును. తనకుకావలసినదాని పేరుపెట్టి చెప్పవచ్చు ను. తానొల్లనిదానికితమలపాకునరాసియిచ్చేది. ఆవేరుచేతి కెంకాయ.

Colophon: Nil.

S. వైద్యగ్రంథము. మూలికావైద్యము.

R. అసమగ్రము. వ్రాఁతయందమైనదే. తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతములు లేవు. గ్రంథముపే రెచ్చటను సూచింపఁబడియుండలేదు. కర్తృనామమును బేర్కొనఁబడియుండలేదు.

---


767. వైద్యయంత్రములు.

VAIDYAYANTRAMULU.

B. 10800; S—$18\frac{6}{10}\times1\frac{1}{2}$; L—13; (240–252) ll.—4; G—100.

Beginning:

ఈయంత్రం యేడ్చినబిడ్డకు * * చన్నుకుడవనిబాలకు.



End:

మొగని వొల్లనిస్త్రీకికట్టేది. మొగడువలచును.

Colophon: Nil.

S. వైద్యయంత్రములు.

R. సమగ్రము. వ్రాఁతమంచిదే. తప్పులుగలవు. శైథిల్యగ్రంథపాతములుజూపట్టు.

---

768. వ్రణవైద్యము.

VRAṆAVAIDYAMU.

B. 10783 ; S—$9\frac{2}{10}$×$1\frac{3}{10}$; L—107 ; ll.—3 ; G—300.

Beginning :

వ॥ కాగిన వెనక వడిగట్టితీసుకొని భరణిలోవుంచి బట్టలుకత్తిరించి చరమి కురుపులకు వేయను. కురుపులుమానును. ఇదివేరేఘట్టిమందు ౨. పావు శేరుమైనంపావు శేరునల్లగుగ్గిలం దుడ్డెత్తు తెల్లగుగ్గిలం దుడ్డెత్తుసురుగుడుపట్ట దుడ్డెత్తుసన్నలవంగపట్ట ముక్కాలుపలం నూనెలోవేసిపొంగువిరుగ కాఁచివడికట్టుకొని భరణిలోనుంచుకొని బట్టలుకత్తిరించి బట్టనుచరమి కురుపులకువేయును కురుపులు మానును. ఇదిఘట్టిమందు.

End :

వ॥ తరణిగఱ్ఱ జిల్లేడు వావిలి తక్కాలి వెంప పర్పాటకం గుంటగలగర ముస్తెజనుము నల్లకాంచి అడ్డసరం విందిరసాలు ప్రత్యేకముగాపదొండునూనెనేయి ఆమిదం పడివొక్కటి మేకపాలు ఇందులో...రిపాషాణము మూషకపాషాణము మైలతుత్తుము పాలతుత్తుము గంధకము తాళకము యింగిలీకము కొష్టు మణిశిలవిళంగము యివిప్రత్యేకాలు వరహాయెత్తుకూర్చి ఖరపాకంచేతను కాంచి కొత్తకోకచేతను పిడిచేది. ఆతైలానమానేరోగాలు నాశికావ్రణాలు శిరోవ్రణాలు మానును.

Colophon : Nil.

S. దీనియందు వ్రణచికిత్స ప్రతిపాదింపఁబడును.

R. అసమగ్రము. వ్రాలుగుండ్రనివి. తప్పులుకుప్పలు. శైథిల్యగ్రంథపాతములు పెక్కులు. పైవైద్యగ్రంథములపేర్లుగాని కర్తలపేర్లుగాని వీనియందగపడుట లేదు. పెక్కుస్థలముల ప్రతిపాద్యమే నామనిర్ణాయకమాయెను.

769–772. * ఆంధ్రభాషాభూషణము. (కేతన.)

ĀNDHRABHĀṢĀBHŪṢAṆAMU. (Kētana.)

769.	M.	344	19×1½	24	అసమగ్రము.

770.	M.	345	$16\frac{1}{2}\times1\frac{1}{2}$	14	అసమగ్రము.
